# ప్రియ యేసుని
# నవయుగ సాక్షులు




అందరికీ అత్యంత ప్రీతి పాత్రమైన
శ్రీమతి దేవకృపావరం నూతలపాటి  గారికి శ్రద్ధాంజలి

సేకరణ :   సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్















## శ్రీమతి దేవకృపావరం నూతలపాటి స్వకీయులతో















# ప్రియ యేసుని
# నవయుగ సాక్షులు

సేకరణ :

## శ్రీమతి గ్రేస్ విజయ

**ప్రియ యేసుని నవయుగ సాక్షులు**

మొదటి ముద్రణ
జనవరి  **2021**

ప్రతులు
**1000 కాపీలు**

సంకలనం
**సిస్టర్. గ్రేస్ విజయ**
విజయవాడ, అమెరికా

ముద్రణ
**గమాలీయేల్ ప్రింటర్స్**
**36, హుడా కాంప్లెక్స్**
తార్నాక, హైదరాబాద్
**ఫోన్ : 040-27018467, 9912862800**
E-mail : gamalielprinters@gmail.com

# FOREWORD



Dear children of God: Greetings to you in the most precious Name of our Lord and Savior Jesus Christ. Trust all is well with you by the grace of God.

This book of testimonies of people whose lives were transformed by the power of the Holy Spirit is being published by sister Grace Vijaya in memory of her dear husband late Dr. Sundara Rao Tsappidi who went to be with the Lord recently. She has been doing yeomen service to edify the readers for many years by publishing books of the testimonies of lives changed by the saving knowledge of Jesus Christ . It is noteworthy to see the testimonies of a number of non-christians becoming disciples of Jesus Christ.

Testimonies are so important for people that God included a whole chapter of them in Hebrews 11 for us to be challenged and follow their example.

Testimonies are great in that they have a ripple effect because the non-believing readers who are saved by them will naturally make their non-believing relatives and friends read them as well and become disciples of Jesus Christ. This process will go on and on to bring many into the fold of God. Only Eternity will tell how many became believers in Christ by these books.

In closing I thank God and my sister Mrs. Grace Vijaya Tsappidi for giving me the blessing of writing this foreword. May God continue to give her good health and long life to compile more and more such testimonies to bring multitudes into the Body of Christ. We dedicate this book to our Lord with a prayer that many be edified by this book and become believers in Christ. I remain.

Your servant for Christ's sake,

**Bro. DAVID CHIGURUPATI**

# విషయసూచిక

Foreword - 3

విషయసూచిక 4

శ్రీమతి గంటా దేవ కృపావరంగారి సంక్షిప్త జీవిత చరిత్ర 21

Bio Sketch, Life & testimony of

Late Mrs. Devakrupavaram Ganta 26

అశృతాంజలి 30

**స్వీయ సాక్ష్యాలు:**

1. క్రీస్తును ద్వేషించిన నన్ను ప్రేమించి రక్షణానుభవాన్నిచ్చి ఆత్మ జాలరిగా మార్చారు. రెవ. వై. పృధ్వీ రాజు, గుంటూరు 34

2. విజయవాడ మరనాథ మందిరంలో నా సాక్ష్యమును పంచుకొను అవకాశమిచ్చిన నా రక్షకునికి వందనములు.
– శ్రీమతి కాసరనేని వసుంధర గారు, హైదరాబాద్ 39

3. నా భర్త దేవుడే నా దేవుడని ప్రకటించి విగ్రహాలను వదలి సజీవుడగు యేసును నమ్మి ఆత్మల జాలరిగా క్రీస్తును సేవిస్తున్నాను. – శ్రీమతి కృష్ణవేణి రెడ్డి, తిరుపతి 49

4. దేవుని ఎరుగని కుటుంబంలో జన్మించి క్రీస్తును రక్షకునిగా నమ్ముకొనిన నానమ్మ గారి ద్వారా రక్షణ పొంది క్రీస్తు పరిచర్యలో ఉన్నాను.
– గ్రేస్ ఆండ్రూస్, రాజమండ్రి 59

5. ఎన్నికలేని నా జీవితాన్ని క్రీస్తు నన్ను వెదికి రక్షించి గొప్ప సేవకై నన్ను ఎన్నుకొని నడిపిస్తున్నారు – పాస్టరు ఎలియాజరు గారు 65

6. అంధకారంలో నుండి ఆశీర్వాదంలోకి నడిపించిన ఆశ్చర్యకరుడు
– రామకృష్ణ, మచిలీపట్నం 73

7. సజీవ సాక్ష్యం. – కొల్లి ప్రసాద్ రెడ్డి గారు. 75

8. నా జీవితంలో ఆచారాన్ని పాటించినా క్రీస్తుతో సన్నిహితంగా జీవించుటకు సాక్షిగా నిలిపారు. – గీతా ప్రసాద్, అమెరికా 86

9. క్రీస్తు నమ్మకమైన ప్రేమతో నన్ను వెదకి రక్షించి ఆత్మ జాలరిగా భారమిచ్చి భూదిగంతాలలో సాక్షిగా నిలిపారు. – పాస్టర్. విజయ్ కుమార్ గారు, కొవ్వూరు 91

10. మత గర్వంతో క్రీస్తును ద్వేషించిన నన్ను క్రీస్తు విశ్వాసుల ప్రేమను బట్టి రక్షణ పొంది సాక్షిగా మారాను. – శిల్ప, లండన్ 95
11. నా రక్షకుడు క్రీస్తు నన్ను వెదకి రక్షించి నా కుటుంబంతో ఆయనను సేవించే ధన్యత నిచ్చారు. – డాక్టరు రామయ్య, అమెరికా 104
12. క్రీస్తు గురించి సాక్ష్యము చెప్పుట కన్నా సాక్షిగా జీవించుట మిన్న, నా రక్షకుని సేవ చేయు భాగ్యం పొందాను. – డాక్టరు గోపాల్ రెడ్డి గారు, పెనుకొండ 108
13. క్రీస్తు రక్షకుడని అనుభవం పొంది నిజమైన ఆనందం క్రీస్తులో ఉందని నమ్మి సాక్ష్యమిస్తున్నాను. –శ్రీనివాస్ కర్రె, విశాఖపట్నం 115
14. క్రీస్తు ప్రేమ నన్ను తాకింది. క్రీస్తును సేవించి ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను. – రూతు, చెన్నై 117
15. క్రీస్తు కొరకు శ్రమపడుట ధన్యతగా తలంచి వెలి వేయబడినను వేదాంత విద్య నేర్చుకొని క్రీస్తు కొరకు సాక్షిగా మారాను. –శ్రీమతి ఎస్తర్ సురేష్, విజయవాడ 124
16. విగ్రహారాధికుడనైన నేను యేసు క్రీస్తును రక్షకునిగా స్వీకరించి సజీవుడని ప్రకటిస్తూ పయనిస్తున్నాను. – హరినాథ్ రెడ్డి, హైదరాబాద్ 128
17. అన్య దేవతలను పూజించే నన్ను క్రీస్తు అద్భుత రక్షణనిచ్చి క్రీస్తును ప్రేమించే కుటుంబంలో చేర్చాడు. – ప్రతిభ హరినాథ్ రెడ్డి, ప్రొద్దుటూరు 131
18. ఎన్నికలేని నా జీవితాన్ని ఉన్నతంగా మలచి అమెరికాలో దైవసేవకునిగా నిలిపిన క్రీస్తుకే నా స్తుతులు. – దాస్ బాబు, అమెరికా 133
19. జ్ఞానవంతులను సిగ్గుపరచుటకు అనామకుడనైన నన్ను వెదకి రక్షించి అత్యున్నత స్థానంలో ఉంచిన క్రీస్తు నా రక్షకుడు. – నిరీక్షణ్, హైదరాబాదు 138
20. క్రీస్తు తెలియని స్థితిలో పరిశుద్ధాత్మడే క్రీస్తు నిజ దేవుడని తెలిపి గొప్ప సాక్షిగా నిలబెట్టిన గొప్ప దేవుడు. – శ్రీమతి శ్యామల సుధాకర్ రావు. నెల్లూరు 145
21. అన్ని మతాలలో ఎక్కడ కనిపించగలడో పరిశీలన చేస్తూ దుష్ట శక్తులను ఆహ్వానించగా సజీవుడగు క్రీస్తు నన్ను రక్షించాడు. – శ్రీమతి నళిని, మద్రాసు 148
22. క్రీస్తు ప్రతి అవసరాన్ని ఆయన ఐశ్వర్యం చొప్పున తీర్చగలడని నా జీవితమే సాక్ష్యం. – జార్జి గారు, ఎర్నాకులము 150
23. చిరిగిన వ్యర్థ జీవితాన్ని మార్చి తన బిడ్డగా చేసుకున్న నా రక్షకుడైన యేసుకు సాక్షిగా జీవిస్తున్నాను. – రాజేష్ నాంపల్లి, సామర్లకోట 153

24. సంతానం లేక చింతతో ఉండగా క్రీస్తు నాకు బిడ్డలను ఇచ్చి ఆయనను సేవించే ధన్యత ఇచ్చారు. – శాంతి మాల, విజయవాడ 160

25. కఠినమైన శోధనల ద్వారా గొప్ప సాక్షిగా ప్రభువు నన్ను నిలబెట్టి కుమారుని విషయంలో గొప్ప అద్భుతము చేసిన ప్రభువు ఆశ్చర్యకరుడు.
– శ్రీమతి మేరీ రత్నం, ఖమ్మం 163

26. అగ్ర కులంలో జన్మించి పూజలు చేసే మాకు క్రీస్తు ఏకైక దేవుడు అని తెలుసుకున్నాము. ఆత్మల జాలరిగా మార్చాడు. – కోడూరు అనూష యం.డి. అమెరికా 171

27. క్రీస్తును ద్వేషించిన నన్ను ప్రేమించి రక్షణానుభవాన్నిచ్చి ఆత్మ జాలరిగా మార్చారు.
– శ్రీ ఆశీర్వాదం గారు, గుంటూరు 174

28. అవిధేయురాలిగా ఉన్న నా జీవితాన్ని మార్చి అనేక ప్రమాదాల ద్వారా కృపను కనబర్చి ఆత్మల జాలరిగా మార్చిన క్రీస్తు నా రక్షకుడు.
– దెబోరా స్నేహలత, హైదరాబాదు 176

29. పలు భయములు చుట్టుకొనగా నాకు అభయమిచ్చి నిరీక్షించుట నేర్పారు.
– సజ్జా సుప్రియ, విజయవాడ 180

30. అన్ని భయాల నుండి విడిపించు క్రీస్తు నా ప్రభువు రక్షించి కాపాడారు.
– సజ్జా సుచరిత, విజయవాడ 182

31. భయంకర కరోనా తెగులు ఆవరించగా ఆస్పత్రిలో ఏకాకిగా ఉండగా నా రక్షకుడు క్రీస్తు ఒక వ్యక్తి ప్రార్థన ద్వారా రక్షించారు.
–మిస్టర్ లి నదర్, ఐర్లాండ్, అమెరికా 184

32. ఆందోళన పరిస్థితులలో దేవుని భద్రత ఆశీర్వాదము ఇచ్చువాడని నారక్షకుని గురించి సాక్ష్యమివ్వగలను. – మూర్తి/దానియేలు, కల్వరి లవ్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ 187

33. సనాతన హిందువుగా బాల్యం గడిపిన నేను క్రైస్తవ స్నేహితుని ద్వారా సజీవుడైన రక్షకుని కనుగొన్నాను. – శ్రీ శౌరి రాజన్ గారు, మద్రాసు 189

34. నవ్వుల రాజ్యానికి రారాజుగా మారిన జాని క్రీస్తు రాజ్యానికి ఆత్మల జాలరిగా మారాడు. – జాని లివర్ 192

35. నేను నమ్మిన రక్షకుడు సజీవుడు చీకటి నుండి వెలుగులో నడిచే కృపను ఇచ్చి రక్షించి నడిపిస్తున్నారు. – శ్రీమతి సరస్వతి, న్యూయార్కు 195

36. కష్ట సమయంలో నా భర్త సోదరి క్రీస్తును పరిచయం చేయగా యేసు మా కుటుంబాన్ని రక్షించి అద్భుతాలు చేశారు. – శాంతి, కేరళ 203

37. క్రీస్తు ప్రేమ నన్ను తాకింది. క్రీస్తును సేవించి ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను.
– జక్కయ్య, నిమ్మ గూడెం 207

38. క్రీస్తును గూర్చి తెలియని నన్ను వెదకి రక్షించి సాక్షిగా నిలిపిన ప్రభువుకు నా స్తుతి చెల్లిస్తున్నాను. – బొంతల కృష్ణరామ చంద్రయ్య శెట్టి 210

39. ఇశ్రాయేలు స్తుతులపై ఆసీనుడైన క్రీస్తు వాక్యానుసారముగా ఆయన చిత్తం తెలియజేసి నడిపించారు. – శ్రీమతి సోనియా స్టెల్లా, కర్నెల్ కాలనీ 214

40. సువార్త ప్రకటించే పాదాలుగా నన్ను మార్చి ఆయన సేవలో ఘనపరిచారు.
– బిషప్ డా. ఎలీషా కాలేపల్లి గారు 218

41. నన్ను శ్రమల నుండి రక్షించి కాపాడిన క్రీస్తుకే మహిమ
– మరియ భాగ్యం, విజయవాడ 220

42. సకల రోగాలను సైతాను శక్తులను అరికట్టి బాధల నుండి విముక్తినిచ్చి క్రీస్తు సాక్షిగా నిలిపారు. – మయూరి, మస్కట్ 228

43. చెడు అలవాట్లకు బానిసనై వ్యర్థ జీవితం జీవించే నన్ను క్రీస్తు వెదకి రక్షించారు.
– మాలాద్రి, చీరాల 230

44. పేద స్థితిలో నుండి సంపన్న స్థితికి మార్చి మంచి పనులకై మార్చిన క్రీస్తు.
– నిరంజన్, ముంబాయి 234

45. రక్త స్రావ రోగిని స్వస్థపరచి క్రీస్తు నా విశ్వాసం పెంచారు–శాంతి, ఊటీ 246

46. క్రీస్తు తెలియని జనాంగంలో క్రీస్తు నన్ను వెదకి రక్షించాడు. ప్రేమమయుడని, సజీవుడని సాక్ష్యమిస్తున్నాను. – శ్రీ మాధవ రావు గారు, నర్సరావుపేట 247

47. క్రీస్తు తెలియని జనాంగంలో నుండి క్రీస్తు నన్ను వెదకి రక్షించాడు. ప్రేమమయుడని, సజీవుడని సాక్ష్యమిస్తున్నాను. – శ్రీ మదన్ కుమార్, మల్లూరు 251

48. హతసాక్షి అయిన నాన్నగారి సేవను స్వీకరించి క్రీస్తు కొరకు ఆత్మల జాలరిగా, వినూత్న సేవకై క్రీస్తు నన్ను ఏర్పరచుకున్నారు.
–శ్రీమతి సుధా బాలరాజ్, గుంటూరు 254

49. గుడిపూజారుల గృహంలో జన్మించిన నేను మా తల్లి రోగాన్ని స్వస్థపరచి రక్షణనిచ్చిన క్రీస్తును నమ్మి సాక్షిగా ఉన్నాను.
– శ్రీమతి అన్నంబొట్ల అరుణా గారు, అమెరికా 259

# ప్రియ యేసుని
# నవయుగ సాక్షులు - సాక్షుల పరిచయం

1. **రెవ. వై పృధ్వీ రాజు గారు, గుంటూరు : 9000920205**

తల్లిదండ్రులు విగ్రహారాధికులు. వారికి సంతానం లేనందున క్రీస్తును నమ్ముకోమన్న సలహా మేరకు నమ్మారు. పృధ్వీ రాజు జన్మించగా క్రీస్తు సేవకై అంకితం చేసారు. బాల్యంలో చర్చికి సండే స్కూలుకు క్రమంగా వెళ్ళి మంచి బిడ్డగా జీవించేవాడు. అయితే యవ్వనంలో లోకాశలకు లొంగి పోయాడు. భయంకర ప్రమాదాల వల్ల క్రీస్తు సేవ పిలుపు గుర్తించాడు. ఆత్మ రక్షణ తర్వాత సేవా భారంతో గెత్సెమనె సంఘస్థాపకుడయ్యాడు. సేవలో వింత శ్రమలు ఎదుర్కొన్నారు. భార్య స్త్రీల సహవాసంలో ఘనంగా వాడబడుట గొప్ప ధన్యత నేడు ఘనంగా సేవ చేస్తూ దేవుని మహిమపరుస్తున్నారు.

2. **శ్రీమతి కాసరనేని వసుంధర గారు, హైదరాబాద్ : 9866944577**

గొప్ప విద్యావంతురాలిగా గొప్ప ఆదర్శముతో గృహిణిగా నుండదలచిననూ ఎన్నో తీపి చేదు అనుభవాల నధిగమించిన వీర వనిత. స్నేహితురాలి ద్వారా క్రీస్తుతో పరిచయం కలుగగా క్రీస్తు ఔన్నత్యాన్ని స్వయంగా తెలిసికొని అతి దారుణమైన ఆర్థిక పరిస్థితులలో విభిన్న వ్యక్తుల వ్యక్తిత్వాలను అవగాహన చేసికొని అంచెలంచెలుగా ఎదిగి నేడు వజ్రాల వ్యాపారిగా అత్యున్నతస్థాయికి ఎదిగిననూ దేవునికి పదవ వంతు పైగా యిచ్చు దీవించబడిన అద్భుత సాక్ష్య వివరణ ఆశ్చర్యపర్చగలదు. దేవునిని మహిమపర్చగలదు.

3. **శ్రీమతి కృష్ణవేణి రెడ్డి గారు, తిరుపతి : 9985823127**

విగ్రహారాధనలో జన్మించినప్పటికి దేవుని కృపలో మంచి భక్తి గల భర్తను పొంది ధైర్యంగా క్రీస్తును నమ్మిన సాహస వనిత. క్రీస్తు పరిచర్యలో భర్తతో గొప్పగా సహకరిస్తూ దేవునిని మహిమ పర్చు స్త్రీగా గుర్తింపు పొందారు.

4. **గ్రేస్ ఆండ్రూస్ గారు, రాజమండ్రి : 9059757270**

తల్లిదండ్రులకు ఏకైక కుమార్తెగా జన్మించింది. అమ్మమ్మ, నాన్నమ్మ విగ్రహారాధికులు. విభూతి బొట్టు లేకుండా యిల్లు వదిలేది కాదు. నానమ్మ గారి అక్కగారు సువార్తను నమ్మింది. తాతకు తమ్ముడు వరుస అయిన ఆయనకు

అనారోగ్య పరిస్థితిలో ప్రార్థన ద్వారా స్వస్థత లభించగా నమ్ముకున్నారు. ఆమె నమ్మినందుకు బైబిలు చింపి బాధించారు. బెదిరించారు. తల్లి నమ్మినందున ఆమెతో బాప్తీస్మం తీసికొని క్రీస్తు ప్రేమలో నిలిచారు. ఆమె కోరినట్లు సేవ చేసే భర్తను దేవుడిచ్చారు. యిద్దరూ గొప్ప సాక్షులుగా జీవించు కృపలో నున్నారు.

5. **పాస్టరు ఎలియాజరుగారు : 9494767633**

విజయవాడలో మెస్సియా సహవాసానికి పునాది వేసిన గొప్ప విశ్వాసి. బాల్యంలో దేవదూతలు ఆ పేరు పెట్టారు. బాల్యంలో దేవుడు ఎన్నుకున్నాడు. పూజారులను ప్రశ్నించే హిందువుగా చాలాకాలము గడిపారు. మైకా గనులలో పనిలో చేరారు. పనిలో పరిచయమైన యేసుదాసు గారి హెచ్చరికల ద్వారా స్వయంగా క్రీస్తు దేవుడని తెలిసికొన్నారు. బాబు అస్వస్థత యేసు నామంలో బాగవుట వలన యేసును నమ్మి బాప్తీస్మ అనుభవం పొందారు. అన్యభాషల అభిషేకము ప్రభువిచ్చారు. కరపత్రాలు పంచు సేవ సాక్ష్యం ప్రకటించుటలో ఆనందించారు. ఆత్మల జాలరిగా అనేక ప్రాంతాలలో సేవలో కొనసాగుతున్నారు. మెస్సియ్యా సహవాసంలో తన కుమారుని సహకారంలో కొనసాగిస్తున్నారు.

6. **రామక్రిష్ణ గారు, మచిలీపట్నం :**

అంధకార జీవితంలో క్రీస్తు వెలుగుని గ్రహించి వెంబడించారు. లారీలు నడిపేవాడు. యాక్సిడెంటు వల్ల భయపడిన స్థితిలో భార్య నమ్మిన క్రీస్తును ఆశ్రయించగా అప్పులు తీరాయి, శాంతి నెమ్మది కల్గింది. పాస్టరు దేవ సహాయంగారి బోధల వల్ల క్రీస్తును నమ్మి బాప్తీస్మం పొందారు. కుటుంబంతో దేవునినే సేవిస్తున్నారు.

7. **కొల్లి ప్రసాద్ రెడ్డి గారు : kolliprasadareddy@gmail.com**

వీరి సాక్ష్య జీవితానికి ఆధారము నాన్నగారైన కృష్ణారెడ్డి గారి తండ్రి గారు. శివపార్వతులను పూజించేవారు. 1937వ సంవత్సరములో కేరళ క్రైస్తవులు వీధి ప్రసంగాలు ద్వారా సువార్త బోధించగా విని నిజ దేవుడు క్రీస్తు అనియు మాట్లాడు శక్తి గల వాడని నమ్మాడు. 3 రోజుల ధ్యానం తర్వాత గొప్ప శక్తితో అన్య భాషలు మాట్లాడు స్థాయికి రక్షణ అనుభవం పాప క్షమాపణ తర్వాత బాప్తీస్మం తీసికొని క్రైస్తవుడయ్యారు. యింట్లో ఆటంకాలు ఎదుర్కొన్నారు. పుట్టిన బిడ్డను సేవ కిస్తానన్నారు. ఆయన కుమారుడే ప్రసాద్ రెడ్డిగారు. 10వ తరగతి వరకు హిందువుగా జీవించారు. సాధు బెన్నీగారి ప్రసంగంలో క్రీస్తును

అంగీకరించారు. రక్షణ స్థిరతకై ప్రత్యేక సందేశాలు స్వీకరించి పశ్చాత్తాపంతో క్రీస్తును క్షమాపణ అడిగి మారుమనస్సు పొంది సాక్షిగా మారాడు. చదువు సాగలేదు. ఏ ఉద్యోగంలో సరిగా స్థిరపడలేదు. అయితే ప్రభువు పిలుపు పొంది వేదాంత విద్యనభ్యసించి సంపూర్ణ సువార్తికుడయ్యాడు.

8. **గీతా ప్రసాద్ గారు, అమెరికా : 601- 203-2806**

క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. మంచి విద్యావంతురాలుగా డాక్టరు కాలేకపోయినా డాక్టరేట్ డిగ్రీ పొందారు. మంచి అలవాట్లు, మంచి స్నేహితులతో అతి గౌరవ కుటుంబంలో జీవితం కొనసాగించారు. మంచి భక్తి గల ఆదర్శాలున్న కోటా ప్రసాద్‌గారు ఫిషరీస్‌లో ఆఫీసరుగా నుండగా ఆయనతో వివాహాన్ని ప్రభువే నిర్ణయించారు. నాన్న, మామగారు చనిపోగా బాబాయి అహరోను గారు పెంచారు. ఇద్దరన్నయ్యలు ఒక అక్క ఉండేవారు. ఆమె భర్త అక్క హెలెన్ గారు ఒక డాక్టరు భార్యగా ఉండేవారు. వారి హెచ్చరికలు అమూల్యమైనవి. తగ్గింపుతో స్త్రీ జీవిస్తూ, పుట్టింటికి, మెట్టినింటికి పేరు తేవాలన్న ఆదర్శము పాటించారు. అమెరికాలో ఉద్యోగిగా స్థిరపడ్డారు. ఉద్యోగంలో ఉత్తమ ఉపాధ్యాయిని పదవులు పొందారు. దేవునిలో జీవిస్తే ఘనతని చాటి చెప్పు సాక్ష్యము వీరిది.

9. **పాస్టరు విజయకుమార్ గారు, కొవ్వూరు : vijaykumar5@gmail.com**

1974వ సంవత్సరంలో స్నేహితుని సలహా పాటించి హాజరైన ప్రార్థనా కూటంలో రక్షణ అవసరత గుర్తించారు. క్రైస్తవులతో పరిచయం లేదు గాని క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ప్రార్థించుట కొనసాగించారు. విద్యార్థుల మధ్య సాక్షిగా జీవించుట కారంభించారు. దైవ భక్తి గల భార్య సహకారంతో సేవ ఫలభరితమై దేశ విదేశాలలో ప్రభువు సాక్షిగా జీవిస్తున్నారు.

10. **శిల్ప గారు, లండను :**

సాక్ష్యమనగా నడవడికను పూర్తిగా మార్చుకొనుట అనే మాట నెరవేర్చుగా పూజలు చేసే హిందూ భక్తురాలు క్రైస్తవులు చూపిన ప్రేమకు స్పందించి క్రీస్తును అన్వేషించి బలమైన క్రీస్తు సాక్షిగా మారింది. విదేశాలలో సహవాసంలో కొనసాగుచున్నారు.

11. **డాక్టర్ రామయ్య గారు, అమెరికా :ramayyaturlapati@gmail.com**

రామయ్య గారు హిందూ కుటుంబంలో జన్మించారు. అత్తగారు స్నేహితుల ద్వారా క్రీస్తును గూర్చి వీరు రక్షణ పొందారు. ఆమె అవిరామంగా వారి కొరకు

ప్రార్థించగా వారిలో క్రీస్తు గూర్చిన ఆలోచనలు ప్రవేశించాయి. క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసంలో ప్రార్థన బైబిలు గూర్చి తెలిసికొనగల్గారు. డాక్టరు కోర్సు పూర్తయి ఉద్యోగిగా స్నేహితులు జల్సాలలో గడిపారు. అశాంతి వల్ల బాధలో వున్నపుడు మేనత్త ద్వారా పరిచయం అయిన దైవజనుడు క్రీస్తు సువార్త బోధించారు. క్రీస్తు నిజ రక్షకుడని నమ్మారు. కుటుంబం క్రీస్తునే సేవిస్తూ సంపూర్ణ సేవలో నుంటున్నారు.

12. **డాక్టర్ గోపాల్ రెడ్డి గారు, పెనుకొండ : kgr1960pkd@gmail.com**

హిందూ సాంప్రదాయాలలో బాల్యం గడిచింది. స్వంత ఆలోచనలతో వ్యర్థ జీవితం జీవించారు. చివరకు ఆధ్యాత్మిక చింతన వల్ల స్నేహితుల హెచ్చరికతో బైబిలు చదివారు. ఏదో వింత ఆసక్తితో క్రీస్తు రక్షకుడని తెలిసికొన్నారు. 1982లో పాపాలు ఒప్పుకొని రక్షణానుభవం పొందారు. క్రీస్తును నమ్మినందున తల్లి ద్వేషించి బాధించింది. యిల్లు వదిలి పేదరికం అనుభవించారు. మోజెస్‌గారి వంటి భక్తులు ఆదరించారు. సేవలో నమ్మకంగా సాగిపోయారు. నేడు గౌరవ మర్యాద సంతృప్తి గొప్ప ఆశీర్వాదంతో దేవుని సేవిస్తున్నారు.

13. **శ్రీనివాస్ కర్రె గారు, విశాఖపట్నం :**

హిందూ కుటుంబములో జన్మించారు. 7మంది తోబుట్టువులలో మధ్యవాడిగా జన్మించారు. చదువుపై ఆసక్తి లేదు. చదువు నిమిత్తము క్రైస్తవ సంస్థలో చేరారు. క్రీస్తు గూర్చి విన్నారు. వివాహం తర్వాత వారి యిల్లు దర్శించి సువార్త బోధించిన వెంటనే భార్య క్రీస్తును నమ్మింది. ఆ యింటిలో అందరి రక్షణకై పాటు పడింది. కుటుంబమంతా రక్షకుడిని స్వీకరించి సేవిస్తున్నారు.

14. **రూతు గారు, చెన్నై : 6381285184**

ఉన్నత వంశంలో జన్మించారు. భర్త కేవలము క్రీస్తును నమ్మినందున ఆమెకు బిడ్డలకు దూరమైపోగా వంటరి జీవితంలో బిడ్డను కోల్పోయి, అనేక ఆర్థిక యిబ్బందులనెదుర్కొంటూ తన కుమారుడు అభిషేకము పొంది దైవసేవలో కొనసాగుచుండగా దేవునిని సేవిస్తూ సాగిపోతున్నారు.

15. **శ్రీమతి ఎస్తేరు సురేష్ గారు, విజయవాడ : 8328125314**

నిష్ట గల పూజారుల వంశంలో జన్మించింది. అక్క, తమ్ముడు తోబుట్టువులుగా పూజలు చేసేవారు. పూనకం వచ్చిన స్త్రీ పరీక్షలో విజయమని చెప్పగా నమ్మింది. గాని పరీక్ష ఫెయిల్ అయింది. ఆ రోజుల్లో అక్క స్నేహితురాలు కమల క్రీస్తును

గూర్చి పరిచయము చేసింది. భారంతో ప్రార్థించగా యెషయా 45:36 వాక్యం ద్వారా విశ్వాసం స్థిరపర్చారు. కుటుంబం క్రీస్తును నమ్మగా ఆ ఊరివారు వెలివేసారు. చాల బాధలు పడి క్రీస్తులో స్థిరపడి వివాహం తర్వాత సేవలో నున్నది.

16. **హరినాథ్‌రెడ్డి గారు, హైదరాబాద్ : paulharinath@gmail.com**

హైందవ కుటుంబములో జన్మించాడు. 17సం. యవ్వనుడగు వరకు క్రీస్తు ఎవరో తెలియనివాడుగా జీవించాడు. 1999వ సంవత్సరములో ఇంటరులో నుండగా క్రైస్తవ స్నేహితుడు మందిరానికి క్రీస్తు ప్రార్థనాలయానికి ఆహ్వానించాడు. ఆ ప్రాంతంలో అందుకున్న సందేశాల ద్వారా క్రీస్తు రక్తం పాపాలు క్షమించేది బ్రతికించేదని గుర్తించి రక్షణానుభవం పొంది సాక్షిగా జీవిస్తున్నారు. స్వీయానుభవం పాటల రూపంగా తెల్పి గొప్ప సాక్షిగా జీవిస్తున్నారు.

17. **ప్రతిభ హరినాథ్ రెడ్డి గారు, ప్రొద్దుటూరు :**

హిందూ సాంప్రదాయాలలో పెరిగింది. మరణమంటే చాల భయముండేది. కాలేజీలో చేరిన కాలంలో ఒక వృద్ధురాలు క్రీస్తును గూర్చి తెల్పింది. దగ్గరున్న విద్యార్థులంతా శ్రద్ధగా వినేవారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించుటను గూర్చి తెలుసుకొన్నది. పశ్చాత్తాపంతో క్రీస్తును చేరి ప్రార్థించి మారుమనస్సు పొందింది. 2001, జనవరి 25వ తేదీ మరపురాని రోజు. మరణ భయము తొలిగి పోయింది. స్తుతి మహిమ సదా దేవునికేనని క్రీస్తు గూర్చి ప్రతిచోట సాక్షిగా జీవిస్తూ భర్త కుటుంబముతో కలిసి విశ్వాసులుగా జీవించి ఆదర్శంగా నున్నారు.

18. **నారాయణ దాస్ గారు, అమెరికా : 215-285-7176**

పూర్తి పేరు నారాయణ దాస్. హిందూ దేవుళ్ళను పూజించేవారు. స్కూలులో పాఠాలు చెప్పు టీచరు సండే స్కూలు నడిపే వారు. క్రీస్తుతో పరిచయం ఏర్పడింది. తర్వాత డిప్లమో చదివి ఆ తర్వాత ఇంజనీరుగా నిలిచారు. ఒక స్నేహితుని చెల్లితో ప్రేమలో పడి విఫలమై నిరాశ చెందగా దేవుడు ఆదరించి విశ్వాస జీవితంలో నిలబెట్టారు. ఎన్నో అనుభవాల తర్వాత వివాహము, బిడ్డలు పొందాక క్రీస్తు సేవకు పిలుపు పొందుటకు ముందు రక్షణ స్థిరత కల్గి నేడు సేవకునిగా ప్రభువు పని కొనసాగిస్తున్నారు.

19. **నిరీక్షణ్ గారు, హైదరాబాద్ : nireekshann87@gmail.com**

అతని తల్లిదండ్రులకు యిద్దరు పుట్టి మరణించగా మూడవ బిడ్డకు నిరీక్షణ్ అని

పేరు పెట్టారు. తల్లిదండ్రులకు విద్య లేదు. చదువుకొనే రోజుల్లో అకస్మాత్తుగా నాన్న మరణించాడు. తల్లికి చదివించే స్థితి లేదు. చిన్న పనులు చేస్తూ పోస్టర్లు నోట్సుగా చేసుకొని చదువుకొనేవాడు. ఆయన లెక్చరరు తోట పనులు చేయించుకొని డబ్బులు హస్టలు ఫీజు కట్టేవారు. బైబిలు పరీక్షలు పెట్టి బహుమతులు యిచ్చేవారు. సినిమాల పిచ్చి ఉండేది. సెలవులలో సువార్త కూటాలకు ఆహ్వానించగా దైవవాక్యం చూచి ఆసక్తి కల్గి క్రీస్తును రక్షకునిగా స్వీకరించాడు. గొప్పగా దేవుని దీవెనలు పొంది మూడు సంస్థలకు అధికారిగా నేడు సాక్షిగా జీవిస్తున్నాడు.

20. **శ్రీమతి శ్యామలా సుధాకర్ గారు, నెల్లూరు : 9901514830**

అన్య కుటుంబంలో పూజారులుగా నున్న పితరుల ఆచారంలో నుంటూ గొప్పగా ఉద్యోగము చేస్తున్న యింజనీరు గార్కి భార్యగా నిలిచింది. త్రాగుబోతుగా అధిక ఆర్థిక లోపాలతో కన్నీటి లోయలో అతి గుట్టుగా బిడ్డలను పెంచుకొన్నది. అద్భుతంగా క్రీస్తును నమ్మి ఆశ్రయించి బిడ్డలను భక్తిలో పెంచుకొనగా ఒక కుమారుడు లండన్‌లో, ఒక కుమార్తె బెంగుళూరులో స్థిరపడ్డారు. భర్త అకాల మరణంతో ఆమె కూడా యిటీవల కోవిడ్ కాలంలో కాలం చేసారు. గొప్ప విశ్వాసి.

21. **శ్రీమతి నళిని గారు, మద్రాస్ :**

తల్లిదండ్రుల ప్రేమకు దూరమయినాడు. దుష్ట వక్తులు ఆవరించాయి. భర్త వదిలి పోయారు. దయ్యాల నిలయమయినపుడు క్రీస్తు భక్తులు ప్రార్థన ద్వారా రక్షించారు.

22. **జార్జి గారు, ఎర్నాకులం :**

బాల్యంలో తల్లిని పోగొట్టుకొని అమ్మమ్మ దగ్గర పెరిగాడు. అమ్మమ్మ పెంతుకోస్తు విశ్వాసి. అస్సాం నుండి యవ్వనములో బొంబాయి చేరి దురభ్యాసాల పాలయ్యాడు. డబ్బు లేని స్థితిలో 100రూ. దొరికాయి. పాతరోజుల్లో అమ్మమ్మ భక్తితో పెంచిన స్థితి జ్ఞాపకము రాగా పశ్చాత్తాపంతో ప్రార్థించి క్రీస్తు స్వరం వినే కృప పొందాడు. అక్కడ చర్చివారు వేదాంత విద్యకై ప్రోత్సహించి చదివించారు. గుండె జబ్బు వల్ల ప్రార్థించగా జోసెఫ్ పాస్టరు గారి నమ్మకమైన ప్రార్థనల ద్వారా స్వస్థత పొంది కుటుంబంతో దేవుని సేవిస్తున్నాడు.

23. **రాజేష్ నాంపల్లి గారు, సామర్లకోట :**

ఆయన నివసిస్తున్న ప్రాంతంలో రాడికల్స్ ఉండేవారు. ధనవంతుడనే గర్వంతో పొరపాట్లు చేస్తూ జైలుకి వెళ్ళినా విడిపిస్తారనే ధీమాతో జీవించాడు. పాస్టర్లను బాధించేవాడు. ఒకసారి జైలుకు వెళ్ళగా బెయిలు రాలేదు. బలహీనుడై రక్తము కక్కాడు. 23 రోజులు జైలులో గడిచింది. కొందరు ఖైదీలు రోజూ ప్రార్థించుట విన్నాడు. ఆ రాత్రి దీనంగా దేవుని ప్రార్థించాడు. జడ్జిగారు దయ చూపారు. దురలవాట్లన్నిటికీ దూరమయ్యి నేడు క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాడు.

24. **శాంతి మాల గారు, విజయవాడ :**

హిందూ కుటుంబములో నుండి బిడ్డలు లేక 7 సంవత్సరాలు గొడ్రాలిగానున్న ఆమె పట్ల దేవుడు గొప్పవాడు సంతానమిస్తాడన్న సువార్త వినగా క్రీస్తును నమ్మి చూస్తానని ఆశ్రయించింది. పాస్టరు ఎలియాజరు గారి ఆదరణ సందేశాలు ఆమెను బలపర్చాయి. భర్త గుండె జబ్బు సమయంలో అద్భుతంగా కలల ద్వారా జవాబు పొందింది. కుమారుని ప్రమాదస్థితి తప్పించిన దేవునికి నమ్మకమైన సాక్షిగా జీవించుచున్నది.

25. **మేరీ రత్నం గారు, ఖమ్మం : 9618599211**

ప్రభువుని ఎరుగని స్థితిలో క్రైస్తవ వ్యక్తిని వివాహం చేసికొన్నారు. అంగ వైకల్యంలో పుట్టిన బిడ్డ 4 సంవత్సరాలుగా చలనం స్వరం లేని స్థితిలో ప్రార్థన నూనె త్రాగి కొన్ని నెలలు ప్రార్థించగా బాబులో మార్పు కలిగింది. ప్రభువుతో పరిచయము అతి సన్నిహితం కాగా దైవ దర్శనాలతో పాటు దేవుని స్వరం వినే భాగ్యము లభించింది. పరలోక దర్శనాలు యూట్యూబుల ద్వారా క్రీస్తుకు సాక్షిగా నిలిచారు. బాబు సంపూర్ణ స్వస్థత జీవ సాక్ష్యము నేడు అనేక వేల మందిని దైవ సేవలో చేర్చు విశ్వాసిగా నున్నారు.

26. **డాక్టర్ కోడూరు అనూష యం.డి. గారు, అమెరికా :**

ఆమె క్రీస్తును అంగీకరించు అనుభవంలో క్రీస్తు ప్రేమను కనపరచిన స్నేహితురాలి సాక్ష్య జీవితం ప్రభావితము చేయు ఫలితమే ఆమెను స్పందింప చేసింది. ఆత్మీయంగా బలపర్చిన పాస్టరు గారి కోడలుగా దేవుడు దీవించారు. చాల పరీక్షలు వ్రాసి డాక్టరుగా అమెరికాలో స్థిరపడు కాలంలో క్రీస్తు ఆమెకు తోడుగా నిలిచారు. ఆయన నమ్మిన వారికి దీవెనలు మెండుగా నిచ్చి ఆనందపర్చగలరని ఆమె సాక్ష్యము వివరించింది.

27. **శ్రీ ఆశీర్వాదం గారు, గుంటూరు :**

హిందూ కుటుంబంలో జన్మించలేదుగాని క్రీస్తు తెలియని స్థితిలో జీవించారు. క్రీస్తును నమ్మిన వారిని చూస్తే అసహ్యము కలిగేది. ఒక వృత్తిలోనుండగా ఆయన ఉపయోగించిన కారు దొంగిలించబడింది. అతనే దొంగగా ఎంచి పోలీసులు బంధించారు. అన్య దేవతలను పూజించేవారు. తల్లి క్రీస్తును నమ్మిన విశ్వాసి. ఆమె మాటలు జ్ఞాపకమునకు రాగా కన్నీటితో ప్రార్థించి క్షమాపణ అడిగాడు. విడుదల నొందగా నూతన మనస్సుతో జీవిత మారంభించాడు. అతని మార్పు చెందిన జీవితాన్ని గూర్చిన సాక్ష్యం చెప్పుచూ దేవుని మహిమ పర్చుచున్నాడు.

28. **దెబోరా స్నేహలత గారు, హైదరాబాద్ :**

తల్లిదండ్రులు క్రైస్తవులు గనుక క్రీస్తును ఎరిగి హెబ్రోను సహవాసంలో ఆత్మీయులుగా విశ్వాసం కాపాడుకున్నారు. తల్లిని కోల్పోయింది. వివాహాలు నలుగురు తోబుట్టువులకు జరిగాయి. అనేక ప్రమాదాలు ఎదుర్కొన్నది. చివరకు రెండవ ప్రమాదం కాలంలో క్రీస్తు పరిచర్య చేయాలని ప్రభువు తెలుపగా సమ్మతించలేదు. మూడవ ప్రమాదంలో స్వరంతో మాట్లాడి సేవా పిలుపు నందుకొన్నది. ఎట్టి సేవ చేయాలని ప్రశ్నించగా వివరించారు. సండే స్కూలు పరిచర్యను అందించగా ఘనమైన సేవ కొనసాగిస్తున్నారు.

29. **సజ్జా సుప్రియ గారు, విజయవాడ :**

దైవ జనుడైన సజ్జా రత్నకుమార్ గారి రెండవ కుమార్తెగా జన్మించారు. అమెరికాలో చదువుచున్నది. విజయవాడకి వచ్చి అనుభవ సాక్ష్యం వివరించింది. కనిపెట్టి ప్రార్థించి అనుభవాన్ని ప్రభువు నేర్పారు. క్లుప్త సాక్ష్య వివరణ.

30. **సజ్జా సుచరిత గారు, విజయవాడ :**

అన్ని భయముల నుండి విడిపించువాడు సాక్ష్యము క్లుప్తంగా తెలిపింది. గుడ్‌ఫ్రైడే ఈస్టరు మధ్య గల శనివారు మౌనం గూర్చి వివరంగా అనుభవపూర్వకంగా తెలిపి సాక్ష్యం వివరించింది.

31. **మిస్టర్ లి నదర్ గారు, ఐర్లాండ్, అమెరికా :**

ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వ్యాధితో ఆస్పత్రి పాలై అతి దీన స్థితిలో ఒంటరియై కన్నీటితో ప్రార్థించగా దేవుడు పని వాని రూపంలో గదిలోకి వచ్చి

ఆదరించి ప్రార్థించాడు. ఆకలిగొనగా ఏదైన మంచి భోజనం కోరగా అదే వ్యక్తి మనస్సులో కోరిన పదార్దాలు తెచ్చి ఆశ్చర్యపర్చాడు. అడుగుడి యిస్తానన్న వాగ్దానం దేవుడు నెరవేర్చాడు.

32. **మూర్తి / దానియేలు గారు, కల్వరి లవ్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ :**

స్నేహితులలో ఒకరికి భయంకర వ్యాధి రాగా మూర్తి గార్ని కూడ అనుమానించగా తీవ్ర ఆందోళనలో క్రీస్తును ఆశ్రయించాడు. దేవుని చిత్తము గ్రహించాడు. దైవజనుని ఆశ్రయించగా ఆయన హెచ్చరికలు ప్రార్థనలు నిరాశను జయించు ధన్యత కల్గించగా నేడు విశ్వాసిగా సాక్షిగా జీవిస్తున్నారు.

33. **శ్రీ శౌరి రాజన్ గారు, మద్రాసు :**

గొప్ప విద్యావేత్తలు గల పూర్వీకుల చరిత్ర గల వంశంలో జన్మించారు. తల్లి జ్ఞానం గల విద్యావంతురాలు. స్నేహితుని ప్రభావంలో క్రీస్తు గొప్పతనాన్ని గ్రహించాడు. అతను ఆహ్వానించిన ప్రార్థనా సమావేశాలలో భక్తసింగు గారి ప్రసంగానికి హృదయం తీవ్రంగా స్పందించింది. తుఫానును గద్దించు శక్తి గల క్రీస్తును ఆశ్రయించాడు. అనేక ప్రాంతాలు దేశాలు సంఘాలు దర్శిస్తూ క్రీస్తుకై బలమైన సాక్షిగా జీవిస్తూ ఆనందిస్తున్నారు. ఆయన క్రీస్తు సేవలో జీవితాన్ని అంకితం చేసుకొని క్రీస్తే నిజ రక్షకుడు అని అన్యుల మధ్య గణనీయంగా ప్రకటిస్తూనే ఉన్నారు.

34. **జానీ లివర్ గారు :**

తండ్రి ప్రకాశం గారు ముంబాయిలో హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ సంస్థలో కార్మికునిగా పని చేసేవారు. డబ్బు చాలక చిల్లర పనులు చేస్తూ 7వ తరగతిలో చదువు ఆపివేసాడు. ఆదివారాలు ఆరాధనకు వెళ్ళేవాడు. నిరాశలో ఆత్మహత్య ప్రయత్నం చేసి కుటుంబము జ్ఞాపకం వచ్చి మానుకున్నాడు. హాస్య నటునిగా సినిమాలో చేరి రాణించాడు. కుమారునికి వింత వ్యాధి ద్వార క్రీస్తును ప్రార్థించి అద్భుత స్వస్థత పొందాడు. నేడు క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నారు.

35. **శ్రీమతి సరస్వతి గారు, న్యూయార్క్ : sarasa31@yahoo.com**

ఆమె అమెరికా రాకముందుగా విగ్రహాలను విపరీతంగా పూజించేవారు. పుస్తక పఠనంలో ఆసక్తి ఉండేది. దయ్యాల పుస్తకాలు చదివి భయపడగా తల్లి వేదాంత పుస్తకాలు చదువమని తెల్పింది. ఒకసారి కరపత్రం క్రీస్తు గురించి దొరకగా చదివింది. ప్రకటన 3:20 తలుపు నొద్ద నిలచి తట్టుచున్న ప్రభువును గూర్చి

గ్రహించింది. స్నేహితుల సహాయంతో చర్చికి వెళ్ళింది. భక్తసింగ్ గారు మోకరించి ప్రార్థించుట వింతగా తోచింది. తనలో భయం పోయింది. వివాహము బిడ్డలు పొందింది. పెద్ద బాబుకు రక్త క్యాన్సర్ వ్యాధి వల్ల బాధలో నుండగా బైబిల్ ఎవరో యివ్వగా చదివింది. దర్శనం పొంది బాబుకు స్వస్థత చేకూరింది. ఆమెలో క్రొత్త విశ్వాసం రక్షణ బాప్తీస్మం అనుభవాలలో స్థిరపడి బిడ్డలను రక్షించుకున్నారు. భర్త యిపుడే ఆసక్తితో ఉంటున్నారు. డాక్టరుగా ఆమె సహకారిగా అమెరికాలో విశ్వాసిగా జీవిస్తూ ఉన్నారు.

36. **శ్రీమతి శాంతి గారు, కేరళ :**

పూజారి వంశంలో శాంతి జన్మించింది. హిందూ సాంప్రదాయంలో వివాహ మయింది. భర్త సోదరి క్రీస్తును నమ్మింది. 1980లో వివాహం తర్వాత శ్రమలు అధికమయినపుడు ఆమె భర్త సోదరి క్రీస్తును నమ్మింది. ఆమె ఈ క్రీస్తు ప్రేమను తెల్పి నమ్మకోమని సలహా చెప్పగా నిరాకరించింది. కాని అశాంతి ఎక్కువయింది. చివరకు ఆడపడుచు నమ్మిన క్రీస్తును కోరి పాస్టరు గారితో ప్రార్థనలో పాల్గొన్నది. విశ్వాసం ఏర్పడి రక్షణ పొంది మంచి భక్తితో స్థిరపడింది. భర్తను ప్రభువు విశ్వాసంలోకి నడిపించింది. క్రీస్తును నమ్మి క్షమాపణ కోరి ప్రభువుని చేరారు. ఆమె విశ్వాసిగా ఉంది.

37. **జక్కయ్య గారు, నిమ్మగూడెం :**

అధిక పూజలు చేస్తూ దండకాలు వల్లిస్తూ మాంత్రిక పూజలు చేసేవాడు. స్త్రీలను వశం చేసికొనే మంత్రాలు వల్లించి చాల డబ్బులు సంపాదించేవాడు. డాక్టర్లు పెండ్లికి యోగ్యుడను కాదని చెప్పారు. వ్యసనాలకు బానిసగా ఉండేవాడు. ఒక సంఘ పెద్ద ఇచ్చిన కరపత్రం ద్వారా యెషయా 53 ద్వారా ఆయన గాయాలు స్వస్థత నిస్తాయని నమ్మాడు. 1991లో పాపాలు ఒప్పుకొని క్షమాపణ రక్షణ ద్వారా క్రీస్తు బిడ్డగా మారాడు. ప్రభువు దర్శనాలు స్వస్థతా వరాన్ని యిచ్చారు. సంపూర్ణ సేవలో కొనసాగుచున్నాడు. పూర్తి స్వస్థతలు వివాహం బిడ్డలతో దేవుని సాక్షిగా జీవిస్తున్నాడు.

38. **బొంతల కృష్ణరామ చంద్రయ్య శెట్టి గారు :**

హిందూ సాంప్రదాయంలోనే జీవించారు. చదువులో మొద్దుగా ఉండేవాడు. అన్ని దేవాలయాలు భక్తితో దర్శించేవాడు. గోడ మీద బైబిలు వాక్యం ఆలోచింప

జేయగా క్రీస్తును వెదకి కనుగొని వెంబడించాడు. 40 సంవత్సరాల వయసులో బైబిలు పొందాడు. బైబిలు సందేశాలను తర్జుమా చేయు సేవలో 40 ఏళ్ళు గడిపాడు. క్రీస్తే నిత్యజీవమిచ్చు వాడని సాక్షమిస్తూ క్రీస్తు కొరకై జీవిస్తున్నాడు.

39. **శ్రీమతి సోనియా స్టెల్లా గారు, కర్నెల్ కాలనీ :**

క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. బాల్యంలోనే క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. అసాధ్యమైన పరిస్థితుల్లో ప్రార్థించి విదేశంలో ప్రవేశించుట వాగ్దానము కీర్తనలు 147:4, యెష.50:21, 1 సమూయేలు 12:24 చివరిగా కీర్త. 32:8 ఆధారంగా క్రమంగా అత్యున్నత స్థాయిలో ఆధ్యాత్మికతలో యిహలోక అంతస్తులో నిలిపి దీవించారు.

40. **బిషప్ డాక్టర్ ఎలీషా కాలేపల్లి గారు : 9885250405**

సనాతన హిందూ సాంప్రదాయాలు గల కుటుంబములో జన్మించిననూ ఎవరో సువార్త చెప్పిన ఫలితంగా క్రీస్తును తెలిసికున్నారు. ధవళేశ్వరంలో సంఘం స్థాపించారు. 2000 మందికి పైగా బాప్తీస్మంలిచ్చు ఆత్మ జాలరిగా మారారు. ఆధ్యాత్మిక రంగాలలో కృషి చేస్తూ అవార్డులు పొంది గుర్తింపు గల పరిచర్య చేసారు. కుమారుడు నేడు సేవ కొనసాగిస్తున్నారు.

41. **మరియ భాగ్యం గారు, విజయవాడ : 9704757967**

దేవునిని ఎరిగిన కుటుంబంలో జన్మించి భక్తితో ఉండేది. వివాహము దుర్గారావు గారితో అన్యునిగా ఉండగా జరిగింది. చేతబడి వల్ల బాబు కాళ్ళు పడిపోయి నడువలేని స్థితికి చేరాడు. దైవజనుల ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. భర్త లేవలేని స్థితిలో మరలా ప్రార్థించగా స్వస్థత, సేవ యిచ్చారు. నక్సలైట్ ప్రాంతంలో సేవ చేసారు. దేవుడు శ్రమలలో స్వరంతో మాట్లాడేవారు. ఆమె భర్త మరణము, పెద్దబాబు, చిన్నబాబు వేదాంత విద్యలో శ్రద్ధ చూపి మంచి విశ్వాసులై సేవ కొనసాగిస్తున్నారు.

42. **మయూరి గారు, మస్కట్ :**

హిందువుగానే జీవించిన రోజుల్లో అమ్మ అకాల మరణము, చేతబడి శక్తుల ప్రభావమన్నారు. నాన్న అమ్మ లేని బెంగతో మరణించారు. 12సం॥ వయస్సులో ఒంటరిగా జీవించింది. అనారోగ్యం పాలవ్వగా ఒక క్రైస్తవ స్త్రీతో పరిచయం కల్గింది. క్రీస్తే రక్షకుడని నమ్మింది. మంచి భర్తను పొంది సాక్షిగా జీవిస్తుంది.

43. **మాలాద్రి గారు, చీరాల :**

మాలాద్రి గారు తల్లిదండ్రులకు 14సంవత్సరముల వరకు సంతానం లేనందున చాల హిందూ పూజలు చేసేవారు. తండ్రి తమిళనాడులో ఉద్యోగిగా ఉండేవారు. చాలాకాలం తర్వాత పుట్టిన బిడ్డ గనుక ప్రత్యేకంగా పెంచి కోరినది యిచ్చేవారు. తీవ్ర వ్యసనాలకు బలయ్యారు. జైలుకు వెళ్ళగా డబ్బులిచ్చి విడిపించ గలరని ధీమాతో జీవించే రోజుల్లో ఒక విశ్వాసి మేనత్త కూతురైనందున పెండ్లి చేశారు. ఓర్పుతో సహించేది. వాక్యం చదివి వినిపించేది. చర్చికి కూడా మెల్లగా నడిపించగా క్రీస్తు గురించి తెలిసికొన్నాడు. అతని తల్లికి ఆమె తల్లికి సరిపడక గొడవల వల్ల ఆయన భార్య ఆత్మహత్య చేసికొంది. కాలిపోయింది. రెండవ వివాహం చేసికొన్నారు. ఆయన స్థితి నెమ్మది నెమ్మదిగా మారింది. భార్యకు వింత వ్యాధి రాగా ప్రార్థన ద్వారా స్వస్థత లభించగా దేవుని సేవకు సమర్పించుకొని కొనసాగుచున్నారు.

44. **నిరంజన్ గారు, ముంబాయి :**

అతని నాన్న మరణించగా తల్లి బాగా చదువుకో అని వాగ్దానం చేయించగా చాల గొప్పగా చదువుకోగల్గాడు. ప్రేమలో ఓడిపోయాడు గాని తల్లి అన్యాయంగా ఒక ధనవంతుని మాయలో అబద్ధ నేరానికి అవమానంతో ఆత్మహత్య చేసుకొన్నది. డబ్బు లేనందువల్ల బాధలు తట్టుకోలేక ఏదో అడ్డదారిలో సంపాదించాలని న్యాయవాద వృత్తిలో అబద్ధ సాక్ష్యాలతో కోట్లు గడించాడు. వ్యాధిగ్రస్తుడై వ్యసనాలకు బానిసయ్యాడు. పనిమనిషి గౌరమ్మ ప్రార్థనలు స్నేహితుని ప్రేమ హెచ్చరికలతో మారు మనస్సు పొంది విశ్వాసిగా సంఘ సంస్కరణలు చేస్తూ అనాధలకు ఆదరణగా సాక్షిగా జీవిస్తున్నాడు.

45. **శాంతి గారు, ఊటీ :**

ఆమె భర్త రాజు. ఆమెకు రక్త స్రావ రోగం కల్గింది. వ్యాధి నయం చేయుట క్లిష్టమన్నారు. ప్రార్థన విజ్ఞాపన చేయుమని లాజరస్ అయ్యగారిని కోరింది. అద్భుత స్వస్థత లభించగా గొప్ప సాక్షిగా జీవిస్తుంది.

46. **శ్రీ మాధవరావు గారు, నర్సారావుపేట :**

యాజకుల వంశంలో జన్మించి అనేక విగ్రహాలను క్రమంగా పూజించేవారు. 8 సంవత్సరాల తర్వాత పుట్టినందున దేవుళ్ళ పేరు పెట్టారు. అతని తర్వాత చెల్లి

ఆపరేషన్ ద్వారా పుట్టింది. తల్లికి అస్వస్థత ఫిట్స్ వల్ల బాధ పడేది. 14సం. వయస్సులో వివాహమునకు బంధువుల వూరు వెళ్ళగా అమ్మ క్రింద పడింది. అవమానంగా తోచింది. కోమాలోకి వెళ్ళి పోయింది. అమ్మ స్నేహితురాలు క్రీస్తు విశ్వాసి. సువార్త తెల్పింది. రహస్యంగా క్రీస్తును వెంబడించింది. చాలకాలం క్రీస్తును నిరాకరించాడు. అస్వస్థత వల్ల అమ్మ బోధల వల్ల నమ్మి గొప్ప విశ్వాసిగా మారి, చదువుటలో రాణించిన వ్యక్తిలో మార్పు వల్ల తెలివి పొంది గొప్ప స్థితికి చేరి, దేవుని పిలుపు పొంది సంఘ కాపరిగా సేవ కొనసాగిస్తున్నారు.

47. **మదన్ కుమార్ గారు, మల్లూరు :**

హిందువుగా జీవించిననూ నాస్తికుడయ్యాడు. ఉద్యోగరీత్యా కలకత్తా చేరాడు. యిష్టపడి చేసికొన్న స్త్రీ క్రైస్తవ విశ్వాసి గనుక చర్చికి ఆహ్వానించేది. ప్రసంగాల ద్వారా క్రీస్తే రక్షకుడని నమ్మాడు. ఎన్నో సాక్ష్యాలు ఆకర్షించాయి. వ్యక్తిగతమైన దేవుడు క్రీస్తేనని బైబిలు ద్వారా గ్రహించాడు. ఒక మంచి గూర్చి తెలిసికొన్న తర్వాత ఇతరులతో చెప్పకుండా ఉండలేము. నమ్మి అనేకచోట్ల సాక్షిగా జీవిస్తూ విశ్వాస జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

48. **శ్రీమతి సుధా బాలరాజ్ గారు, గుంటూరు :**

ఆమె తల్లిదండ్రులకు ముగ్గురు సంతానము ఆడవారయినను సుధాను సేవ చేయాలని ప్రభువు ప్రోత్సహించగా నాన్నగారు సేవకుని భార్యగా సేవ చేయమని వివాహం చేసారు. అదే రాత్రి దొంగలు వచ్చి నాన్నగార్ని కత్తితో పొడిచి చంపారు. ఆ రక్తం కారిన స్థలంలోనే సంఘమేర్పడగా ఆమె భర్తతో గొప్పగా క్రీస్తును సేవిస్తూ జీవించి భారం భరించి ఆదర్శ మహిళగా సాక్షిగా జీవిస్తున్నారు.

49. **శ్రీమతి అన్నంబొట్ల అరుణా గారు, అమెరికా :**

గుడి పూజారుల గృహంలో పుట్టినప్పటికీ, తల్లి రోగాన్ని స్వస్థపరచి రక్షణనిచ్చిన క్రీస్తును నమ్మి సాక్షిగా జీవిస్తున్నారు. బంధువులు వెలివేసినా, మాట్లాడేవారు లేక పోయినా, వాక్యం ద్వారా ఆదరణ పొందుకునేవారు. దైవజనుడైన వేణు గోపాల్ రెడ్డి గారి ద్వారా పరిచయం అయిన సుధాకర్ గారితో వివాహం జరుగగా ప్రస్తుతం లండన్‌లో స్థిరపడి సాక్షిగా జీవిస్తున్నారు.

# శ్రీమతి గంటా దేవకృపావరం గారి సంక్షిప్త జీవిత చరిత్ర

**యెహోవా ధర్మశాస్త్రము ననుసరించి నిర్దోషముగా నడుచుకొనువారు ధన్యులు ఆయన శాసనములను గైకొనుచు పూర్ణహృదయముతో ఆయనను వెదకువారు ధన్యులు. వారు ఆయన మార్గములలో నడుచుకొనుచు ఏ పాపమును చేయరు కీర్తనలు 119:1-3**



దేవకృపావరం గారి కుటుంబ సభ్యులంగా ఈ దుఃఖసమయంలో మాఆదరణకొరకు మీ విలువైన సమయం వెచ్చించినందుకు మీ అందరికీ ధన్యవాదాలు.

ఈ రోజు మీరు మాతో గడిపే ఈ సమయం మాకు ఎంతో విలువైనది .ఇది మా ప్రియమైన అమ్మ, సోదరి, ఆంటీ, పుట్నీగా పిలవబడి మీలో ప్రతి ఒక్కరిపై కురిపించిన నిస్వార్థ ప్రేమకు నిదర్శనం. ఆమె హఠాన్మరణం వలన ఎంతో దుఃఖిస్తున్నా, ఆమె తన సృష్టికర్త ఎదుట ఖచ్చితంగా సంతోషంగా ఉన్నారనే విశ్వాసం మాకు ఎంతో సంతోషాన్నిస్తుంది. కాబట్టి ఆమె జీవితాన్ని సెలబ్రేట్ చేసుకోవడం, మరీ ముఖ్యంగా ఆమె చివరి వరకు పంచిన ఆనందం, ప్రేమను గూర్చి దేవుని స్తుతించడం సమంజసమే.

సామర్లకోటలో దివంగత శ్రీ జాన్ గంటా దివంగత శ్రీమతి సంతోషమ్మ గంటా దంపతులకు జన్మించిన దేవకృపావరం గంటా తొమ్మిది మంది తోబుట్టువుల కుటుంబంలో మూడో కుమార్తె. ఆమె తల్లిదండ్రులు, తోబుట్టువులు మరియు ఆమె ప్రియమైన వారందరిచే "పుట్నీ" లేదా "పుట్టినోడు" అని ప్రేమగా పిలువబడేవారు. చిన్నప్పటి నుండి ఆమె గొప్ప క్రీడాకారిణిగా, క్రియాశీలకంగా, చురుకుగా ఉండేవారు. ఆమె లో నిజమైన అందం ఉన్నది. ఆమె చీర ధరించడంలో పరిపూర్ణత మరియు హై హెయిర్ బన్ ఆమె సిగ్నేచర్ స్టైల్ గా మారింది. ఆమె నాట్యం, వంట, తోటపని,

క్రీడలు మరియు ఆతిథ్యంలో నిష్ణాతులు. ఆమె డ్రమ్ వాయించడం, కంజరి, ఆశు గానంతో, ఆమె గంటా యొక్క ప్రతి సమావేశాన్ని ఉత్సాహంతో నింపారు.

ఆమె తన తండ్రి హెడ్ మాస్టర్‌గా పనిచేసిన వుయ్యూరులోని CBM స్కూల్ లో ఎలిమెంటరీ స్టడీస్ పూర్తి చేశారు. మచిలీపట్నంలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ఉన్నత పాఠశాల విద్యను కొనసాగించిన ఆమె ఆ తర్వాత ఎస్ ఎస్ సి పూర్తి చేసేందుకు విజయవాడకు వెళ్లారు. ఏలూరులోని డిగ్రీ కాలేజీలో ఏడాది పాటు చదివిన తర్వాత ఆమె తన దృష్టిని తనలోని నైపుణ్యం వైపు సారించాలని నిర్ణయించుకున్నారు. ఆమె క్రీడలపై మక్కువ తో మద్రాస్ లోని వైఎంసీఏ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పిటి కోర్సు చేసారు. ఆమె నిజామాబాదులోను అనకాపల్లిలోను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా పనిచేసారు. పిటి టీచర్ గా పనిచేసేటప్పుడు,బిఎ డిగ్రీ పూర్తి చేయడానికి అనేకసార్లు ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది.

ఈ సమయంలోనే ఆమె తల్లి గంటా సంతోషమ్మగారు ఆమెను ప్రోత్సహించగా ఆమె సోదరుడు గంటా సుధాకరరావు గారు ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు. తల్లి యొక్క ప్రార్థనశక్తి, ఆమె బి.ఎ. గ్రాడ్యుయేట్ గా విజయవంతంగా ఉత్తీర్ణత సాధించటానికి దారితీసింది. దీంతో ఆమె వైఎంసీఏ మద్రాస్ కు తిరిగి వెళ్లి బీపీడ్ కోర్సు పూర్తి చేసేందుకు అదనపు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఆమె ఈ కోర్సులో అత్యుత్తమ విద్యార్థులలో ఒకరుగా మరియు అనేక ప్రశంశలు కూడ అందుకున్నారు.

ఏలూరులో 1975 మే 29న ఆమె, శ్రీ నూతలపాటి సుందరరావు గారికి అంకితమైన భార్యగా మారారు. వివాహానంతరం ఆమె భర్త సుందర్ రావు గారు అమృతవాణిలో పనిచేస్తుండగా హైదరాబాదులో వారితో స్థిరపడ్డారు.

1975లో హైదరాబాద్‌లో ఆమె సికింద్రాబాద్‌లోని మారెడ్‌పల్లిలోని కస్తూరిబా గాంధీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ లో ప్రొఫెసర్‌గా 36 సంవత్సరాల తన ఘనమైన కెరీర్ ను ప్రారంభించారు. ఆమె సృజనాత్మక బోధనా పద్ధతులు, స్ఫూర్తి మరియు ప్రార్థనా పూరిత స్వభావం, ఆమె

సహోద్యోగులు మరియు ఆమె విద్యార్థుల హృదయాలను గెలుచుకున్నాయి. ఆమె తన విద్యార్థులతో జరిపిన సామూహిక ప్రార్థనల వల్ల ఎంతో మంది అభిమానం పొందారు. ఆమె వారికి బోధించడమే కాకుండా, ఆమె చేసిన ప్రతి పనిలోనూ ఆదర్శప్రాయంగా కూడా ఉన్నారు. ఆమె వృత్తి జీవితమంతా, ఆమె అనేక మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, జాతీయ స్థాయి క్రీడలఛాంపియన్ షిప్ సాధించటానికి శిక్షణ నిచ్చారు. ఆమె అద్భుతమైన ప్రదర్శన ను అంతర్జాతీయ క్రీడల క్రైస్తవ మండలి ప్రశంసించింది మరియు గుర్తించింది, దీని ఫలితంగా ఆమె సియోల్ ఒలింపిక్స్ కొరియాలో హాజరు కాగలిగారు.

భార్యగా ఆమె భర్తకు ఎంతో అండగా ఉండేవారు . జ్ఞానవంతులు, వివేకవంతులైన సుందర్ రావు గారు వ్యవస్థాపకులుగా ఉన్నారు. NMDCలో వృత్తిరీత్యా సీనియర్ శాస్త్రవేత్తగా, వారు విజయం సాధించే వరకు, కఠినమైన ప్రయత్నాలు ద్వారా వివిధ వ్యాపార వెంచర్లతో ప్రయోగాలు చేశారు. కాని ఈ ప్రక్రియ అంతటా,ఆయన యొక్క అతిపెద్ద చీర్ లీడర్ మరియు మద్దతుదారు ఎల్లప్పుడూ ఆయన భార్య శ్రీమతి దేవకృపావరం. ఆమె అంత రిస్క్ తీసుకునే వ్యక్తి కాదు కానీ, ముఖ్యంగా ప్రార్థనలో ఆమె అన్ని విధాల ఆయనకు మద్దతు నిస్తూ ఉండేవారు. ఆమె ఆయనను "బుజ్జి" అని ప్రేమగా పిలుస్తు ఉండేవారు, చివరి శ్వాస వరకు ఆయన పట్ల నిస్వార్థమైన ప్రేమ, సేవాభావం చూపించేవారు. రెండు అందమైన రత్నాలు, వాణీ, దీపలు, ఆమె తన దైవిక పెంపకానికి నిదర్శనంగా ఉన్నారు. ఆమె తన కుమార్తెలు ఇద్దరూ కూడా విద్య, క్రీడలు, చర్చి పని లేదా సమాజ సేవ వంటి అన్ని రంగాల్లో నూ రాణించేలా ప్రోత్సహించారు. సఫిల్ గూడ ఇంటి అలంకరణలో అసంఖ్యాక పతకాలు, ట్రోఫీలు ఒక తల్లి యొక్క ప్రార్థన మరియు మద్దతుకు నిదర్శనం. సుందర్ రావు గారు మరియు శ్రీమతి దేవకృపావరం ఇద్దరూ కూడా వారి ఔదార్యానికి, విశాల హృదయానికి పేరుగాంచారు. రవి తమ ఇంటికి వచ్చినప్పుడు హృదయ పూర్వకంగా స్వాగతం పలికారు. సఫిల్ గూడలోని వారి ఇల్లు ఎప్పుడూ అనేక కుటుంబాలకు కేంద్ర సమావేశ స్థానంగా విశ్రాంతి గృహంగా ఉండేది. సంవత్సరం పొడవునా వికసించిన పూలతో అలంకరించిన ఈ ఇంటి

అందమైన ముందుభాగం గార్డెన్ ఆ భవనం యొక్క రాణి యొక్క అందమైన హృదయాన్ని ప్రతిబింబిస్తుంది.

మా కుటుంబ సభ్యులకు, ఆమె ఏ విధమైన సహాయానికైనా ఒక స్టాప్ షాప్. ఆమె పెద్ద తోబుట్టువులకు ఆమె నమ్మకమైన బలంతో ఉన్నారు. తన తోబుట్టువులు సహవసించే ప్రతి పరిచర్యలో సహాయం చేశారు. ఆమె స్వరాన్ని ఉపయోగించి ఆమె పెద్దన్న రెవ. గంటా పీటర్ సింగ్ గారి షాలోమ్ మ్యూజిక్ మినిస్ట్రీతో, అక్క దివంగత డాక్టర్ వసంతమ్మ గారు నిర్వహించిన వైద్య శిబిరాలలో సేవలోఆమె ఆనందంగా పాల్గొనడానికి సిద్ధంగా ఉండేవారు. ఆమె తన Nieces and nephews నుపెంచడంలో శ్రద్ధవహించారు. ప్రతి కుటుంబ ఈవెంట్ యొక్క ప్లానింగ్ మరియు ఆర్గనైజింగ్ లో తన సృజనాత్మక హస్తం ఉండేది. ఆమె చిన్న పిల్లలకు ఒక ప్రాణ స్నేహితురాలు, ఒక నమ్మకస్థురాలు మరియు ఒక రక్షకురాలు. ఆమె యొక్క శ్రద్ధ, దాతృత్వం వల్ల కుటుంబంలో నివసించే తన మేనల్లుళ్ళకందరికి అత్యంత ప్రియమైన అత్తగా ఆమె ఉన్నారు. ఒక అమ్మమ్మగా ఆమె నిస్వార్థ సేవకు ఆదర్శంగా ఉన్నారు. ఆమె తన మనుమలను పెంచటానికి పూర్తిగా తనను తాను  సమర్పించుకున్నారు.

శ్రీమతి కృప మాతృప్రేమ తన కుటుంబానికే పరిమితం కాలేదు. కాని అది ఆమె విస్తరించిన కుటుంబాలకి కూడా పొంగిపొర్లింది. ఆమెకు అత్తింటివారి పట్ల ఉన్న ప్రేమ, తన రుచికరమైన భోజనం ద్వారా వ్యక్తపరచే వారు.ఆమె సంతోషంతో ఉండడం వల్ల ప్రతి కుటుంబ సమావేశం  కూడా వేడుకగా ఉండేలా చేశారు. ఆమె చుట్టు ఉన్నవారిని  ఎప్పుడూ తన వెచ్చని కౌగిలింతలతో, ముద్దులతో నింపేవారు. అందరు ఒకే  కుటుంబం అనిపించేలా చేసే శక్తి ఆమెకు ఉంది. సికింద్రాబాద్‌లోని గ్రేస్ బాప్టిస్ట్ చర్చికి హాజరైన ఆమె, తన హర్షధ్వానాలతో, ఆమె గానం ద్వారా, ప్రార్థనా మద్దతు ద్వారా, ప్రధానంగా తన సేవకుని నాయకత్వం ద్వారా పలువురి జీవితాలను స్పృశించగలిగింది. దేవుని వాక్యం లోకి లోతుగా వెళ్ళాలన్న ఆమె ఆకలి, రెవ.డా. ఎం.జోషి లీలన్ రెడ్డి గారి  ద్వారా నిర్వహించ  బడిన తరగతులకు నమ్మకంగా హాజరయ్యి, 14, మార్చి 2020న ఆమె తన Mth డిగ్రీ, (OT) మరియు (NT) తో, ఇండియా థియోలాజికల్ సెమినరీ (ITS), హైదరాబాదు నుండి పట్టభద్రులగుట ద్వార తీర్చబడినది.

శ్రీమతి దేవకృపావరం గంటా – క్రైస్తవ వినయం, దీర్ఘశాంతం మరియు సాత్వికతకు ఒక నిజమైన ఉదాహరణ. ఆమె బలమైన హృదయము కలిగినదే కాకుండా, అత్యంత మృదు స్వభావి . జీవితంలో క్రీస్తు ఉన్నప్పుడు ఏ తుఫాను వచ్చినా నిజంగా చిరునవ్వు లు చిందిస్తూ, ఆ పిలుపుకు అర్థమైన జీవితాన్ని ఎలా జీవించాలో ఆమె మాకు చూపించారు. ఇతరుల పట్ల ఆమె కున్న మర్యాదపూర్వక, వైఖరి, అనుకరణీయం. ఆమె మృదువైన, సున్నితమైన, దయగల స్వభావం, ఆహ్లాదకరమైన మరియు ఓదార్పుస్వభావంతో, ఆమె పెద్ద సంఖ్యలో స్నేహితులు మరియు అభిమానులను సంపాదించడానికి దోహదపడింది. ఆమె ఎన్నడూ ఎవరి మీద ద్వేషం హృదయంలో ఉంచుకో లేదు మరియు తన స్వంత కుటుంబం వలే ప్రతి ఒక్కరిని కూడా చూసుకునేవారు.

ఉదాహరణకు, ఆమె తన స్వంత బంధువులవలే తన విద్యార్థులను మరియు చిన్న సహోద్యోగులను "అమ్ములు" లేదా "బంగారం" అని సంబోధించేవారు. ఆమె ఎప్పుడూ కూడా నిర్దయగా మాట్లాడలేదు, బహిరంగంగా మాట్లాడటానికి చాలా శ్రద్ధ తీసుకుని, సానుకూల అభిప్రాయంతో ఇతరులను ప్రోత్సహించ డానికి అవకాశం గా ఉన్నప్పుడు, ప్రతికూల భావాలను అణచుకునే ఒక ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉన్నారు. ఇది ఇతరులను ప్రభావితం చేయడానికి ఒక సమర్థవంతమైన నైపుణ్యంగా స్వీకరించవచ్చు.

ఆమె తన జీవితాన్ని పూర్తిగా వికసించి, తాను కలుసుకున్న ప్రతి ఒక్కరి జీవితాల్లో తన ప్రేమ పరిమళాన్ని మిగిల్చారు . నేడు ఆమె తన తండ్రి సమక్షంలో ,పరలోకంలో ఆనందిస్తున్నారు.ఇప్పుడు తన నిత్య సాన్నిధ్యాన్ని అలంకరించిన ఈ అందమైన పుష్పం "దేవకృపావరం"ను చూసి దేవుడు గర్విస్తున్నాడని మనం చాలా గట్టిగా నమ్ముతున్నాం.

**చాలకాలము క్రిందట యెహోవా నాకు ప్రత్యక్షమై యిట్లనెను శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీయెడల కృప చూపుచున్నాను. యిర్మీయా 31:3**

# *Bio Sketch, Life & Testimony of Late Mrs. Devakrupavaram Ganta*

**"Joyful are people of integrity, who follow the instructions of the Lord. Joyful are those who abey his laws and search for him with all their hearts. They do not compromise with evil, and they walk only in his paths." - Psalm 119: 1-3**

We the family of Mrs. Devakrupavaram Ganta, are extremely grateful to all of you for taking time to support us through this difficult period. Your presence today is highly valued and is a proof of the selfless love that was showered on each of you by our dear Mum, sister, aunty, fondly known as Putni to most of us. Though we are deeply grieved by her sudden passing, we are extremely joyful to know that she is surely rejoicing in the presence of her Maker. Therefore it's only right that we celebrate her life and most importantly praise God for the joy and love that she spread till her very end.



Born in Samarlakota to Late Mr. John Ganta & Late Mrs. Santoshamma Ganta, Devakrupavaram Ganta was the third daughter within a family of nine siblings. She was fondly called as “Putni" or "Putinodu" by her parents, siblings and all her loved ones. As a child she was very athletic, creative and full of energy. She was a true beauty, in every way. Her perfection in saree draping and high hair bun became her signature style. She was good at dancing, cooking, gardening, sports and hospitality. Her drum playing, kanjari and impromptu singing & dancing at any occasion, made her the life of every Ganta gathering.

She completed her Elementary Studies in CBM School, Vuyyuru, where her father served as a Head Master. She continued her High School education in St. Francis School, Machlipatnam and thereafter moved to Vijayawada to complete her SSC. After studying in Degree College in Eluru for a year, she decided to shift her focus to what she did best. She was highly interested in sports and took up the PT Course in YMCA College of Physical Education, Madras. She served as a Physical Education

Teacher in Anakapalli, Nizamabad as well as in Guntur. While serving as a PT teacher, she made several attempts to complete her BA degree which was left half done. However despite her many attempts, none proved successful. It was during this period that her mother Ganta Santoshammagaru prayerfully encouraged her and her brother Ganta Sudhakara Rao counseled her. The power of her mother's fervent prayers, led her to successfully pass out as a BA Graduate. This gave her the added boost to go back to YMCA Madras and complete a BPed Course.

She was one of the most outstanding students in the course and also received many laurels for the same. On 29th May 1975 in Eluru, she graduated into the role of a devoted wife, as she & Mr. Nuthulapati Sundar Rao became man and wife. Post marriage she moved to Hyderabad as her husband Mr. Sundar Rao was working in Amruthavani. It was in Hyderbad in 1975, that she kickstarted her glorious career of 36 years as Professor in Physical Education at Kasturba Gandhi College, Marredpally, Secunderabad. Her innovative teaching methods, encouraging spirit and prayerful nature, won the hearts of both her colleagues and her students alike. She was always admired for the group prayers that she conducted with her students. She not only taught them but also led by example in everything she did. Throughout her career, she was able to train many students to qualify and participate in National Level Sports Championships.

Her excellent performance was appreciated and recognized by the International Sports Christian Council, because of which she was able to attend the Seoul Olympics In Korea. As a wife, she was a great support to her husband. Mr. Sundar Rao, a very intelligent and knowledgeable gentleman, had a very entrepreneurial side to himself. A senior scientist by profession at NMDC, he experimented with various business ventures which took him through a tough journey, until he succeeded. But throughout this process, his biggest cheerleader and supporter was always his wife, Mrs. Devakrupavaram. She was not so risk taking but joyfully supported him every way she could especially in prayer. She would dotingly call him as "Bujji" and showed her selfless love and service towards him until her last breath.

She raised two beautiful Gems, Vani and Deepa who are a testament of her godly upbringing. She encouraged both her daughters to be excellent in every field, be it education, sports, church work or even community service. The innumerable medals and trophyies in the showcase

of the Safilguda house are a proof of a mother's fervent prayers and backing. Both Mr. Sundar Rao & Mrs. Devakrupavaram were always known for their generosity and large heartedness. This was displayed when they welcomed Ravi as their son into their home with open arms. Their home in Safilguda was always the central meeting point and vacation home for many family gatherings. The beautiful front yard garden of this house, adorned with blooming flowers throughout the year, reflected the beautiful heart of the Queen of that mansion. To us family members, she was the one stop shop for any kind of help. To her older siblings she was a faithful pillar of strength.

She helped in every ministry that her siblings were associated with. Be it using her voice to serve in her elder brother Late. Rev Ganta Peter Singh Garu's Shalom Music Ministry or serve in the medical camps conducted by her elder sister Late Dr. Vasanthamma Garu's medical ministry, she was ready to do it all with a joyful heart. She extended her support to the upbringing of her nieces and nephews and also made sure that her creative hand was present in the planning and organizing of every family event. To her younger siblings she was a best friend, a confidante and a protector. Her caring and giving nature made her one of the most loved aunts to all her nieces and nephews in the family. As a grandmother she was the example of Selfless Service. She poured herself completely into serving and raising her grandkids. Mrs.Krupa's motherly love was never restricted only to her family, but it overflowed even to her extended families. Her love for her in-laws was evident in the way she cooked delicious meals and through her cheerfulness made every family gathering a celebration. Her neighbourhood was always showered with her warm hugs and kisses. She had the ability to make everyone feel like family. While attending the Grace Baptist church in Secunderabad she was able to touch the lives of many through her cheer, her singing, her prayer support and mainly through her servant leadership. Her hunger to get deeper into God's Word led her to faithfully attend the M.Th Classes conducted by Rev.Dr. M Joshi Leelan Reddy garu and on 14th March 2020 she graduated with her M.Th Degree, (OT) and (NT), from the India Theological Seminary (ITS), Hyderabad. Mrs. Devakrupavaram Ganta , was a true example of Christian humility, longsuffering & meekness. She had the strongest heart but also the softest nature.

She showed us what it was like to live a life worthy of the calling

and how to truly smile at any storm when you have Christ in your life. A characteristic trait that is worth emulating, is her cordial and respectful approach to others. Her soft, sensitive, kind-hearted nature, along with a pleasing and conciliatory demeanor enabled her to garner a large circle of friends & admirers. She never harbored ill-will against anyone and treated every one like family, for example, she addresses her students and younger colleagues as "ammulu" or "bangaaram" just as she would her own relatives. She never indulged in frivolous talk or slander, she took great care to speak plainly, cleanly, had a unique ability to suppress negative feelings while taking an opportunity to encourage others with positive feedback. This is something that most people could adopt as an effective technique to influence others. She lived her life in full bloom no matter what she came across and left the fragrance of her love in the lives of everyone she met. Today as she enjoys in the presence of her father in Heaven, we are very sure that God is proud of this beautiful flower "Devakrupavaram" that has now adorned his eternal presence.

# అశృతాంజలి

## భయపడకుము పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు. యెషయా 43:2

ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక.



నా సోదరి కృప మా అందరికీ అత్యంత ప్రీతి పాత్రురాలై అతి సమర్థవంతమైన ఇల్లాలుగా, ఉద్యోగిగా, తోబుట్టువుగా, విలువైన విలువలు ఆప్యాయతలు అందించిన మాతృ మూర్తిగా జీవించిన నా చెల్లి దేవకృపావరం నిజంగా దేవుని కృపతో నిండిన వరంగా జీవించింది. అట్టి విలువైన పెన్నిధిని మాకందించిన దేవునికి నమస్కరించి కృతజ్ఞతాస్తుతులర్పిస్తున్నాను. ఆమె అకాల మరణము అందరినీ దు:ఖ సాగరములో ముంచింది. నా గుండెల నిండిన ప్రేమతో అశ్రుధారలతో అవిరామ జ్ఞాపకాలతో అగమ్య గోచరము కాని భావాలతో నా పుస్తకాన్ని ఆమె జ్ఞాపక చిహ్నంగా అంకితమిచ్చి తృప్తి పరచాలనుకుంటున్నాను.

కృపలో ఉన్న గొప్ప మనసు : స్వార్థములేని ప్రేమ గల నిగర్వ పసిపాప వంటి నిర్మల ప్రేమ గల అమాయకమగు భక్తితో నిండిన జీవితం జీవించింది. ఆమె స్పర్శ పొందినవారందరికీ మరపురాని మనిషి. తల్లిదండ్రుల తోబుట్టువుల ప్రేమను మరణం వరకు మరువక వారి ప్రార్థనలు, ఆప్యాయతలు సదా కోరుకునే మనసు గలది. మెట్టినింటి వారి పరిచర్య ప్రేమల ద్వారా దీవెనలు ప్రశంశలనందుకున్నది.

అసాధారణ ప్రేమ చూపిన మాతృమూర్తిగా పరిశుద్ధత, నీతి, భక్తి సమృద్ధిగా అందించింది. చిన్న పిల్లల మధ్య చిన్న పిల్లవలె చిందులు వేస్తూ డ్రమ్ము వాయిస్తూ స్వయంగా పాడుతూ నృత్యం చేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచేది. సదా సేవా దృక్పథంతో ఉండేది. పరిచర్య చేయుటయే గానీ పరిచర్య చేయించుకొనుటకు ఇష్టపడేది కాదు.

మానవ జీవితంలో శ్రమలు భూమికి సత్తువనిచ్చే ఎరువులాంటివని భక్తులు చెప్తారు. శ్రమలలోనే ఆత్మీయ జీవితం లభిస్తుంది. శ్రమలు విశ్వాసిని బలపరచి క్రీస్తుకు అతి సన్నిహితులుగా చేస్తాయి. ఇతరులను క్రీస్తునొద్దకు నడిపించుటకు ఒక వ్యక్తి సాక్ష జీవితం సరిపోగలదని చెల్లి కృప తన జీవితం ద్వారా  వివిధ శ్రమానుభవాలను ఎదుర్కొని విజేతగా నిలిచింది. అధిక సమర్ధవంతులైన శక్తిమంతులైన స్త్రీలు జీవిత తుఫానులెదుర్కొని తట్టుకొని అద్భుత శక్తిని పొందినవారే.

**Woman means**

W-Wonderful O-Out standing M-Marvellous
A-Affectionate N- Nice and Neat

అద్భుత అపురూప వ్యక్తిత్వంతో ప్రేమ కల్గి శుభ్రత పాటిస్తూ సవ్యంగా జీవించే నేర్పు కృపకు ఉంది.

తోట పని పట్ల ప్రత్యేక శ్రద్ధ గలది. రంగు రంగుల పూలతో తోట నిండుగా విరియబూసిన పువ్వుల అందాలతో ఫోటోలు అందరికి పంపి ఆనందించేది. బైబిలు పట్ల జ్ఞానం పొందాలనే తపనతో పాత నిబంధనలో, క్రొత్త నిబంధనలో కొన్ని సంవత్సరాలు చక్కని ముగింపుతో కాన్వకేషన్ పూర్తి చేసుకొని డిగ్రీ పట్టా పొంది వేదాంత అభ్యాసంతో విజేతగా నిలిచింది. ఆ ఫోటో పంపగా అందరికి ఆశ్చర్యం కలిగించింది.

కాలేజి విధ్యార్థినులతో కోచ్‌గా రాణించి పరువురి ప్రశంశలు ఎదుర్కొన్నది. సంస్థ తరపున కొరియా వెళ్ళి ప్రముఖ పాల్‌యాంగిచో చర్చి దర్శించి అనేకుల పరిచయాలు ఆసక్తికరంగా కొనసాగాయి. దీప భర్తకు దూరమై బిడ్డలతో ఇల్లు చేరగా వారిని అక్కున చేర్చుకొని లోటు లేని రీతిగా ముగ్గురు బిడ్డలను పసిపాపలుగా ప్రేమించి అవసరాలు తీర్చి లాలించి పెంచింది. అలుపెరుగని రీతిగా ఇంటి కొరకు శ్రమించింది. గొప్ప విశ్వాసిగా ఉన్నత ఉద్యోగిగా ఉన్న కుమార్తె వాణితో అనుదినం ప్రార్థించి దీవెనలందించేది.

పెద్దన్నయ్య హైదరాబాద్‌లో ఆసుపత్రిలో సుధీర్ఘ వ్యాధితో బాధపడే రోజుల్లో 3 బస్సులు మారి చేతి నిండా భోజన పధార్థాలు, పండ్లు తీసుకొని వచ్చేది. సహాయ పడిన బిడ్డలకు నగదు బహుమతి అందించేది. చిన్నాన వ్యాధి బారిన పడినపుడు దర్శించి కన్నీరు కార్చింది. వసంతక్క మరణంతో తోడుగా నిలిచింది. అక్క భర్త ఆసుపత్రిలో ఉండగా సపరిచర్యలు చేసింది. ఆడపడచుల వ్యాధుల సమయంలో తోడుగా నిలిచింది. గొప్ప సేవలు బిడ్డలు ప్రశంసించగా దీవెనలందుకొన్నది. ఆమె అమాయక ప్రేమ గొప్ప ఓర్పు నేర్పు దైవధ్యానాల ముచ్చట్లు తోబుట్టువుల స్నేహితులతో ఎడతెగని బంధంగా నిలిచిపోయాయి. మా కుటుంబ సభ్యులమంతా మోకాళ్ళు వంచి ప్రార్థిస్తూ కాలం సద్వినియోగం చేస్తూ ఒకరినొకరు హెచ్చరించుకుంటూ బలహీనతలను సరిచేసుకొనుటకు ఇష్టత చూపుతూ తగ్గింపుతో జీవించాము. అమూల్యమైన పెన్నిధికి కృపకు దూరమయ్యాము. ఆమె మరణ వార్త విని ఆమె దగ్గర చదివిన విద్యార్థులు, తల్లిదండ్రులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మంచితనం అనేక ప్రాంతాలలో ఉన్న స్నేహితులు బంధువులు గుర్తించి ప్రశంసించారు. ఆమెను తోబుట్టువుగా దేవుడిచ్చినందుకు స్తుతించాము. ఆణిముత్యంగా జీవించింది. ఆమె జీవితం ప్రసంగంగా మిగిల్చింది. ప్రార్థించే చేతుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిరూపించింది. నాన్న ఉద్యోగంలో కరస్పాండెంట్‌గా ప్రమోషన్ పొంది సిబియం స్కూలు సామర్ల కోటలో పనిచేయు రోజులలో దేవుని కృప వరంగా ఈ బిడ్డ జన్మించిందని పుట్టినోడు వరం అని భావిస్తూ అదే పేరు పుట్నిగా జీవితాంతం నిలిచింది. పదవి విరమణ తరువాత అవిరామంగా బైబిలు పఠనంలో లీనమైంది. సంఘ పరిచర్యలలో స్త్రీల కూడికలలో సమయాన్ని గడుపుచూ అనేక అవసరాల కొరకు కన్నీటి ప్రార్థన చేసేది. మా మేనమామ కుమార్తె జోయి ఆమె భర్త ప్రాన్సిస్ మా తమ్ముడు కుమార్తెకై తన స్నేహితురాలి కుమారుడి వివాహముకై బంధమేర్పరచుకొని వారి ప్రేమ ప్రశంశలు పొందు ధన్యత పొందింది.

ఈ రీతిగా ఎందరికో ఎన్నో విధాలుగా సహాయపడి మంచి పేరు సంపాదించుకొని ధన్యురాలయింది. జూలై మాసంలో జూమ్ మీటింగులో పాల్గొని మంచి ప్రార్థనలు, ఆలోచనలను తెలుపుచూ చాలా చురుగ్గా పాల్గొనేది. ఒక వారం జ్వరం నీరసంతో బాధ పడింది. చివరకు కరోనా కోరలతో చిక్కుకొని ఆసుపత్రిపాలయింది.

ఆసుపత్రిలో సుందరరావుగారి అక్క కుమారుల కుటుంబం సహకరించగా ఆసుపత్రిలో ప్రవేశం లభించగా ఒక్క రాత్రి చాలా ఆరోగ్యంగా కనిపించి అకస్మాత్తుగా ఉదయం 5 గంటల వేళలో బుజ్జి ప్రభువు పిలుస్తున్నాడని అతి సౌమ్యంగా తెలిపి అతి ప్రశాంతంగా ప్రభువు కౌగిలిలో చేరిపోయింది. కరోనా తీవ్రత వల్ల స్వకీయులు, స్నేహితులు సమీపించలేని అసహాయ స్థితిలో దూతలు దిగి వచ్చి బంగారు పల్లకిలో మేఘాలపై క్రీస్తు కౌగిలిలో చేరి ఆనందించుటకు ఏకాంతంగా చెల్లి ఆహ్వానము స్వీకరించిన భాగ్యం పొందినందుకు కన్నీటితో నాడు నేడు స్తుతిస్తున్నాము.

చెల్లి కృప కుటుంబమును, బంధువులను దేవుడు ప్రేమించును గాక, ఆమెన్.



# 1. క్రీస్తును ద్వేషించిన నన్ను ప్రేమించి రక్షణానుభవాన్నిచ్చి ఆత్మ జాలరిగా మార్చారు.

**రెవ. వై. పృథ్వీ రాజు, గుంటూరు**

**క్రీస్తు యేసునందు దేవుని ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని గురి యొద్దకే పరుగెత్తుచున్నాను. ఫిలి 3:14**

**పరిచయం :** ప్రభువు కొరకు జీవించి సేవించే ధన్యతనిచ్చిన నా రక్షకునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. మా తల్లిదండ్రులు క్రీస్తును నమ్మినందుకు నేను క్రైస్తవుడిగా జన్మించాను. మా తల్లిదండ్రులు విగ్రహారాధన చేసేవారు, వివాహమయి చాలా కాలమయిననూ సంతానం లేనందున దేవుని సంప్రదించాము. నేను తల్లి గర్భములో ఉన్నపుడే సేవకై



అంకితం చేసింది. మా తల్లిదండ్రులు నీటి బాప్తిస్మ అనుభవం కలిగి జీవం గల సంఘ సభ్యులుగా స్థిరపడ్డారు. మంచిగా సండేస్కూలుకు వెళ్తూ క్రమమైన విశ్వాస జీవితం వలన బాల్యంలో క్రైస్తవుడిగా జీవించాను. యవ్వనంలో లోకాశలలో పడి క్రీస్తుకు దూరమయ్యాను. దేవుని కృప నన్ను వెంబడించింది. రెండు భయంకరమైన యాక్సిడెంట్‌లలో మరణపు అంచులను తాకిన అనుభవాల వల్ల అమ్మ ప్రార్థన వలన యవ్వనస్థులు నావలె అస్థిరులుగా జీవించరాదనే ఆశతో సువార్త అందని ప్రాంతాలలో ప్రకటించాలని తీవ్రవమైన ఆత్మల భారంతో నేను సేవలో గుంటూరులో ఉంటున్నాను. గెత్సెమనే సంఘమును నడిపిస్తున్నాను. విభిన్న 5 సంఘాల అనుబంధంగా వేరే ప్రాంతాలలో ఆరాధనలు జరుపుతున్నాను. సంఘ స్థాపన నా ఆశయం. యునైటెడ్ పాస్టర్ల అసోసియేషన్‌కు అధ్యక్షత వహిస్తూ ఆసక్తితో దైవ సేవలో లీనమయి ప్రభువులో తృప్తిని పొందుచున్నాను.

నూతన విశ్వాసులను సంపాదించి సంఘాలు స్థాపించుటలో నా పరిచర్య ఆసక్తికరంగా సాగుతున్నది. గతంలో ఈ అనుభవ సాక్ష్యాలను పొందుకొనుటకు దేవుడు నన్ను ఆశ్చర్యకరంగా నడిపించిన రీతి ఈ స్వీయ సాక్ష్యము కీర్తన టీవి వారు చేసిన ఇంటర్వ్యూలో సేకరించబడి పుస్తకంలో

చేర్చుటకు దేవుని చిత్తమైనందున స్తుతిస్తూ వారికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

**నా బాల్యము ప్రభువును ఆశ్రయించుట :** మా తల్లిదండ్రులు విగ్రహాలను పూజించేవారట పిల్లలు లేనందున క్రీస్తును ఆశ్రయించారు. సంతానం కలుగుతుందని చెప్పిన తీరును బట్టి దేవుని నమ్మి రక్షణ పొంది బాప్తిస్మం తీసుకొనగా నేను గర్భంలో ఉన్నపుడు బాల్యం నుండి భక్తితో పెరుగుట వల్ల యవ్వనంలో 1993 అక్టోబర్ 10వ తేది స్వంత రక్షకునిగా అంగీకరించాను. యవ్వనంలో ఆశలు భిన్నంగా మారాయి.

నా యవ్వనంలో నన్ను ఆత్మీయతలోనికి నడిపించిన దైవజనులు విశాఖలో ఉన్న రెవ. కె.ఆర్. సింగ్ గారి తర్ఫీదు సేవకు రావలెనన్న ఆపేక్ష తపన ఉండేది కాదు. యవ్వనేచ్ఛల, స్నేహితుల సహచర్యం వల్ల నా భక్తి జీవితమునకు దూరమయ్యాను. మంచి వ్యాపారం చేయాలని రొయ్యల పెంపకం గురించి తెలుసుకున్నాను. తక్కువ సమయంలో చాలా అభివృద్ధి చెందాను. కాకినాడ రేవులో పని చేస్తూ రొయ్యలు పెంచే పని చేస్తూ పనిలో నిమగ్నమయ్యాను. ఆ వ్యాపారంతో పాటు మరొక వ్యాపారము ఆరంభించాను.

సముద్రపు నీటిని మంచి నీరుగా మార్చుటకు జర్మనీ నుండి కొన్ని యంత్రాలను తెప్పించాను. ఫిల్టర్లు 3 వాడేవారము. మా తల్లి సేవకులను గౌరవించేది. అమ్మ కోరినట్లు సేవా భారం లేదు, రెండు వ్యాపారాలు చేస్తున్నాను.

**మొదటి ప్రమాదం ఎదుర్కొనుట:**

ఒక రోజు స్కూటరులో వెళ్ళుచుండగా ఎదురుగా వచ్చే లారీ స్కూటరును ఢీకొట్టింది. నా స్థితి చూచినవారు నేను మరణించానని తలంచారు, కొన్ని నిమిషాలకు లేచి నిలబడగా అందరు ఆశ్చర్యపడ్డారు. ఏ గాయం తగల కుండా దేవుడే రక్షించాడని స్పష్టంగా అర్థమయింది. ఆ క్షణంలో ఒక పెద్దాయన నా దగ్గరకు వచ్చి ఏదో శక్తి నిన్ను కాపాడింది నీ బలం కాదు అన్నాడు.

**రెండవ అద్భుతం :** నేను సముద్రపు నీరు మంచి నీరుగా మార్పిడి

చేయు సమయంలో క్లోరిన్ కలుపబడి ఉండేది. మైన్ సెక్షను ఆఫ్ అయి ఉండగా జనరేటరు ఆన్ కాని సమయంలో ఫిల్టర్లు పేలాయి. ప్రమాదములో ప్రతిభ అనే టెక్నిషియన్ నన్ను చూచి ఏదో శక్తి బ్రతికించిందండి అని తెలిపారు. రెండు సార్లు ప్రాణ భయం నుండి తప్పించినందున నా జీవితం గురించి తీవ్రంగా ఆలోచించాను. నన్ను దేవుడు తల్లి గర్భములో ఉండగనే ప్రతిష్టించుకొనగా నా స్వంత చిత్తంలో గడిపాను గనుక క్రీస్తు వైపు మరల్చుకోవాలని తలంచాను. నా వ్యాపారాలు సమస్తము త్యజించి క్రీస్తును వెంబడిస్తూ సువార్త చేసి మా తల్లి చిత్తాన్ని నెరవేర్చదలిచాను. వేదాంత విద్యను అభ్యసించాలనే కోరికతో బైబిలు జ్ఞానం పొందనాశించి బి.టి. హెచ్ కోర్సు పూర్తి చేశాను. యవ్వనస్థుల మధ్య సేవ చేయాలని సంకల్పించుకొని చెన్నైలో సేవ ఆరంభించాను. కొంత కాలం తరువాత విశాఖ సమీపాన సీలేరులో ఏజెన్సీ ప్రాంతంలో సేవ ఆరంభించాను. అది నక్సలైట్లు ఉండే ప్రాంతమని తెలిసినా సేవ కొనసాగించాను. దీనికి ముందు చెన్నైలో ఇంటింటి సువార్త చేశాను. తెలుగువారి మధ్య సేవ చేయగలిగాను. నాలా ఆలోచించే యువతరం ఆలోచనల మేరకు దేవుడున్నాడా? మానవుడు గొప్ప మానవుని జ్ఞానం గొప్ప అని తలంచే వాడిని. గత అనుభవాల నుండి తేరుకొని వేదాంత విద్యలో తర్ఫీదు పొందిన తరువాత చెన్నైలో సేవ చేయగా పౌలు పరిచర్య నన్ను ప్రభావితం చేసింది. ఉన్నది ఉన్నట్లు బోధించాలని కృషి చేసాను. గతంలో సువార్తికులు ఎన్నో శ్రమలనుభవిస్తూ ఎన్నో మైళ్ళు కాలినడకన వెళ్తు నిద్రాహారాలు మరచి ఆత్మల కొరకు సువార్త ప్రకటించి ఆత్మల జాలరులుగా నిలిచారు. నేడు అనేకులు సుఖం అనుభవిస్తూ దేవునికి చెందవలసిన మహిమ సన్మానాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిసి బాధపడుతున్నాను. దేవుని అపార శక్తిని మరుగు పరచి వారి తలాంతులను ప్రదర్శించుటకై తాపత్రయపడుట శోచనీయము. బైబిలులో లేని సత్యాలను అంగీకరించుటకు నా నిస్వార్థ సేవ కొనసాగిస్తూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాను.

### సేవలో వింత శ్రమలను ఎదుర్కొనుట :

యవ్వనంలో వింత ఆదర్శాలు కలిగి భయంకరమైన నక్సలైటు ప్రాంతమని తెలిసి ఒక క్రైస్తవ వసతి గృహంగా ఉన్న హాస్టలులో ఉండేవాడిని.

ఆ ప్రాంతాల పేర్లు చాలా వింతగా ఉండేవి. డొంకరాయి, దొరకొండ మొదలగు ఊర్లు దర్శించి సువార్త ప్రకటించేవాడిని. ఒక రాత్రి సువార్త ముగించుకొని వస్తున్న సమయంలో ఒక వ్యానులో దుండగులు వచ్చారు. ముఖానికి ముసుగులు ధరించుకున్నారు. నన్ను కిడ్నాప్ చేశారు. నా కళ్ళకు గంతలు కట్టారు ఏ ప్రాంతానికి తీసుకొని వెళ్తున్నారో తెలియదు. నన్ను నక్సలైటు స్థావరానికి చేర్చారు. నన్ను పోలీసు ఇన్‌ఫార్మరుగా తలంచారు. నేను దేవుని సేవకుడనని వివరించినా నమ్మలేదు. నన్ను ఒక చెట్టుకు కట్టేసారు. నోటిలో గుడ్డలు కుక్కారు కళ్ళకు గంతలు కట్టారు. నక్సలైటు బృందం అధికారికి ఫోను చేశారు.

ఆ పెద్దాయన అనుమతిస్తే నన్ను చంపి విసిరివేయలనుకున్నారు. నేను క్రీస్తు సేవకు వచ్చానంటే ఎవరు పట్టించుకోలేదు. నేను అసలైన వ్యక్తిని కాదని  మరొక వ్యక్తికి బదులు నన్ను కిడ్నాప్ చేశారని నన్ను విడుదల చేశారు.

దేవుడు అబ్రహాము భార్యను రాజు గారి నుండి విడిపించినట్లు నన్ను కూడ దేవుడు రక్షించాడు. నిండు హృదయంతో కృతజ్ఞత చెల్లించాను. అన్ని శ్రమలు శోధనలు క్రీస్తు కొరకు భరించాలని తలంచి 18 నెలలుగా అదే ప్రాంతంలో ఉండి సేవ చేశాను. ఈ సమాజంలో భక్తితో బ్రతుకగోరు వారికి శ్రమలు తప్పవు. మరొక రీతిగా నిందలు రావచ్చు. కష్టాలు ఎదుర్కోవాలని ధైర్యం తెచ్చుకొని ముందుకు సాగాను. నేటి బోధలు శ్రమలు మాకు వద్దు ఆశీర్వాదాలే కావాలని అడుగువారు  ఎక్కువగా కనిపిస్తున్నారు. దేవుని వాక్యం హృదయం నిండా నింపుకొని దేవుని మార్గంలో నడిచేవారు తప్పక ఆశీర్వదించబడుతారు, దేవుని మార్గంలో అడ్డదారులలో ఆశీర్వాదాలు పొందలేము, రక్షణ కలిగి దేవునిలో కొనసాగు వారికి నిండైన దీవెనలు సంప్రాప్తమగును. క్రీస్తు రక్తముతో ప్రతి పాపము క్షమించాడన్న రక్షణ స్థిరత విశ్వాసికి ప్రథమ మెట్టుగా గ్రహించి పొందుకోవాలి. అందరికి నేను చెప్పు సలహా ఏమనగా క్రీస్తు సువార్తను స్వచ్ఛంగా ప్రకటించాలి. గతంలో ఇశ్రాయేలీయులు చేతులెత్తి స్తుతి ఆరాధన చేయునపుడు అహరోను చేతులు మరుగై దేవుని హస్తాలు మాత్రమే కనిపించాయి. అందరికి అర్థమయ్యే రీతిగా బోధించుట మన కర్తవ్యం వ్యక్తిగత సువార్త కరువైంది. సువార్త అందని ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. బహిరంగ సభలలో ఉమ్మడిగా చేయు బోధలలో, వారి ఆత్మీయ అవసరతలు తెలుసుకొని బైబిలు సత్యాలు వివరిస్తూ

ధైర్యపరచి ఆత్మలను సంపాదించు భారము ప్రతి విశ్వాసి కర్తవ్యంగా పాటించాలి. నిర్జీవ స్థితి నుండి జీవం చిగురించాలి. ప్రభువు సన్నిధిలో కొనసాగుతూ ఆనందించాలని నా ప్రార్థన.

వ్యక్తిగత సువార్త ద్వారా ఆత్మల జాలరిగా నిలిచి అభివృద్ధి చేయు అనుకూలత పొందాను. ఆత్మలను సంపాదించాలి కాని సంఘాలను మార్చుట మంచిది కాదు. బాప్తిస్మం పొందిన సంఘంలో సభ్యత్వం తీసుకోవాలి. ఆ సంఘ కాపరి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కుటుంబ క్షేమాన్ని కాంక్షించి అన్ని అవసరాల కొరకు, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రభువును వేడుకొనే ప్రతినిధిగా గౌరవించాలి. కఠిన బోధలు, హెచ్చరికలు ఆత్మీయ మేలులు అందించగలవని నమ్మాలి. ఒక రాత్రిలోనే దీవించబడాలనే పేరాశ పనికి రాదు. సత్యవాక్యం దేవుడై యున్నాడు ఆ వాక్యం వెలుగులో జీవించాలి. ఆత్మీయంగా ఎదగాలి. గెత్సెమనే సన్నిధి సహవాసం విస్తరించి నేడు 5 ప్రాంతాలలో కొనసాగు ధన్యత ప్రభువిచ్చారు.

ప్రభువు కృప ద్వారా 5 సంఘాలలో పరిచర్యతో పాటు యూట్యూబ్ ద్వారా సందేశాలను అనేకులకు అందుబాటులో ఉంచుట ద్వారా అమెరికాలో తెలుగు విశ్వాసులు కొందరు వీక్షించి ఆత్మీయ మేలులను పొందుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. ఈ పుస్తకం ప్రచురించుచున్న గ్రేస్ విజయ ఆంటీగారు వృద్ధాప్యంలో చేయు సేవ మూలంగా యుఇసిఎఫ్ వెబ్‌సైట్ ద్వారా గొప్ప విశ్వాసుల సాక్ష్యాలను నేను చదివి చాలా ఆనందించాను. సాక్ష్యాలు అద్భుతంగా ఉ



న్నాయని అభినందించగా ఆమె చాలా ఆనందించారు. నా సతీమణి ఆమె రాసిన పుస్తకం విశ్వాస వీరవనితలు పుస్తకం నుండి స్త్రీల కూడికలో ప్రకటించి ఆత్మీయ మేలులు పొందుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాము. చదువరులు నా సాక్ష్యం చదువుట ద్వారా ఆత్మీయ మేలులు పొంది మా సేవ కొరకు ప్రార్థించాలని కోరుతూ నిత్యత్వంలో అందరు దేవుని చేరి మహిమలో పాల్గొని ఆనందించాలని ప్రార్థిస్తున్నాను.

# 2. విజయవాడ మరనాథ మందిరంలో నా సాక్ష్యమును పంచుకొను అవకాశమిచ్చిన నా రక్షకునికి వందనములు

శ్రీమతి కాసరనేని వసుంధర గారు, హైదరాబాద్
C/o పాస్టర్ విశ్వ ప్రసాద్ గారు, మరనాథ మినిస్ట్రీస్, విజయవాడ

**ఇదివరకు మీరేమియు నాపేరట అడుగలేదు, మీసంతోషము పరిపూర్ణమగు నట్లు అడుగుడి, మీకు దొరకును. యోహాను 16:24**



**పరిచయం :** ప్రభువు నామములో వందనములు. ప్రభువు కృప వలన నా రక్షణానుభవాన్ని క్రీస్తుతో నా పయనాన్ని తెలుపుకొనే అవకాశం గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాను. మా బంధువులు నన్ను సాక్ష్యం చెప్పమని కోరగా సంతోషంగా ఒప్పుకున్నాను. నా జీవితాశయం ఏమనగా సామాన్యమైన ఇంటి గృహిణిగా జీవిస్తూ ఇల్లు చూసుకుంటూ భర్త పిల్లలను సంరక్షించు కోవాలని ఇష్టంగా ఉండేది. వేరే రీతిగా ఎన్నడు ఆలోచించలేదు. ఏదో చూపించుకోవాలనో ఏదో చేయాలనో లేదా ఏదో సాధించాలనో ఎన్నడూ తలంచలేదు. విద్యావంతురాలను గనుక ఉద్యోగం చేయాలన్న సంబంధాలన్ని నిరాకరించాను. మంచి ఆదర్శాలు, ఆప్యాయత గల భర్తగారు అనిల్ గారితో వివాహ సంబంధంలో ఇద్దరు బిడ్డలను పొందాను. అది 1996 నా భర్త గారికి కెమికల్ ఇండస్ట్రీ ఉండేది. అనుకోని రీతిగా ఆ వ్యాపారంలో చాలా నష్టపోయాడు. మేము ఆ రోజుల్లో దేవుని నమ్ముకోలేదు. నేను హిందూ పూజలు చేసేదాన్ని. అందరు దేవుళ్ళు ఒక్కటే అనే భావన ఉండేది. యవ్వనంలో ఆరోగ్యంగా ఉండడం వల్ల ఉదయాన్నే లేచి మడి స్నానాలు చేయడము గుడులను దర్శించడము ఉపవాసాలుండుట, గుడులను దర్శించడము సాంప్రదాయ పద్ధతులలో పూజలు బాగా చేసేదాన్ని. ఇవన్ని చేస్తున్నప్పటికీ నాలో నిజమైన మనశ్శాంతి ఉండేది కాదు, ఏదో ఉద్రేకము, విపరీతమైన కోపము, చిరాకు ఉండేవి. నేను చేయు పూజ

కార్యక్రమాల్లో కొన్ని నిష్టగల నియమాలుండేవి. మాంసాహారము వండరాదు, శుచిగా శుద్ధి చేయాలని ప్రతిది శుభ్రంగా ఉంచుకొనుట, నైవేద్యానికి పరమాన్నం వండుట, ఈ ఆచార నియమాలలో మునిగిపోయి బాగా అలసిపోయి చిరాకు కలిగేది. నేను రోజంతా చేసే పనులన్ని మనస్ఫూర్తిగానే చేసేదాన్ని అయినా ఆనందం కరువయ్యేది. నా జీవితంలో క్రీస్తు ప్రవేశించిన తరువాత కాలంలో అనుభవాలను గమనిస్తే క్రీస్తును నేడు ధ్యానిస్తున్న 30 నిమిషాలు ఏ షరతులు లేకుండా మనస్సారా ధ్యానించగా పొందిన ప్రశాంత భావన, చాలా అపురూపమైన అందమైన అనుభవంగా భావిస్తాను. దేవునితో అనుసంధానమై పరిశుద్ధ గ్రంధాన్ని పఠించి ధ్యానించి ప్రార్థనలో సమయం గడపడం అద్భుతమైన సుందరమైన సమయంగా నమ్ముతాను. విగ్రహపూజ చేసిన అనుభవాలు క్రీస్తును గురించి ధ్యానించిన అనుభవాలు విభిన్నమైనవని స్పష్టంగా గుర్తించాను.

## వ్యాపారంలో నష్టం వాటిల్లిన అనుభవాలు :

నా భర్త వ్యాపారంలో తీవ్ర నస్టాలను ఎదుర్కొనగా ఆస్తులన్నీ అమ్మి వేసాము. మాకున్న కారు కూడ అమ్మవలసి వచ్చింది. ఉన్నతంగా జీవించిన స్థితి నుండి క్రింది స్థాయికి దిగజారడం చాలా బాధకరమైన అనుభవం ఒకప్పుడు కార్లలో దర్జాగా తిరిగిన మేము బస్సులలో, బైకులలో తిరుగుట కష్టమైంది. ఈ స్థితి అనుభవించినవారే సరిగా గ్రహించగలరని నా నమ్మకము. మా స్వకీయులు, స్నేహితులు అందరు మా పరిస్థితిని చూచి డబ్బు లేదని గ్రహించి దూరమయ్యారు. చెప్పాలంటే వెలివేసారు. పెద్ద వాళ్ళు కొందరు విమర్శించారు. “మగవాని అదృష్టం ఆడదాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. నీవు దురదృష్టవంతురాలివి, నీ ఖర్మ ఇంతే, నీ జాతకాన్ని ఎవరు మార్చలేరు” ఊహించలేని గాయపరిచే మాటలను వినవలసి వచ్చింది. నన్ను ఒంటరిగా ఒక గదిలో ఉంచి తాళం వేసారా అన్న అనుభవం కలిగింది. ఎవరికీ మాతో మాట్లాడుటకు ఇష్టం ఉండేది కాదు. మేము మాట్లాడాలనుకునే వారికి మా మాటలు ఇష్టంగా ఉండేవి కాదు. ఒకపుడు అందరికి కోరిన వంటలు చేసి వడ్డించి సంతోష పెట్టినా ఎంతో బాగుందని తెగ పొగడినవారే నన్ను చూచి దూరంగా వెళ్ళిపోగా చాలా బాధపడేదాన్ని మనిషి కేవలం డబ్బును బట్టి విలువ లెక్కించగలరా?

డబ్బులు పోయినపుడు బాధతో ఉన్నపుడు కాస్త ఊరట కలిగించే మాటలు ఎవరైనా చెప్పగలరా అని కనిపెట్టేదాన్ని.

మంచి వయసులో ఉన్నారు. మరలా సంపాదించుకోవచ్చు కద! దిగులు పడవద్దు ఎందుకిలా బాధపడుతున్నారని" ఎవరు మాకు చెప్పలేదు.

నేను డబ్బుకెన్నడూ ప్రాధాన్యత ఇవ్వలేదు వీరంతా నాకు డబ్బు విలువ మనిషి బలహీనతలన్నీ తెలుసుకోగల అవగాహన కలిగించారు. డబ్బే జీవితం కారాదు, అదే నా ఆశయం.

నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయెను. కీర్తన 119:50 వాక్యం నాకు వర్తించింది. చివరకు దైవవాక్యమే నన్ను బ్రతికించి బాధలో ఓదార్పునిచ్చింది.

**క్రైస్తవ స్నేహితురాలి ప్రభావము ద్వారా క్రీస్తును కనుగొనుట :**

నేను గతంలో నేను నా విద్యాభ్యాసములను క్రైస్తవ సంస్థలో చేరి చదువుకోగల్గాను. నేను హైదరాబాదులో చదువుకున్నాను. నా భర్త గుంటూరులో చదువుకున్నారు. నాకు క్రైస్తవులతో పరిచయాలున్నాయి గాని నా భర్తకు అవగాహన లేదు. గతంలో తేడాలు కనిపించాయి. నాకు ఆప్యాయత పెంచే మంచి స్నేహితురాలు అమెరికాలో న్యూయార్కులో నివసిస్తుంది. నాకున్న పరిస్థితి మొత్తం ఫోను ద్వారా ఆమెకు తెలియచేశాను. ఒక్కొక్కసారి మనకు కలిగిన ఇబ్బందికరమైన పరిస్థితులలో మన బాధ చెప్పుకొనుటకు ఎవరైనా కావాలనిపిస్తుంది. మీ బాధలేమి వినలేదని పారిపోవుట చాలా బాధ కల్గిస్తుంది. ఈ చేదు అనుభవాల మధ్య నా స్నేహితురాలి ప్రేమ, నా గోడు వినుట తగిన సలహాలందించుట నాకు అమితమైన ఊరట కలిగించింది.

నిజానికి అమెరికాలో నున్న తెలుగు వారికి డిప్రెషన్ అనగా నిరాశ, నిరుత్సాహం ఎక్కువగా ఉంటాయని అనుకుంటారు. అది ముమ్మాటికీ నిజమే ఇతరుల బాధలు వినుటకు సమయము వినియోగించలేనంత బిజీగా ఉంటారు కద! నా స్నేహితురాలు ఓర్పుగా నా బాధంతా విన్నది. తనకు తోచిన రీతిగా సలహానందించింది. వసుంధర సింగపూర్ నుండి క్రీస్తును నమ్మి సేవలో ఉన్న దైవజనుడు మన ప్రాంతం వచ్చారు మూడు రోజులు

మన మధ్య ఉంటారు. మన సమస్యల కొరకు ప్రార్థన చేస్తారు. నీవు వచ్చి మీటింగులో పాల్గొంటే మంచి జరుగుతుందని సలహా ఇచ్చింది. అప్పటికే నా పరిస్థితి గమనించినవారు గొప్ప పూజలు వ్రతాలు చేస్తే 3 లక్షలు ఖర్చవుతుంది చెడు పోతుందని చెప్పారు. అంత డబ్బు నాదగ్గర లేదు. కనీసం జాతకం చెప్పించుకోవడానికి 10వేల రూపాయలు అడిగేవారు. అప్పటికే ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోయాను. నా స్నేహితురాలు రమ్మని చెప్పినా మొదటి రెండు రోజులు వెళ్ళలేదు. మూడవ రోజు రమ్మని బ్రతిమిలాడింది. గొప్ప అభిషేకమున్న ఆరాధన జరుగుతుంది. తప్పకుండ రావాలని అడిగింది. నా భర్తతో వివరంగా చెప్పగానే సరే వెళ్దాం అన్నారు. అనిల్ గారితో ఆ ప్రాంతం చేరాము. అక్కడ క్రైస్తవ విశ్వాసుల ప్రేమ ఆదరణ, ఆప్యాయతతో కూడిన పలుకరింపు మమ్ములను స్వీకరించిన రీతి మమ్ములను ముగ్ధులను చేసి నిరీక్షణ కలిగించింది. మా కొరకు ప్రార్థించి ప్రస్తుతము మీరున్న పరిస్థితులు ఈ రీతిగా 3 నెలల తరువాత ఉండవు. మార్పు చూస్తారు అన్న అభయ వాక్కులు మాకు ఊరట కల్గించాయి. నా భర్త దగ్గరకు వచ్చి ఆయనకు ప్రత్యేక ప్రార్థన చేసారు. యేసే నిజమైన దేవుడు అని చెప్పారు. నా భర్తకు యేసు ప్రభువు గురించి తెలియదు ఆయనే సత్యం అని ఒప్పుకున్నాడు. నాకు క్రైస్తవుల దేవుడని తెలుసు కానీ సత్యం గురించి ఎపుడు వినలేదు. క్రీస్తును నమ్మితే విగ్రహాల జోలికి పోరాదు అని తెలియదు. ఆ రోజు శ్రీరామ నవమి గనుక ఉదయం లేచి పూజ చేసి ఆ ప్రార్థనకు వెళ్ళాను. పూజ చేసి వచ్చానని స్నేహితురాలితో చెప్పాను. నీవు క్రీస్తును నమ్మినందుకు విగ్రహాలను తీసివేయాలని చెప్పింది. నా మనసు అలా చేయుటకు అంగీకరించలేదు. నా భర్తను అడిగితే స్నేహితురాలు చెప్పినట్లు చేయమన్నాడు. నా భర్త చెప్పినందుకు విగ్రహాలను తీసివేసాను. గతంలో మా వ్యాపారాలు స్థిరపడాలని తిరుపతి మొక్కు తీర్చుకోవాలని తలనీలాలు ఇవ్వాలని టికెట్ బుక్ చేసాము. ఈసారి తిరుపతి వెళ్ళి వచ్చాక క్రీస్తును నమ్ముతాము అన్నాను. నా స్నేహితురాలు నా అభ్యర్థనకు రాజీ పడలేదు. అలా చేయకూడదని చెప్పింది. నా భర్తను అడిగితే స్నేహితురాలు చెప్పినట్లు చేయమన్నాడు. భర్త మాటను గౌరవించి టికెట్ క్యాన్సిల్ చేసాను. ఆ తరువాత నా జుట్టును చిన్నగా కత్తిరించుకున్నాను. ఇది క్రీస్తును అంగీకరించుటకు మొదటి మెట్టుగా భావించాను. మేము క్రైస్తవ్యాన్ని స్వీకరిస్తే

మా బిడ్డల వివాహాల విషయం ఎలా నిర్ణయించాలి అనుకున్నాము. నా భర్త నిర్ణయాలు నాకు అభయాన్నిస్తాయి. మనం దేవుని నమ్మాము దేవుడే చూసుకుంటాడన్నారు. మేము క్రీస్తును వెంబడించుటకు నిర్ణయించు కున్నాము. గతంలో సింగపూర్ దైవజనుడు చెప్పిన మూడు నెలలయింది. ఏదో క్రొత్త అనుభవం ఎదుర్కొంటారు అన్నారు గాని ఏమి మార్పు జరుగలేదు అని నా స్నేహితురాలు న్యూయార్కులో ఉన్న ఆమెకు తెలిపాను. ఆమె ఎంతో ఓర్పుతో జవాబిచ్చింది. ఇంకా కొంత కాలం కనిపెట్టు బైబిలు బాగా చదువుకో మంచి క్రైస్తవ పాటలు కొని టేప్‌రికార్డర్‌లో విను మనసు ప్రశాంతంగా ఉంచుకో అని చక్కని సలహా ఇచ్చింది. నాకు బైబిలు చదివే అలవాటు లేదు. దేవుని పాటలు కాగితం పై వ్రాసుకొని ఆపాటలు వింటూ మంచి భావాలన్ని ధ్యానం చేసుకొని కాలక్షేపం చేశాను. ఎందుకో బైబిలు తీసి చదువాలనే ఆశ కలిగింది. ఆ పుస్తకాలతో పరిచయం లేదు గాని బైబిలు తీసి చూడగా

యోహాను 16:16 వాక్య భాగం శ్రద్ధగా చదివాను.

కొంచెము కాలమైన తరువాత మీరిక నన్ను చూడరు, మరి కొంచెము కాలమునకు నన్ను చూచెదరని చెప్పెను.

వారు తన్ను అడుగ గోరుచుండిరని యేసు యెరిగి వారితో ఇట్లనెను కొంచెము కాలమైన తరువాత మీరు నన్ను చూడరు, మరి కొంచెము కాలమునకు నన్ను చూచెదరని నేను చెప్పిన మాటను గూర్చి మీరు ఒకనితో ఒకడు ఆలోచించుకొను చున్నారా? మీరు ఏడ్చి ప్రలాపింతురు గాని లోకము సంతోషించును మీరు దుఃఖింతురు గాని మీ దుఃఖము సంతోషమగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

స్త్రీ ప్రసవించునప్పుడు ఆమె గడియ వచ్చెను గనుక ఆమె వేదనపడును, అయితే శిశువు పుట్టగానే లోకమందు నరుడొకడు పుట్టెనను సంతోషముచేత ఆమె ఆ వేదన మరి జ్ఞాపకము చేసికొనదు. అటువలె మీరును ఇప్పుడు దుఃఖపడుచున్నారు గాని మిమ్మును మరల చూచెదను, అప్పుడు మీ హృదయము సంతోషించును, మీ సంతోషమును ఎవడును మీ యొద్దనుండి తీసివేయడు. ఆ దినమున మీరు దేని గూర్చియు నన్ను

అడుగరు, మీరు తండ్రిని నా పేరట ఏమిఅడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇదివరకు మీరేమియు నా పేరట అడుగలేదు, మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరకును. యోహాను 16:19-24.

మీరు ఏమి అడిగినా లభిస్తుంది మీరు నమ్ముతున్నారా? లోకంలో శ్రమ కలుగుతుంది. ఈ మాటలు మొదటిసారిగా చదివాను, దేవుడు సూటిగా నాతోనే మాట్లాడారు, ఇది నా సమస్యకు 100 శాతం పరిష్కారం అని గ్రహించగా నిబ్బరం కలిగింది. దేవుడెలా మాట్లాగలడని తలంచే దానిని గాని సూటిగా వాక్యం ద్వారా మాట్లాడగలడని గ్రహించాను. నా చుట్టు ఉన్నవారంతా ఆనందం గా ఉంటే నేనెందుకు బాధపడుతున్నానని ప్రశ్నించుకునేదాన్ని. వాక్య భాగంలో గర్భవతి ప్రసూతి తరువాత తన బాధను మరచి ఆనందిస్తుందన్న సత్యముతో పాటు గతంలో నేను ఏమి అడుగలేదన్న మాట అభయమిచ్చింది. బైబిలు మాటలు నా పట్ల నెరవేరిన భావన కలిగింది. నా స్నేహితురాలు షాలినితో నా అనుభవాలను పంచుకొనగా ఆమె నాలో మార్పు కనిపించింది. ఏదడిగినా చేస్తానన్న వాగ్దానం నమ్మాను. గులాబిలో రేకులుంటాయి, దాని ఆనుకొని ముళ్ళు ఉంటాయి. శ్రమానుభవం వెనుక దేవుడు దాచిన మేలు వింతైన విజ్ఞానవగాహన సంపూర్ణంగా గ్రహించగలము

**వ్యాపార రంగములో ప్రవేశించు అవకాశం కలుగుట :**

ఆత్మీయంగా వాక్యం ధ్యానించే తరుణములో జువెల్లరీ రంగంలో చిన్న వ్యాపారం చేయగలరా అని నన్ను ప్రశ్నించిన అనుభవం నన్ను ఆశ్చర్య పరిచింది. కొంత ఒత్తిడికి గురయ్యాను. నేను గృహిణిగా గడపాలని ఆశించగా ఈ వ్యాపార రంగం అవసరమా? అని తలకిందులయ్యాను. అదే సమయంలో ఒక క్రైస్తవ సంస్థ ప్రార్థనా సమావేశానికి వెళ్ళాను. దైవజనులు నా తలపై చేతి నుండి భారంతో ఆసక్తితో యేసు నామంలో ప్రార్థన చేసారు.

అమ్మా, మీ కొరకు ప్రార్థించగా ప్రభువు ఈ రోజు ఈ మాట చెప్పమన్నారు నీవు ఏ రోజు రొట్టె కొరకు వెదకవలసిన అవసరం లేదు.

నీవు చాలా ఆలోచనలతో సతమతమవుచున్నావు నీకున్న తలంపులతో ధైర్యంగా ముందుకు సాగిపో అని ప్రభువు సెలవిస్తున్నారు అని సూటిగా తెలిపారు.

నిజానికి ఆ దైవజనునికి నా గురించి ఏమి తెలియదు అప్పటికే పిల్లలకు స్కూలులో ఫీజులు కట్టవలసి ఉంది, ఇంటి అద్దె చెల్లించాలి, నాకు అప్పులంటే ఎలా ఉంటాయో తెలియదు. నా భర్తకు వ్యాపారంలో వచ్చిన నష్టం వలన అప్పు చేయవలసి వచ్చింది. అప్పు చేసినందుకు చాలా అవమానంగా ఉండేది. ఎవరి డబ్బులైనా నాదగ్గర ఉంచుకునే మనసు నాకు లేదు. చాలా రోషం బాధగా ఉండేది. మేము తీసుకున్న లోను గురించి ఇంటికి వచ్చి అడిగినపుడు గొప్ప శ్రమగా ఉండేది. అట్టి శ్రమలో పరిశుద్ధాత్మ ప్రేరణతో చెప్పిన మాటలు నాలో గొప్ప నెమ్మదిని కలిగించాయి. నా అనుభవాలు విశ్వాసులతో చెప్పుకున్నాను. రెండవ సారి ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు నాకు వచ్చిన ఆఫర్ కేవలం దేవుని సంపూర్ణ చిత్తంలో ఉన్నదని దృఢంగా నమ్మాను. నాలో కొత్త జీవం, కొత్త శక్తి ఆవరించాయి. ఆ క్షణం ఆనందంగా చుట్టు పక్కల వారితో పంచుకున్నాను. నేను కొత్తగా జువెల్లరీ వ్యాపారం ఆరంభించదలిచాను. దేవుని ఆత్మ ప్రేరణ నాలో దృఢ నిశ్చయతను కలుగ చేసింది.

**గొప్ప వ్యాపారానికి ఆరంభం :** ప్రభువిచ్చిన వాగ్ధానాన్ని నమ్మి అందరికి వ్యాపారం చేయదలిచాను అని చెప్పిన వెంటనే ఇంటి సోదరి మా ఇంటికి వచ్చింది, వసుంధర గారు మా పాపకు వంకీలు చేయించండి అని బంగారు నాణెము ఇచ్చింది. నా గతం తెలియని ఆమె నన్ను నమ్మింది, చాలా ధైర్యం కలిగింది. ఇంకొక వ్యాపారితో అది చేయిస్తే నాకు 1600 లభించే రీతిగా ప్రయత్నించాడు. ప్రభువు సన్నిధిలో పదవ వంతు దేవునికి ఇచ్చాను. న్యూ లైఫ్ ఆఫ్ గాడ్ సంస్థకు కానుకగా ఇచ్చాను. దేవుడు ఆశీర్వదించిన కొలది పందవ వంతు కంటే ఎక్కువగా ఇచ్చి దేవుని సంతోషపెట్టుట విశ్వాసి కర్తవ్యం

రెండవ సంఘటన ఆశ్చర్యపరచిన విషయమేనగా నేను ఈ వ్యాపారం చేయగలనని నమ్మి బొంబాయి వజ్రాల వ్యాపారి కొన్ని వజ్రాలు అమ్మిపెట్టమని ఇచ్చాడు. నా స్నేహితురాలిని సంప్రదించాను. ఆమె కావాలని

సమ్మతి తెలిపింది. నేను చెప్పిన ధరకు సమ్మతించి చెక్ ఇచ్చి వజ్రాలు తీసుకున్నది. దాని ఖరీదు 3 లక్షలు కాగా నాకు రావాల్సిన కమీషన్ 7 శాతం అనగా 25 వేలు లభించాయి. అది 1998లో వాగ్దానం

యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు అనే వాగ్దానం నెరవేర్చారు.

ఆ సొమ్ముతో ఇల్లు అద్దె చెల్లించి ఇంటిలో సరుకులు కొన్నాను. పిల్లల అవసరాలు తీర్చాను. ఎండిన ఎడారిలో బీటలు పగుళ్ళు గల నేలపై వర్షధార పడినట్లు ఆశీర్వాదమనే వర్షం మాపై కురిసింది. మనస్సారా దేవుని స్తుతించి కృతజ్ఞత చెల్లించాము. అదే నా వ్యాపారానికి కొత్త ఆరంభం, నిరీక్షణ కలిగి కొత్త ఆనందం పొందాను.

చాలాసార్లు స్వకీయులే మనలను నిరుత్సాహపరుస్తారు, ఈ వ్యాపారము ధైర్యంగా కొనసాగించే రోజులలో మానవాళి ఈ పెద్ద వ్యాపారాన్ని నీవు చేయగలవా? మా అక్క అమెరికాలో ఈ వ్యాపారమే చేస్తుంది. చాలా కష్టంతో కూడిన పనులు నీవు నిర్వహించగలవా? చాలా విమర్శించి నిరుత్సాహపరిచారు వారి సలహాలు పాటించలేదు. ఎందుకనగా ఈ వ్యాపారానికి పునాది వాక్యమే దేవుడు నాలో దాచిన గొప్ప విశ్వాసమే నాకాధారమయింది. నా వెనుక అద్భుత హస్తముందని నాకు స్పష్టంగా తెలుసు. బైబిలులో యోసేపుకు ఏమి లేనివాడుగా రిక్తుడుగా ఉండగా అతనితో దేవుని వాగ్ధానం ఆయన సన్నిధి ఉందని అతనికే తెలుసు. లోకం దానిని చూడలేదు అందుకే యోసేపు ఫలించెడి కొమ్మగా పేరు పొందాడు.

నా భర్త అనిల్ కుమార్ గారు వ్యాపారంలో చాలా సహకారాన్ని అందించేవారు మంచి ప్రోత్సాహంతో పాటు నాకు అవసరమైన లెక్కలన్ని చేసి సంతోష పెట్టేవారు. నా తోటివారు ఇంటికి పరిమితమై గృహిణులుగా మిగిలారు. సమర్థత ఉన్నా ఇంటిలోనే ఉండు అనే భర్తలున్నారు. ఇంటి పని పిల్లల పని వ్యాపారం నిర్వహించాలంటే భర్త సహకారం చాలా అవసరం. మేముండే ఫ్లాట్ పక్కనే వ్యాపారానికి అపార్ట్‌మెంట్ తీసుకున్నాను. వ్యాపారం కొరకు వచ్చిన వారు లోపలికి వచ్చి చూచి చాలా సుందరమైన ఆఫీసులా ఉందని పొగిడేవారు. అది దేవుని దీవెన గనుక అది దేవునికే చెల్లించగలను.

కొనుగోలు చేయుటకు వచ్చినవారు ఆనందంతో ఆశ్చర్యంతో తిరిగి వెళ్ళిన రీతిని బట్టి దేవుని సదా స్తుతిస్తున్నాను.

**ముగింపు :** ఇంతవరకు అద్భుతంగా దేవుని హస్తం మమ్ములను బలపరచింది, ఆయన హస్తం ఇమ్మానుయేలుగా తోడుగా ఉండి నడిపిస్తుంది. భవిష్యత్తులో జుబ్లీహిల్స్ ప్రాంతంలో జువెల్లరీ షాపు ప్రారంభించుటకు ప్రయత్నిస్తున్నాము. ప్రార్థనాపూర్వకంగా ఆరంభిస్తాము. ప్రభువు వాక్యం భాగంలో ఏదడిగినా ఇస్తానని వాగ్దానం చేశారు. ఏ వ్యక్తికయినా దేవుని దయ ఉండాలి, మనుషుల దయ ఉండాలి. అందరు ఈ విషయం తెలుసుకోవాలి. యుకెలోను, అమెరికాలోను షో పెట్టాము, ఈ వ్యాపారంలో చాలా కష్టం, శ్రమ ఉంటుంది. కష్టపడే సమర్థత, ప్రతిభ, తలాంతులు, విజ్ఞానము, అవగాహన శక్తి, సామర్థ్యము సమస్తము దేవుని నుండి పొందగలిగాము. ప్రభువే మాకాధారము మా వ్యాపారానికి పునాది క్రిస్తే.

దేవుడు మాకిచ్చిన ఇద్దరు పిల్లలు ప్రతిభ గలవారు ప్రతి తరగతిలో మొదటి ర్యాంకు వచ్చేది. నా పిల్లలకు దేవుని గురించి ఆయన ఉనికి గురించి నేర్పించేదానను. వారి జీవితంలో యేసు చాలును అర్థం నేర్పించాను. మాకుమార్తె ఎకనామిక్స్ కోర్సులో బంగారు పథకం పొందింది. బాబు కూడ డాక్టరు కోర్సులో గొప్ప ప్రతిభను స్వంతం చేసుకోగలిగాడు. నా అనుభవంలో భార్య భర్తల మధ్య ఇగో ఉండరాదు, అన్యోన్యత అవసరం. మా తాత 10వ తరగతి చదివారు, అమ్మమ్మ 5వ తరగతి చదివినను తాతగారు అమ్మమ్మగారి తెలివి గల సలహాలను పాటించేవారు. భార్య భర్తలు పరస్పరం గౌరవించుకోవాలి. ఏదైనా విభేదాలుంటే దేవునికి ప్రార్థన చేయాలి. వాగ్వివాదాలకు దిగరాదు, క్రీస్తు ప్రేమతో బైబిలు ఆధారంగా జీవించడంలో కొత్త మెళకువలను నేర్చుకొని భర్తతో ఆప్యాయంగా జీవిస్తున్నాను. వ్యాపారంలో కొందరు రాళ్ళకు విలువ పెట్టుటలో మెళకువలు నేర్పారు. చాలా సక్రమంగా వ్యాపారం చేస్తే కొన్ని సమస్యలు తప్పవు. అయితే బైబిలులో చెప్పిన జీవిత సత్యాలు పాటిస్తే ప్రతి వాక్యము ఆణిముత్యము శక్తి గలది గనుక అవినీతికి తావులేని సమర్థతను ఇస్తుంది.

మనం దేవునిచే ఎన్నుకోబడిన ప్రత్యేక జనాంగం గనుక ఎవరినైన

దేవుని దగ్గరకు బలవంతంగా తేలేము. మనం ఇతరులకు చూపే మంచి ప్రవర్తన ప్రేమ సమయోచితంగా మాట్లాడే సమర్థత వీటిని బట్టి దేవుని బిడ్డలుగా ఇతరులలో నమ్మకం కలిగించి ఆకర్షించగలము. దేవుని ప్రసన్నత మనపై ఉంది ఆయన ఉచిత దయ మనపట్ల చూపుతున్నారు. గతంలో నా జీవితంలో ఎదుర్కొనిన నిరాదరణ అవమానాల మధ్య ఉండలేక దావీదు చెప్పినట్లు గువ్వ వలె రెక్కలుంటే పారిపోదునే అన్నట్లు గుజరాత్ ప్రాంతాలకు దూరంగా వెళ్ళాలనిపించేది గతంలో నా స్నేహితులు స్వకీయుల నిరాదరణ వలన జీవిత విలువలను తెలుసుకోగలిగాను. ఆ లోటులోనే క్రీస్తును ఆశ్రయించాను. ఆ క్రీస్తు చెప్పిన మాటలను నమ్మాను. నా చేయి పట్టి నడిపించే అతి సన్నిహితుడుగా నాకు తోడుగా ఉన్న ప్రభువే ఆధారము. నా కుటుంబం యెహోషువ వలె నేనును నాఇంటివారును యెహోవాను సేవించెదము అన్నట్లు దేవుని సేవిస్తున్నాము.

శూన్యము నుండి నన్ను నా కుటుంబాన్ని ఎందరో గుర్తించి గొప్ప వ్యాపార వేత్తలముగా అంచెలంచెలుగా ఫలించెడి కొమ్మగా దీవించిన ప్రభువునకే సదా మహిమ కలుగును గాక. నన్ను ఆహ్వానించి ఆప్యాయత చూపి నా సాక్ష్యమును చెప్పు ధన్యత ఇచ్చిన మరనాథ టెంపుల్ యజమాన్యానికి, సన్నిహితులకు నా నిండు కృతజ్ఞతలు. ప్రభువు సన్నిధి సదాకాలము మనతో ఉండును గాక. ఆమెన్.



**Sri Vishveprasad Garu**

Maranathaministries, Phone: 9866944577

# 3. నా భర్త దేవుడే నా దేవుడని ప్రకటించి విగ్రహాలను వదలి సజీవుడగు యేసును నమ్మి ఆత్మల జాలరిగా క్రీస్తును సేవిస్తున్నాను.

**శ్రీమతి కృష్ణవేణి రెడ్డి, తిరుపతి**

**వారి విగ్రహములు వెండి బంగారువి అవి మనుష్యుల చేతిపనులు వాటికి నోరుండియు పలుకవు కన్నులుండియు చూడవు చెవులుండియు వినవు ముక్కులుండియు వాసనచూడవు. చేతులుండియు ముట్టుకొనవు పాదములుండియు నడువవు గొంతుకతో మాటలాడవు. వాటిని చేయువారును వాటియందు నమ్మికయుంచు వారందరును వాటివంటివారై యున్నారు. కీర్తన 115:4**



**పరిచయం :** ప్రభువు నామములో వందనాలు. నన్ను ఆయన సిలువ చాటున భద్రపరచి సజీవులే స్తుతించగలరు. నేను స్తుతించుటకు సాక్ష్యముగా నన్నుంచారు గొప్ప రక్షకునిగా ప్రకటించుటకు కృపనిచ్చిన దేవునికే కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. మా స్వ గ్రామము కృష్ణా జిల్లా మైలవరము మండలం, వెలంవడంలో బాల్యం గడిపాను. గత 130 సంవత్సరాల నుండి తాతముత్తాతలు శివుని పూజిస్తూ శివాలయం ధర్మకర్తలముగా ఉండి ఆ ఆదాయముతో దీపారాధనను నిత్య నైవేద్యాలు ఆచారాలన్నీ పాటించేవారం మా ఇంట్లో కూడ విగ్రహాలుండేవి.

మా తాత తండ్రి విగ్రహాలను దేవతల విగ్రహములతో ఉంచి పూజలు చేస్తున్నారు. మా ప్రాంతంలో మా కుంటుంబీకులను గౌరవముగా అయ్యగార్లు అని పిలిచేవారు. మా సమాధులన్ని శివాలయం చుట్టు ఉంటాయి. మా నాన్నగారు పేరుగల ఆసామిగా నలుగురు అన్నదమ్ములున్న బలగంగా ఉండేది. ఒకే సోదరి మామేనత్త గారుండేది. నాకు మేనరికంగా మేనత్త కుమారుడు కోటి లింగా రెడ్డిగారు వెటర్నరీ డాక్టరు చదువుతుండగా ఎంగేజ్‌మెంట్ వైభవంగా చేశారు. నేను స్థానికంగా ఉన్న పాఠశాలలో కేవలం

5వ తరతగతి వరకు చదివాను. 6వ తరగతినుండి సమీప గ్రామానికి వెళ్ళి చదవాలంటే వంతెన ఉండేది కాదు. ఆడపిల్లను నీటి నుండి వెళ్ళలేనని చదువు ఆపివేశారు. చదివిచ్చిఉంటే గొప్ప చదువులు చదివే సమర్ధత ప్రభువు ఇచ్చారు. నేడు ఎంత మందికైనా సువార్త చెప్పగలను. సాక్ష్యం వివరించగలను.

నా భర్తతో నా ఎంగేజ్‌మెంట్ జరిగిన నాలుగు సంవత్సరాల తరువాత వివాహము నిర్ణయించారు. ఫోనుల వసతి లేని కాలము గనుక పోస్టులో ఉత్తరాలు నడిచాయి. నా భర్త నంద్యాలలో వై.యస్. ప్రభుదాస్ విన్నయ్య రెడ్డి గారి వలన క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించారు. ఏ సంఘంలో సభ్యుడు కాలేదు. బాప్తిస్మం తీసుకోమని ప్రోత్సహించదగిన సహవాసం లేదు. అయిననూ బైబిలు చదవడం, ప్రార్ధన చేయడంలో క్రమం తప్పేవారు కాదు. వారి గొప్ప విశ్వాసాన్ని ఉత్తరాలలో నాకు వివరిస్తూ మా వివాహము హిందు విగ్రహాల ముందు కాదు గానీ క్రైస్తవ పద్ధతిలో జరగాలని నా ఆశ. వీలైతే నన్ను నా తల్లిదండ్రులు అన్నయ్యలతో సంప్రదించి ఒప్పించాలన్నారు. ఇది జరిగి 40 సంవత్సరాలయింది. నేను ధైర్యంగా మా తల్లిదండ్రులను అడుగగా నిరాకరించారు. మా తల్లి, అన్నయ్య తీవ్రంగా ప్రతిఘటించారు. మా తల్లి కోపపడి అమ్మా మన బంధువులు వెలివేస్తారు, ఈ వివాహం వదులుకో అన్నారు. పెండ్లి ఎలా జరుగుతుందో కాదమ్మా ఎవరితో జరుగుతుందో అదే ముఖ్యం కదా అని తెలివిగా వాదించాను. చివరకు నా భర్తకు పరిచయస్తులైన మాజి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి పెద్దనాన్న వై.యస్. ప్రభుదాస్ మరియు పద్మ ఆంటీగారు పెద్దలుగా ఉండి మా వివాహం జరిగించారు. మా తల్లి అన్నయ్య వివాహానికి రాలేదు. నా వివాహానికి ముందు రాత్రి నా దగ్గరకు వచ్చి రక్షణ గురించి చెప్పుటకు ఆరంభించి అమ్మా, మనమంతా పాపులమే కదా అన్నారు. అక్కడ మేమేమి పాపాలు చేయము అన్నాను. ఆమె మెల్లగా నవ్వింది. సాధారణంగా వివాహము క్రైస్తవుల సమక్షంలో సవ్యంగా జరిగింది. నా భర్త నాతో క్రీస్తు గురించి వివరాలు బైబిలులో నుండి చదివి వినిపించేవారు.

నా భర్త దగ్గర కూర్చుండబెట్టుకొని శ్రద్ధగా బోధించిన బైబిలు విషయాలు నాకు అర్ధమయ్యేది కాదు. నా ఆలోచనలు నాకు ఉండేవి. నా

పెళ్ళి మా బావతో జరిగితే తిరుపతి దేవునికి మొక్కుబడి చెల్లిస్తానని వాగ్ధానము చేసుకున్నాను. ఆ విషయాన్ని నా భర్తతో సంప్రదించి మ్రొక్కుకున్న తరువాత అది తీర్చకపోతే ఆ దేవతలు ఆగ్రహించగలరని వెళ్ళక తప్పదని ప్రాధేయపడ్డాను నా భర్త నాతో వాదించలేదు గాని కీర్తనలు 115 అధ్యాయం చదువుకో ఆ తరువాత నీకు తిరుపతి విగ్రహాల దగ్గరకు వెళ్ళాలనిపిస్తే అది నీ ఇష్టం అన్నారు. సూటిగా నాతో మాట్లాడినట్లు విగ్రహాల వివరాలన్ని ఉన్నాయి. వాటిని పూజించేవారు అట్టివారేనని ఉంది. మా ఇంట్లో శివ పార్వతుల విగ్రహాలు ఉండేవి. నా కొత్త ఓణిలు విగ్రహాలకు కట్టి అలంకరించిన తరువాత నాకు ఇచ్చేవారు. ఆ పద్దతి నాకు నచ్చేది కాదు. ఆ విగ్రహాలు మన చేతిలో తయారు చేయబడినవి మనం కడితే కట్టించుకుంటాయి. ఆ రోజుల్లో నా భర్త చూపిన కీర్తనలు 115వ అధ్యాయం నా కళ్ళు తెరిపించింది. తిరుపతి వెళ్ళుట మానుకున్నాను. నా భర్త చెప్పిన సత్యం పూర్తిగా నమ్మాను. నా భర్త నమ్మిన దేవుడే నా దేవుడని ప్రార్థించాను. నా భర్తను బట్టి నిజమైన దేవుడు క్రీస్తు అని తెలుసుకున్నాను. ఎన్నో పూజలు చేసాను. ఏ విగ్రహాము మాట్లాడలేదు.

ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచ లేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధ కారమయమాయెను, తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు, పక్షులయొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమాస్వరూపముగా మార్చిరి. రోమా 1:21-23 ఈ వాక్యం నా స్వకీయుల విగ్రహారాధ ననుభవానికి సరిగ్గా సరిపోయిన వాక్యమని బాగా గ్రహించాను.

బాల్యంలో మా తల్లి పిండి వంటలు దేవుని గదిలో పెట్టి తలుపు దగ్గరగా వేసేవారు. విగ్రహాలు చేసేవారు, పవిత్రులు కాదు గాని సిగరెట్లు తాగే అలవాటున్నవారు చేసేవారు. ఆ విగ్రహాలు నైవేద్యం తినడం లేదని

నిరుత్సాహపడేదాన్ని. మా వూరివారు కాలిఫోర్నియా అమెరికాలో 70 సంవత్సరాల క్రితం వెళ్ళి స్థిరపడ్డారు. శివ భక్తులు గనుక మా ఊరిలో 2 కోట్లు ఖర్చు చేసి రోడ్లు వేసి ఊరు బాగు చేశారు. శివాలయం కట్టించి పూజలు చేశారు. నేను క్రీస్తును నమ్మిన తరువాత వారికి క్రీస్తు నిజమైన దేవుడని అరచి చెప్పాలని తపన ఉండేది. మా అన్నయ్యకు నా నమ్మకం నచ్చేది కాదు. ఆయన పరువు పోతుందని సువార్త ప్రకటించుటకు ఒప్పుకునేవాడు కాదు. మా కుటుంబం కారుమంచి అనే ఊరుకి బదిలీ అయినందున అక్కడ కాపురం పెట్టి సహవాసం కొరకు ప్రార్థన చేసాము.

అది 1983వ సంవత్సరం ఆ ఊరిలో హరిజన వాడ ఉండేది. పోతయ్య టీచరుగా పని చేస్తూ ఆరాధన నడిపించేవారు. మాకు కుల మత బేధాలు లేనందున అక్కడకు వెళ్ళి క్రీస్తును ఆరాధించేవారము. కొందరు రెడ్డి కులస్తులు మమ్ములను గమనించి ఆ ప్రాంతానికి వెళ్ళవద్దని వత్తిడి చేసారు. మేము వారి మాటలను పట్టించుకోలేదు. సహవాసంపై ఎక్కువ అభిమానం కల్గి ఉన్నాము. ఆత్మీయంగా స్థిరపడిన తరువాత ఇద్దరం కలిసి నీటి బాప్తిస్మం తీసుకున్నాము. బొట్టు తీసివేయాలా వద్దా? అనే సందేహం కల్గింది. నా పద్దతులు ఇష్టపడని వారి మధ్య బొట్టు సమస్య కాగలదని సందేహించే సమయంలో మైఖెల్ గారి సందేశం వలన నాలో కనువిప్పు కల్గించింది.

హిందూ మతం నుండి క్రీస్తును నమ్మిన స్త్రీలు బాప్తిస్మ అనుభవంలో బొట్టు తీసివేయుట చాలా క్లిష్ట సమస్యగా భావిస్తారు. ఆ బొట్టునే ప్రభువు తీసివేస్తే ఏమి చేయగలరు. వెంటనే నా భర్త లేకపోతే అనే భయం కల్గింది. ధైర్యంగా తీసివేసాను. అది 1984వ సంవత్సరం మే 24వ తేది నా భర్తతో కలిసి ఒంగోలులో మూసి నదిలో బాప్తిస్మము తీసుకున్నాను. సంపూర్ణ విశ్వాసిగా మారాను. ఆ తరువాత గుంటూరు లాం ఫామ్‌లో ఉద్యోగం వచ్చింది. ఆ సమయంలో రెండవ పాపను గర్భం దాల్చాను. ఆత్మీయంగా ఎదుగుతున్న సమయంలో గుంటూరు ఏసి కాలేజిలో కెమిస్ట్రి లెక్చరర్ యం. ఎ. ప్రసాద రావు గారు బ్రదరన్ అసెంబ్లీస్‌కు చెందినవారు నా భర్తతో మాట్లాడి సువార్త బోధించాలని ప్రోత్సహించారు.

నాకు క్షయ వ్యాధి సోకింది. పాప నా పాలు త్రాగుట వలన పాపకు

సోకగా చాలా బాధపడ్డాము. నా భర్తకు గుండె ఎన్ లార్జ్ అయింది. మా అమ్మ మమ్ములను చూడడానికి వచ్చింది. నా అనారోగ్య స్థితి చూచి చాలా బాధపడింది. మా విగ్రహాలను విడిచి క్రీస్తును నమ్మినందుకు ఈ వ్యాధి సోకిందని అన్నది. రోగం పోవాలంటే క్రీస్తును వదిలివేయమని చెప్పింది. నేను నా నమ్మకాన్ని వదులుకోలేదు. ఆ తరువాత 1986లో మరలా తిరుపతి కాలేజికి ప్రొఫేసర్‌గా బదిలీ చేశారు. ఆ ప్రాంతంలో మేము ఆత్మీయంగా బలపడిన బ్రదరన్ అసెంబ్లి సహవాసం లేదు. ఆ సంఘంలో స్త్రీలు బోధించుటకు ఇష్టపడరు. ఆ పద్దతి లేదు. పరిచర్య మాత్రమే చేయవచ్చు. బ్రదరన్ అసెంబ్లీస్ సహవాస ప్రార్థనలకు హాజరవ్వాలంటే 55కి.మి. దూరంలో వెంకట గిరి వెళ్ళి ఆరాధనలో పాల్గొనే వారము.

ఈ విధంగా ఆరాధనకై ఉదయాన్నే లేచి వెళ్తుండగా గమనించిన టీచరు లక్ష్మయ్య గారు మాకొక సలహా ఇచ్చినారు. బ్రదరన్ అసెంబ్లీస్ పద్దతిలో మీ ఇంట్లో ఆరాధన ప్రారంభించండి. దగ్గరున్న విశ్వాసులు, క్రైస్తవులు చాలా మంది వస్తారని చెప్పాడు. ఆయనతో మరో సోదరుడు చేరాడు. వేసవిలో పేపరు దిద్దడానికి వచ్చిన లెక్చరర్లు మా ఇంట్లో బల్ల ప్రారంభించమని తెలిపారు. పలువురు విశ్వాసుల మద్దతుతో ఆరంభించినచో వారంతా డిసెంబరులో వస్తామని వాగ్దానం చేశారు. మా ప్రాంతంలో క్రైస్తవులను సాదారణంగా ఆహ్వానించేవారము.

ప్రభువు చిత్తంలో 1986 డిసెంబరు 21వ తేది ఆరాధన ఆరంభమైంది. చౌడయ్య విశ్వాసితో పాటు కడప నుండి పిహెచ్‌డి చేస్తున్న జయ ప్రకాశ్ కూడా వచ్చారు. వీరితో పాటు చంద్రగిరి నుండి మరి రెండు కుటుంబాలు వచ్చారు. అందరం కలిసి 30 మందికి పైగా సమకూడగా మంచి ఆరాధన ఆరంభమయింది. వీరందరికి ఓపికతో భోజనం సిద్ధపరచి దేవుని సేవలో సంతోషించేదానను. దేవుని సేవ విస్తరించసాగింది. మరొక స్థలములో ఆరాధన జరుపుకోవాలనే కోరికతో భవాని నగర్ ఇమ్మానుయేలు స్కూలు అధినేత ఆనందం గారిని సంప్రదించాము. పరిసర ప్రాంతాలలో చర్చి లేదు. ప్రభుదాసు గారు మాతో సహకరించగా మరి రెండు కుటంబాలు మాతో చేరారు. ఆనందం గారు మా సేవను అభినందించి మేము దేవుని సేవ చేయవలసి ఉండగా మీరే బాగా చేస్తున్నారు కనుక మా స్థలంలో

ఆరాధన జరుపుకోండి అన్నారు. 50 మంది దాక చేరి ఆరాధించుకునే వారము. సోమవారం బాత్ రూంలు సరిగ్గా లేవని చెప్పారు ఆ వారం నుండి ఆరాధన జరిగాక మొత్తం శుభ్రపరిచేవారం. అందరికి భోజనాలు చేసి తెచ్చి వడ్డించేవారము. దేవుని కొరకు పని చేస్తున్న ఆనందం కలిగేది. మా పిల్లలు చాపలు వేసేవారు. బ్రదరన్ సంఘంలో ఆడవారు ప్రసంగించరాదు, నాకు మగ పిల్లలు లేరనే బాధ కలిగేది. అబ్బాయి కావాలని నా భర్తను అడుగగా ఇద్దరు చాలు మూడవ బిడ్డ భారమన్నారు. అప్పటికే పిల్లలు వద్దని లూప్ వేయించుకున్నాను. అది మూడు సంవత్సరాలకు సరిపడునట్లు డాక్టర్లు అమర్చారు. నా పనులు యధావిధిగా సాగేవి. వేసవి సెలవుల్లో ఉదయాన్నే లేచి పొంగలి అన్నం, సాంబరు పచ్చడి తయారు చేసుకొని కొందరం కలిసి సువార్త సేవ కొరకు చాలా ఊర్లు దర్శించి ఒక్కొక్క రోజు ఒక ఊరిలో చెట్టు కింద గాని, స్కూలు ఆవరణంలో భోజనం చేసి సాయంత్రం వరకు సువార్త బోధనతో పాటు కరపత్రాలు పంచేవారము.

ఈ సువార్తపనిలో మా పిల్లలు చురుగ్గా పాల్గొనేవారు. ఈ పనుల భారంతో నాలో అమర్చిన లూపు జరిగింది. నాకు అస్వస్థత కల్గిందని ఆసుపత్రికి వెళ్ళగా గర్భవతినన్నారు. నా భర్త మౌనం వహించారు. 5 నెలలో స్కానింగు ద్వారా నా బిడ్డ ఎలా ఉందని అడిగాను. అమ్మా, నీ బాబు ఆరోగ్యంగా ఉన్నాడని రిపోర్టులో తెలిపారు. ప్రభువు నా హృదయ వాంచ తీరుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపాను. బైబిలులో వాక్యం చదివి పౌలుకు సేవలో సహకరించిన సీల పేరు పెట్టారు. 1990 డిసెంబరు 24వ తేది బాబు పుట్టాడు. మందిరానికొరకు ఒక ప్రత్యేక స్థలం కొనాలని నాకు ఉన్న నగలు అమ్మి సొమ్ము చేసుకున్నాము. కొందరు మంగళ సూత్రాలు, ఉంగరాలు ఇచ్చారు. 1991లో ఒక స్థలం కొనగలిగాము. ఒక సహోదరుడు ఒంగోలు నుండి వచ్చి ఇల్లు కట్టుటకు సహకరించాడు. సహాయపడుటకు వచ్చిన సోదరుని కుమారునికి చేయి లేదు. అది కట్టించాలని మావద్దకు తెచ్చాడు. సంఘ నిర్మాణానికి తోడ్పడుటకు వచ్చి అశుభ్రతతో నుండుట రెస్ట్ రూం వాడుట చేత కానందున నాకు చాలా చిరాకు కల్గేది. నేను నా భర్త దగ్గర నా విసుగుదలను కనబర్చాను. నా భర్త సాత్వికుడు గనుక నన్ను గద్దించాడు. నా సేవలో సహకరించి ఓర్పుతో చూడాలి, నీకిష్టమయితే నాతో

ఉండు లేదంటే పుట్టింటికి వెళ్ళిపో అన్నాడు. నాతో ఉంటే నాతో సహకరించే వారిని గౌరవించు అన్నారు. సిగ్గుతో క్షమాపణ చెప్పాను నీ దేవుడే నా దేవుడని మౌనం వహించాను. మిమ్ములను ఏ విషయంలో నొప్పించనని వాగ్దానం చేసి క్షమాపణ తెలిపాను. నా భర్త నేను ముగ్గురు పిల్లలం ఒకే సైకిలుపై ప్రయాణం చేసేవారము. ఎన్నో దైవిక కార్యక్రమాలలో ధైర్యంగా పాల్గొనే వారము. బుధవారం బైబిలు స్టడీ, శుక్రవారం స్త్రీల కూడిక, ఆదివారం ఆరాధనలు జరిగిస్తూ మధ్యలో నాలుగు దారులు కలిసిన చోట కరపత్రాలు అందించేవారము.

నా పిల్లలు ముగ్గురు ఇంగ్లిషు మీడియంలోనే చదివారు చాలా వినయ విధేయతలతో పాటు సేవా దృక్పథముతో పెరిగారు. మీరు మీ పిల్లలు క్రైస్తవులు కదా మీ పిల్లల పెళ్లిలు ఎలా చేస్తారని మా తల్లి, మామయ్య విసిగించి బాధించేవారు. కాని ప్రభువు ముగ్గురికి ఉన్నత విద్యనిచ్చారు. మంచి కుటుంబాలతో ప్రభువును నమ్మిన వారితో వివాహాలు జరిపించారు. పెద్దమ్మాయి బి.టెక్ చదివి, అమెరికాలో యం.యస్ చేసింది. పెద్ద అల్లుడు హైదరాబాద్‌కు చెందిన విశ్వాసి హౌస్టన్‌లో స్థిరపడినారు. రెండవ అమ్మాయి అదే చదివి లండనులో యం.యస్సి చేసి భక్తసింగు సహవాసంలో సేవ చేస్తూ ఉద్యోగం చేస్తుంది కుటుంబంతో ఆనందంగా ఉంది. ప్రముఖ ఆత్మల జాలరి ఉన్నత విద్యాభ్యాసం చేసి ఎందరో విశ్వాసులకు అన్యుల నుండి క్రీస్తును నమ్ముటకు ప్రయాసపడు గొప్ప భక్తుడు శ్రీ వేణు గోపాల్ రెడ్డి గారి కుమారునికి మా అమ్మాయిని ఇచ్చి వివాహం చేశాము. వర్జినీయాలో స్థిరపడ్డారు. నా కుమారుడు బెంగళూర్‌లో స్థిరపడ్డాడు. నా కుమారునికి దేవుడు మంచి తలాంతులను ఇచ్చాడు. సేవ చేయగలడు, పాడగలడు, వాయిద్యాలతో స్తుతి ఆరాధన చేస్తూ ప్రభువును ప్రేమిస్తు దేవుని సేవించుచున్నాడు.

## సేవలో కష్టాలను ఎదుర్కొనుట :

మేము సేవ చేస్తున్న ప్రాంతం కేవలం సొదొమ, గొమోఱ్ఱ వంటి పాపముతో నిండినదే గనుక ప్రభువు మాకిచ్చిన ధైర్యంతో సేవను నిర్భయంగా కొనసాగిస్తున్నాము. మా దగ్గర ఉన్న సుబ్బమ్మ పని అమ్మాయిని రక్షణలోకి నడిపించాను. చాకలి క్రిష్ణమ్మ మా భక్తిని గమనించి క్రీస్తును

నమ్మింది. అందుకే పౌలు చెప్పిన మాట మీరు పత్రికలు కారా? మన జీవితాలు క్రీస్తు లక్షణాలను ప్రతిబింబించాలి. ఆత్మ ఫలాలు ఫలించాలి. ప్రేమ, సంతోషం, సమాధానం, ధీర్ఘశాంతం నిండుగా నిలిచి ఉండాలి.

మేము నమ్మిన 30 సంవత్సరాల ప్రార్థనా ఫలితంగా మా తండ్రి రామిరెడ్డిగారు క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాడు. ఆ తరువాత రెండు నెలలకు ప్రభువును చేరాడు.

**ప్రభువు సేవలో అవమానం, కష్టాలను ఎదుర్కొనుట :**

మా ప్రార్థన ఫలించి మాతండ్రి పరలోకపు తండ్రిని చేరుట మాకు ఆనందం కల్గించింది. మా మందిరం మరింత పెద్దదిగా నిర్మించాలని ఆశించాము. మా సరిహద్దులను ప్రభువే విశాల పరిచాడు. స్థానిక సంఘస్తుల సహకారం లభించగా 500 మంది చేరి ఆరాధించగలిగే మందిరాన్ని 2 కోట్లు విలువ గల మందిరాన్ని నిర్మించుకున్నాము. ఎంతో సవ్యంగా ఆరాధనలు కొనసాగే సమయంలో సాతాను సంఘంలో వ్యతిరేకతలు కల్గించాడు. సంఘంలో నామాకార్థ క్రైస్తవులు సిగరెట్లు, బీడీలు తాగి ఆరాధనలో పాల్గొనేవారు. చేయకూడని పనులు స్త్రీలు చేయుట తెలుసుకొని వారిని హెచ్చరించగా వారు ఎదురు తిరిగారు. చాలా అవమానంతో మమ్ములను హింసించారు. 3 సంవత్సరాలుగా బాధలు పెట్టారు. రెండు గుంపులుగా మారారు. చందా డబ్బులు మా దగ్గర ఉంచుకోకుండా సంఘ పెద్దలను నియమించి వారికి అప్పగించాము. చందాను ఇష్టానుసారంగా వాడి అందరిని ఆకర్షించడం జరిగినది. నా చిన్న కుమార్తె గర్భం దాల్చగా ప్రార్థించమని అడుగగా వారు నిరాకరించారు. సౌలు రాజు కాలంలో సమూయేలు పల్కినట్లు ప్రార్థించకపోవుట పాపం కదా అని అడిగాము. పట్టించుకోలేదు. మా మనస్సు బాధపడింది.

గ్రామాలలో సువార్త బోధించి సంఘాలు స్థాపించాము. తారకరామా నగర్, శ్రీ కాళహస్తిలో మొత్తం 14 సంఘాలు స్థాపించాము. మేము కొంత కాలం దామినీడు సంఘానికి వెళ్ళాము. మా మొదటి సంఘం వారు పిలుస్తారని ఆశించాము. వారికి మేమంటే లెక్క లేదు. ఆధిక్యతలు కోరుకున్నారు. గర్వంతో ఉండేవారు, చందాతో సంఘ సభ్యులను

ఆకర్షించేవారు. మా బ్రదరన్ అసెంబ్లిస్ పెద్దలతో సంప్రదించగా మీరెంతో కష్టపడి సంఘం నిర్మించు కున్నారు మీరు వేరే చర్చికి వెళ్ళవద్దు. అదే చర్చికి వెళ్ళండని చెప్పారు. దావీదును వెంబడించిన 70 మందివలె మా వెంబడి 70 మంది ఉన్నారు. మేము చర్చికి వెళ్ళగా గేట్లు మూసివేసేవారు. వారందరి మారుమనస్సు కొరకు ప్రార్థించాము.

ఆ తరువాత స్త్రీలమంతా సమాజానికై సంఘునకు వెళ్ళగా మాలో ఒక స్త్రీ పోలీసులకు తమను ఆటంకపరచుట వారికి తెలియపర్చింది. వారు వచ్చి పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ చర్చి ఎవరి పేరున ఉన్నదని అడిగారు. నా భర్త పేరు చెప్పగా వీరే కోటి లింగారెడ్డి గారు అన్ని బాధ్యతలు మీరే స్వీకరించాలని తీర్పు చెప్పి అందరిని గద్దించారు. ఆయన క్రైస్తవుడే, ప్రభువే ఆయన ద్వారా న్యాయం తీర్చారు. ఒక సంఘ పెద్ద తిరుపతి దేవస్థానములో పని చేస్తూ సంఘమునకు వచ్చేవాడు. చాలా వ్యతిరేకత కనబర్చి మమ్ములను నొప్పించినందుకు దేవస్థానంలో పని చేయుచూ చర్చి పెత్తనం చేయకూడదు అని అతనిని కట్టడి చేసినారు. ఇపుడు ఉద్యోగం నిమిత్తం ఇంట్లోనే ఉంటున్నాడు. మేము క్రీస్తుకు కల్గిన తగ్గింపు మనస్సు చూపిస్తూ వారింటికి వెళ్ళి ప్రార్థన చేసాము. మా సేవలో గొప్ప కార్యాలు చూడగల్గుచున్నాము. భార్య భర్తలు కలిసి పని చేయుటలో ఆశీర్వాదముంది. భార్య భర్తకు గుండె వంటిది. కలిసి సేవలో పాల్గొనుట క్షేమకరము. మా బిడ్డలు మా సేవను అనుకరిస్తున్నారు. సంఘంలో ఎవరైనా మరణించగా వారిని ఆదరించి ఆ సమాధి పెట్టెతో పాటు పాటలు పాడుచూ సాగిపోవుట చూచిన హిందువులు అవమానపర్చేవారు. మేము దేవుని కొరకు చేస్తున్నాము గనుక ఆనందించేవారము. మా బాబు కూడ శవాలను మోస్తూ పాటలు పాడుతూ వాయిద్యాలు వాయిస్తూ దేవుని కీర్తించేవాడు.

మా పుట్టింటివారు క్రీస్తు శక్తిని తెలుసుకోలేదు. నా రెండవ కుమార్తె కుమారుడు నాస్‌విల్స్‌లో ఉంటున్నారు. పేరు జోహన్ ఇతను బ్లడ్ క్యాన్సరుతో చికిత్సలోనే ఉన్నాడు. పసి వయసులో ఉన్నాడు వాడి వ్యాధి దేవుని మహిమార్థం కొరకు వచ్చిందని నమ్మి ప్రభువును స్తుతిస్తున్నాము. ఈ బాలుని విషయమై సంఘం ప్రసంగాలతో మమ్ములను హేళన చేసారు. అయితే దేవుడు తన మహా కృపను బట్టి బాబుకు స్వస్థత లభించింది. డాక్టర్లు

చికిత్స అవసరం లేదని తెలుపడం జరిగింది. ఇందుకు దేవునికి స్తోత్రం. భవిషత్తులో గొప్ప క్యాన్సరు డాక్టరు అవుతాడని మా నిరీక్షణ. ప్రభువు సర్వసృష్టికి సువార్త ప్రకటించాలని ఆజ్ఞ ఇచ్చాడు గనుక సేవలో ఎన్నో కష్టాలు అవమానాలుంటాయి. దేవుడు దానిలో మేలు దాచి ఉంచువాడు. మేము పూజలు చేయము ఇంటి ముందు ముగ్గు వేయము అంటే 9 ఇండ్లు ఖాళీ చేయించారు. ఎన్నో అవమానాలు భరించి క్రీస్తు కొరకు నిందలు భరించుటలో ఆనందం ఉందని నమ్మి సేవలో సాగిపోతున్నాము. ప్రభువు దినం సమీపించుచున్నది గనుక కూడుకొనుట మానుకోక ప్రభువుని సేవించి పరలోకం అందరం చేరాలని నా ప్రార్థన. ఆమెన్.

# 4. దేవుని ఎరుగని కుటుంబంలో జన్మించి క్రీస్తును రక్షకునిగా నమ్ముకొనిన అమ్మమ్మ గారి ద్వారా రక్షణ పొంది క్రీస్తు పరిచర్యలో ఉన్నాను

గ్రేస్ యాండ్రూస్, రాజమండ్రి

**భయపడకుము నేను నీకు తోడైయున్నాను. యెషయా 43:5**

**పరిచయం :** ప్రభువు నామములో మీకు వందనాలు. ప్రభువు కృప ద్వారా క్రీస్తును కనుగొని సాక్ష్యమిచ్చు స్థాయికి చేర్చిన నారక్షకునికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. భర్త గారైన యాండ్రూస్ గారి సహచర్యంలో గణనీయమైన సువార్త సేవను రాజమండ్రి లింగంపర్తి & ఏలేశ్వరం ప్రాంతాలలో చేయగలుగుచున్నాను. మాది పాస్టర్ల కుటుంబం కాదు గాని విశ్వాసిగా నేను అనేక ప్రాంతాలలో దేవుని కొరకు సువార్త ప్రకటిస్తూ నేడు



దేవుని సేవను నమ్మకంగా చేయగలుగుచున్నాను. నా పట్ల దేవుడు లెక్కలేనన్ని ఉపకారాలు చేశాడు. వర్ణించతరము కాదని భావించి దేవుని సదా స్తుతించి ఆరాధిస్తున్నాను. నా తల్లిదండ్రులకు నేను ప్రథమ సంతానంగా జన్మించాను. మా అమ్మమ్మ, నానమ్మ తరంలో క్రీస్తునెవరు నమ్మలేదు. వారంతా విగ్రహారాధన చేసేవారు. నేను కూడ విభూదితో, తిలకం బొట్టు లేనిదే బయటకు వెళ్ళేదానిని కాదు. మేము బయటకు వెళ్ళినపుడు చెట్టుగాని రాయి గాని కనిపిస్తే ఆగి దానిని మ్రొక్కేవారము. మా పెద్దవారందరికి ఆ విధంగా చేస్తే మేలు కలుగుతుందని నమ్మకము. చాలా అమాయకంగా ఉంటూ ఆచారాలు పాటిస్తూ నా బాల్యమంతా గడిపాను. మా నాన్నమ్మగారి అక్కకు ఎవరో సువార్త బోధించగా క్రీస్తును నమ్ముకున్నది. ఆమె నాన్నమ్మతో ప్రేమగా ఉండేది. మా అమ్మమ్మ, తాతయ్య ఆమెకు తమ్ముడు వరుస బంధుత్వముంది. ఆమె ప్రభావం అమ్మమ్మ, తాతయ్యల మీద పడి వారి కుటుంబమంతా ప్రభువునందు విశ్వాసముంచుట దేవుని సంకల్పమైనది. మా తాతయ్యకు అనుకోని విధంగా శరీరంలో గడ్డలు ఏర్పడ్డాయి. ఆ

బాధలో పెద్ద నానమ్మ క్రీస్తు భక్తురాలిగా అమ్మమ్మను, తాతయ్యను పరామర్శించి క్రీస్తు సజీవుడైన దేవుడని ఆయనే మోక్షానికి మార్గమని స్పష్టపరచు దేవుడని వివరించింది. అనారోగ్యంతో బాధలో ఉన్న సమయంలో అమ్మమ్మ, తాతయ్య ఆమె మాటలపై లక్ష్యముంచారు. క్రీస్తును నమ్మి భక్తిని పాటించుట వల్ల ఆ గ్రామంలోని కులస్తులు వెలివేసారు. మంచినీటి దగ్గరకు కూడ రానీయలేదు. చాలా హీనపర్చేవారు. ఆ ప్రాంతంలో సేవ చేస్తున్న దైవజనులు మల్లేశ్వర రావు గారు వారింటికి వచ్చి సువార్త బోధించి ఆత్మీయంగా బలపర్చారు.

మా తాతయ్య అప్పటికే సత్యాన్వేషిగా చాలా గ్రంథాలు చదివారు. ఎంతో పరిశీలించి దేవుడు మార్గము,సత్యము, జీవమైయున్నాడని, ఆయనే యేసుక్రీస్తు అని కనుగొన్నారు. చేతబడి ప్రభావంతో అమ్మమ్మ ఇంట్లో మరణం సంభవించగా దు:ఖం తీరాలని నన్ను నాలుగు సంవత్సరాల బాల్యంలో వారింట్లో ఉంచారు. నాకు వారి ప్రేమ ఇష్టమే గనుక వారితో ఉండేదాన్ని. వారు క్రీస్తును ప్రేమిస్తూ ఆరాధనలలో పాల్గొనేవారు. నేను కూడ క్రీస్తును ప్రేమిస్తూ వారిని అనుసరించాను. పూజలు చేసిన జ్ఞాపకాలు లేవు. మా తాతయ్య అమ్మమ్మ క్రీస్తును నమ్మినందున ఊరి నుండి వెలి వేసారు. నిరుత్సాహ పడక క్రీస్తును వెంబడించారు. భక్తిగా జీవించారు. మంచి పుస్తకాలు చదివి తాతయ్య పోస్టుమెన్ ఉద్యోగం చేస్తూ ఇంటింటికి వెళ్ళినపుడు సువార్తను బోధించేవారు. నేను కూడ సైకిల్‌పై వెళ్తూ సువార్తలో పాల్గొనేదాన్ని. బాల్యం నుండి బైబిలు కథలు, పాటలు నేర్చుకున్నాను. గతంలో కొద్ది మందితో ఉన్న సంఘం ఇప్పుడు 500 మంది వరకు వ్యాపించింది. దేవుడు మనతో ఉంటే శాంతి, సమాధానం ఉంటాయని తెలుసుకున్నాను. తాతయ్య దగ్గర ఉన్న నన్ను అమ్మ నాన్నలు 9సం॥ల వయస్సులో వెనక్కు తెచ్చుకున్నారు. నాకు ఇక్కడ నెమ్మది లేదు. శాంతి లేదు, ప్రార్థన లేదు. అమ్మమ్మ, తాతయ్య, మామయ్య క్రీస్తును ప్రేమించేవారు. నేను కూడ క్రీస్తును ప్రేమించి, సేవించాలని అనుకున్నాను. నేను రాజమండ్రి వచ్చేటప్పుడు నాకు దేవుడు తోడుండాలని నేను నేర్చుకున్న భక్తిలో కొనసాగాలని కొత్త నిబంధన బైబిలు ఇచ్చారు. నానమ్మ ముందు ఆ బైబిలు తెరిస్తే ఇష్టపడరని తెలిసి చాటున దాచాను.

నానమ్మది మంచి మనస్సు అయినా నన్ను ప్రేమగా చూసినా నా విశ్వాసం పట్ల విభేదముండేది. ఆమెకు బైబిలుపై నమ్మకం లేనందున నాతో గొడవలు జరిగేవి. బైబిలు చింపేసారు. రహస్యంగా బాత్రూమ్‌లో ప్రార్థన చేసుకునే దాన్ని. నన్ను ఏదో ఒక స్కూలులో చేర్పించాలి గనుక ప్రయత్నాలు జరుగు సమయంలో నేను క్రీస్తును ప్రార్థన చేసాను. ప్రభువా నేను బైబిలు చదువకుండా చింపివేసారు, నన్ను బాధించారు, కనీసం స్కూల్లో అయినా నిన్ను సేవించుటకు ప్రార్థించుటకు క్రైస్తవ స్కూలులో సీటు ఇప్పించమని కన్నీటితో ప్రార్థన చేసాను. దేవుడే అసాధ్యాలను సుసాధ్యం చేయగలడని నమ్మాను. దేవునిని నమ్మకంగా ప్రేమించే యధార్థవంతులను బలపర్చుటకు ఆయన కనుదృష్టి సంచారము చేయును అనే వాగ్దానం చొప్పున షాడే గర్ల్స్ హైస్కూలులో ప్రవేశం లభించింది. అమ్మమ్మ నమ్మినందున మా తల్లి కూడా ప్రభువును నమ్మింది. అది నానమ్మకు నచ్చేది కాదు. అమ్మను కొట్టి గాయపర్చేవారు. ఈ గొడవలు దేవుని నమ్మినందుకే అని వీధిలో వారు గమనించేవారు. మా నాన్నగారు బ్రాంది తాగేవారు, అమ్మేవారు. సినిమా పిచ్చి ఉందని దేవుని నమ్మమని అడుగలేదు గాని ప్రార్థన చేసేదాన్ని. ఆయనను ఒక హీరోగా భావించి గౌరవించేదానిని. నాకొక తమ్ముడు ఉన్నాడు.

నా స్నేహితురాలి ద్వారా సండేస్కూలుకు వెళ్లాలని ఆశించాను ఎక్కడికి వెళ్తున్నావని నాన్నమ్మ అడిగేవారు. ఆడుకోవడానికి వెళ్తున్నాను అని చెప్పేదాన్ని. బైబిలుకు అట్ట వేసి తరగతి పుస్తకాలలో దాచి పెట్టి చాటుగా చదివే దాన్ని. నాన్నమ్మకు అనుమానం వచ్చి గ్యాస్ వెలిగించి, అమ్మ ముఖాన్ని మంటకు దగ్గరగా పెట్టి నువ్వు చర్చికి వెళ్ళను అని చెప్పు, అప్పుడు మీ అమ్మను వదిలేస్తాను అని బెదిరించింది. ఆ క్షణం భయపడి లోపలికి వెళ్ళి కన్నీటితో ప్రార్థన చేసాను. దేవుని దయ వలన నా తల్లిని ఆయన బ్రతికించాడు. నేను చదువుకునే స్కూలులో పెద్ద హాలు ఉండేది. అక్కడ మనస్సుకు తృప్తి కల్గేంత వరకు ప్రార్థన చేసేదాన్ని. నాన్నమ్మకు టిబి వ్యాధి సోకింది. అమ్మను, నన్ను బాధించినా చివరి దశలో క్రీస్తు ప్రేమతో దగ్గరకు తీసుకొని ఆహారం తినిపించేదానిని. నా ప్రార్థనల ఫలితంగా దేవుడు ఆమెలో మార్పు తెచ్చాడు. వ్యతిరేకించిన నోటితోనే నూనె రాసి ప్రార్థించమని నానమ్మ

అడిగింది. ఆ మార్పు ప్రభువే కల్గించారు. చివరకు నాన్నమ్మను ఆసుపత్రిలో చేర్చారు. స్కూలులో 6 నెలల పరీక్షలు జరుగుతుండగా నన్ను నాన్నమ్మ చూడాలన్నారు. నన్ను ప్రేమతో నానమ్మ పిలుచుట ఆశ్చర్యం కల్గించింది. గ్రేసును ఇబ్బంది పెట్టి ఆమె నమ్మకాన్ని తృణీకరించవద్దు. ఆమె నమ్మిన దేవుడు నిజమైన దేవుడు అని ఒప్పుకొనుట చాలా అద్భుతము.

నేను నీటి బాప్తిస్మం తీసుకోవాలని ఆశించాను. మా ఆత్మీయ తండ్రి దైవజనులు తీడ రఘు గారు నన్ను బలపరచి నీటి బాప్తిస్మం కొరకు ఉపవాసముండి సిద్ధపడమని చెప్పారు. విశ్వాసులతో కలిసి 100 రోజులు ఉపవాసముండి ప్రార్థించారు. నన్ను సిద్ధపరిచారు. నేను మా తల్లి 2010వ సంవత్సరం అక్టోబరు 31వ తేది కలిసి బాప్తిస్మం తీసుకొని దేవునిలో ఆనందించాము. మా నాన్న గారిలో మార్పు రాలేదు. నాకు చాలా వెలితిగా ఉండేది. బైబిలులో యెహోషువ, దావీదు చెప్పినట్లు నేను నా ఇంటివారు దేవునినే సదా సేవిస్తామని నాన్న కూడ దేవుని నమ్మాలి అని ఆశించేదానను.

ఒకరోజు మా నాన్న గారిని చర్చికి రమ్మని అడిగాను. ఎంతో కోపంగా కాలితో తన్నారు. దూరంలో పడిపోయాను. చాలా బాధపడ్డాను. మీ నాన్న చర్చికి రారెందుకు? ఆయన చేసే వ్యాపారాలు సరైనవి కాదు కదా? అని విమర్శించగా బాధతో ప్రార్థన చేసేదానను. కన్నీటి ప్రార్థనా ప్రతిఫలంగా దేవుని దయ వలన మా నాన్న గారు 2016 జనవరి 1వ తేదీన మందిరానికి వచ్చారు. అదే సంవత్సరం ఆయన వ్యాపారాలు మానేసి ప్రభువునందు విశ్వసించి రక్షణ పొందారు. దేవునికే మహిమ కలుగును గాక.

నేను ఉద్యోగం చేయాలనే ఆలోచన కల్గింది. ఇంటి పరిస్థితులను బట్టి తప్పక ఉద్యోగం చేసి తల్లిదండ్రులను ఆదుకోవాలన్న ఆశ కల్గింది. ఎంత దూరమైనా వెళ్ళి పని చేయాలి, నన్ను ఈ లోకం ప్రభావితం చేయరాదు, నేనే లోకాన్ని ప్రభావితం చెయ్యాలి అనుకున్నాను. మంచి ఉద్యోగం వస్తుందని, డిగ్రీ చదివే రోజులో కష్టమని తెలిసినా NCCలో చేరాను. ఎన్నో ఉద్యోగావకాశాలు వచ్చేవి. ప్రార్థన చేస్తుంటే, ప్రభువు సేవకు రమ్మని పిలుస్తున్నారు. యూత్ మీటింగ్ జరుగుతున్నప్పుడు పాస్టర్ గారు వాక్యం చెబుతూ ఫిలిప్పీ పత్రిక నుండి 'అందరూ తమ స్వంత కార్యములే చూసుకుంటున్నారు. కానీ ప్రభువు కార్యాలపై ఆశక్తి చూపడం లేదన్నారు'.

నాకు సేవ చేయడం ఇష్టం లేదు. ఉద్యోగం చేసి మా ఇంటి వారిని గొప్పగా చూసుకోవాలని, సేవకులకి ప్రోత్సాహం అందించాలని అనుకునేదాన్ని. కాని, దేవుని తలంపులు వేరు. నేను సంపూర్ణ సేవకు వెళ్లవలయునని చిన్నప్పుడే సముద్ర ప్రమాదంలో మరణించవలసిన నన్ను ఆయనే సేవ కొరకే బ్రతికించి ఉంచారని ప్రభువు మాట్లాడారు. ప్రవచనాల ద్వారా, దర్శనాల ద్వారా అనేకమార్లు నాతో మాట్లాడేవారు. యెషయా 60:1-2 వచనాల ద్వారా సేవకై పిలుపునిచ్చారు.

నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము, తేజరిల్లుము యెహోవా మహిమ నీమీద ఉదయించెను. చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది కటికచీకటి జనములను కమ్ముచున్నది యెహోవా నీమీద ఉదయించుచున్నాడు ఆయన మహిమ నీమీద కనబడుచున్నది. జనములు నీ వెలుగునకు వచ్చెదరు రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు. యెష 60:1-2

ఉద్యోగం చేస్తే చర్చికి వెళ్లే అవకాశాలు తగ్గుతాయని బాధపడ్డాను. వివాహం చేస్తే కట్నం కావాలి, ఆర్థిక స్థితి బాగా లేదు. ఆయన కృప గొప్పది.

మీ భవిష్యత్తులో ఎలా వుండాలని అనుకుంటున్నారో కాగితం పై రాసి ప్రభువు ఎదుట పెట్టి ప్రార్థించమని ఒకసారి సండే స్కూల్‌లో విన్న మాట జ్ఞాపకం వచ్చింది. ఒంటరిగా సేవ చెయ్యలేను. ఒక భక్తి గలిగిన దైవజనుడితో వివాహం అయితే ఆయనతో కలిసి సేవ చేయడానికి అనుకూలత ఉంటుందని ప్రార్థించి నేను నా భర్త సేవలో ఉండాలి. దేవుని పరిచర్య కొరకు అప్పగించుకోవాలి. ఉద్యోగం చేస్తూ సేవ చేయరాదు. ఎన్ని శ్రమలు వచ్చినా తట్టుకునే సామర్థ్యం ఉండాలి. కట్నం అడగరాదు. నన్ను ఇబ్బంది పెట్టరాదు, ప్రార్థనాపరుడై ఉండాలి. దేవుని ప్రణాళిక కోసం సిద్ధ పడాలి, నాకు బంగారు ఆభరణాల పట్ల ఇష్టం లేదు. ఆయన కూడా అలాగే ఉండాలని రాసుకొని దేవుని చిత్తానికి అప్పగించుకొని ప్రార్థించాను.

దేవుని చిత్త ప్రకారం, పైన తెలుపబడిన లక్షణాలతో 2018 ఫిబ్రవరి 2వ తేదీన దైవజనులు యాండ్రూస్‌గారి సంబంధం వచ్చింది. సుమారుగా

100 మంది దైవసేవకుల సమక్షంలో దేవునికి మహిమకరంగా 8.8.2018న మా వివాహం జరిగింది.

ఈ విధంగా అన్య కుటుంబంలో నుండి ప్రభువును తెలుసుకొనుట మాత్రమే గాక, నా 14వ యేట రక్షణ బాప్తీస్మము పొంది, సంఘంలో నమ్మకంగా ఉంటూ, నేను చదివే కాలేజీలో నా సాక్ష్య జీవితాన్ని కాపాడుకుంటూ ఉంటుండగా సేవకై పిలచి, నేడు 3 ప్రాంతాలలో ఆయన మహిమ కొరకు హోలీ టెంపుల్ సంఘంలో నా భర్త యాండ్రూస్ గారితో కలిసి సేవ చేస్తున్నాను. అంతమాత్రమే కాక, అనేక ప్రాంతాలలో నా సాక్ష్యం ద్వారా, దేవుని వాక్యం ద్వారా అనేకులను క్రీస్తు రాజ్యం కొరకు సంపాదించుటకు ప్రభువు సహాయం చేస్తున్నారు.

Andrews Bathula యూట్యూబ్ ఛానల్ ద్వారా అనేక దేశాలలో ఉన్న తెలుగు ప్రజలకు వాక్య పరిచర్య చేస్తున్నాము.

ప్రభువు కొరకు నిర్విరామంగా, నశించిపోతున్న ఆత్మల రక్షణ కొరకు ప్రయాసపడాలని మా కొరకు మా పరిచర్యలు (హోలీ టెంపుల్ & యాండ్రూస్ బత్తుల మినిస్ట్రీస్) కొరకు ప్రార్థించండి.

ఈ పుస్తకం ద్వారా నన్ను మీకు పరిచయం చేసిన గ్రేస్ విజయ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# 5. ఎన్నికలేని నా జీవితంలో క్రీస్తు నన్ను వెదికి రక్షించి గొప్ప సేవకై నన్ను ఎన్నుకొని నడిపిస్తున్నారు

**పాస్టరు ఎలియాజరు గారు, మెస్సియా సహవాసం, విజయవాడ**

**యేసు క్రీస్తు అందరికి ప్రభువు - అపొ.కా. 10:36**

**పరిచయము:-** ప్రభువు నామములో అందరికీ శుభాకాంక్షలు. క్రీస్తే సజీవుడు. నిజమైన రక్షకుడని నమ్మి విశ్వాసంతో నున్నాను. ఉప్పెన ప్రాంతము గుడివాడ తాలుకా కోడూరు. పితరులంతా అక్కడే ఉండేవారము. ఏడు మంది సంతానంలో గౌతమేశ్వరరావు అని నాకు పేరు పెట్టినపుడు దేవదూతలు దర్శించి ఒక స్వరం వినిపించి నీ పేరు ఎలియాజరు అని తెల్పారు.



దేవుడే చెప్పగా అబ్రహాముదాసుడను పేరున పిలువబడుచున్నాను. నాన్న వ్యవసాయము చేసేవారు. నేను కూడా చాలా సహకరించేవాడిని. నా దృష్టి వ్యవసాయములో అభివృద్ధి చెందాలనే ఆశపడేది. నాన్న నేను చదవాలని కోరేవారు. నేను ఎస్.ఎస్.ఎల్.సి వరకు చదివి ముగించాను. మా ఊరిలో దేవాలయానికి 300 ఎకరాలు పొలము ఉండేది. ఆ ప్రాంతము లో వెళ్ళేవాడిని. రోజూ శతగోపురం పెట్టించుకొనేవాడిని. భక్తి ఎవరితో అని కనుగొనుటకు చాలా సమయము పట్టింది. తల్లి గర్భంలో ఉండగానే దేవుడు నన్ను ఎన్నుకున్నారు.

మన మతమే శ్రేష్ఠము వేరే మత విషయాలు ననుసరించే వాడిని కాదు. నా జీవితంలో దేవుడు సృష్టించిన వ్యక్తి మాట్లాడగల్గితే దేవుడు కూడా మాట్లాడాలి కదా! చాలా మంది పూజారులను ప్రశ్నించాను. కుర్రవాడిననీ నీకెందుకురా అన్నారు. దాని వల్ల అన్వేషించాను. మాలో మంచి భక్తులున్నారు. వారిని అడిగేవాడిని అప్పుడు ఎవరితోనంటే వారితో మాట్లాడేవాడు కాదురా అని జవాబిచ్చారు. దేవునితో మాట్లాడాలి. దేవుని చూపులు పాత కాలమైన

ఆ తపన ఎవరూ తీసివేయలేదు. ఆ అన్వేషణ మానలేదు. నాన్న నాకు పెండ్లి చేయదలిచారు. నా భార్యనూ నన్ను నాన్న పోషించాలంటే యిష్టపడలేదు. మంచి సంబంధం వచ్చింది. పెండ్లి పై ఆశ లేదు. 19 వ సంవత్సరంలో పెండ్లి చేసుకొన్నాను. కమ్మ బ్రాహ్మణుడైన మా మామగారు సంస్కృతము నేర్చుకొనేవారు. హిందూ ఆచారాలు జంజనము ధరించి రుద్రాక్ష మాలలు ధరించేవాడు. కానుకలు స్వీకరించేవాడు. నాకు ఒక వ్యక్తి పై ఆధార పడరాదు. స్వయం శక్తితో జీవించాలనే ఆశయంతో ఉండేవాడిని.

కుటుంబంతో చీలిపోయి వెళ్ళవద్దు అన్నారు. వేరు పడి వచ్చేసాను ముగ్గురు పిల్లలు కలిగారు. బిడ్డలను కనే సమయములో పుట్టింటిలో పురుడు పోసుకొనేవారు. నెల్లూరు జిల్లాలో మైకా గనులలో ఉద్యోగం చేయాలని నాన్న యిల్లు వదలి నెల్లూరు చేరాను. అక్కడే నా మూడవ అబ్బాయి రత్నకుమార్ జన్మించాడు.

ఆ ఉద్యోగం చాలా క్లిష్టమైనది. రోజుకి 18 గంటలు పని చేసి రోజుకు రూ.2/- చొప్పున 30 రోజులలో రూ.60/- జీతంతో యిల్లు గడుపుకొనేవాడిని. తెలిసిన బంధువులు ప్రేమతో చూచుకొనేవారు.

నా భార్య భక్తి చేసేది కాదు. అడ్డు వచ్చేది కాదు. కొన్ని విషయాలు జ్ఞాపకము ఉన్నాయి. మా యిల్లు చాలా చక్కగా ఉండేది. ముందుగా ఒక వేప చెట్టు ఉండేది. అక్కడ దయ్యము కన్పిస్తుందని చాలా మంది చెప్పారు. ఒక రోజు చెట్టు దిగువ నల్లని ఆకారం నా యిల్లు చేరింది. తలుపు దగ్గరకు చేరింది. నా వద్ద భగవద్గీత నా తల క్రింద ఉంచుకొనేవాడిని. అయినా దయ్యం వచ్చింది. నేను నా భార్య వచ్చి కూర్చున్నాము. మెళుకవగా ఉండగానే కన్పించింది. చెట్లు ఆ దయ్యం దిగినపుడు శబ్దం వచ్చేది నిద్ర పట్టలేదు. హిందూ నమ్మకములో ఆంజనేయ దండకము తెచ్చుకొని తల దగ్గర ఉంచమన్నారు. రాత్రివేళ నిద్ర ఉండేది కాదు. ఆ దయ్యం శబ్దం చేసేది స్వరంతో "నీవు నాకు కావాలి అని చెప్పింది". మా ఆఫీసులో జేసుదాస్ అనే ఆఫీసరు ఉండేవాడు. బ్రదర్, మీరు ఒత్తిడిలో ఉన్నారు. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. నిద్ర లేదా? ఏదైనా మిమ్ములను బాధిస్తుందా? అని ఆప్యాయంగా అడిగాడు. మా యింటికి వచ్చి పరిస్థితులన్నీ విన్నారు. ఆయన ప్రశ్నించిన ఒక ప్రశ్న నన్ను ఆలోచింప చేసింది. నేను చెప్పినది చేస్తారా? నా దగ్గర

క్రీస్తు రక్తమును జ్ఞాపకం చేసుకొని ప్రార్థించిన ప్రార్థనా నూనె ఉన్నది. అవి శక్తి గలవి. దానిని యేసు రక్తమే జయమని చెప్పుచూ మా యింటి ద్వారము పై సిలువ గుర్తు నూనెతో వేసి, నేనిచ్చే క్రొత్త నిబంధన గ్రంథం తల క్రింద ఉంచి చూడండి. తప్పక ప్రశాంతంగా నిద్రపోగలరు. మంచి ప్రేమ కనపర్చారు. నేను చాలా కాలంగా బాధపడినందున ఈ ప్రయత్నం చేయదలచి ఆయన చెప్పిన రీతిగా చేయగా ఆ రాత్రి చీకటి శక్తి ఆశ్చర్యంగా గుమ్మం దగ్గర ఆగిపోయింది. నేను స్పష్టంగా చూడగలిగాను. యేసుదాసు గారు చెప్పిన సలహా మేరకు శక్తి ఉందని గ్రహించాను. నాకు ఆయన సలహా మేరకు దైవ భయం ఉన్నది గాని నిజమైన భక్తి మాత్రం లేదు. నేను పూర్తిగా ఆయన చెప్పినట్లు చేసి గొప్ప నెమ్మది పొందాను. ఆ రోజుల్లో మూడవ కుమారుడు రత్నకుమార్ జన్మించాడు. ఆ రోజులో వింత వ్యాధి కల్గి కొందరు బాలురు మరణించారు. నా బాబుకు మాత్రం ఆ వ్యాధి వల్ల కాళ్ళు సత్తువ లేక నడవలేక పోయేవాడు. సచ్చుబడిన కాళ్ళను బట్టి అందరమూ చాలా దు:ఖ పడ్డాము. జ్వర తీవ్రత వల్ల మరింత నీరసబడ్డాడు. మాకు తెలిసిన ప్రముఖ ఎముకల డాక్టర్లు చికిత్స చేయుటకు ప్రయత్నించి విఫలమయ్యారు. నన్ను చూచి “అయ్యా మీ బాబుకి స్వస్థత అసాధ్యమండి చక్కని బిడ్డ గనుక మరింత డబ్బులు ఖర్చు చేయక బాబు పోషణకై బ్యాంకులో సొమ్ము ఉంచి ప్రశాంతంగా ఉండండి” అని సలహా యిచ్చారు. ఆ జబ్బు పెరిగేది లేదు. అదే అసహాయ స్థితిలోనే ఉంటాడు. ఆ రోజుల్లో నా తల్లి ఉత్తరము నాకు నిరీక్షణ కల్గించింది. ప్రభువు ప్రణాళిక మా జీవితాల్లో స్పష్టంగా పనిచేయుట ఆశ్చర్యము కల్గించింది.

అమ్మ నాకొక ఉత్తరము వ్రాసిందని నమ్మి నందుకు మంచి ప్రార్థన లభించింది నా జీవితంలో జరుగబోవు విషయాలు ప్రవచనాత్మకంగా తెలియజేసారు “అయ్యా, మీరు అనేక దేశాలలో సువార్తను ప్రకటిస్తారు మీరు బైబిలు చేతపట్టి యింటింటికి వెళ్ళి సువార్త బోధిస్తారు అని కూడా తెలియజేసారు. నా మాటలన్నీ దేవుని వాక్యం ప్రత్యక్షమయ్యాక నెరవేరగలవు. బాబుకు క్రమంగా స్వస్థత వస్తుంది. మీరు యేసు రక్తమునకే జయము అని చెపుచూ యీ నూనెను బాబు కాళ్ళకురాయండి అని నూనె చేతి కిచ్చి ప్రార్థించారు. ఆయన మాటలు నమ్మకంగా ప్రార్థన నూనెను కాళ్ళకు

ప్రాయగా 8 నెలలకు బాబు నడుచుటకారంభించాడు. సంపూర్ణ స్వస్థత లభించింది. యేసు రక్తము నూనె నాతో పని చేసిన క్రైస్తవుడు చెట్టు మీద దయ్యం బాధించినపుడు వాడమన్నారు. యిది రెండవసారి విన్నాను.

ఆ తర్వాత క్రీస్తు శక్తి పై నమ్మకము కల్గింది. ఆ తర్వాత పామర్రులో చిన్న వ్యాపారము ఆరంభించాము. ఆ ప్రాంతంలో కేరళ సిస్టర్స్ ఉండేవారు జాన్ గారు డాక్టరుగా నుండే వారు జార్జి గారు కూడా ఆ ప్రాంతంలోనే ఉండి మాకు సువార్త బోధించారు ఆ రోజుల్లో ఒవర్సీలుగా పని చేస్తున్న పి. వర్గీస్‌గారు పరిచయ మయ్యారు ఆ అందరి విశ్వాసుల సువార్త ఫలితంగా నమ్మి బాప్తీస్మము పొందినచో రక్షింపబడగలవనే సత్యం గ్రహించి నీటి బాప్తీస్మముకై సిద్ధపడ్డాము. నన్ను ఆప్యాయంగా తమ్ముడు అని పలుకరించేవారు చర్చి సహవాసంలో లభించారు మమ్ములను ప్రేమ ఆప్యాయతలలో చూచేవారు. నా భార్య చర్చికి క్రమంగా వెళ్ళేది. ఆదివారాలు నేను వ్యాపారరీత్య క్రమంగా వెళ్ళుటకు వీలు పడేదికాదు. పాస్టరు గారు నన్ను సూటిగా ప్రశ్నించారు. నీ పాపాలు ఒప్పుకొని విడిచి పెట్టావా? నాలో ఆ ప్రశ్న ఆలోచింపజేసింది. రక్షణ స్థిరత లేదని స్పష్టంగా గ్రహించాను. నేను ఏ పాపము చేసాను? అని ఆలోచించేవాడిని. నాకు గొప్పవారు స్నేహితులుగా నుండేవారు కానీ వారి అలవాట్లే నాతో రాలేదు. బూతులెన్నడూ మాట్లాడలేదు. ఒక రోజు గోడపై నా పాపాలన్నీ స్పష్టంగా చూపారు. జన్మ పాపము, కర్మ పాపము నాలో ఉందని గ్రహించాను. నాలో యీ పాపాలన్నీ ఉన్నట్లు తెలిసికొనగనే కన్నీటితో పాప క్షమాపణ వేడుకున్నాను. వ్యాపారములో అవకతవలన్నీ సరి చేసికొన్నాను. ప్రభువు సన్నిధిలో 5 రోజులు ఉపవాసములో నుండి దేవుడు సన్నిధిలో గడపాలని నేను నా భార్య నిర్ణయించు కొన్నాము. క్రీస్తును సేవించుటకే నిర్ణయించాము నేను పని చేయు షాపునకు సెలవుపెట్టాను. 5 రోజుల ఉపవాస దీక్షలో ఒక రోజు భంగము చేసి భోజనం చేసేసాను చాల బాధపడ్డాను. ప్రతి ఉదయమున లేచి బైబిలు చదువుకొని ప్రార్ధన చేయు చుండగా 4 గం॥లకు సమయం తెల్లవారునపుడు తెల్లని వెలుగు నా యింట్లో ప్రవేశించింది. పూర్తిగా తెల్లవారనందున చీకటి గానే ఉంది. ఆ రోజుల్లో కిరోసిన్ దీపకాంతికి అంత ప్రకాశం లేదు. ప్రభువు దర్శించాడా ? అని ఆలోచించి

నా భార్యతో యీ గొప్ప వెలుగు ఆవరించుటను గూర్చి చెప్పగా అహ! క్రీస్తులోకానికి వెలుగై యున్నాడు కద ! ఆయనే నిన్ను సమీపించారు. ఆ వెలుగు 25 నిమిషాలు నిలిచివుంది ఆ మిరిమిట్లు గొలిపే కాంతి నాలో గొప్ప ఆనందం కల్గించింది. నేను ప్రశాంతంగా బైబిలు చదువుచున్న సమయములో అకస్మాత్తుగా అన్య భాషల అభిషేకం నా పైకి ఆవరించి భాషలు మాట్లాడసాగాను. నేనెన్నడూ ఆత్మాభిషేకం, అన్య భాషలు మాట్లాడే వరమును కోరలేదు గాని నేను అడగక ముందే నా కిచ్చారు నిజానికి ఆ కోరిక నా భార్యకు వుండేది. ఆ క్షణంలో ఒక స్వరము కూడా విన్పించింది. రోగులను స్వస్థపర్చు వరము, అన్య భాషలు మాట్లాడు వరము దానికి అర్ధము చెప్పు వరము, ప్రవచించు వరాలిస్తున్నానని ప్రభువు స్వరం ద్వారా మాట్లాడారు సైతానును గద్దించే వాడిని. ఆ తర్వాత తెలిసిన పాస్టరు గారిని సంప్రదించాను. మమ్ములను ప్రలోభ పెట్టింది వెలుగు దూత కావచ్చని నిరుత్సాహపర్చారు. ప్రభువుతో సన్నిహితంగా జీవించే వర్గీసుగారు నన్ను దర్శించి "అయ్యా, ప్రభువు మీరు కృపావరాలనిచ్చారు. ఆత్మనింపుదల ఉంది. ప్రస్తుత వ్యాపారాన్ని ఆపేసి, నా పరిచర్యకు రమ్మని ప్రభువు కోరుచున్నారని గ్రహించండి" అదే ప్రభువుతో మాట్లాడి స్థిరపర్చారు. నేను చేసే చిన్న వ్యాపారం మానివేయదలిచిన సంగతి మా మామగారు తెలిసికొని నా భార్య అయిన తన కూతురిని తనతో పాటు తీసికొని వెళ్ళాలని నిర్ణయించి. మా యింటికి వచ్చారు. మా మామగారు కమ్మ బ్రహ్మణుడిగా పూజలు మంత్రాలు వల్లించుటయేగాక కరణీకము, మునసబుగారిగా ఊరంతటిలో పలుకుబడి గల వ్యక్తిగా చలామణి అయ్యేవారు. నా భార్య పుట్టింటికి రాను నాన్నగారూ, నా భర్త నాకు ముఖ్యమని చెప్పింది. మామ గారికి చాల కోపం వచ్చింది. మీరు మా గడపలో అడుగు పెట్టరాదు. నేను మీ గడపలో అడుగు పెట్టనని తెల్పి వెంటనే తిరిగి వెళ్ళిపోయారు. మేమిద్దరం మౌనంగా ప్రార్ధించుకున్నాము. ప్రభువు ఒక రోజు కోపంతో ఉన్న మామగారింటికి వెళ్ళాలని తెల్పారు. చాల తగ్గించుకొని దేవుని మాటలకు లోబడి నేను నా భార్య మామగారి యిల్లు చేరాము.

మేము మా మామ గారిల్లు చేరగానే అక్కడున్న పని వానితో మమ్ములను లోనికి రానియకుండా నెట్టివేయమన్నారు. మా బంధువురాలు

మమ్ములను చూచి లోపలకి ఆహ్వానించింది మీరు రమ్మని చెప్తే యేసయ్య నామంలో ప్రార్థించి యింటిలోకి వస్తాము అన్నాము. ఆయన మనస్సు మార్చుకొని లోనికి రమ్మన్నారు. ప్రార్థించి లోనికి వెళ్ళాము. అప్పటికే మా అత్త గారికి మూర్ఛ రోగం వుండేది. నేను ప్రార్థించగానే ఆమెక్రింద పడిపోయింది. నీ వేదో చేసావు గనుక ఆమె పడిపోయిందని నిందించారు. నేను ఆత్మవశుడనై ప్రార్థించగా, దురాత్మను గద్దించగా నీపేరే మీ అని కూడా అడిగాను. పేరు చెప్పింది యేసు గొప్పా? నీవు గొప్పవాడివా సూటిగా చెప్పు అని అడిగాను యేసే గొప్పవాడని ఆమె తెల్పింది. నాకు దేవత ముడుపు చెల్లించగలనని చెప్పి చెల్లించలేదు. అందుకే ఆవరించానన్నది. నా మామగారు మా అత్తగారు స్వస్థత పడుట, నా ప్రార్ధనా ఫలితాన్ని చూచారు. యేసు ప్రభువును మీరు నమ్మారుకదా! మరెన్నడూ మూర్ఛలు రానిచో ఆ యేసు దేవుడని నేను నమ్ముతాను అన్నాడు. ఈసవాలు సరిగ్గా సరిపోవు జవాబు పొందగా యేసు నిజ దేవుడని నమ్మి జంధ్యము తీసివేసి నా అత్తగారు మామయ్య బాప్తీస్మము  తీసుకొని దేవున్ని స్తుతించారు. చేతికర్ర పట్టుకొని తిరిగే వయస్సులో యింటింటికి వెళ్ళి యేసే ఏకైక రక్షకుడు అని ప్రకటించారు. ఈ రీతిగా మా స్వకీయులలో 40 మంది క్రీస్తును రక్షకునిగా అంగీకరించి ఒకసారి మారు మనస్సు పొందారు. మా అన్నయ్య కూడా దేవుని మాట ననుసరించి రక్షింపబడ్డాడు. నా ద్వారా రక్షణ భాగ్యాన్ని పొందిన కొందరు వ్యక్తులు అన్న కోటేశ్వరరావు గారు దానియేలు గారు నా సేవలో చాల సహకరిస్తున్నారు. అందరూ రక్షణ ఆత్మాభిషేకము అన్యభాషల వరాల్ని పొంది క్రీస్తులో ఆనందిస్తున్నారు. ఇంటిలో శబ్దాలు చేస్తూ అరుస్తున్నారని ఇళ్ళు ఖాళీ చేయమనేవారు అందరము చెరుకు తోట దగ్గర స్వేచ్ఛగా ఆరాధిస్తూ క్రీస్తు సన్నిధిలో గడిపేవారము. గుణదలలో ఉండగా నెహ్రూగారు యింటి దగ్గరగా నుండేవారు వారు నాకు సుపరిచితులు. నెహ్రూ అమ్మ గారు నా సహవాసంలో ఆత్మీయులుగా బలం పొందారు. రఘురామయ్యగారు కూడా సన్నిహితులుగా నుండేవారు. పెంతేకొస్తు దైవజనులు పి.యం. సామ్యేలు గారు, పి.టి.చాకో గారు, పి.ఎల్. పరం జ్యోతిగారు వీరు నిర్వహించిన గుణదల బైబిలు కాలెజిలో ఒకటిన్నర సంవత్సరములు బైబిలు కోర్సులో చేరి ఆధ్యాత్మికంగా బలపడ్డాను. వాక్యం నేర్చుకోగా బలపడ్డాను. వాక్యం నేర్చుకొనుట వల్ల నా సేవసాక్ష్యము

బలపడింది. సంపూర్ణంగా దైవజనులకు సహకరించే వాడను. సేవారంభంలో నాకొక చిన్న సైకిల్ ఉండేది. విభిన్న కరపత్రాలు సంచిలో పెట్టుకొని రోజుకు 100కు పైగా ఆయా స్థలాలలో పంచేవాడిని సేవా ఫలితంగా అనేక రోగాల నుండి స్వస్థత పొందేవారు. రక్త బేధితో మరణపు అంచుచేరిన వారు కూడా రక్షణ ద్వారా స్వస్థత పొందేవారు. వేల కొలది దయ్యాల నుండి విడుదల పొందేవారు. దయ్యాలు ఎన్నడునన్ను ఎదురించలేదు. సంఘాలు స్థాపించ బడ్డాయి. 50 మంది బాప్తీస్మము తీసికొన్నవారు సంఘమైనప్పుడు నా అన్న కాపరిగా సేవ చేస్తున్నారు. అందరము కలిసి విభిన్న ప్రాంతాలలో 10 సంఘాలు స్థాపించాము మాకు సమీపంలో గతంలో రెడ్డిపాలెంలో ఎవరూ అడుగుపెట్ట లేదన్నారు భాస్కరమ్మ గారి సహకారంతో ఆ ప్రాంతము దర్శించాము. సమీప ప్రాంతాలు కేసరపల్లి, గన్నవరం, చిన్న చిన్న గ్రామాలు సైకిలు మీద వెళ్ళి సువార్త చెప్పేవారము. కొన్ని ప్రింటు చేయబడిన కర పత్రాలుండేవి కొన్ని పాల్ యాంగిచో గారి జీవితాలవంటివి మేమే మా ఖర్చుతో ప్రింటు చేసి పంచేవారము.

ప్రతి రోజు ఉదయముననే బయలుదేరి రాత్రికి ఇల్లు చేరేవారము. మాక్సే లైట్లు పెట్టి రాత్రి ఆరాధనలలో పాల్గొనేవారము. ముగ్గురము కలిసి చేసిన సేవలో వందల సంఖ్యలో రక్షణపొందుట దేవుని మహాకృపగా స్తుతిస్తున్నాము కెమెరాలు తప్పు వినికిడి ద్వారా సువార్త కొనసాగించి చిన్నబాబు రత్నకుమార్ గార్కి వేదాంత విద్యలో సీటు వచ్చినది. స్కూలులో ఉండేది నేడు కారు నడుపుచున్నారు. నా బిడ్డలు అమెరికా వెళ్ళు ధన్యతనిచ్చారు. పెద్దబాబు సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగాన్ని వదిలి సేవకు సమర్పించుకొన్నారు. ఒక గ్రామంలో సువార్త స్వీకరించి లేదని ప్రార్థించగా చాకలివాని పిల్లలు చనిపోవుట వల్ల క్రీస్తుని నమ్మారు. వారికై ప్రార్థించగా కర్రలతో దాడి చేసారు. అందరము చేతులెత్తి ప్రార్థించాము. అందరూ క్రిందపడి ఏడ్చి ప్రార్థన కోరారు. అక్కడ సంఘమేర్పరిచాము నేను అమెరికా దర్శించాను.

ఒకసారి వణుకూరు వెళ్ళగా ఆటంకం చేస్తు కాపాలావుంచారు. అన్ని అడ్డంకులు ప్రభువు విడ కొట్టగా సంఘాలేర్పర్చాము. రవీంద్రబాబు గారు ఒక సంఘకాపరిగా పనిచేస్తున్నారు. చేబ్రోలులో అన్నయ్య కొడుకు సేవలో

నున్నాడు. సంఘ నిర్మాణముకై దేవుడు 40 సెంట్ల స్థలము కొనే కృపని ఇచ్చారు. బిడ్డలు అమెరికా నుంచి కొంత సహాయం అందించగా సంఘస్తులు త్యాగంతో పెద్ద సంఘంనిర్మించే ధన్యత లభించింది. మాఅందరి సహయము తలాంతులు, ధనము, మా ప్రియ యేసుకే అర్పించి ఘనమైన సేవలో సాగిపోతున్నాము. విదేశ, స్వదేశాలలో దేవునికి ఘనమైన సాక్షులుగా నుండి ఆత్మజాలురుగా మా పరివారం అంతా ముందుకు సాగిపోతున్నాము. మా రక్షణసేవా దేవుని మార్గములో కొనసాగాలని మా నిరంతర ప్రార్థన ప్రభువు దీవెన మీతో నుండుగాక అమెన్.

చివరిగా నా జీవితంలో దేవుడు సత్యాన్వేషణలో నా బాబు అనారోగ్య సమయంలో క్రీస్తు ద్వారా రక్షణ పొందుట, గతంలో దెయ్యాల పై విడుదల, నూనె క్రీస్తు రక్తముగా మారి ఆ సైతాను పారిపోవుట ద్వారా క్రీస్తు శక్తి గ్రహించుట ఆరంభమైనది. క్రీస్తు నన్ను వెదకి రక్షించినారు. నా కుమారుడు రత్నకుమార్ గారు వివిధ దేశాల్లో 60 లేదా 70 దేశాలు సందర్శించినారు. నా బిడ్డలు నా స్వకీయులంతా క్రీస్తు రక్షకుడు అనే నమ్మారు. నేడు మెస్సెయ్య సహవాసంలో క్రీస్తు కొరకు ఆత్మజాలరులము. మా పరిచర్య కొరకు ప్రార్థించండి. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్

మా ఫోను నెం. 9494767633, 9494767736

# 6. అంధకారంలో నుండి ఆశీర్వాదంలోకి నడిపించిన ఆశ్చర్యకరుడు

**రామకృష్ణ, మచిలీపట్నం**

యేసయ్య దివ్య నామమున మీ అందరికి వందనములు. మాది మచిలీపట్నం. ఒకప్పుడు మేము విగ్రహారాధికులము. మచిలీపట్టణంలో సిటీ బస్సులు నడిపేవాడిని. ఎంత కష్టపడినా, ఎంత సంపాదించిన అంత చిల్లు సంచిలో వేసినట్లే ఉండేది నా పరిస్థితి. ఎప్పుడు అప్పులు, ఆందోళనలతో ఉండేది నా జీవితం. గవర్నమేంట్ టాక్స్, డీజిల్, స్టాఫ్ కు జీతాలకు డబ్బులు సరిపోక ప్రతి నెల అప్పులు చేయవలసి వచ్చేది. అదే చిన్న బస్సులు అయితే టాక్సులు, డిజిల్ ఖర్చులు తగ్గుతాయని ఆలోచన ఉండేది కానీ ఆర్థిక సహకారం కోసం ఎదురుచూసేవాడిని.



2004వ సం॥లో నా స్నేహితునికి ఒక బ్యాంకు మేనేజర్ తెలుసు. ఆయన ద్వారా మేనేజర్ ను కలసి నా ప్రాజెక్ట్ రిపోర్ట్ ను ఇచ్చి అప్లై చేశాను. హెడ్ ఆఫీస్ నుంచి అప్రూవల్ రావాలి నా చేతుల్లో ఏమిలేదని మేనేజర్ చెప్పాడు. మా స్నేహితుడు చరితు.ఆ రోజు నేను లోన్ శాంక్షన్ అయితే మీ దేవుడైన ఏసయ్యని నమ్ముకొని బాప్తీస్మము తీసుకుంటానని అతనితో చెప్పాను. కనికరం గల నా దేవుడు గొప్ప కార్యం చేశాడు. లోన్ శాంక్షన్ అయింది. కట్టవలసిన డౌన్ పేమెంట్ కట్టి పెద్దవారి చేతుల మీదుగా నాలుగు బస్సులు మహా ఆర్భాటంగా రిలీజ్ చేశాను. కానీ నేను దేవుడికిచ్చిన మాట మరచి పోయాను. నా స్నేహితుడు నన్ను రెండు మూడు సారులు హెచ్చరించాడు. అతడి మాటలు పెడచెవిన పెట్టి అయ్యప్ప దీక్షా తీసుకొని నల్లబట్టలు ధరించుకొని శబరి వెళ్ళాను. నేను కేరళలో ట్రైన్ దిగిన వెంటనే దేవుని ఉగ్రత నా మీదకొచ్చింది ఒక బస్సు ఆక్సిడెంట్ అయింది. మిగిలినవి యేవో గొడవలవలన బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆపడం జరిగింది. నేను వెంటనే తిరిగి ట్రైన్ ఎక్కి వచ్చేసాను. ఆయన నాలో మార్పు లేదు. ఇంకా అప్పుల ఊబిలో కూరుకుపోయాను గాని విగ్రహారాధనా మానలేదు. 3నెలల్లో

సమయం అయిపోయింది. బ్యాంకు వాళ్ళు బస్సును సీజు చేసారు. అప్పులు మాత్రం మిగిలాయి. నా భార్య పిల్లలతో మచిలీపట్టణం వదిలి విజయవాడ పారిపోయి వచ్చాను. కర్ణాటక ట్రాన్స్‌పోర్ట్‌లో లారీలను పెట్టి మళ్లి వ్యాపారం మొదలుపెట్టాను. ఇక్కడ కూడా అప్పులే. ఫోన్ మోగిన తలుపు కొట్టిన భయం. ఒక రోజు అర్ధరాత్రి ఫోన్ మోగింది. కర్ణాటక లోని మంగళూరు ఘాట్ దగ్గర లారీ ఆక్సిడెంట్ అయిందని. డ్రైవర్‌తో సహా ముగ్గురు చనిపోయారని లారీకి ఇన్సూరెన్స్ లేదు. ఆ రాత్రి నిద్రలేదు. తెల్లవారు జామునలేచి నడుచుకుంటూ ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనతో ఏమి తోచక మార్కెట్ వరకు నడుచుకుంటూ వెళ్తున్నాను. అక్కడ ఒక పాత చర్చ్ కనబడింది. అపుడే తలుపులు తీస్తున్నారు. చర్చ్‌లోకి వెళ్లి ఒంటరిగా రోదించాను. తెలిసి తెలియని ప్రార్ధన చేశాను. చర్చ్ నుంచి బయటికి వచ్చాక గొప్ప ధైర్యం కలిగింది. వెంటనే కర్ణాటక లారీ ఆఫీస్‌కు ఫోన్ చేశాను. హాస్పిటల్‌లో ఎవరు చనిపోలేదని చెప్పారు. ధైర్యంగా అక్కడికి వెళ్లి ఫార్మాలిటీస్ అన్ని పూర్తి చేసుకొని అక్కడే ఆ లారిని అమ్మేసి, అందరికి సెటిల్ చేసి అన్ని ఖర్చులు పోగ 10వేల రూపాయలతో ఇంటికొచ్చాను. విజయవాడలో గుణదలలో స్పందన ప్రేయర్ హాల్‌కు పక్క సందులో మా ఇల్లు ఉండేది. నా భార్య ప్రతి శుక్ర, శని వారాలలో చర్చికి వెళ్ళేది. నిజ దేవునిని ఆశ్రయించి కుటుంబ సమేతంగా ఆదివారం చర్చికి వెళ్తున్నాము. అల్లకల్లోలంగా ఉన్న నా జీవితాన్ని దేవుడు తన శాంతితో నింపాడు. అప్పటి నుండి నా జీవితంలో కుటుంబంలో ఎన్నో అద్భుతాలు చేశాడు. పాస్టర్ దేవ సహాయం గారి వర్తమానాల ద్వారా మారుమనస్సు రక్షణ విలువను తెలుసుకున్నాము. నేను నా భార్య ఇద్దరు కుమార్తెలు మొత్తం నలుగురం మా ఆత్మీయ తండ్రి అయిన దేవ సహాయం గారి దగ్గర బాప్తిస్మం తీసుకున్నాము. ఒకప్పుడు అప్పుల బాధతో సతమతమయ్యాను, ఇపుడు అప్పు ఇచ్చే స్థితికి దేవుడు మార్చినందుకు వేలాది వందనాలు. మా పెద్ద పాప ఆంధ్రా యూనివర్సిటి లో ఇంజనీరింగు చదువుతుంది. రెండవ పాప ఇంటర్మీడియేట్ చదువుతుంది. దేవుని కృపలో మా కుటుంబమంతా ఆనందంగా ఉన్నాము. ఆమెన్.

# 7. సజీవ సాక్ష్యం

**కొల్లి ప్రసాద్ రెడ్డి గారు.**

**“దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.” రోమీయులకు 8:29**

ప్రభువు నందు అత్యంత ప్రియాతిప్రియమైన క్రైస్తవ సహోదర సహోదరీలకు క్రీస్తు నామమున హృదయ పూర్వకమైన వందనములు తెలియజేయుచున్నాను.



**మా తండ్రి గారి రక్షణ సాక్ష్యం**

ఆంధ్ర రాష్ట్రంలోని కృష్ణా జిల్లా పామర్రు మండలం పామర్రు గ్రామంలో నడిచెరువు ఊరి చివర మా కుటుంబము నివాసం ఉండేది. నాన్న గారి పేరు కొల్లి కృష్ణారెడ్డి. నాన్నగారికి ఇద్దరు తమ్ముళ్లు ఇద్దరు చెల్లెళ్లు ఈయనే ఇంటికి పెద్ద కుమారుడు. వాళ్ళ నాన్న గారు చనిపోవటం కారణంగా కుటుంబ భారము భాధ్యత ఈయన పైనే మోపబడినది కావున ఆ గ్రామమునకు 3 కిలో.మీ దూరంగా ఉన్న బల్లిపర్రు అనే గ్రామములో కిరాణా షాపు పెట్టి నడిపించుచున్నారు.

ఈయన చిన్ననాటి నుండి దైవభక్తి కారణంగా వారి ఇష్టదైవమైన శివ పార్వతులను నిష్టగా ప్రతి నిత్యము పూజించేవారు.

1957 వ సంవత్సరంలో ఒక దినమున ఆ గ్రామమునకు కేరళ నుండి కొంతమంది దేవుని సేవకులు వచ్చి సువార్త బోధించారు ఆ సమయములో మా తండ్రి గారు వారి మాటలు దూరము నుండి విన్నారు. అప్పుడు యేసు క్రీస్తు పాపుల రక్షకుడని నిజమైన దేవుడని మనుషులతో మాట్లాడతాడని వినినప్పుడు ఈయన మనస్సులో నీవే గనుక నిజమైన దేవుడవైతే మనుషులతో మాట్లాడేవాడివైతే పాపులను రక్షించేవాడివైతే నాతో మాట్లాడమని తనలో తాను అనుకొనెను. అలాగున 3 దినములు ధ్యానంలో ఉండిపోయెను. 3 వ దినమున ఆయనకు తెలియని గొప్ప శక్తితో నింపబడి అన్య భాషలతో మాట్లాడసాగెను. అది చూసిన ఆ గ్రామస్థులు కొందరు

వారి కుటుంబ సభ్యుల దగ్గరకి వెళ్ళి మీ అబ్బాయికి పిచ్చి పట్టింది అని వాళ్లు తెలియజేసినారు. ఈ విషయమై వాళ్ళ తల్లి గారు ఇతర కుటుంబ సభ్యులు ఈయనను దూషించి మందలించారు.

ఈయన యేసు క్రీస్తుని లోతుగా తెలుసుకోవాలని తలంచి పరిశుద్ధాత్మ ప్రేరణతో ఎవరైతే సువార్తను బోధించారో ఆయన దగ్గరకు వెళ్లి వారిని కలుసుకొనగ వారు ఎంతో సంతోషించి క్రీస్తులోనికి నడిపించి బాప్తిస్మము ఇచ్చి ఆ విధముగా మా గ్రామములో అన్య కుటుంబములో మొట్ట మొదటి క్రైస్తవుడు అయినాడు. ఈ విషయము తెలుసుకున్న వారి తల్లిగారు నీవు కుల భ్రష్టుడవు అని ఇంటికి రానివ్వకుండా అన్నం పెట్టకుండా దూరంగా ఉంచారు. కొంత కాలం తరువాత వాళ్ల అమ్మ గారు భయంకరమైన వ్యాధితో బాధపడుతుండగా వైద్యం నిమిత్తం రాయవెల్లూరు తీసుకువెళ్లారు, తిరిగి అక్కడ నుండి చావు బ్రతుకుల్లో ఇంటికి తీసుకువచ్చినారు. ఆమె ఆ పరిస్థితిలో ఉన్నపుడు ఈ విషయము కుమారుడికి తెలియజేయగా ఈయన ఇంటికి వెళ్లి ఆమె మంచం దగ్గర మోకరించి కన్నీటితో ప్రార్ధన చేయగా వెంటనే స్పృహ కల్గి మాట్లాడసాగెను. ఆమె కూడా దేవుని యందు విశ్వాసం ఉంచి బాప్తిస్మము పొందెను. వారు ఇద్దరు “చర్చ్ అఫ్ గాడ్“ సంఘానికి సభ్యులైరి. ఆ తరువాత కొంత కాలానికి మోజెస్ చౌదరి తల్లిగారు రూతమ్మ గారు ప్రభువును రక్షకుడిగా అంగీకరించారు. ఆ తరువాత కొంత కాలమునకు మోజెస్‌గారు మిలటరీ నుంచి వచ్చిన తరువాత ప్రభువు నందు విశ్వాసముంచియున్నారు. మా నాన్న గారు విశ్వాసంలో అనేక కష్టములు, శ్రమలు, శోధనలగుండా వెళుతూ ప్రభువులో బలపడుతూ మరొక వైపు వారి కుటుంబంలో వారి ఇద్దరి చెల్లెళ్ళ వివాహములు మరియు ఇద్దరి తమ్ముళ్ళ చదువుల భాద్యతలు నిర్వర్తించారు. ఆ దినములలో మా కులములో నుండి రక్షింపబడిన వారు లేనందున ఒక హిందువు అమ్మాయిని మార్చి నెల 16 వ తేదీన 1961 వ సంవత్సరం గురువారం రోజున వివాహం చేసుకున్నారు నీవు నాకు కుమారున్ని ఇచ్చినట్లయితే నేను వానిని నీ సేవకే ప్రసాదిస్తాను అని అనుకున్నారు. కావుననే నా పేరు ప్రసాద్ రెడ్డి అని చర్చిలో నామకరణం చేసినారు. నా తరువాత నాకు ఇద్దరు తమ్ముళ్ళు రాజశేఖర్ రెడ్డి ఇంకా రక్షణ పొందలేదు, కోటి రెడ్డి చిన్న తమ్ముడు ప్రభు పరిచర్యలో ఉన్నాడు.

## “ నా బాల్య జీవితము మరియు రక్షణ”

నేను 10వ తరగతి చదువుతున్నంత వరకు కూడా హిందువుడిగానే జీవించుచుండే వాడిని, చిన్నప్పటి నుండి మంచి సంగీతము పాటలు అంటే చాలా ఇష్టము. మా స్కూల్ కు సమీపంలో బహిరంగ సువార్త కూటములు ఏర్పరిచినారు. అక్కడకు ఒక మంచి దైవజనులు సాధు బెన్ని గారు మద్రాసు పట్టణం నుంచి వచ్చినారు వారు చక్కని సంగీతముతో కూడిన పాటలు పాడుతుండగా ఆకర్షించబడిన వాడినై అక్కడకు వెళ్లితిని. ఆ విధంగా 3 దినములు ఆ కూటములో పాల్గొని ఒక గొప్ప సంతోషము ఆనందము మనస్సుకు ప్రశాంతత క్రీస్తులోనే ఉన్నదని గ్రహించాను, అప్పటినుండి చర్చికి వెళ్ళటం ప్రారంభించాను. మార్చి నెల 23 వ తేదీన 1981 వ సంవత్సరమున నేను ప్రభువును నా రక్షకుడిగా అంగీకరించి బాప్తీస్మము పొందినాను. మాది కడు పేద కుటుంబం అయినందున నా విద్యను కొనసాగించుటకు వీలు పడకపోయెను. కావున కొంత కాలము నవతా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్‌లో L.D.C గా పని చేసినాను, ఆ తరువాత మరి కొంత కాలం పాల కేంద్రములో పని చేసినాను, అప్పుడే తెలుగు ఇంగ్లీషు లోయర్ హైయర్ టైపు పాస్ అయినాను, ఆ క్రమంలో ఒంగోలు లోని జిల్లా కోర్టులో రికార్డు అసిస్టెంట్ గా ఉద్యోగ ఇంటర్వ్యూకి హాజరయ్యాను. కానీ సర్టిఫికెట్లో ఒక సంవత్సరం తక్కువగా ఉన్నందున ఆ ఉద్యోగం నాకు రాలేదు, మరలా సికింద్రాబాదులోని ఆర్మీ రిక్రూటింగ్ లో ఆరు మాసాలు ఉండి అనారోగ్యం కారణంగా ఇంటికి వచ్చేటప్పుడు అందరు నన్ను చూసి అవమానకరంగా వీడు ఏ ఉద్యోగంలోను స్థిరంగా ఉండడు అని ఎంతో బాధాకరంగా మాట్లాడారు.

## “దేవుని సేవ కొరకై పిలుపు”

అ సమయములో నేను ఎంతో నిరాశకు గురి అయినప్పుడు దేవుడు హెబ్రీ 11:24-26

“మోషే పెద్దవాడు అయినపుడు ఐగుప్తు ధనము కంటే క్రీస్తు విషయమైన నింద గొప్పభాగ్యము అని ఎంచుకొనెను అనే వాక్యము ద్వారా దేవుడు నాతో మాట్లాడెను, “అలాగునే నా కుమారుడా ఈ లోక ఉద్యోగము

కంటే నా కొరకు సేవ చేయుట మేలు అని మాట్లాడెను, అయినను ఇది దేవుని పిలుపు అని గ్రహించక త్రోసివేసితిని. అది 1984 సంవత్సరంలో తిరిగి మరల ఉద్యోగ ప్రయత్నాలు చేయుచుండగా మా అక్క గారి కుమార్తె నిచ్చి వివాహం చేసి అలాగునే భీమవరంలో ఇంజనీరింగ్ కాలేజీలో టైపిస్టుగా ఉద్యోగము ఇప్పిస్తాము అని వారు బలవంతపెట్టినారు, అయితే వారు నిష్ఠ గల విగ్రహారాధికులు ఒక్క పూట కూటి కోసము తన జేష్ఠత్వపు హక్కు అమ్ముకున్న ఏశావు వంటి భ్రష్టుడు మీలో కలరేమో అని చూచుకొనుడి అని దేవుడు నాతో మాట్లాడెను హెబ్రీ 12:16,17.

కోళ్ల ఫారం పెట్టి ఒక సంవత్సరం తరువాత నష్టం వాటిల్లినందున తీసివేసి యున్నాము. తిరిగి ఒక ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజెంటుగా ఒక సంవత్సరం పాటు పనిచేసిన, ఎన్ని చేసిన సంతృప్తి లేదు. అన్ని ప్రతికూలమైన పరిస్థితులు ఎదురైనవి ఆ సమయంలో 1986వ సంవత్సరంలో వేసవి కాలము ఒంటరిగా ఇంటికి దూరంగా చెట్ల మధ్యలో కూర్చొని నాలో నేనే ఎంతో కుమిలిపోతూ నా జీవితం ఎందుకు అస్థిరంగా ఉన్నది అని ప్రార్ధన చేస్తుండగా ఒక చల్లని మెల్లని స్వరంతో యోనా గ్రంధంలో నుండి దేవుడు మాట్లాడెను అప్పుడు నా చుట్టు ప్రక్కల ఎవరూ లేరు నా కుమారుడా నీవు యోనా వెళ్లిన మార్గములో వెళుతున్నావు నశించుచున్న నీనెవె పట్టణమునకు వెళ్ళమని చెప్పినప్పుడు తనకు ఇష్టం వచ్చినట్లుగా తర్షీషువెళ్లే ఓడ ఎక్కాడు, అందును బట్టి ఓడలో ఉన్న వారందరూ తుఫానుచే గలిబిలి చేయబడినారు ఎప్పుడైతే యోనాను ఎత్తి సముద్రంలో పడవేసినారో తుఫాను నెమ్మదించి ఓడలోని వారు నెమ్మదిగా ఉన్నారు అలాగునే నీవు కూడా యోనా వెళ్లిన మార్గములో వెళుతున్నావు, కనుకనే ఈ గలిబిలి కావున నీవు నా సేవకు వెళ్ళినట్లయితే అన్ని పరిస్థితులు స్థిమితపడును అని దేవుడు నాతో మాట్లాడెను అలాగున దేవుడు 1984 1985 1986 వరుసగా 3 సంవత్సరాలు వాక్యము ద్వారా దర్శనం ద్వారా స్వరము ద్వారా మాట్లాడుతూ వచ్చెను నేనైతే కలలో నైనను ఇలలో నైనను దేవుని సేవ చేయాలని ఎప్పుడూ తలంచలేదు చివరకు ఎట్టకేలకు దేవుని సేవ చేయుటకు తీర్మానించుకొంటిని.

## “వేదాంత విద్యను అభ్యసించుట”

దేవుని సేవ చేయాలి అంటే నాకు ఎటువంటి బైబిల్ జ్ఞానం లేదు కావున సంఘం యొక్క పాస్టర్ గారిని సంప్రదించగా ఆయన నా యెడల అంతగా ఆసక్తి కనబరచకుండా తృణీకరించెను. మరొక పాస్టర్ గారి ద్వారా 1986 జూన్ 15వ తారీకున హైదరాబాదులోని రాక్ చర్చ్ లో ఉన్న బైబిల్ కాలేజీకి వెళ్లాను. నేను దేవుని సేవచేయ వెళ్ళుటకు నా తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ఇష్టంలేదు కావున వారి ద్వారా ఎటువంటి సహాయ సహకారములు లేవు, ఒక సంవత్సర కాలం ఉన్న తరువాత 1987 జూన్ మాసములో C.O.T.R థియోలాజికల్ కాలేజీ కి వెళ్లాను. ఒక సంవత్సరం అనంతరం ప్రతి నెల ఫీజు 100/- చెల్లించవలెను అని కాలేజీ వారు తెలియజేయగా నాకు సహాయం చేయువారు లేనందున మధ్యలోనే కోర్స్ ఆపివేసి మా స్థానిక సంఘ సంస్థ కాకినాడలో కొంత కాలము వారి ఆఫీసులో , చర్చి పాస్టర్ గా పనిచేస్తూ, దొరలకు తెలుగులో అనువాదం చేస్తూ ఉండగా ఒక దొరగారు బిల్ సిల్వాన్ నా యందు ఆసక్తి కనపరిచి అమెరికా దేశంలో బైబిల్ కళాశాలలో చదివిస్తానని వాగ్దానం చేశారు. వారు తిరిగి అమెరికా వెళ్లిన కొంతకాలమునకు సంస్థ బిషప్ గారికి ఫోన్ చేసి అడిగారు, నేను ఒక రోజు ఆఫీసులో పనిచేస్తుండగా నన్ను పిలిచి మందలించి మా అనుమతి లేకుండా నీవు అమెరికాకు ఒక ఉత్తరం కూడా రాయవద్దని బెదిరించినారు. అప్పుడు నేను ఓకే ఒక్క ఉత్తరం ఆ దొరగారికి వ్రాసినాను అదేమనగా ఏ మనుష్యుడు నమ్మదగిన వాడు కాడు నీకు పరిశుద్ధాత్మ సహాయం చేయమని బలంగా ప్రేరేపించినచో చేయండి లేకపోతే మౌనముగా ఉండండి అని.

కానీ నాలో నేను మధన పడుతూ అటు ఇంటికి తిరిగి వెళ్లలేను అలా అని ఇటువంటి వారితో కలసి పనిచేయలేను, అలా అని బైబిలు కోర్సు పూర్తి చేయుటకు కావలసిన ఆర్థిక స్తోమత లేదు. ఒక రాత్రంత గదిలో ఏడుస్తూ మొరపెట్టగా దేవుడు నాతో ఎస్తేరు 4:12-17 వచనములతో మాట్లాడెను, “మొర్దెకై ఎస్తేరుతో రాజనగరులో ఉన్నంత మాత్రాన యూదులందరి కంటే నీవు తప్పించుకొందువని మనస్సులో అనుకోవద్దు నీవు ఈ సమయంలో ఏమియు మాట్లాడక మౌనంగా ఉన్నను యూదులకు

సహాయమును విడుదల మరియొక దిక్కు నుండి వచ్చును." ఈ వాక్యము నన్ను ఎంతో ఆదరించి బలపరచెను. ఒక నెల దినముల తరువాత నేను చదివిన కాలేజీ రిజిస్ట్రార్ కాకినాడ వచ్చినారు, నేను వారిని కలిసి తిరిగి నేను వేదాంత విద్యను కొనసాగించేందుకు వారిని అడిగినపుడు నేను ఆఫీస్ లో పనిచేస్తూ చదువుకునే అవకాశం కల్పించియున్నారు అలాగున నా వేదాంత విద్యను 1991 ఫిబ్రవరి 9న పూర్తి చేశాను.

## "వివాహము మరియు పరిచర్య ప్రారంభము"

బైబిలు కోర్సు చదువుతున్న 3 సంవత్సరములలోనే అనగా "30 ఏప్రిల్ 1990న వివాహము జరిగినది. ఎందుకనగా నా రెండవ తమ్ముడు 1989లో వివాహము చేసుకున్నాడు కావున నా వివాహము కూడా కోర్స్ పూర్తి కాకుండానే చేసుకొనవలసివచ్చింది. 1991 ఫిబ్రవరి 8వ తారిఖున నాకు కుమారుడు జీవన్ తేజ పుట్టాడు, ఆ విషయమై దేవుడు ముందుగానే చూపించినాడు ఇప్పుడు మేము ముగ్గరముగా ఉన్నాము.

అనేక సంస్థల వారు వారితో కూడా కలసి సేవ చేయమని ఆహ్వానించారు, కానీ నేను విశ్వాసముతో ప్రార్థించగా ఒక గ్రామాన్ని దర్శనము ద్వారా దేవుడు చూపించాడు. అంతకు ముందు ఎన్నడూ ఆ ప్రాంతమునకు వెళ్లి ఉండలేదు, అదేమనగా పెదపులివర్రు గ్రామము, భట్టిప్రోలు మండలం, రేపల్లె తాలూకా గుంటూరు జిల్లా. కుటుంబంతో అక్కడికి వెళ్లి మొదట ట్యూషన్ ప్రారంభించాను, అప్పుడు మా బాబు వయస్సు 4 మాసాలు ఒక నెల రోజుల తరువాత ఒక వ్యక్తి అనగా ఆనందరావు వాళ్ళ అబ్బాయిని ట్యూషన్ లో చేర్పించారు ఆయన చిన్న గుంపు దగ్గర ప్రార్థన చేయుటకు నన్ను ఆహ్వానించినాడు, అనగా వారు ఎన్నో సంవత్సరాల నుండి కాపరి లేక పరిచర్య చేయువారు లేక 7 గురు ప్రార్థన చేస్తున్నారు, మేము వెళ్లి పనిని ప్రారంభించినప్పుడు సంవత్సరంన్నర కాలంలో 300 మంది ప్రభువును అంగీకరించి విశ్వసించి బాప్తీస్మము పొంది సంఘముగా సమకూడినారు. దేవుడు లెక్కకు మించిన ఆశ్చర్య అద్భుత కార్యములు చేసినాడు. అక్కడ నుండి తిరిగి గుంటూరు, నంబూరు వెళ్ళమని దేవుడు నాతో మాట్లాడాడు సంఘం అయితే మీరు ఎట్టి పరిస్థితులలో ఇక్కడ నుండి వెళ్లవద్దని బ్రతిమాలుకొన్నారు, ఎందుకనగా

ఇంతా కష్టపడి సంఘము ఏర్పడిన తరువాత ఫలసాయము పొందకుండా/ అనుభవించకుండా ఎవరైనా వెళతారా అని అని నన్ను బలవంత పెట్టిరి, అయినను "నాగటి మీద చేయి పెట్టి వెనుకతట్టు చూచువాడు నా రాజ్యమునకు పాత్రుడు కాడు" లూకా 9:62. నేను దేవుని చిత్తము చేయుటకై వచ్చి ఉన్నాను కనుక నేను వెళ్ళవలసినదే అని చివరకు దేవుని చిత్తమును చేయుటకు విధేయుడనైతిని. తరువాత ఆ గ్రామములో మరియొక సేవకుడిని నియమించితిమి.

## "గుంటూరులో పరిచర్య ప్రారంభము"

1993 లో భారత్ పేట 2లైన్ జూన్ మాసంలో అద్దెకు ఒక ఇంటిలో చేరినాము ఆ ఇంటికి ఎదురుగా ఒక కుటుంబం నివసించుచుండెను వారు M.V. స్వామిగారు CTO ఆయన భార్య ఉషాదేవి గారు టీచర్ పరిచయం అయినారు మేము అక్కడకు అద్దెకు దిగక మునుపే ఒక దైవ సేవకురాలు ద్వారా వారికి మీ ఇంటికి ఒక దైవజనుని నేను పంపిస్తున్నాను కావున మీరు వారిని చేర్చుకొనుడని ప్రవచనము చెప్పినట్లు ఆ విధముగా గుంటూరులో పరిచర్య ప్రారంభించబడెను. దేవుడు అనేక అద్భుత కార్యములు సూచక క్రియలు చేయుచు ఆయన పనిని ఫలభరితముగా జరిగించుచు వచ్చెను.

## "నంబూరులో పరిచర్య ప్రారంభము"

పూర్తిగా ప్రభువుని ఎరుగని అన్యజనుల మధ్య పరిచర్య ప్రారంభించి యున్నాము. అది 1993 వ సంవత్సరము అప్పటికే ఒక ఐదుగురు క్రైస్తవ సహోదరిలు విశ్వాసముతో ప్రారంభించగా నన్ను వారి దగ్గరికి దేవుడు నడిపించెను. ఈ 5 గురితో ప్రారంభించినప్పుడు ఒక అన్యుడు అతని పేరు వై.శ్రీనివాసరావు చీకటి శక్తులతో దురాత్మలతో ఎంతోకాలంగా బాధ అనుభవించుచుండెను, అదే సమయంలో ఆయనకు రెండవ కుమారుడు ఏడవ మాసంలో ఆయన భార్య ప్రసవించెను, వెంటనే గుంటూరు హాస్పటల్లో మూడు దినములు ఉంచగా డాక్టర్లు ఈ బిడ్డ బ్రతకడు చనిపోయాడు తీసుకు వెళ్లిపోండని చెప్పగా ఆ రాత్రి 10:30 నిమిషాలకు వాళ్ల సహోదరి బుజ్జి మాకు ఫోన్ ద్వారా తెలియజేసెను, అప్పుడు మేము గుంటూరులో నివాసము

ఉన్నాము. ఉదయాన్నే వస్తాము ప్రార్థన చేస్తానని చెప్పాను ఉదయాన్నే మేము నంబూరులో వారి ఇంటికి వచ్చేసరికి వారి బంధువులు అందరూ ఎందుకు చనిపోయిన పిల్లవాడిని ఇంటిలో ఉంచారు. సమాధి చేయమని వాళ్లందరూ అంటుండగా అప్పుడు నేను చెప్పినట్లు చేస్తారా అని బదులిచ్చాను. అయితే మొదట మీరు ఈ విగ్రహములు పటాలను అన్ని తీసివేయుడి అని చెప్పగా వెంటనే వారు అలాగే చేసిరి. నేను మోకరించి ఒక పాట పాడుతుండగ ఆ బాబు ఏడవటం ప్రారంభించాడు ఇప్పుడు ఆ అబ్బాయి ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని ఉద్యోగం చేస్తూ ఉన్నాడు అప్పుడు ఆ పిల్లవాని తండ్రి అయిన శ్రీను అయ్యా మాకు 5 సెంట్ల స్థలం ఉన్నది దేవుడు నా కుమారుని బ్రతికించినాడు. అందుకుగాను ఒక సెంటు స్థలం మందిరమునకు ఇచ్చేస్తానని వాగ్దానం చేసెను. ఆ విధముగా ఆ సెంటులో చిన్న తాటాకులతో మందిరము వేశాము ఇప్పుడు అది దాన్ని ఆనుకొని ఉన్న 4 సెంట్లు అనగా మొత్తం ఐదుసెంట్ల స్థలంలో మందిరము నిర్మించినాము. ఇలా దేవుడు చేసిన కార్యములు అద్భుతములను చెప్పాలంటే ఎన్నో ఉన్నవి అయినను మరియొక అద్భుతం గూర్చి తెలియజేయుచున్నాను.

అదేమనగా ఒకరోజున యాదవపాలెంలో ఒక గృహ కూడిక జరిగిన తరువాత రాత్రి పది గంటల ఒక తల్లి గారు వాళ్ల మనవడి కొరకు ప్రార్థన చేయడానికి తీసుకు వెళ్ళినది. అక్కడ ఉన్న పరిస్థితి ఏమిటి అనగా అబ్బాయి తొమ్మిది సంవత్సరముల వయస్సులో రెండు కాళ్ళు పట్టుకు పోయినవి అలాగే రెండు సంవత్సరాల నుండి మంచంలోనే పడి ఉన్నాడు. అయితే చాలామంది డాక్టర్లకు చూపించగా ఏమీ ప్రయోజనం లేదు అబ్బాయి వాళ్ళ నాన్నగారు శ్రీనివాస రావు నన్ను చూసి నీకు లాంటి వాళ్లను నేను చాలా మందిని చూశాను మంత్రాలకు చింతకాయలు రాలతాయా నీవు బ్రతక లేక బైబిల్ పట్టుకొని వచ్చావు అని ఎంతో ఆవేశంతో మాట్లాడాడు. అప్పుడు నేను ఈరోజు తెల్లవారుజామున మూడు గంటలకు మీ అబ్బాయి లేచి నడవకపోతే నేను ఈ బైబిల్ ని పట్టుకోనూ నీకు కనబడను అని చెప్పి వచ్చి ఉన్నాను. ఆ రోజు తెల్లవారుజామున 3 గంటలకు ఆ అబ్బాయి లేచి నడిచెను అలాగున వారి కుటుంబం అంతా విశ్వసించి బాప్తిస్మము పొందియున్నారు. ఇప్పుడు 20 సంవత్సరములు అయినది ఆ అబ్బాయి

అనగా సంసోనుకు వివాహం అయ్యి ఇద్దరు కుమారులు సంఘంలో ఎంతో తోడుగా ఉంటూ నేను లేని సమయంలో సంఘాన్ని నడుపుతున్నాడు.

## "నా కుటుంబంలో జరిగిన అద్భుతము"

జూన్ 22 –1994 న మాకు రెండవ సంతానముగా కుమార్తె షైనీ ని దేవుడు అనుగ్రహించెను మా పాప ఏడవ మాసం లో ఉండగా వాంతులు విరోచనాలతో చాలా క్షీణించి పోయెను, మేము వెంటనే పిల్లల డాక్టర్ గారి యొద్దకు గుంటూరు తీసుకు వెళ్ళాము ఆ ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు పాపకు ట్రీట్మెంట్ ఇచ్చారు అయితే మా బాబు అప్పుడు L.K.G లో ఉన్నాడు స్కూల్ నుండి 5 గంటలకు ఇంటికి వస్తాడు. అయితే ఇంటి దగ్గర ఎవరూ లేరు అయితే నేను నా భార్య పాపతో ఆసుపత్రిలో ఉన్నాము అది సేవ ప్రారంభ కాలం కనుక మాకు అంతగా పరిచయస్తులు గాని సహాయకులు ఎవరూ లేరు కావున మేము డాక్టర్ గారి దగ్గర వెళ్లి విషయాన్ని వివరించగా మా మీద చాలా కోపగించుకొని మీ పాపకు ఏమైనా జరిగితే నా బాధ్యత కాదు మీరు తీసుకుపొండి అని చెప్పెను. మేము వెంటనే ఇంటికి తీసుకుని వచ్చాము నేను ఆ డాక్టర్ ను చూసినప్పుడు అప్పుడే తిరుపతి వెళ్లి తల వెంట్రుకలు ఇచ్చినవాడు. నా మనసులో ఎంత గొప్ప దేవుడవు నీవు నాకు ఉండగా ఒక జీవం లేని దాని ఆరాధించిన డాక్టరు దగ్గర నేను తలవంచుకోనూ ఏమి జరిగినా సరే అని తీర్మానంతో పాపను తీసుకుని ఇంటికి వచ్చాము. మధ్యరాత్రి నా భార్యకు మెలుకువ వచ్చి పాపను పట్టుకుని చూడగా కాళ్లు చేతులు ఒళ్లంతా చల్లగా అయిపోయింది ఎంతో దుఃఖముతో నన్ను లేపగా నేను లేచి మోకరించి కొబ్బరినూనెతో ఒళ్లంతా రుద్ది ప్రార్థించగా మరలా ఒంటిలో వేడి పుట్టి ఆడుకొనెను.

మా బాబు B.tech Aeronautical పూర్తి అయిన తరువాత GATE exam కూడా క్వాలిఫై అయిన తరువాత బెంగుళూరు కాలేజీలో సీటు కోసం ఇంటర్వ్యూకు వెళుతుండగా రైలులో అతని సూట్కేసు సర్టిఫికెట్లు మొత్తం 10th B.tech మరియు GATE rank card అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు దొంగలు దొంగిలించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదు కాలేజీ వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు లేకుండా సీట్ ఇవ్వమని చెప్పారు. హృదయమంతా ఎంతో నిరాశతో తిరిగి ఇంటికి వచ్చెను. ఆ సమయంలో

నేను కూడా ఆలోచిస్తూ ప్రభువుకి ప్రార్థించాను నా జీవితంలో జరిగిన ఇటువంటి సంఘటనను గుర్తు చేసుకుంటూ దేవునిని అడిగాను అదేమనగా నేను ఒకసారి బాంబే రైలు ప్రయాణం చేయుచుండగా బాత్రూంలో నాకు ఒక పర్స్ దొరికినది. అందులో కొంత డబ్బులు అలాగుననే అతని జీవితానికి సంబంధించిన అన్ని కార్డులు అలాగుననే అతని రిజర్వేషన్ టికెట్ కూడా అందులోనే ఉంది దాన్ని తీసుకొని అతని యొక్క రిజర్వేషన్ స్థానానికి వెళ్ళాను. అతని భార్య పిల్లలు అక్కడ ఉన్నారు అతను మాత్రం వెతుకుతూ ఉన్నాడు అప్పుడు నేను వెంటనే ఆ పర్సు ఉన్నది ఉన్నట్లుగా వాళ్లకు అందజేశాను ఆమె భర్తకు ఫోన్ చేసాను ఆయన అక్కడకు వచ్చాడు. వాళ్లు ఎంతో సంతోషించి నాకు కానుక ఇవ్వబోయారు కానీ నేను దానిని అంగీకరించలేదు, ఆ విధంగా నేను వారికి దేవుని గురించి చెప్పడం జరిగింది. ఇదే పరిస్థితి నా కుమారునికి Practical గా ఎదురైంది. ఇప్పుడు నేను నా దేవుణ్ణి అడగడానికి హక్కు దొరికింది. అలాగుననే ఒక వ్యక్తి మా బాబు సర్టిఫికెట్లు అన్ని రిజిస్టర్ పోస్టులో పంపించాడు. కావున "మనుష్యుడు ఏమివిత్తునో అదే పంట కోయును" గలతీయులకు 6:7. అలాగుననే "సమస్తమును మన మేలు కొరకే చేయుచున్నాడు" రోమీయులకు 8:28. కనుకనే నేడు మా అబ్బాయి U.S.A లో ఉన్నాడు కనుక దేవుని ఉద్దేశ్యాలు నర మాత్రులకు అర్థం కావు. మన భారతదేశ సంఘ చరిత్ర చూచినట్లు అయినచో క్రీస్తు శకం 52 లో తోమా ద్వారా సువార్త వచ్చినది. మొదట బ్రాహ్మణులకు సువార్త ప్రకటించబడినది, కావున 16,17 శతాబ్దాల వరకు సువార్త వ్యాప్తి చెందలేదు. పోర్చుగీసులు ఫ్రెంచి వారు డచ్చి వారు బ్రిటీష్ వారు భారతదేశంలో స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో మిషనరీలు భారతదేశం వచ్చి చూడగా కుల వ్యవస్థ చాలా బలముగా ఉండగా వారు పాఠశాలలు,కాలేజీలు, హాస్టల్స్,హాస్పిటల్స్ మొదలగునవి స్థాపించి సువార్త కూడా బలహీన వర్గాల మధ్య బోధించినారు. ఆ క్రమంలో సువార్త వారి మధ్యనే ఉండిపోయినది.

అపోస్తులుల కార్యములు 10:34-36 "యేసుక్రీస్తు అందరికీ ప్రభువు". అయి ఉండగా భారతదేశంలో ఎందుకు క్రైస్తవ్యము కొన్ని

వర్గాలమధ్యనే ఉండిపోయినది అని బలమైన ప్రశ్న నాలో వేదన కలిగించినది. 2 కారణాలు

1.ఇది విదేశీ మతము

2.తక్కువ వర్గాలకు చెందినది అనే భావన ఇతర వర్గాలలో ఉండిపోయినది. దీనిని మార్పు చేయటానికి నేను కొన్ని సంవత్సరాలు అధ్యయనము చేసి పరిశుద్ధాత్మ సహాయంతో అన్యజనులలో సువార్త ప్రకటించుట ఎట్లు అని ఒక చక్కటి సువార్త విధానము తయారు చేసినాను. అవి ఏమనగా 4 ప్రధాన అంశములు

1.దేవుడు ఎవరు? ఉన్నాడా! లేడా! ఉంటే ఎలా ఉన్నాడు! ఏమైయున్నాడు?

2.మానవుడు ఎందుకు పుట్టుచున్నాడు? ఎందుకు చనిపోతున్నాడు?

3.వేదములు మానవుని గూర్చి , దేవుని గూర్చి ఏమి చెప్పుచున్నవి?

4.వీరభోగ వసంతరాయుడు ఎవరు?

దేవుని మహా కృపను బట్టి ఇప్పటికీ 60 గ్రామాలలో ఇంతవరకు ప్రకటించని స్థలములలో ఈ అంశములు ప్రకటించియున్నాను. విన్నవారిలో కొందరు ఆలోచించుకొనుచున్నారు మరికొందరు ప్రభువునందు విశ్వాసము ఉంచుచున్నారు.

ఇలాగు దేవుడు తన కృపలో అనేక వరములు ఇచ్చి తన మహిమ కొరకు తన రాజ్యవ్యాప్తి కొరకు వాడుకుంటున్నాడు. ఒక 150 మందికి బైబిల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది వారు ప్రభువు పరిచర్యలో వేరు వేరు ప్రాంతాలలో ఉన్నారు ఇంకా మా పరిచర్య కొరకు, ఆరోగ్యం కొరకు,కుటుంబం కొరకు మీ అనుదిన ప్రార్థనలో ఈ దీన సేవకుడిని జ్ఞాపకం చేసుకోవలసినదిగా కోరుచున్నాను.

# 8. నా జీవితంలో ఆచారాన్ని పాటించినా క్రీస్తుతో సన్నిహితంగా జీవించుటకు సాక్షిగా నిలిపారు.

గీతా ప్రసాద్, అమెరికా

**"మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరు పారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను." – యోహాను 14:6**

**పరిచయం:** పభువు నామమునకే మహిమ కలుగును గాక, నా జీవిత సాక్ష్యము పెనుయేలు ప్రార్థనా సహవాసంలో పంచుకొనుటకు అనుకూల పరచిన ప్రభువుకు వందనాలు చెల్లిస్తున్నాను. పెనుయేలు సహవాసంలో విశ్వాసులకు చదువరులకు నా శుభాకాంక్షలు.



నా బాల్యం విలువైన ఆదర్శాలు గల తల్లిదండ్రుల పెంపకంలో ఆహ్లాదంగా గడిచింది. హైదరాబాద్‌లో కె.జి. నుండి పి.జి. వరకు డాక్టరేటు రీసెర్చ్ చదువు వరకు దివ్యంగా ఆనందంగా గడిచింది.

తల్లిదండ్రుల అతి శ్రద్ధ వల్ల సరైన నడిపింపుతో నేను డాక్టరు కావాలని ఆశించిన తల్లిదండ్రులకు మెడికల్ డాక్టర్ కాలేకపోయినా డాక్టరేట్ పొందిన ధన్యతనిచ్చి దీవించారు.

బాధ దు:ఖము లేమి శ్రమ లేకుండా ప్రశాంతంగా నా విద్యాభ్యాసం ముగించాను. ఆధ్యాత్మికంగా నా తల్లిదండ్రులు క్రమమైన కుటుంబ ప్రార్థనానుభవాలు మంచి అలవాట్లు, సండేస్కూలు క్రమంలో బైబిలు పఠనం, ప్రార్థనలో పెంచారు. మంచి స్నేహితులుండేవారు. నేను యం.యస్సి చదువుకై

తిరుపతి వెళ్ళాను. అది హిందువులు ఆరాధించే ప్రముఖ పుణ్య క్షేత్రం భక్తులు వస్తువులు, ఆహారము వారి దేవునికి భక్తితో అర్పిస్తారు కద! క్రైస్తవులమైతే ప్రార్థనలు చేస్తాము అని తలంచేదానను. కర్ణాటకలో లెక్చరరుగా ఉద్యోగము చేయు కృపనిచ్చారు.

**వివాహం, క్రీస్తుతో సన్నిహిత సంబంధం:**

నా తల్లిదండ్రులు నా వివాహము మంచి క్రైస్తవ కుటుంబంలో మంచి



వ్యక్తితో చేయాలని తలంచి కోటా ప్రసాద్ గారితో వివాహం జరిపించారు. ఆయన బాల్యంలో వారి తండ్రి మరణించగా వారి బాబాయి అహరోను గారు అన్న కుటుంబ భారాన్ని భరించి వివాహాలు ఆస్తి వ్యవహారాలు చూచేవారు నా భర్తకు ఇద్దరు అన్నలు ఒక అక్క ఉన్నారు. నా భర్త ఫిషరిస్‌లో ఉద్యోగం చేసేవారు. వారంతా ఆదర్శవంతమైన జీవితం గడిపినవారు.

నా జీవితాన్ని ప్రభావితం చేసిన వ్యక్తి వివాహ జీవితంలో ఉత్తమ హెచ్చరికలు చేసినవారు నా ఆడపడుచు హెలెన్‌గారు. ఆమె నాతో వ్యక్తి గతంగా మాట్లాడిన తీరు అభినందనీయం. ఆమె చెప్పిన హెచ్చరికలు ఉపదేశాలు క్లుప్తంగా వివరిస్తున్నాను. అమ్మా గీత దేవుడు స్త్రీకి ఒక గొప్ప ఔన్నత్యము విలువైన బాధ్యతలు, మంచి స్థానమిచ్చారు. గృహ నిర్వహణలో భర్త బాధ్యతలన్ని సాటియైన సహకారిగా పంచుకొనుట పిల్లలను పెంచు బాధ్యతనిచ్చాడు. పుట్టింటికి మెట్టింటికి గౌరవాన్ని మంచి పేరు తెచ్చే రీతిగా జీవించాలి. వినయంతో తగ్గింపుతో అణకువతో ఉండాలి అని చెప్పిన తీరు నా ఆత్మీయ నేత్రాలను తెరిచే ధన్యతనిచ్చింది.



ఆమె చాలా ప్రార్థనాపరురాలు. డాక్టరు భార్య అయినా గర్వం లేకుండా నా భర్తను పసిపాపవలె శ్రద్ధగా కనిపెట్టి బాధ్యత వహించిన గొప్ప స్త్రీ. ఇంటి ఆడది దిక్కు గనుక ఆమె పుట్టింటి వారిని ప్రేమతో కనిపెట్టి చూచిన అనుభవం గలది. భర్త బిడ్డలను శ్రద్ధగా చూచింది.

విద్యావంతుల్ని చేసింది. అనారోగ్యం వల్ల అకాల మరణం వల్ల అందరము ఆమె ప్రేమకు దూరమయ్యాము. ఆమె జ్ఞాపకాలు మిగిలాయి. హెలెన్ గారు చెప్పిన అమూల్య హెచ్చరిక మోకరించి ప్రార్థన చేయాలని చెప్పేవారు నాలో ఆలోచన కలిగించింది. దేవునితో అతి సన్నిహిత వ్యక్తిగత సంబంధం చాలా శ్రేష్టమైన అనుభవం అని తెలిపింది. వాస్తవంగా క్రీస్తుతో ప్రేమానుబంధం లేదు. ద్రాక్షవల్లి తీగవలె అంటు కట్టబడిన అనుబంధము లేదని నేను ఒప్పుకున్నాను. వివాహం తరువాత జీవితంలో బాధ్యతలు, త్యాగాలు, పరస్పర ఒడంబడికలు ఒకరినొకరు సహకరించుట, క్షమించుట, చివరకు లోబడి జీవించుట నేర్చుకోగలిగాను. ప్రభువుతో సన్నిహిత సంబంధం అలవర్చుకొనగా నా కుటుంబం జీవితంలో జ్ఞానం కలిగి ఇద్దరు బిడ్డలకు తల్లి దండ్రులమై బాధ్యతలు పంచుకొని ఉత్తమ విద్యనందించి ఒకరు ఇంజనీరుగా మరొకరు సి.యం.సి డాక్టరుగా చదివించాము. వారికి తగిన భార్యలను మంచి కుటుంబం నుండి ఎన్నుకొని ఘనమైన వివాహాలు చేయగల్గాము. నేడు కుటుంబాలతో అమెరికాలో స్థిరపడ్డాము. దేవుని దీవెన మాకుంది.

### నా ఉద్యోగము ప్రగతి సాధించిన మెట్లు :

నేను ఈనాడు అమెరికాలో మంచి క్రైస్తవ సంస్థలో పని చేస్తూ పేరున్న స్కూలులో బెస్ట్ టీచరు అవార్డు ప్రభువు నాకిప్పించి గుర్తింపునిచ్చారు. నావల్ల ఇండియన్ టీచర్లు అమెరికా వచ్చువారు డానియల్ ప్రభాకర్ గారి వంటి టీచర్లు స్ఫూర్తిని పొందునట్లు సాక్ష్యమిచ్చిన రీతిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను. నాకీ ఘనత ఆధిక్యత ఒక్కసారిగా రాలేదు. అపజయాల మెట్లు తాకాను కాని ప్రభువు నా కొరకు గొప్ప సాక్ష్యము దాచి ఉన్నత స్థితినిచ్చిన రీతి ఆశ్చర్యకరము.

ఎక్కడ నన్ను పెళ్ళగించి విరుగగొట్టి నాటగలడో ఆయన చేతికి నా సంపూర్ణ జీవితాన్ని సమర్పించాను. మొదటగా జూనియర్ కాలేజిలో పని చేశాను. ఆ తరువాత స్టాన్లీ జూనియర్ కాలేజిలో ఇంటర్వ్యూ కొరకు వెళ్ళాను. బోటని లెక్చరరుగా మంచి కాలేజిలో పని చేయుటకు ఆశించాను. ఆ కాలేజిలో ఇంటర్వ్యూ బాగా చేసాను గాని వారు ముందుగా నిర్ణయించుకున్న వ్యక్తికి ఆ ఉద్యోగం నిర్ధారణ చేసారని విని చాలా బాధపడ్డాను. 1981లో

వెంగళరావు కాలేజిలో డెమోన్‌స్ట్రేషన్ చేయమని ఒక లెస్సన్ ఇచ్చారు. బాగా చేసాను కాలేజిలో 14 సం॥లు ఉద్యోగం చేసాను. మంచి పేరు సుగంధ తైలము కంటె విలువైనది. దేవుడు నాకు ఆ ప్రాంతంలో అనుగ్రహించగా డాక్టరు గీతా మేడం ఎత్తైన నిచ్చెన ఎక్కారని అభినందించేవారు. సమర్థవంతంగా క్రమశిక్షణ పాటిస్తూ విధ్యార్థులకు జీవితం గురించి, సబ్జెక్టు గురించి బోధిస్తూ నా శైలిలో ప్రతిభావంతంగా సత్ఫలితాలను చూపిస్తూ టీచరుగా రాణించే ధన్యత ప్రభువిచ్చారు. సైకాలజి, బయాలజి సబ్జెక్టులను బోధించేదానిని. వందల కొద్ది టీచర్లకు తర్ఫీదునిచ్చు అవకాశం కల్గింది. నేడు 25 మందికి పైగా అమెరికాలో ఉద్యోగం చేస్తూ నన్ను గుర్తుంచుకొని నా పాఠాలు మరపురానివని ప్రశంసించు భాగ్యం ప్రభువు నాకందించారు.

నా భర్త ప్రసాద్ గారికి దేవుడిచ్చిన ప్రత్యేక తలాంతులు చర్చి నిర్మాణాలు: నా భర్తగారైన ప్రసాద్ గారు బాల్యంలో తండ్రిని కోల్పోయి చిన్నవాడిగా ఉన్నపుడు అక్క హెలెన్ అమ్మ ప్రేమతో చూస్తూ భక్తితో భక్తి భావాలు నింపుకున్నపుడు ఆ కుటుంబం ఊరు గానుగపాడు మధిరకు సమీపంగా ఉంది ఆ ప్రాంతాలకు మిషనరీలు వచ్చేవారంటా వారి నిస్వార్థ సేవ భక్తితో పల్లెటూరి ప్రజలను ప్రేమించి సువార్త ప్రకటించే రీతి ప్రసాద్ గారి హృదయంలో చెరగని ముద్రగా నిలిచిపోయింది.

ఆ ప్రాంతాలలో పక్కా బిల్డింగు ఉన్న చర్చి కనబడేది కాదు. పూరి గుడిసెలలో ఆరాధన జరుపుకొనుట చాలా బాధించగా తిరువూరు నూజివీడు మధ్య ప్రాంతంలో గల గ్రామాలకు స్థానికంగా నిలిచి ప్రసంగించే పాస్టర్లు లేరు. నా భర్త మనసులో కొంత కాలము గడచిన తరువాత మా వివాహమయిన తరువాత పాస్టర్లకు ఇల్లు కట్టి నివాసయోగ్యమైన వసతులనందించినచో ఆ గ్రామ ప్రజలు ఆత్మీయంగా స్థిరపడి సువార్త విని రక్షణ పొంది పరలోక వారసులుకాగలరు. ఇంటింటికి పాస్టర్లు వెళ్ళి వారి యోగ క్షేమాలు విచారించి ఆత్మీయంగా బలపర్చవచ్చు. ప్రత్యేక భారం కలిగిన నా భర్త ధైర్యం చేసి తన ఆశయాన్ని ఆచరణలోనికి త్వరలోనే తేగలిగాను. నాకే చాలా ఆశ్చర్యంగా ఉండేది. ఇది సాధ్యమా?

మా ఇద్దరి సంపాదనతో ప్రభువు సేవకై ముందడుగు వేసాము. నా తల్లిదండ్రుల పెంపకము భర్తను గౌరవించాలి. విధేయత చూపాలి అతని

ఆశయాలకు చేయుతనియ్యాలనే ప్రభోధము నాలో స్థిరంగా నిలిచినందున నా భర్త ఆలోచనలకు సమ్మతించి చేయూతనిచ్చాను. నా భర్త నాకున్న నగలు అమ్మి చర్చి నిర్మాణం చేయించాలని చెప్పగా నేను కాదనలేకపోయాను. ఆయన పనులకు ఏకీభవించాను. మెట్టినింటిని గౌరవించాలన్న హెలెన్ గారి మాటలు మాతల్లిదండ్రుల మాటలు హెచ్చరికలు నన్ను ఆదర్శాలను అవలంబించునట్లు చేశాయి. దేవునిని ఎరుగువారు బలము కల్గి గొప్పకార్యాలు చేయగలరన్న వాగ్దానము నా భర్తపట్ల నా పట్ల నెరవేరుటకు కొంత శ్రమ వెల చెల్లించాము. దేవుడే సంతోషంతో ఇచ్చువారిని దీవిస్తాడు కద. బైబిలులో నోవహు ద్వారా మరలా సృష్టి ఆరంభమయింది. ఆ కుటుంబాన్ని దేవుడు బహుగా దీవించాడు దేవుని కృప మాపై ఉంది గనుక విశ్వాసముతో సాగిపోతున్నాము. అమెరికాలో నేడు నేనొక పెద్ద స్కూలు 102 ఎకరాల స్థలంలో గల క్రైస్తవ సంస్థలో ఉద్యోగినిగా ఉన్నాను. నాకు బయాలజీతో పాటు బైబిలు పాఠాలు నేర్పు బాధ్యతనిచ్చారు. ప్రభువు చిత్తంలో ఎంతో కాలంగా సుపరిచితమైన డాక్టరు పెర్సిస్ గారు నిర్వహించే పెనుయేలు ప్రార్థనా సెల్‌లో చేరాలని ఆశించేదాన్ని. ప్రతి పనికి సమయం కలదు అన్నట్లు పెనుయేలు 3వ వార్షికోత్సవ సభలు మూడు రోజులు ఘనంగా నిర్వహించబడ్డాయి. నేను నా భర్త కలిసి ఆ సదస్సులో పాల్గొన్నాము. ఉజ్జీవంతో కూడిన గొప్ప సాక్ష్యాలు, సందేశాల వల్ల ఆత్మీయంగా మేలు పొందాము. సహ విశ్వాసుల సహచర్యలతో పరమానందభరితుల మయ్యాము. నాటి రోజు ఉదయం 5:30 నుండి 8 వరకు 365 రోజులు వాక్య బోధ ఆరాధన విజ్ఞాపన, ప్రార్థనలలో నేను పాల్గొని గొప్ప ఆధ్యాత్మిక మేలు పొందుకున్నాను. అదే సందేశాన్ని నా విద్యార్థులకు బోధించే ధన్యత ఎంత గొప్పదో అర్థమయింది. “మనిషికి మరణం ఉంది కాని సాక్ష్యానికి మరణం లేదు”. ఎన్నో తరాలకు విశ్వాస వీర వనితలుగా నిలుస్తాము. మెట్టు మెట్టు ఆధ్యాత్మికంగా ఎక్కుచూ వెలుగు పంచాలి. అందరం వాక్యం ద్వారా దేవుని మాట వినడం, ప్రార్థన ద్వారా మనం మాట్లాడుతూ ఎల్లపుడు ఆనందిస్తూ విశ్వాస యాత్ర కొనసాగిద్దాము. పలు భయాలను సాతాను క్రియలను ప్రార్థన ద్వారా అణగద్రొక్కుదాం. ప్రభువు దీవెన అందరికి కలుగును గాక. ఆమెన్.

# 9. క్రీస్తు నమ్మకమైన ప్రేమతో నన్ను వెదకి రక్షించి ఆత్మ జాలరిగా భారమిచ్చి భూదిగంతాలలో సాక్షిగా నిలిపారు.

పాస్టర్. విజయ్ కుమార్ గారు, కొవ్వూరు

**"మహోన్నతుడగు దేవుడు నా యెడల చేసిన అద్భుతములను సూచక క్రియలను మీకు తెలియచేయుటకు నాకు మనస్సు కలిగెను." –దాని4:3**

**పరిచయం:** ప్రభువు నామములో క్రీస్తు పరిచారకునిగా స్థిరపరచిన నా రక్షకునికి స్తుతి చెల్లిస్తున్నాను. నా వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకునే తరుణాన్ని బట్టి ఈ అనుభవం చదువు వారికి చాలా దీవెనకరంగా ఉండాలని దేవుని వేడుకుంటున్నాను. నేను ప్రకాశం జిల్లాలో ఒక చిన్న గ్రామం దగ్గర బాల్యం గడిపాను. 1974వ సంవత్సరంలో ఇంటరు చదివే రోజులలో కూటములు జరుగుతుండగా నా స్నేహితుల పిలుపు మేరకు నేను వెళ్ళి ఆరాధనలో కూర్చున్నాను. ఆరాధనలలో అర్థవంతమైన పాటలు సందేశాలు నన్ను చాలా ఆకర్షించాయి. జీవిత గమనములో పాపం దాని పర్యవసానం గూర్చి సవివరంగా బోధించారు. నేను నోట్సు వ్రాసుకున్నాను. పాపికి రక్షకుడైన క్రీస్తు అవసరం ఉందని తెలిసికొన్నాను. నేను ఆ వాక్యం వినగానే హృదయానికి తాకింది. నాలో స్పందన ఆరంభమైంది. పశ్చాత్తాపంతో ప్రార్థించాను. నాలో మనసు మారిన అనుభవం కలిగింది. ఆ దైవజనుని నా కొరకు ప్రార్థించమని చెప్పాను. నన్ను ప్రార్థన చేయమన్నారు. క్రైస్తవులతో పరిచయాలు కొత్తగా ఉన్నందున ప్రార్థించడం రాదన్నాను. కాని తెలియకనే ప్రార్థించి "ప్రభువా నిన్ను నమ్ముకుంటాను నీ బిడ్డగా చేసుకో" అని ప్రార్థించాను. దేవుని కొరకు జీవించాలని తీర్మానము చేసుకున్నాను ఇంత స్వల్ప వ్యవధిలో ఈ నిర్ణయం నాకు ఆశ్చర్యమనిపించింది. ఆ స్థలంలో స్థానికంగా బ్రదరన్ సంఘంలో సభ్యుడనై క్రమంగా సంఘానికి వెళ్తూ ఆత్మీయంగా ఎదుగుచూ క్రీస్తును



గురించి ఎక్కువగా తెలుసుకొని భయభక్తులతో క్రీస్తు ప్రేమలో సాగిపోయాను. ఈ సహవాసం నా డిగ్రీ పూర్తగు వరకు కొనసాగింది. వారి బాధలు వారి సత్ ప్రవర్తన నన్ను ప్రభావితం చేయగా నమ్మి బాప్తిస్మం పొందాలన్న ఆజ్ఞ మేరకు నేను 1975 ఫిబ్రవరి 18లో నీటి బాప్తిస్మం పొందాను ఆ తరువాత మచిలీపట్నంలో యం.కాం పూర్తి చేసుకున్నాను. విద్యార్థుల మధ్య సేవ చేయాలన్న ఆకాంక్షతో వారికి సువార్త బోధించుటకు ఆసక్తి చూపేవాడిని. 1981 జూన్‌లో వాక్యం ద్వారా దేవుని సేవకై పిలుపును పొందాను. ఒక క్రైస్తవ మిషనరీగా విధ్యార్థుల మధ్య సేవ కొనసాగించాను. ప్రభువు నిత్యం నాపై కనుదృష్టి ఉంచి ఆయన చిత్త ప్రకారం నడిపించే క్రీస్తును ఆశ్రయించాను. వేదాంత విద్య అభ్యసించాలన్న ఆశతో బి.డి. కోర్సులో చేరాను ఆ రోజుల్లో ఎవాంజెలికల్ యూనియన్ యు.ఇ.యస్.ఐ అనే క్రైస్తవ యువజనుల కార్య క్రమాల్లో గణనీయమైన ఉజ్జీవముండేది. ఆసక్తితో యువత క్రీస్తు ప్రేమతో నింపబడేవారు.

**వివాహం దైవ పరిచర్య:**

1989లో నా వివాహము విషయంలో దేవుని చిత్తం కొరకు ప్రార్థించగా పరిచర్యలో ఉన్న దైవ భక్తి గల కుటుంబంలో నుండి షాలేము అనే యువతిని వివాహమాడాను. ఆమె నా విశ్వాస జీవితానికి చేయుత నిచ్చి నాటి నుండి నేటి వరకు సాటియైన సహకారిగా నన్ను ప్రోత్సహిస్తూ భూదిగంతాలలో సాక్షిగా ఉండు ధన్యత ఇచ్చినందున దేవునికి కృతజ్ఞత చెల్లిస్తున్నాను. సంఘ పరిచర్య కొవ్వూరు పశ్చిమ గోదావరి జిల్లాలో స్థిరపరచబడ్డాను. క్రీస్తును తెలియని వారిని పరలోకానికి వారసులనుగా చేయాలన్న ఆకాంక్షతో తీవ్రంగా కృషి చేస్తున్నాను.

నాకు ఇద్దరు బిడ్డలను ప్రభువు ఇచ్చారు. బాబు ఆనంద్ నా సేవకు చేయుతనిస్తూ నా పరిచర్యలో పాలు పొందుచున్నారు. నా కుమార్తె ఆస్ట్రేలియాలో డెంటిస్టుగా పి.జి. కోర్సు చేయుచున్నది. నా భార్య స్త్రీల పరిచర్యలో లీనమై గణనీయమైన సేవ చేస్తుంది. మూడు సంఘాల పరిచర్యలతో పాటు 15 ప్రాంతాలలో సేవ ఉంది. హిందువుల మధ్య సువార్త చెప్పుట కొంచెం క్లిష్టంగా తోచిననూ ప్రభువు ప్రేమ నన్ను బలవంతం చేయగా భారం వహించి పదే పదే సువార్త బోధిస్తూ ప్రేమ కనబరుస్తూ

క్రీస్తు విశ్వాసులుగా మార్చుటకు ప్రయాసపడుతున్నపుడు క్రీస్తే ఆదరించి తగిన ప్రోత్సాహమిస్తున్నారు. యేసు ఏ రీతిగా రక్షకుడయ్యాడో వివరించుట నా ప్రథమ బాధ్యతగా నా సేవలో ఎంచుకున్నాను.

1989 నుండి 2000 వరకు ఈ పరిచర్య కొనసాగించాము. 2000 సంవత్సరం నుండి విదేశీ కాన్ఫరెన్స్‌లకు ఆహ్వానాలు అందుకున్నాను. బిల్లి గ్రహం గారి సంస్థల నిర్వాహణలో బి.జి.ఇ.ఎ కార్యక్రమాల్లో పాల్గొనే భాగ్యం లభించింది.

ఆ సదస్సుకు పది వేల మంది వాక్యం ప్రచురించేవారు. నెదర్ ల్యాండులో ప్రముఖ ప్రాంతానికి చేరి పరిచర్యలో మెళకువలు పొందాము. మరింత ఆసక్తితో క్రీస్తు పరిచర్య కొనసాగించే స్ఫూర్తి పొందాను. బ్రదరన్ సంఘం తరపున ఆహ్వానాలనందుకొని ప్రపంచంలో నలుమూలల ప్రాంతాలను దర్శించి వాక్య పరిచర్య చేయు ధన్యత పొందాను.

పసిఫిక్ రిజియన్ ఆసియాలో మలేసియా సింగపూర్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, తైవాన్, కంబోడియా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్తాన్, జోర్డాన్, ఐగుప్తు, పాలస్తీనా ప్రాంతాలలో పిలుపు నందుకొని వాక్యం బోధించాను. ఊహించని రీతిగా సువార్త ప్రచారానికి ఆహ్వానం అందుకోగలిగాను. యవ్వనుల సదస్సులలో ఘనంగా పరిచర్య చేసి దేవుని ద్వారా ఆయన చిత్తమును బట్టి కృషి చేసి ఆనందిస్తున్నాను. అమెరికాకు వచ్చి న్యూజెర్సీ, వర్జీనియా, దక్షిణ కెరోలినా టెక్సాస్, హ్యూస్టన్‌లలో ప్రభువు మంచి సందేశాల నందించే అవకాశం యిచ్చారు.

నేపాల్ దర్శించి దేవుని సేవ చేశాను. ఆఫ్రికాను అనేక సార్లు దర్శించే కృపను ఇచ్చారు. ఉగాండ, రువాండ, ఇతియోపియా, కెన్యా, జాంబియాలో సువార్త బోధ సెమినార్లో పాల్గొని గొప్పగా దేవుని మహిమ పర్చాను. కెరిబియన్ ద్వీపాలలో డోమినిక్, గ్రేనిడ, బార్బడాస్, ట్రిని డాడ్ ప్రాంతాలలో 50 రోజులు సేవలో గడిపాను. 2017వ సంవత్సరంలో యూరప్ వెళ్ళాను అంతే కాదు అపొ 1:8 భూదిగంతముల వరకు సాక్షులుగా ఉండుడి అన్న వాక్యం ఆధారంగా విభిన్న దేశాలను దర్శించి క్రీస్తు అందరికి ప్రభువని చాటి చెప్పు ధన్యత ఇచ్చారు. జర్మనీ, ఇటలీ ప్రాంతాలు దర్శించాను. ప్రభువు

నాకు గొప్ప మార్గాలు తెరచి ఉంచారు. నా పరిచర్యలో ఆత్మీయంగా ట్రైనింగు సదస్సులు నిర్వహణ సువార్త బోధలలో కీలక భావాలు పునాదిగా ఉన్న ఆత్మీయ సత్యాల వివరణ తెలుపుట నా ప్రత్యేక పనిగా గుర్తించాను. మరలా ప్రభువు మార్గం తెరిస్తే అమెరికా దర్శించి తెలుగు వారితో సేవ చేయాలన్న ఆశ ఉంది. గత 19 సంవత్సరాలుగా మిషనరి జర్నిలో దేవుని హస్తం నన్ను బలపర్చింది. నా కుమారుడు ఆనంద్ మంచి సేవకుడుగా బోధకునిగా నాకు సేవలో సహకరిస్తున్నాడు. ఈ సాక్ష్యమును మా ప్రార్థనా సెల్ న్యూ జెర్సీలో క్రిష్టఫర్ బండారి గారి ఆధ్వర్యంలో రాత్రి ప్రార్థనా గుంపులో చెప్పుటకు ప్రభువు అవకాశమిచ్చినందుకు నేను దేవునికి కృతజ్ఞతలు తెలుపుచూ ఆ సెల్ అధినేత క్రిష్టఫర్ గారికి వారి బృందానికి ప్రభువు పేరట శుభములు తెలుపుచున్నాను. మా పరిచర్యల కొరకు మీరు ప్రార్థించ గలరు. ఎన్నిక లేని నేను క్రీస్తు కొరకు హిందువుగా జన్మించి స్నేహితుని ద్వారా క్రీస్తుతో పరిచయం కలిగి సంపూర్ణ సేవలో తరించే ధన్యత ఇచ్చిన గొప్ప కాపరి ప్రధాన కాపరియైన క్రీస్తు మనందరినీ పరలోకవాసులుగా చేయగలరని నా దీన ప్రార్థన ఆమెన్.



# 10. మత గర్వంతో క్రీస్తును ద్వేషించిన నేను క్రీస్తు విశ్వాసుల ప్రేమను బట్టి రక్షణ పొంది సాక్షిగా మారాను.

శిల్ప, లండన్

"యెహోవా మీ మధ్య అద్భుత కార్యములను చేయును"

-యెహో 3:5

**పరిచయం:** ప్రభువు నామములో అందరికి వందనాలు. దేవునికే సదా కృతజ్ఞతలు కలుగును గాక. సాక్ష్యం అనేది మనిషి జీవితంలో ఒక అద్భుతం. సాక్ష్యం ద్వారా నడవడికను మార్చుకొనిన అనుభవం వివరించుట. బయట వారి ప్రమేయం లేకుండా పూర్తిగా మార్పు పొందుట. అది దేవుని అద్భుత కృపావరమే. నా పేరు శిల్ప నాకు సాక్ష్యానుభవాలు మారిన కథలు చదువుట వినుట చాలా ఇష్టము. నా సాక్ష్యమును కూడ మీతో పంచుకోవాలను కుంటున్నాను.

బాల్యము: నా కుటుంబం వారు పూజారుల వంశానికి చెందినవారు. హిందూ ధర్మాలను క్రమంగా పాటిస్తూ మడి కట్టుకొని వంట చేయుట పూజలు, వ్రతాలు దైవదర్శనాలు పుణ్య క్షేత్రాల సందర్శన పరిపాటి.

మా నాన్న విగ్రహారాధన చేసేవాడు కాదు. అమ్మ చాలా ఇష్టంగా ఆచరించేది, నాతో అమ్మ పూజలు చేయించేది. నాకు దీపావళి ఇష్టమైన పండుగ. అమ్మకు అన్ని పనులలో చాలా సహకరించే దానిని. దీపాలు వెలిగించుటలో ఆహ్లాదంగా గడిపేదానిని. ఉగాది వస్తే పచ్చడిలో అన్ని రుచులను తినేదానను, బెల్లం, ఉప్పు, చేదు తినేదానను. వినాయక చవితి అందరు ఇష్టంగా జరుపుకునేవారు. అన్ని పూజలు చేసేవారము ఆ పండుగ ఆచరించే వేళ మడి కట్టుకొని నైవేద్యం పూజలు చేస్తారు. వివిధ రకాల పిండి వంటలు చేస్తారు. తీరిగ్గా ఆనందంగా తింటూ కుటుంబీకులతో బంధు మిత్రులతో సంతోషంగా గడుపుతారు.

మెడిటేషన్ సమయంలో ఒక పెద్ద గురువు నుండి శక్తి ఉత్పత్తి అయి

మనసులో భారం పోయి తేలికగా ఉండేది. ఆ భారం వీపు వైపు నుండి తొలగిపోతుందని భావించాలనే వారు. నేను కూడ మఠం వేసుకొని కూర్చొని ఉండగా నేను గాలిలో నుండి తేలిపోతున్న భావం కలిగేది. గురువు కళ్ళు తెరచిచూచి పూర్తయింది అని చెప్పేవారు. మా తల్లిదండ్రులు మా దీక్షను ప్రశంసించారు. మెడిటేషన్ అతి శ్రద్ధగా చేయుటకు ఆరంభించాను.

**వివాహం అనుభవాలు:** నా చదువు పూర్తయిన తరువాత మంచి సంబంధం చూచి ఘనంగా వివాహం చేసారు. నా భర్త గతంలో క్రైస్తవ విద్యా సంస్థలో విద్యాభ్యాసం చేయుట వలన ఎక్కువగా ధ్యానం చేసేవారు. దేవుడంటే చాలా భయం భక్తి ఉండేది. మేము నమ్మిన మతాలు విభిన్నమైనవి కానీ ఆయన ఎక్కువగా చర్చించుట గాని మాట్లాడుట గాని ఇష్టపడేవారు కాదు. ఎంతో సఖ్యతగా ప్రేమ కల్గి జీవించేవారు. మేము వివాహం తరువాత యు.కె వెళ్ళి స్థిరపడ్డాము. లండను చేరాము గాని కొత్త ప్రాంతము కొత్త దేశము ఉద్యోగం కొరకు వెదకులాట ఆరంభించాము. ఉన్న ప్రాంతంలోనే స్వతంత్రంగా జీవించదలిచాము. మేము ఇల్లు అద్దెకు తీసుకునే ఆర్థిక స్థితి లేనందున పెండ్లి కాని వారితో జీవించవలసి వచ్చింది. కొంత కాలానికి చిన్న ఇల్లు అద్దెకు ఉండుటకు చూచాము. నా భర్త పని చేస్తున్న ఆఫీసులో ఒక అమ్మాయితో చనువుగా ఉండేవారు. ఆమె మంచి వ్యక్తి దయగలది సహాయపడే హృదయం గలది. ఆమె గర్భవతి ఆమె పట్ల నా భర్త తోబుట్టువు వలె చూచుకునేవారు. ఆ అమ్మాయికి పరిచయమున్న వారి ఇంటిలో చిన్న గది అద్దెకు ఉందని తెలిపింది. నా భర్త దానిని చూచి మనకు సరిపోతుందని తెలిపారు. అద్దె కూడ తక్కువ అని చెప్పారు. నాకు చూపించారు. ఇల్లు బాగా నచ్చింది. ఏది లోటు లేదు అన్ని వసతులు బాగున్నాయి. వారు క్రైస్తవులు అని తెలిపారు నేను అయిష్టంగా వెనుకకు తిరిగాను నా భర్త చాలా ఓర్పుతో సర్ది చెప్పారు. లేటు చేస్తే ఇంటి గడువు దాటి పోతుంది. ఈ ఇంట్లో చేరి తీరిగ్గా వెదకవచ్చు అన్నాడు. చిన్న గ్యారేజిలో కూడిక ఏర్పాటు చేసుకున్నారు అందరి చేతిలో బైబిళ్ళు ఉన్నాయి. నేను కార్యక్రమాల్లో పాల్గొనని మీరు కూడ వెళ్ళవద్దని శపథం చేయించుకున్నాను. నాకు క్రైస్తవులన్నా ఆ మతం వారన్నా అయిష్టత ఉండేది. క్రీస్తు కనుదృష్టి నాపై ఉందని గ్రహించాను. అందు నిమిత్తమే క్రైస్తవుల సహవాసం సిద్ధం చేశారని చాలా ఆలస్యంగా

గ్రహించాను. ఇంటిగల వారితో కలిసి వంట గది వాడవలసి వచ్చేది. వారు మమ్ములను స్వంత బంధువుల వలె ప్రేమించేవారు. వారు అపరిచితులైననూ చక్కగా ప్రేమిస్తూ మంచి సలహాలు ఇస్తూ ఉండేవారు. మమ్ములను గౌరవించుట చాలా ఆశ్చర్యం అనిపించింది. మా ఇద్దరి పట్ల అభాగ్యులమని జాలిపడినట్లు గమనించాము నా ఉద్దేశంలో క్రీస్తును నమ్ముకోనివారు అనే తలంపుతో ఉన్నారనే భావము ఉండేది. ఆ చిన్న ప్రాంతంలో ప్రార్ధన జరిగే స్థలంలో సువార్త బోధించుటకు ఒక బ్రిటీష్ భక్తుడు వచ్చేవాడు. రెండు కుటుంబాలు కూడ ప్రార్ధనలో పాల్గొనేవారు. లండనులో క్యాంటి బెర్రి ప్రాంతం నుండి మేమున్న స్థలం చేరుటకు కనీసం 3 గంటల సమయం పట్టేది. ఆయన శ్రద్ధగా డ్రైవ్ చేసుకొని వచ్చేవారు. 45 నిమిషాలు వాక్యం బోధించి తిరిగి వెళ్ళుటకు 3 గంటలు పట్టేది. 6 గంటలు శ్రమ పడుట ఆశ్చర్యం కల్గించింది. ఇంత శ్రమ పడుటకు ఆ విదేశీయునికి కారణం ఏమిటి. ఆ క్రీస్తు ప్రత్యేకత ఏమి? నాపై చల్లని నీటి బిందువులు పడినట్లు క్రొత్త ఆలోచనలు నాలో ఆరంభమయ్యాయి. ఆ దేవునిలో ప్రేమ, సహనము సౌమ్యంగా మాట్లాడు రీతి ఆ ఇల్లు గల వారిలో స్పష్టంగా చూచాను.

## క్రీస్తుతో నా పయనానికి ఆరంభం:

నా వివాహం పూర్తయి ఒక సంవత్సరం అయింది. ఎంతో ఘనంగా వార్షికోత్సవము చేసుకొనదలిచాము. చాలా ఘనంగా నిండుగా చేసుకో దలిచాను. స్నేహితులందరితో పార్టి చేసుకొని ఆనందించాలనే ఆశతో నిరీక్షించాను. మేము లండనులో స్థిరపడలేదు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నాము. చదువు ఉద్యోగం బిల్లులు ఇవన్నీ ఖర్చులు బాగనే ఉన్నాయి. నా కొరకు ఖరీదైన లాప్ టాప్ కొనవలసి వచ్చింది. సరిపడిన డబ్బు మా దగ్గర లేదు. ప్రార్ధనకు వచ్చే కొన్ని కుటుంబాలతో ఈ వార్షికోత్సవం జరుపుకొని వారి ఆశీర్వాదాలు స్వీకరిద్దామా అని నా భర్త సౌమ్యంగా అడిగారు. అయిష్టంగానే సంతోషం లేకపోయిననూ ఆర్థిక స్థితిని బట్టి సమ్మతించాను. నా తోటి ఉద్యోగస్తులతో ఘనంగా చేసుకోవల్సిన వేడుక నిస్సారంగా చేసుకోవల్సి వచ్చిందని బాధపడ్డాను. ముఖ్య అతిథిగా అదర్ ఖాన్ గారు వచ్చారు. మూడు కుటుంబాలతో ఆరాధన జరిగింది. నేను వంటలను

శ్రద్ధగా చేసాను. మా అమ్మనాన్నలతో ఉండగా అతిథులను అగౌరవపరిచే వారము కాదు. పరమత సహనం గర్వం లేని అలవాటును బట్టి మర్యాద పాటించిననూ మేము గొప్ప కులం నుండి ఆధిక్యతలు అందుకునే పూజారి వంశం నుండి వచ్చినవారము అనే అతిశయం, గర్వం ఉండేది. నేను వండిన వంటకాలతో గౌరవించి భోజనాలు పెడుతున్నానని వారికి చెప్పాను.

మా తల్లిదండ్రులు వార్షికోత్సవం సంధర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మాలో పని చేసే కొందరు శుభాకాంక్షలు తెలుపుటకు విచ్చేశారు. యధావిధిగా ఉన్న స్థలంలో ప్రార్థన ఆరంభమయింది.

ధనవంతుడొకడుండెను. అతడు ఊదారంగు బట్టలును సన్నపు నార వస్త్రములును ధరించుకొని ప్రతి దినము బహుగా సుఖపడుచుండువాడు.

లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడుకురుపులతో నిండినవాడై ధనవంతుని యింటి వాకిట పడియుండి అతని బల్లమీద నుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొన గోరెను అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను. ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతలచేత అబ్రాహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను. లూకా 16:19

లాజరు ధనవంతుని గురించి వివరించారు.

ఇక్కడనుండి మీ యొద్దకు దాట గోరువారు దాటి పోజాలకుండు నట్లును, అక్కడి వారు మాయొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధముంచబడియున్నదని చెప్పెను. అప్పుడతడు తండ్రీ, ఆలాగైతే నాకయిదుగురు సహోదరులున్నారు. వారును ఈ వేదనకరమైన స్థలమునకు రాకుండ వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి వాని పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నా ననెను.

వారునీవు ప్రజలనుగూర్చియు, జనములనుగూర్చియు, ఆ యా భాషలు మాటలాడువారినిగూర్చియు, అనేకమంది రాజులనుగూర్చియు మరల ప్రవచింప నగత్యమని నాతో చెప్పిరి. ప్రక 10:11

పెళ్ళి రోజు గనుక తెల్లని చీర ధరించాను. వచ్చిన స్త్రీలు తలపై

ముసుగు వేసుకున్నారు. నన్ను తలపై ముసుగు వేసుకోమని అడగారు. నాకు చాలా కోపం వచ్చింది. మా వంశంలో విధవరాండ్రు ముసుగు వేసుకుంటారు. నేనేందుకు వేసుకోవాలని వాదించాను. సభ్యత కొరకు చేయమని అడిగారు.

సరేనని ఒప్పుకొని ముసుగు వేసుకొన్నాను. అందరికి భోజనము వడ్డించి వారి ఆశీర్వాదాలనందుకొని ఇంట్లో విరామంగా ఉన్న సమయంలో నా భర్త దగ్గర ఉన్న బైబిలును చూపిస్తూ శిల్పా నీ మాట స్వరం శ్రావ్యంగా ఉంటుంది.

బైబిలులోని కొన్ని వాక్యాలు నా కోసం చదివి పెట్టగలవా? ఇదే నీ బహుమతి నా కొరకు ఇదే సుమా అని చెప్పగా నా భర్త అభ్యర్థన అంగీకరించాను. నేను బైబిలు చదువుటకు ముందు నా హిందూ దేవుడిని పూజ చేస్తున్న కొన్ని శ్లోకాలు ఆయన చేత చెప్పించాను. నా మనసును బైబిలు ఆకర్షించింది. చదవాలని నాకు ఆసక్తి కల్గింది. అది దేవుడు నా కొరకు సిద్ధపరిచాడు.

తలపై ముసుగు వేసుకొనుట గౌరవమని లేనిచో అవమానమని బైబిలులో స్పష్టంగా ఉంది. 1కొరింథీ 11:1-16

ఏదో ఒక వెలుగు నా ముందు నిలిచిన భావం కలిగింది. ఆ రోజు నా జీవితంలో ఒక మలుపుగా సిద్ధపరిచాడు. నాలో చాలా ప్రశ్నలు చెలరేగాయి. క్రైస్తవుల ప్రేమ, దయ వారి మర్యాద వ్యక్తులను గౌరవించి ప్రేమించే తీరు గమనించాక వారితో మనసు విప్పి మాట్లాడాలని తోచింది. మరొక పర్యాయం ప్రార్థనకు వచ్చిన ప్రసంగికునితో నా మదిలో తలెత్తిన ప్రశ్నల గురించి వారితో సంప్రదించి మాకు కూడ చాలా దేవుళ్ళు ఉన్నారు మీరు మాదేవుడే అందరి కంటే గొప్పవాడు అంటారు.

**మార్గమైయున్న క్రీస్తును నమ్ముట:**

మేమంతా శ్లోకాలు వల్లిస్తాము.

అసతోమా సద్గమయా,

తమసోమ జ్యోతిర్గమయా

మృత్యోర్మా అమృతంగమయా దీని భావమేమనగా
అసత్యం నుండి సత్యమునకు
అంధకారము నుండి వెలుగునకు
మరణం నుండి జీవమునకు నడిపించమని అర్థం.
ప్రభువును నడిపించమని అడిగాను.

బైబిలు వాక్యంలో స్వయంగా చెప్పిన నేనే మార్గం, నేనే సత్యం, నేనే జీవం అని పలికిన దేవుడు నిజ దేవుడు నమ్మాలనిపించింది. ఎవరూ క్రీస్తు చెప్పినట్లు ధైర్యంగా చెప్పలేదు. క్రీస్తు మాటల్లో శక్తి ఉంది. ప్రత్యేకత ఉంది. గొప్ప విలువ ఉంది. దాంతో వాదించిన తరువాత క్రీస్తే దేవుడని నమ్మాలని ఆశ కలిగింది.

నేను క్రమంగా మోకరించి ప్రార్థించుటకారంభించాను. అదే సమయంలో కంప్యూటరు పనిలో అవరోధాలు ఏర్పడ్డాయి. అది సరిగా చేయలేక ఆందోళనతో ఉన్నాను. చాలా పట్టుదలగా ప్రార్థించగా జవాబు లభించింది ఆ అనుభవం ద్వారా చెప్పనశక్యమైన ఆనందం ఆవరించింది. దేవుడు గొప్ప వాడు ఆయనతో మాట్లాడుటకు సరైన వ్యక్తిని కాదు ఈ క్రీస్తు ఎంత పాపినైనా క్షమించగలడు, ప్రేమించగలడు.

రోమా 5:8లో మనమింకా పాపములో ఉండగా క్రీస్తు యుక్త కాలమందు మనకొరకు చనిపోయారు. మనలను రక్షించుటకు ఈ లోకంలో జన్మించారు గొప్ప సృష్టికర్త, అనంతజ్ఞాని ఎంతో గొప్ప దేవుడు ఆది అంతమైన కృపగల దేవుడు ఈ లోకానికి వచ్చి త్యాగం చేసిన దేవుడు సూటిగా నాతో మాట్లాడు తున్నారన్న విషయం నాకర్థమయింది. అయోమయంలో అన్ని దిక్కులు చూస్తున్న భావం కల్గింది. పాస్టరు గారు ఇంటి ఓనర్ వాళ్ళు కూడ మనమంతా పాపులం పశ్చాత్తాపంతో పాపాలు ఒప్పుకొని క్షమాపణ, మారుమనసు అనుభవం పొందాలి, ఆ తరువాత నమ్మి బాప్తిస్మం పొందాలని చెప్పుట ద్వారా నేను ఆభావం అంగీకరించేదాన్ని కాదు. చిన్న చిన్న గొడవలె గాని పెద్ద పెద్ద గొడవలు లేవు కదా అవి కూడ పాపాలేనా? అని వాదించేదాన్ని కాని పరిశుద్ధాత్మని తాకిడి ద్వారా పాపాలు ఒప్పింప చేయు కృప లభిస్తుంది. ఆ రోజు ప్రతి పాపము నాకు ప్రభువు జ్ఞాపకము చేశారు. చిన్న పాపాలు

దొంగ తనాలు, అబద్దాలన్ని స్పష్టంగా జ్ఞాపకం చేశారు. అన్ని క్షమించమని వేడుకున్నాను. నా జన్మ పాపము, కర్మ పాపము సంపూర్ణంగా గ్రహించాను.

కీర్తన 51:5 దావీదు చేసిన ప్రార్థన హిస్సోపుతో పాపం కడుగమన్నాడు. నా పాపాలు క్షమించమని వేడుకున్నాను ఆక్షణంలో ప్రభువు దర్శనమిచ్చాడు. క్రీస్తు త్యాగం చేసిన ఆ సిలువ శ్రమకు సూచనగా సిలువలో వ్రేలాడే క్రీస్తు రక్తసిక్తమైన ఆకృతిలో నాతో మెల్లని స్వరంతో మాట్లాడారు. అమ్మా, శిల్పా నీ పాపాలు క్షమించుట కొరకు మరణించాను నీవు ధన్యురాలవన్నారు. యేసు నా పాపాలన్ని క్షమించిన నిశ్చయత కల్గింది. అత్యానందభరితురాలనై ఎగిరి లేడి వలె గంతులు వేయాలనిపించింది. మా ఇంటి ఓనరు క్రైస్తవులు నన్ను చూచి చాలా ఆనందించి దేవుని స్తుతించారు. చాలా ప్రశాంతత కల్గింది. రోజంతా బైబిలు చదువుకోవాలనే ఆసక్తి కల్గింది. దేవుడు తన బిడ్డగా నన్ను స్వీకరించిన దినము.

యోహాను 3:16లో నికోదేముతో దేవుడు మాట్లాడిన సత్యాలు తిరిగి ఆత్మలో జన్మించుట ఏమైయుంటుందో స్పష్టంగా అర్థమయింది. చిలుకతో మాటలు మాట్లాడించగలము మనిషి తిరిగి జన్మించుట వల్ల రక్షణ అనుభవం ద్వారా పరలోకం చేరగలమని నమ్మాలి. పాత వ్యక్తి శిల్ప ఇక లేదు. ఆలోచన సరళిలో గొప్ప మార్పు కలిగింది.

నేను పరిశుద్ధురాలిని అనే మాటలు వాడలేను గాని పరమానంద భరితురాలిగా జీవించుటకు ఆరంభించాను. మార్పు నాకే స్పష్టంగా తెలిసింది. నా అనుభవాన్ని అందరితో పంచుకున్నాను. ప్రభువు నాతో అనుభవం ద్వారా స్పష్టంగా మాట్లాడేవారు. ఒకసారి నలుగురితో కలిసి ప్రార్థించాలని హెచ్చరించారు. ఒక రోజు పెద్ద పాము వచ్చి కాటు వేసినట్లుగా చూచాను. సాతాను శోధనగా గ్రహించాను. దేవుడు నాతో ఏమి చెబుతాడో అని ప్రతిదినం ఎదురు చూచేదాన్ని చిన్న పాపాలు కనిపించాయి పాప బైబిలు చదువుట చూచాను. ఆ పాపకు రెక్కలున్నాయి. నేను బైబిలు చదువుటకు నిర్లక్ష్యం చేసిన రోజు జ్ఞాపకం చేసేవారు. ఈ దర్శన భావం దైవజనులు చెప్పిన సత్యం బైబిలు చదువుట మానరాదు అన్నారు. దేవుడు

ఉదయాన్నే వాక్యం ద్వారా మాట్లాడుటకు ఇష్టపడేవారు అని అర్థమయింది. దేవునికి మనం ప్రాధాన్యతనిస్తే ఆయన మనకు ప్రాధాన్యతనిస్తారు. ఆయన మన అంగీకారానికి ఎదురుచూస్తుంటారు. నా హృదయంలో కల్గిన మార్పు గురించి బ్రిటిష్ వ్యక్తి దైవ జనునితో సంప్రదించాను. చాలా ఆనందించి ప్రోత్సహించారు. నాకు తెలిసిన బీటల్స్ పాటల గురించి చర్చించాను. ఆయన వెంటనే ఆ పాటలు వినుట సరికాదు వారు పాపంలో మునిగిన వారని హెచ్చరించాడు. నాకు రావాల్సిన మెళకువలు హెచ్చరికలు నాకు సమీపంగా ఉండే క్రైస్తవ విశ్వాసుల ద్వారా పొందుట దేవుని చిత్తమని నమ్మాను.

నేను చర్చికి వెళ్ళుటకు ఆరంభించాను. ఇంటిగలవారు ఆరాధనలో పాల్గొను ధన్యత ఇచ్చారు. ఒక ఆదివారం నాకు సమీపంగా ఒక స్త్రీ కూర్చొని ఉంది. జై మసీ యేసుకే జై అన్నారు. నీకోసం చాలా రోజులుగా ప్రార్థిస్తున్నాను అన్నది. చాలా ఆశ్చర్యం కలిగింది. ప్రభువు ఎందరికో భారమిచ్చి విజ్ఞాపన ప్రార్థనలు చేయిస్తారని తెలిసింది. నాకు సినిమా పాటలు అంటే ఇష్టం ఉ ండేది. కొన్ని వేల పాటలు నేర్చుకున్నాను. ప్రభువులో రక్షణ పొందిన తరువాత ఈ విషయంపై ఆసక్తి పోయింది. అసహ్యత ఏర్పడింది. పంచదార రుచి తెలిసిన తరువాత

మరేది తిన్ననూ తీపి రుచి రాదు. కీర్తన 34లో యెహోవా ఉత్తముడని రుచి చూచి ఏ వస్తువైనా రుచి చూచి గ్రహిస్తే మరెక్కువ తీసుకోవాలన్న ఆసక్తి ఉంటుంది. క్రీస్తులో అనుభవిస్తున్న ఆనందం మరి దేనిలో పొందలేము. క్రీస్తు ప్రేమ గొప్పది. ఎన్నో అద్భుత అనుభవాలు నేర్పించాలని ప్రభువు కోరుతున్నట్లు గ్రహించాను. దేవుడు పరలోకంలో స్థానం ఇస్తానని వాగ్దానం చేసాడు.

గతంలో అంతరిక్షం చూడాలనే కోరిక ఉండేది అందులో విషయాలు తెలుసుకోవాలనే ఆశ ఉండేది. బైబిలులో దేవుడు చెప్పిన మాటలు ఆశ్చర్యం కల్గించాయి. నక్షత్రముల సంఖ్య దేవునికి తెలుసు వాటికన్నిటికి పేర్లు పెట్టినవాడు ఆయనే. మనము కూర్చుండుట లేచుట తెలిసికొనగలడు.

ఆంతర్యములో ఆలోచనలు పసిగట్టగలడు. మన మూల్గులు వినే గొప్ప దేవుడు మనకున్నాడు హల్లెలూయా. సముద్రమునకు పరిధి ఏర్పరచిన గొప్ప దేవుడు సృష్టిలో ప్రతి మూల ఆయనకు తెలుసు సృష్టి ద్వారా సూర్య చంద్రులు గ్రహాల గమనము ఆయన గ్రహించగల దేవుడు ఆకాశము ఆయన నివాస స్థలము అంత గొప్ప దేవుని తెలుసుకొను భాగ్యమిచ్చిన దేవుని మనస్ఫూర్తిగా స్తుతిస్తున్నాను.

నా పట్ల ఆయన గొప్ప ఉద్దేశ్యము కల్గియున్నాడు. నేను గతంలో క్రైస్తవులను ద్వేషించేదానిని కుల గర్వంతో మతాభిలాషతో గడిపిన నన్ను క్రీస్తు మార్చారు. క్రీస్తు సజీవుడు నా రక్షకుడు గొప్ప దేవునితో మాట్లాడగలను. వాక్యం ద్వారా రోజు నాతో మాట్లాడుతారు. మీరు కూడ క్రీస్తును రుచి చూచి తెలుసుకోవాలని నా ప్రార్థన. ఆమెన్.

# 11. నా రక్షకుడు క్రీస్తు నన్ను వెదకి రక్షించి నా కుటుంబంతో ఆయనను సేవించే ధన్యత నిచ్చారు.

**డాక్టరు రామయ్య, అమెరికా**

**"అతడు నాకు మొఱపెట్టగా నేనతనికి తోడైయుండెదను. అతని విడిపించి గొప్ప చెసెదను" కీర్తనలు 91:15**



**పరిచయం:** ప్రభువు నామమునకే మహిమ కలుగును గాక, నాసాక్ష్యం చదువరులకు ఆశీర్వాదకరంగా ఉండును గాక. నా గ్రామము తాడేపల్లి గుంటూరు జిల్లా. నా పేరు రామయ్య డాక్టరుగా పని చేస్తూ సేవలో ఉన్నాను. ఔరంగబాదులో స్థిరపడ్డాను. విగ్రహారాధికుల కుటుంబంలో జన్మించాను. చౌదరిగా ఉన్న మా అత్త క్రీస్తు సువార్తను నమ్మి రక్షణ పొంది తన స్వకీయుల నిమిత్తము ప్రార్థించేది. ఆమె ప్రభావం మా కుటుంబమును తాకింది. రోజు దైవ కీర్తనలు పాడి మాతో కూడ ప్రార్థనలు చేయించేది. ఆమె మాటలు శ్రద్ధగా వినేవారము. చిలుకలూరి పేటలో జాన్ డేవిడ్ గారు స్థాపించిన పేరున్న ఎ.యం.జి సంస్థలో నా విద్యాభ్యాసాన్ని సాగించాను. 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉదయం సాయంత్రం ప్రార్ధనతో ఆరంభించుట, ముగించుట జరిగేది. భోజనాల దగ్గర కూడ క్రమంగా ప్రార్థించేవారము. విద్య పెరిగే కొలది విచ్చలవిడి జీవితం ఆరంభమయింది. ఆయుర్వేద డాక్టరుగా చదువు పూర్తి చేసి ఔరంగబాదులో ప్రైవేటు ప్రాక్టిసు క్లినిక్ ఆరంభించాము చాలా చక్కగా అభివృద్ధి అయింది. కోరిన డబ్బులు అందసాగాయి డబ్బుల వల్ల స్నేహితులు ఎక్కువయ్యారు.

ఎంత జ్ఞానమున్ననూ ధనమున్ననూ విశ్వాస జీవితం లేనిచో ప్రతి వ్యక్తిలో నిరాశ అశాంతి తప్పదు. సంతోషం కరువైంది. యుక్త వయసులో వివాహం జరిగింది. మా మేనత్త అవిరామంగా చేసిన ప్రార్థనల ఫలితంగా విజ్ఞాపన ప్రార్థన అనుభవంలో అమెకు సుపరిచితులైన దైవజనుని అడ్రస్

ఇచ్చి నా జీవితంలో మేలు జరుగుతుందని అభయమిచ్చింది. నాన్నకు విశ్వాసం ఉన్నందున చర్చికి వెళ్ళమని ప్రోత్సహించాడు. కాని క్రీస్తు పట్ల నమ్మకం లేదు. మేనత్త, నాన్న బలవంతంగా పంపగా వచ్చాను. సాతాను ముసుగులో జీవించాను. మంచి బిడ్డలనిచ్చి దేవుడు మమ్ములను దీవించాడు. బ్రదరన్ మందిరానికి వెళ్ళేవారము. మళయాళి బోధకుడు చక్కని సందేశాలను అందించేవాడు. దేవుని వాక్యం శక్తి గలది. రెండంచుల ఖడ్గము అగ్ని వంటిది. సుత్తి వంటిది. అద్దంలో ముఖం చూస్తే లోపాలు కనిపిస్తాయి. అందరూ పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. పాపమునకు జీతం మరణము, క్రీస్తు రక్తం ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేస్తుంది. వాక్య భాగాలు విన్న వెంటనే నాలో కలవరం కలిగింది. నా పాప స్థితి గ్రహించాను. భయంకర పాపుల సహవాసంలో ఉన్నానని స్పష్టమయింది. ఎక్స్‌రే లోపాలు చూపిన రీతిగా ఆ వాక్య శక్తి నాలో పాపాలను స్పష్టంగా తెలియచేసింది. క్రీస్తు అందరి కొరకు భూలోకానికి మానవ రూపంలో వేంచేసి సుబోధలు చేసి మరణం ద్వారా రక్తం చిందించి మరణించి తిరిగి లేచి సజీవుడై మాట్లాడే దేవుడని రెండవ రాకడలో రానైయున్నారన్న సత్యం నమ్మి రక్షణ సందేశానికి లోబడి పాపక్షమాపణ కన్నీటితో యేసు నామంలో ప్రార్థించాను. రక్తము చిందించకుండ పాప క్షమాపణ కలగదని చెప్పవచ్చును. హెబ్రీ 9:22

నా కొరకే క్రీస్తు ఎన్నో అవమానాలు భరించాడని ఉమ్మివేయబడిన హేళన చేయబడిన రక్షకుని రక్షణ స్వీకరించి మారుమనస్సు పొందాను. చెప్పనశక్యముగాని ఆనందము పొందాను. ఆ తరువాత 1995వ సం॥ నుండి చాలా శ్రద్ధగా చర్చికి వెళుతూ ఆత్మీయంగా బలపడ్డాను. వాక్య ధ్యానం ప్రార్థన సహవాసంలో ఎడతెగక ఉండుట ఆనందంగా ఉండేది. 1996వ సంవత్సరంలో మందిరంలో నా అనుభవ సాక్ష్యాన్ని వివరించమని కోరారు. అదే ప్రథమంగా అనేక మంది విశ్వాసుల మధ్య లేచి చెప్పుటకు భయపడ్డాను. సంఘ విశ్వాసులు అభయమిచ్చి ధైర్యం చెప్పారు. ఆ తరువాత నీటి బాప్తిస్మం పొందాను. క్రీస్తు అందరి నుండి అన్యోన్య సహవాసం కోరుకునేవారు. అతి సన్నిహితంగా ఆయన అగాపే ప్రేమను రుచి చూచి తెలిసికోవాలి. ప్రతి అవసరం తీర్చు ప్రభుని ఆశ్రయించాలి. క్రీస్తును

రక్షకునిగా స్వీకరించి నేటికి 23 సంవత్సరాలుగా ప్రభుని వెంబడించుటలో ప్రత్యేక ఆనందం దీవెనలు పొందుచున్నాను. బైబిలు ధ్యానం నాకు అతి ప్రీతిపాత్రమైనందున బైబిలులో 66 పుస్తకాలను 25 సార్లు చదివి ముగించాను.

తెలుగు హిందీ భాషలలో చదివాను. ఎంత ఎక్కువగా వాక్యం ధ్యానిస్తే అంత ఎక్కువ మన ప్రార్థనలను ఆలకించి దేవుడు జవాబిస్తాడు. మన అవసరాలు తీర్చునవే అనుభవం నేర్చుకున్నాను. నా భార్య శ్రద్ధగా కొన్ని కోర్సులు చదివింది. ఆమె చేస్తున్న ఉద్యోగం వలన కుటుంబం అవసరాలు తీర్చబడుతున్నాయి. మంచి విద్య బిడ్డలకు అందించాము. ఒకరు డాక్టరు మరొకరు ఇంజనీరు కాగలరు. నా కుమార్తె మెర్సీ ఇంటరులోనే రక్షణను పొంది సండేస్కూల్ తీసుకుంటూ దేవుని సేవలో కొనసాగుటను బట్టి చాలా దేవునిని స్తుతిస్తున్నాను. బాబు కూడ ఇంజనీరింగు విద్యలో ఉండగా రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నాడు. ప్రస్తుతం ఢిల్లీలో పి.జి. కోర్సు చేస్తూ దైవ కార్యక్రమాల్లో చురుకుగా కొనసాగుతున్నాడు.

మీరు ఎవరిని సేవింపగోరిననూ నేనునూ నా ఇంటివారునూ యెహోవాను సేవించెదము. యెహోషువా 24:15

నేను సేవించే ప్రభువు స్తుతి పాత్రుడు కృతజ్ఞతతో సేవలో నిమగ్నమయ్యాను. విభిన్న భాషలు, మరాటీ, హిందీ, అరవము, మళయాళము తెలుగులో కరపత్రాలు పంచుచూ సువార్త పని చేయు కృపనిచ్చారు.

హిందీ, మరాటీ మాట్లాడువారు రక్షణ పొందిన కుటుంబాలు 19 ఉన్నాయి. పాప వివాహము నిమిత్తము నేను సంఘస్తులు భారంతో ప్రార్థించాము. మాకు అల్లుడుగా వస్తున్న అబ్బాయి జయప్రకాష్ రెడ్డి గారి సహవాసంలో చురుగ్గా పాల్గొంటూ ఆత్మీయంగా స్థిరంగా నిలిచిన విశ్వాసిని ప్రభువు మాకు అల్లుడిగా నిచ్చారు. దేవుడు మా ప్రార్థనలు ఆలకించి తగిన జవాబులిస్తూ విశ్వాసం బలపరుస్తున్నందున దేవునికి వందనాలు. నేను ఈ పాట హృదయపూర్వకంగా పాడి ఆరాధించి ఆనందించగలను.

ఎన్నో ఎన్నో మేలులు చేసావయ్యా, నిన్నే నిన్నే స్తుతింతునయ్యా
బాధలలో మంచి బంధువువయ్యావు
వ్యాధులలో పరమ వైద్యుడవయ్యావు
చీకటి బ్రతుకులో దీపము నీవే పాపములన్నియు కడిగినావు.
నా హృదయంలో ఉదయించిన నీతి సూర్యుడా.
శోధనలో స్వంత రక్షకుడవు, శ్రేష్ట ప్రేమ చూపు స్నేహితుడవయ్యావు
హృదయ వేదన తొలగించి కృపా క్షేమముతో నడిపించావు
నా కోసం భువికి వచ్చిన దైవమానవా
నా బ్రతుకు దినములన్నియు నిన్నే వేడెద
బాధల్లో దీన బంధువుగా కాపాడు దేవుడు మనకున్నాడు

చాలా సార్లు ప్రమాదాలు సంభవించగా ఆదుకున్నారు. నా మడమ ఫ్రాక్చర్ అయి ఉండగా తలకు పెద్ద దెబ్బ తగిలినపుడు దేవుడు కాపాడారు. బంగారం కాల్చబడగా మెరుగు పెట్టబడి కాంతివంతంగా కనబడినట్లుగా నాకు సంభవించిన శ్రమలలో నా విశ్వాసము అభివృద్ధి చేయు దేవుడు నా రక్షకుడని స్తుతిస్తాను. నాకు దేవుడు 13 సంవత్సరాలనుండి పరిచర్యను అప్పగించాడు. సేవకుల సహాయంతో పరిచర్య కొనసాగిస్తున్నాను.

ముస్లింల మధ్య 18 నెలల నుండి వాక్యం బోధించే ధన్యత ప్రభువే ఇచ్చారు. ఆసుపత్రికి అన్ని మతాలవారు కులాలవారు వచ్చినపుడు వారి ఇంటికి వెళ్ళి ఆప్యాయంగా పలుకరించి క్రీస్తు సజీవుడని సాక్ష్యం చెప్పేవాడిని. సువార్త కూడ వివరించే వాడిని. ఎన్నో మేలులు చేసి స్థిరపరుస్తున్నారు. శ్రేష్టమైన ప్రేమతో నడిపిస్తున్నారు. బాబు నా సేవకు సహకరిస్తున్నాడు. ఉ ద్యోగం చేయుచూ సేవలో పాల్గొనుచున్నాను.

నా ఇద్దరి బిడ్డలలో దైవ సేవ చేయాలన్న తపన ఆసక్తి ప్రభువిచ్చారు. ఎంతగా దేవుని ఎరిగితే దేవుడు అంతగా దీవిస్తాడు. జ్ఞానం డబ్బు శాశ్వతంకాదు, విశ్వాసం గొప్పది. మనలను ప్రేమించే ప్రభువు దీవెన మనతో ఉండును గాక ఆమెన్.

# 12. క్రీస్తు గురించి సాక్ష్యము చెప్పట కన్నా సాక్షిగా జీవించుట మిన్న, నా రక్షకుని సేవ చేయు భాగ్యం పొందాను.

**డాక్టరు గోపాల్ రెడ్డి గారు, పెనుకొండ, అనంతపురం జిల్లా**

**"పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు"**
**అపొ. 1:8**

పరిచయం: ప్రభువు నామములో అందరికి వందనాలు. నాపేరు గోపాల్ రెడ్డి, మా నివాస స్థలము పెనుకొండ, అనంతపురం జిల్లా పురాతన దేవాలయాలకు కట్టడాలకు నిలయము దాదాపు 100 స॥ల చరిత్ర కలదు. 1981వ సం॥ నాటికి నా వయసు 21 సం॥ వయసులో జీవితాన్ని అనుభవించాలి, ఆహ్లాదకరంగా గడపాలనే తలంపుతో నా స్వంత ఆలోచనతో



వ్యర్థంగా గడిపాను. కొన్ని బాధకరమైన సంఘటనలలో ఆధ్యాత్మిక చింతనవైపు మరలింది. భగవద్గీత చదువుటకు ఆరంభించాను. నాకు 10మంది స్నేహితులు ఉండేవారు. ఈ పుస్తకాలన్ని చదువుతున్నావు కద బైబిలు కూడ ఒకసారి చదివి చూడు అని సలహా ఇచ్చారు. వెంటనే బైబిలు చదువుటకు ఆరంభించాను పుస్తకాల పురుగు అని పేరు పెట్టారు. భగవద్గీత చదివే రోజుల్లో అది పక్కన పెట్టి బైబిలు చదువుటకారంభించాను. ఆ రోజుల్లో ప్రముఖుల జీవిత చరిత్రలు తీక్షణంగా చదివే వాడిని. మహాత్మ గాంధీ, లెనిన్, స్టాలిన్, మొదలగు ముఖ్యుల జీవితాలు చదివాను. భగవద్గీత, బైబిలు రెండింటిలో ఏది నచ్చిందని స్నేహితులు ప్రశ్నించారు. బైబిలు చదువుతూ ఉండగా నా సాక్ష్యం ఆరంభమైనట్లు నాకు మంచి సమాధానం లభించింది. స్థిరమైన నమ్మకం ఆ వాక్యంపై, క్రీస్తుపై కలిగింది. నేను ప్రార్థించాను ఆశ్చర్య రీతిగా జవాబు లభించింది. మొదటిగా ఒక చర్చికి వెళ్ళాను, మనసుకు తృప్తి లేనందున వేరొక చర్చికి వెళ్ళగా కొద్ది మందితో

జరిగే ఆరాధనకు వెళ్ళి ప్రార్థించగా క్రీస్తుతో నాకు దివ్యానుభవం కలిగింది. 1982వ సం॥లో నా పాపాలు ఒప్పుకొన్నాను.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

కన్నీటితో వినయంతో ఆయన సన్నిధిలో ప్రార్థించాను.

మా గ్రామంలో పెనుకొండ అని పేరుకు తగినట్లు పెద్ద కొండ ఉండేది. కొండ ఎక్కి ఏకాంతంగా ప్రార్థించేవాడిని. ఆ దివ్యానుభూతి మాటలలో వర్ణించలేనిది. గ్రుడ్డివాడికి చూపు వచ్చినట్లు, పేదవాడికి ధన నిధి దొరికినట్లు దివ్య లోకాలలో సంచరించినట్లు అనుభవం కలిగింది. మానవాతీత శక్తి నన్ను ప్రబావితం చేసింది. నాలో గణనీయమైన మారుమనస్సు అనుభవాన్ని చాలా మంది గమనించారు. విలాసాలు, సినిమాలు, విందులు అన్ని వదులుకున్నాను. వాటిపై మోజు పూర్తిగా పోయింది. ప్రార్థించుటలో ఆనందించేవాడిని. యేసును నమ్మాక చర్చికి వెళ్ళుటకు ఆరంభించాను. నా స్వకీయులు నేను క్రీస్తును నమ్మిన విధానాన్ని గుర్తించారు. నిజానికి నాన్న ప్రేమకు నోచుకోని స్థితి. 12వ యేట నాన్నను కొల్పోయాను. అన్నలు విద్యావంతులయ్యారు, అమ్మ నన్ను ప్రేమతో చూచేది. మా రెడ్డి కులంలో క్రీస్తును నమ్మిన వారు లేరు అందరికీ నా నమ్మకం వల్ల చెడ్డ పేరు వస్తుందని బెదిరించారు. దేవునిలో ఉన్న ఆనందాన్ని వారికి చెప్పగలిగాను. నేను ఎవరితో వాదించలేదు. నా విశ్వాసాన్ని ఎవరు కదిలించలేకపోయారు. అన్ని ప్రార్థనలకు జవాబు పొందుచూ ప్రభువు ప్రేమలో నిలిచియున్నాను. నా తల్లికి చివరి కుమారుడినైన నా పట్ల చాలా ప్రేమ ఉండేది. నేను క్రీస్తును నమ్మినందున అందరి మాటల ప్రభావం వల్ల నన్ను బాధించేది. ఒక రాత్రి ప్రార్థించుచున్న నన్ను నా తల్లి సమీపించి కర్రతో ఇష్టం వచ్చినట్లు కొట్టింది. ఎముకలు కొరికే చలిలో నన్ను బయటకు పంపింది. అందరు నన్ను ద్వేషించారు.

ఆ రోజుల్లో ప్రభువు సాక్షిగా ఉన్నా నా మాటలను ఎవరు నమ్మేవారు కాదు. ప్రజలంతా ఎంతగా బాధిస్తే అంతగా ప్రభువు తన అపార ప్రేమతో

నన్ను ప్రేమించి ఆదరించారు. నాకు ఎదురైన ఆవేదన, బాధలకు బదులు ఆయన అండ ఆదరణ ప్రేమ అత్యధికమైన శాంతి నెమ్మది కలిగించేది. నా స్వంత ఇంట్లో విశ్వాసం కాపాడుకొనుటకు చాలా క్లిష్టంగా తోచేది. దానిని కాపాడు కోవాలనే ఆకాంక్షతో కొన్ని నెలలుగా ఇల్లువదలి బయటకు వెళ్ళాను. నా తల్లికి కూడ నేను ఎక్కడ ఉన్నానో తెలియదు. ఎవరితో చెప్పుకోలేదు తల్లి ప్రేమ గొప్పది కద! నేను లేని లోటు వల్ల అన్నం ముందు పెట్టుకొని దిగులు పడసాగింది. ఆమె కోపం కరిగిపోయింది. నా పరిస్థితిలో అతి పేదరికం నాలో ఉండేది. కర్నూలు జిల్లా బోనకల్లు, ఆదోని మొదలగు ప్రాంతాలలో ప్రభువును మాత్రమే తలంచుచు ఒంటరిగా పేదరికంతో కష్టాలు, కన్నీరు ఉన్ననూ నా అంతరంగంలో ఆనందంగా ఉండేది. కుష్టువారి కాలని వారికి సువార్త బోధించేవాడిని. ఆ ప్రాంతంలో ఒకే ఒక డ్రస్ ఉండేది. రాత్రి వేళ ఉతుక్కొని అదే వాడుకునే పేదరికంలో బ్రతికాను. సమీపంలో ఉన్న గ్రామాలలో సాక్ష్యం సువార్త వివరిస్తూ గడిపేవాడిని. దేవుని చిత్తంలో పెను కొండకు తిరిగి అమ్మ దగ్గరకు చేరాను. తన ప్రేమతో ఆదరించి బాబు నీవు నీ దేవుని నమ్ముకో ఎక్కడికి దూరంగా వెళ్ళకు అన్నది. ఇక నా జీవనముకై ఇంగ్లీషులో విద్యార్థులకు ప్రైవేటు చెప్పుటకు ఆరంభించాను. నా బంధువుల అమ్మాయితో నాకు వివాహం జరిపించారు. 1980 నుండి 92 వరకు ఏ సహవాసము లేదు. సహవాసమునకు 72 కి.మీ వెళ్ళవలసి వచ్చేది. నా జీవితంలో 38 సం॥లుగా విశ్వాస జీవితంలో ఎన్నో వ్యాధులు నరాల బలహీనత ఆవరింపగా 1 కి.మీ. నడవలేని స్థితికి దిగజారాను. ఫైల్స్ వ్యాధితో నడుము నొప్పితో బాధపడ్డాను. ఎన్నో సమస్యలనెదుర్కొన్నాను. కాని ప్రభువు నేడు కాలేబువలె అధిక బలమిచ్చినందున 5 కి.మీ నడువగలుగుచున్నాను.

నా బట్టలు ఆరే వరకు బైబిలు చదువుతూ ఉండేవాడిని. డ్రాయరుతో చూచిన వారంతా ఆశ్చర్యపడేవారు. నా అన్నయ్యలు గొప్ప గజిటెడ్ ఆఫీసర్లుగా ఉండి గొప్ప సమృద్ధి జీవితంతో ఉండగా నేను క్రీస్తును నమ్మినందుకు తృణీకరించబడి కఠిన పేదరికంలో శ్రమను అనుభవిస్తూ ఎక్కడ ఉంటున్నానో ఏమి తింటున్నానో ఎవరికి తెలియని స్థితిలో యేసును తలస్తూ వాక్యం ధ్యానిస్తూ ప్రార్థిస్తూ గడిపిన నా ఏకాంత జీవితం నా 60

సంవత్సరాల జీవితంలో మరుపు రాని అపురూప ఆనందం క్రీస్తు నాకందించిన దివ్యమైన కాలంగా భావించి స్తుతిస్తాను. ఒకసారి నాకున్న వస్తువులు పోగోట్టుకున్నపుడు విశ్వాసిగా మోజెస్ గారు బైబిలు ఇచ్చారు. ఆయనతో కొంత కాలం దైవ సహవాసంలో గడిపాను. కొంత అనారోగ్యం ఎదుర్కొని జ్వరంతో వారం రోజులు బాధపడిననూ విశ్వాసంతో మందులు వాడకుండా కనిపెట్టి స్వస్థత పొందాను.

నా విశ్వాస జీవితంలో నేటికి 380 మందిని రక్షణానందంలో ఆనందించునట్లు ప్రభువువైపు త్రిప్పు కృప నా రక్షకుడు నాకిచ్చారు. సంఘంలో ఉన్న వారి జోలికి పోకుండా క్రొత్తగా దేవుని నమ్ముకున్న అన్ని కులాల వారికి క్రీస్తు సువార్త బోధించి క్రీస్తువైపు ఆకర్షించబడునట్లు ప్రయాసపడగా సంఘంలో చేరు కృప ప్రభువే ఇచ్చారు. సమీపంగా 20 గ్రామాల నుండి విచ్చేసి సంఘ సభ్యులుగా నిలిచారు. అనంతపూర్, బెంగళూరు వివిధ ప్రాంతాలలో 50 మంది విశ్వాసులు చెదరి ఉన్నారు. కొందరు ప్రభువు చెంతకు చేరారు. వివిధ రాష్ట్రాలలో సువార్త బోధించుటకు పర్యటించేవాడిని. నా భార్య బిడ్డలు కూడ నా సేవకు సహకరిస్తున్నారు. నేను నా ఇంటివారు ప్రభువును సేవిస్తూ దేవునిలో అత్యానందభరితుల మవుతున్నాము. ఒకపుడు పేద స్థితిలో ఉండగా ఎన్నో అనారోగ్య పరిస్థితులలో బాధపడి స్వస్థత పొందాను. నేడు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయుష్షుతో, ఐశ్వర్యంతో, శారీరకంగా, మానసికంగా ఆధ్యాత్మికంగా బహుగా ఆశీర్వదించారు. నాకు ఏ సమయమైనా ఒంటరిగా దేవునితో సహవాసం గొప్ప ఆనందం తృప్తినిస్తుంది. ప్రపంచమంతటిలో బహు ధన్యకరమైన వ్యక్తిగా ఉన్నానని తలంచి దేవుని స్తుతిస్తున్నాను. గతంలో ఏనాడు క్రీస్తును నమ్ముతానని అనుకోలేదు. క్రీస్తును నమ్మినందుకు ఎందరో ద్వేషించగా నేడు క్రీస్తును నమ్మినందుకు సువార్త సేవలో నమ్మకంగా ఉండగా నేను పొందిన ఆశీర్వాదాలను గమనించిన వారు నన్ను కోపగించిన వారు గౌరవిస్తారన్న వాక్యము నెరవేరునట్లు బి.జె. పాల్ సహిత్ నన్ను అభినందించి నా సేవను గుర్తించి గౌరవిస్తున్నారు. నన్ను ద్వేషించిన వారి మధ్య గౌరవము ప్రేమ, మర్యాదలందుకునే విశ్వాసిగా నన్ను నిలబెట్టాడు. దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. క్రీస్తు ఇచ్చిన విలువైన ఆజ్ఞానుసారము మీరు పరిశుద్ధాత్మను పొందుతారు. భూదిగంతముల వరకు మీరు నా

సాక్షులై యుందురు అన్నట్లుగా ప్రభువు నా పట్ల చేసిన కార్యాలన్ని వివరిస్తూ సేవలో సాగిపోతున్నాను. నా జీవితాశయమేమనగా సాక్ష్యం చెప్పుట తెలికైన పని గాని సాక్షిగా జీవించుట వేరు. జీవితకాలం ఆయన గుణ గణాలను ప్రచురించుచూ ప్రభువు కొరకు జీవించుట నా జీవిత ధ్యేయమై యున్నది.

రక్షణ పొందిన నాటి నుండి భక్తితో పవిత్రతతో ఆత్మ ఫలాలు ఫలించి ప్రదర్శించాలి. నా భావంలో సాక్షిగా జీవించేవారే సాక్ష్యమివ్వడం ఉత్తమం. నేను బైబిలు చదివిన తరువాత పక్కన పెట్టి మరొక పుస్తకము చదువాలనే ఆసక్తి నాకు లేదు. గతంలో భగవద్గీత చదువుతూ అది పక్కన పెట్టి మరో పుస్తకము చదివేవాడిని. బైబిలులో ఉన్న మధురమైన వాక్యాలు అమూల్యమైన వాగ్దానాలు రుచి చూచి ఎరిగిన అనుభవంలో వేరే ఏ పుస్తకము రుచించేది కాదు. క్రీస్తు సమరయ స్త్రీతో చెప్పినట్లు నేనిచ్చు జీవజలం తాగితే ఎన్నడు దప్పిగొనడు. నా ఆధ్యాత్మిక దాహం తీరింది. పరిశుద్ధ గ్రంథము నా ఆధ్యాత్మిక దప్పిక తీర్చింది. ఉన్నతమైన ప్రేమ, సద్గుణాలు ఆ క్రీస్తు లక్షణాలు కనుగొన్నాను. ఆయన ఔన్నత్యాన్ని గ్రహించి ఆరాధించుటకు తగిన దేవుడని కొనియాడు తున్నాను. క్రీస్తులో ఏ బలహీనతలు లేవు. ఏ లోపం పాపం లేనివాడు నేను నమ్మిన రక్షకుడు. నేను క్రీస్తును నమ్మినది 1982 సం॥ కాగా 1992లో కొద్ది మందిమి కలిసి ప్రార్థించాము. చిన్న సంఘముగా ఏర్పడుటకు ప్రయాస పడ్డాము. ప్రభువు మా పరిచర్య క్రమక్రమంగా ఆశీర్వదించారు. నేడు వందల కొలది మంది ఆదివారము భోజనాలు చేస్తూ ఆత్మీయ ఆహారంతో తృప్తి పడుతున్నారు. కేవలం కొత్తవారికి సువార్త తెలిపి సంఘాలుగా చేర్చుకొనుట మా ఆశయం. హిందువులు ఆసక్తితో ఆరాధనలో పాల్గొనుట నాకెంతో ఆనందం కల్గిస్తుంది. ధనధాన్యాలు విస్తరించుట కంటే గొప్ప ఆనందం నా హృదయంలో ఉందని దావీదుతో పాటు చెప్పగల్గు తున్నాను. నేను నమ్మిన నా రక్షకుడు సజీవుడు క్రియాత్మకంగా గమనించి కనుగొని క్రీస్తులో ప్రత్యేకత గమనించి నమ్మాను. చదువు లేని వారికి చదువు చెప్పినవాడిని. గ్రుడ్డిగా దేవుని నమ్మలేదు. క్రీస్తు శక్తి గలవాడు సజీవుడు అని స్పష్టమైన ఋజువులున్నాయి. క్రీస్తును నమ్మి విశ్వాసంలో స్థిరపడ్డాను. నేను క్రీస్తును వెంబడించుట మానివేస్తానని కొందరు తలంచారు. కాని నా సువార్త పరిచర్య ఫలించింది. క్రొత్తవారు చేరారు. దానిని బట్టి చాలా ఆనందిస్తున్నాను. మా సంఘంలో క్రొత్త సంఘ నిర్మాణాన్ని 2001వ

సంవత్సరంలో ఆరంభించి 2002లో పూర్తి చేసాను. మందిర నిర్మాణంలో ప్రభువు అద్భుతాలు జరిగించారు. పూర్తిగా దేవునిపై ఆదారపడ్డాము. మేమొక నిర్ణయం చేసుకున్నాము. ఎవరిని ఆర్థిక సహాయం అడుగుట మంచిది కాదు కేవలం విశ్వాసంపై ఆధారపడ్డాము. మేమంతా నెహెమ్యావలె పూనుకొని కట్టుదము అని ప్రోత్సాహముతో కొనసాగించాము. మేము చేస్తున్న సంఘ నిర్మాణము ఎవరికి చెప్పలేదని నిందించారు. 2002వ సంవత్సరం సంఘ ప్రతిష్ట దినంగా బయలు పర్చాము. చివరి ఖర్చుగా మెటేరియల్‌కై 50 వేలు కట్టాలి. ఒక విశ్వాసి 30 వేలు ఇవ్వగా ఇంకొక విశ్వాసి 10 వేలు ఇచ్చాడు మొత్తం 40 వేలు సమకూడాయి. మరొక ఇద్దరు 5 వేలు, 3 వేలు కలిపి 48 వేలు సమాకూడాయి. నిజాయితిగా సొమ్ము చెల్లించినందుకు ఆసామి ఆశ్చర్యపడ్డాడు. నమ్మకంగా చెల్లించినందుకు 2 వేలు తగ్గించాడు. దేవుని స్తుతించి ఘనపర్చాము. ఈ అద్బుత అనుభవాలను చూచినవారంతా ఆశ్చర్యకరమైన ప్రేమ అనే పాట పాడుకున్నాము. నేను నమ్మిన క్రీస్తు ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్త మేము నమ్మిన రక్షకుడు అని నమ్మి స్తుతి చెల్లిస్తున్నాము. ఈ లోకంలో బంధువులు స్నేహితులు ఏ విధమైన ఆనందం ఇవ్వలేరు కాని మంచి సమృద్ధి గల కుటుంబంలో జన్మించిననూ క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ఆయన ప్రేమ నిత్యమైనదని నిండైన నిస్వార్ధ ప్రేమనందించు క్రీస్తును సేవిస్తున్నాను. వాక్యధ్యానంలో సంపూర్ణ ఆనందం పొందుచున్నాము. శక్తి, ఆసక్తి, భక్తి క్రీస్తు నుండి పొందగలిగి పరిశుద్ధాత్మ నడిపింపుతో సేవ కొనసాగిస్తున్నాము.

**ఇంటి నిర్మాణములో దేవుడు చేసిన అద్భుతము.**

మా ఇల్లు కట్టుటకు నిర్ణయించుకొని ఒక ముస్లిం ఇంజనీరుతో సంప్రదించుచుండగా వాస్తును అవలంబించాలని చెప్పగా నాకు సలహాదారుడు, ఇంజనీరు క్రీస్తే ఆయన నడిపింపుతో నేను నడుస్తాను అని చెప్పాను. పడమటి దిక్కులో నీరుపడుతుందని చెప్పగా 150 అడుగులలో నేను చెప్పిన రీతిగా నీరు పడుట ఆశ్చర్యపరిచింది. నేటికి అవిరామంగా నీరు లభిస్తూనే ఉంది. దేవునికే మహిమ కలుగును గాక. నా విశ్వాసాన్ని ప్రభువు గొప్పగా ఘనపరిచారు ఈ పాస్టరుగారి దేవుడు అసాధ్యమైనదానిని సుసాధ్యం చేయగల దేవుడని ఇంజనీరు సాక్షమిచ్చాడు. నా విశ్వాసము

సరైనది కాదని కించపరిచే అవకాశము రానివ్వద్దని ప్రార్థించి ఫలితము పొందాను. ఎప్పటికైనా అచంచల విశ్వాసంతో జీవించాలి. మార్గం, సత్యం, జీవమైయున్న క్రీస్తును నమ్మి ఆశ్రయించి వెంబడించి మంచి కాపరి గొప్ప కాపరి ప్రధాన కాపరి మనలను చేయి పట్టి నడిపించి పరలోకం చేర్చగలడనే విశ్వాసంతో ప్రతి అడుగు శ్రద్ధగా భక్తితో వేస్తూ జీవిత గమనాన్ని కొనసాగించాలని ధృఢ నిశ్చయత గలవారిగా ఉండాలి. మా సంఘంలో నూతనంగా సనాతన హిందూ ఆచారాలన్ని వదులుకొని క్రీస్తే రక్షకుడని నమ్మి సంఘములో వారు చేయు పరిచర్య, వారు కనబర్చు ప్రేమ ఆప్యాయతలకు నేను వెల కట్టలేను. ఆనంద బాష్పాలు కార్చగలను. 45, 65 సం॥లు గల స్త్రీలు పెందలకడనే సంఘం చేరి ఊడ్చి శుభ్రపరచి, వసతులను సమకూర్చి సిద్దపరచి, ఇంటికి వచ్చి అయ్యా, మీ ఇంట్లో ఏదైనా సహాయం అవసరమా అని అడిగేవారు. బాత్‌రూమ్‌లు శుభ్రం చేసేవారు. కొత్త విశ్వాసులలో భక్తి, త్యాగం, సమర్పణ గొప్పది. వారి ఆప్యాయత మాకు తరగని సంపద. మా నాన్నగారు మూడు వివాహాలు చేసుకున్నారు మొదటి భార్య ఒక బిడ్డను కని మరణించగా రెండవ భార్య కొడుకును కని మరణించింది. మూడవ భార్యకు 6 మంది పిల్లలు నేను చివరి కుమారుడుగా ఉన్నాను. మా కుటుంబము 8 మంది బిడ్డలు గలదిగా అందరు విద్యావంతులుగా సంపదతో జీవించారు. నన్ను క్రీస్తును నమ్మిన దద్దమ్మగా చేతకానివాడిగా గుర్తించి ఉద్యోగమునకు గాని, వివాహమునకు గాని పనికి రాని వాడిగా గుర్తించి హేళన చేసేవారు. ప్రతి క్షణం బైబిలు పఠనం ద్యాస ఉండగా భార్య బిడ్డల బాధ్యత వహించలేడనేవారు. ఈ నాలుగు దశాబ్దాల విశ్వాస జీవితంలో నాతోటి వారి కంటే నా స్వకీయుల కంటే గొప్ప పేరు, మర్యాదలు సంపద ఆప్యాయతలను ప్రభువు నాకిచ్చారు. అనేక సార్లు పౌలువలె ప్రమాదాలనెదుర్కొన్నాను. నేడు చాలా మంది వాక్య పరిచర్య కొరకు ఆహ్వానించుట, గౌరవించుట కేవలం వాక్యంపై ఆధారపడడమే. నేను ఇంటిని, ఊరిని, తల్లిని వదలి చివరకు లోకాన్ని వదలివేయగలను కాని క్రీస్తే నాకు కావాలని ధైర్యంగా చెప్పగలను. ఆ రోజు ఇంటి నుండి కట్టు బట్టలతో, దు:ఖంతో బయటకు వచ్చిన త్యాగమే నా గౌరవ మర్యాదలు సంతృప్తి, ఆనందం, గొప్ప ఆశీర్వాదము పొందు ధన్యతనిచ్చింది.

# 13. క్రీస్తు రక్షకుడని అనుభవం పొంది నిజమైన ఆనందం క్రీస్తులో ఉందని నమ్మి సాక్ష్యమిస్తున్నాను.

శ్రీనివాస్ కర్రె, విశాఖపట్నం

**"నేనే మార్గమును, సత్యమును జీవమునై యున్నాను" - యోహాను 14:6**

**పరిచయం:** ప్రభువు దివ్య పాదాలకు నమస్కరించి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా సాక్ష్యమును మీకు అందిస్తున్నాను.



యెరూషలేము ప్రార్థనోత్సవాల సమయంలో 9 నవంబరు 2019నాడు నేను చెప్పిన సాక్ష్యము యూట్యూబ్ ద్వారా మీకందించడానికి సేకరించబడింది. నేను అన్యుల కుటుంబంలో జన్మించాను. నా పేరు శ్రీనివాస్ రావు కర్రె. మానాన్న విశాఖ పట్నంలో ఒక గ్రామానికి మునసబుగా ఉండేవాడు. మా అమ్మ నాన్నల 7 మంది సంతానంలో మధ్యవాడిగా పుట్టాను. అందరూ శ్రద్ధగా చదువుకునేవారు. నాకు విద్య పట్ల ఆసక్తి లేదు. గెదెల దగ్గరుండేవాడిని. క్రైస్తవులతో గాని క్రీస్తుతో నాకు పరిచయం లేదు గాని మా ఇంటి పక్కన అద్దెకు ఉన్న కుటుంబం ద్వారా క్రీస్తు ప్రేమను తెలుసుకున్నాను. చిన్న ఇంటిలో రాజుల కులం నుండి క్రీస్తును నమ్మిన వారితో నాకు పరిచయముండేది. నాకు చదువు సరిగా లేదని సమీపంలో ఉన్న అన్నామపురం ఆశ్రమంలో కాకినాడలో చేరి 6 నెలలు ఉన్నాను. స్కూలుకు వెళ్ళుట వ్యవసాయం చేయుట కొనసాగించాను. ఆ తరువాత రాజమండ్రి దగ్గర నల్లయ్ పేటకు పంపారు. సత్యాన్వేషన్ ఆర్మీ స్కూలుకు పంపాక రాజమండ్రిలో 1981 వరకు లూథరన్ హైస్కూల్‌లో క్రైస్తవ సంస్థలో 10వ తరగతి వరకు కొనసాగించాను. క్రీస్తుతో పరిచయం గల పాస్టరు గారు చేసే సేవలో సహకరించేవాడిని. క్రీస్తును గూర్చిన జ్ఞాపకాలు నా హృదయంలో నిలిచి ఉండేవి. నేను చదివిన చదువుకు తగినట్లుగా మిల్క్ ఫ్యాక్టరిలో పని చేసాను. ఆ తరువాత స్టీలు ప్లాంటులో చేరి స్థిరపడ్డాను. క్రమంగా నేను నమ్మిన క్రీస్తు జ్ఞాపకాలన్ని మర్చి పోయాను. యేసును నమ్ముదామని గతంలో మా తల్లిదండ్రులతో చెప్పగా చూడు బాబు గాజువాక చేరాలంటే చాలా మార్గాలుంటాయి. అలాగే క్రీస్తు ద్వారా కూడ మోక్షం

ఉంటుంది. నా మనస్సుకు నాన్న మాట మంచిదని క్రీస్తు కూడ ఒక దేవుడని నమ్మాను. యేసు రక్తమే జయం అనే మాట ఊత పదంగా నా నోటిలో ఉండేది. సిలువ రక్తమే జై అనుకునేవాడిని. 1987 నాటికి నాకు మానెపల్లిలో ఒక స్త్రీతో వివాహం జరిగింది. వెంటనే ఒక బాబు కలిగాడు. మా ఇంట్లో గొట్టెల కాపరిగా ఉన్న క్రీస్తు పటం ఉండేది. మాకు సమీప గ్రామం నుండి ఒక క్రీస్తు విశ్వాసి వచ్చి సువార్త బోధించేది. మా ఇంటికి వచ్చి క్రీస్తు గురించి వివరించేది. నా భార్యతో స్నేహము పెంచుకున్నది. నా భార్య ఆమెకు సహాయ పడేది. ఒక రోజు నా పాత స్నేహితుడు కనిపించాడు అతడు చెట్టు మీదనుండి కింద పడినపుడు కాళ్ళు విరిగాయి. ఎవరో క్రీస్తును నమ్మిన దైవజనులకు చెప్పగా ఆయన వచ్చి యేసు నామంలో నూనె వ్రాసి బోధ చేసి ప్రార్థించారు. నా స్నేహితునికి అద్భుతంగా స్వస్థత లభించింది. క్రీస్తును నమ్మి సేవ ఆరంభించాడు. నేను గతంలో పాస్టరు గారి వద్ద సేవలో 7 సంవత్సరాలుగా సహకరించి ప్రార్థనలో పాల్గొని తేలికగా మర్చిపోయాను గాని చదువుకోని నా స్నేహితుడు క్రీస్తును ప్రేమిస్తూ సేవ చేస్తున్నాడు కద అని తలంచాను. నిజమైన జ్ఞానం కావాలంటే అది బైబిలు గ్రంథం నుండి వస్తుంది. నా భార్య అమ్మాజి చాలా యోగ్యురాలు. ఆడవాళ్ళ పెత్తనాలు మంచిది కాదని కొందరంటారు. భార్య జ్ఞానం గల స్త్రీగా ఇల్లు కట్టుకోగలదు.

జ్ఞానంగా ఇల్లు కొన్న నా భార్య క్రీస్తును నమ్ముకొన్నది. మా తల్లి ఏడుగురి జీవితాలను సరిచేసింది. నా భార్యతో నా తల్లి దగ్గర నేర్చుకోమని చెప్పేవాడిని. నా భార్య తెలివి వివేకంపై నమ్మకముండేది. మా తల్లి 1983లో చనిపోయింది. అమ్మ మనస్సు గల భార్య అదే గ్రామంలో దొరికింది. దేవుని నమ్మినవారు సేవ చేసేవారు క్రీస్తు శిష్యులను ఆదర్శంగా తీసుకుంటే వారు క్రీస్తుకై ప్రాణాలు వదిలేసేంతగా ప్రేమించారు. నేను కూడ క్రీస్తును నమ్మి రక్షణ పొంది క్రీస్తును వెంబడిస్తూ క్రీస్తును నమ్మిన ప్రేమతో ఇతరుల అవసరాల్లో దానం చేయుటకు ఇష్టపడేవాడిని. చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు సహాయపడే కృపను ఇచ్చారు. క్రీస్తును నమ్మినవారు క్రీస్తు ప్రేమను చూపాలి. నేను క్రీస్తును వెంబడించుటను బట్టి మంచి కోడళ్ళు వచ్చారు. క్రీస్తు శాంతిని ఇస్తాడు బాధలు తప్పవు. బైబిలు మనకు అన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుంది. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి జీవించాలని నా ప్రార్థన. ఆమెన్.

# 14. క్రీస్తు ప్రేమ నన్ను తాకింది. క్రీస్తును సేవించి ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను.

**రూతు, చెన్నై**

ప్రభువునందు ప్రియమైన వారలారా,



యేసుక్రీస్తు ఉన్నతమైన నామమందు శుభములు తెలియచేయు చున్నాను. నా సాక్ష్యము తెలియచేయడానికి దేవుడిచ్చిన కృపను బట్టి దేవునికి మహిమ చెల్లించు చున్నాను. చెన్నైలో రాజేశ్వరమ్మ గారి ద్వారా గ్రేస్ సిస్టర్ గారు పరిచయము అయ్యారు. రాజేశ్వరి సిస్టర్ గార్కి గ్రేస్ సిస్టర్ గార్కి నా వందనములు తెలియచేయుచున్నాను. నా పేరు రూతు ప్రస్తుతము చెన్నైలో ఉన్నాము. నేను హైందవ కుటుంబములో జన్మించాను. మా స్వగ్రామము తణుకు దగ్గర ముత్యాలవారిపాలెం. రాజుల కులము. సూర్య వంశము. నా చిన్నప్పుడే మేము చెన్నైకి వచ్చేశాము. మా నాన్న గార్కి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. మా నాన్న గారు చాలా భక్తిపరుడు. నాన్న గారి తరువాత ఆ భక్తి నాకు వచ్చింది. పూజలు చేసేదాన్ని, అందరి దేవుళ్ళకు దణ్ణం పెట్టేదాన్ని, అన్నిటితో పాటు ఏసు ప్రభువుకు దణ్ణం పెట్టేదాన్ని. 1981లో నా వివాహము జరిగింది. మొదట పాప పుట్టింది. రెండవది పాప పుట్టింది. అందరూ నిరుత్సాహమయ్యారు. పాప పుట్టిన తరువాత నా శరీరము బలహీనమైంది. నాకు ఆయాసము వచ్చింది. హాస్పటల్‌కి తీసుకొని వెళ్ళారు. ఆక్సిజన్ పెట్టాలన్నారు. ప్రాణం పోతుంది తెలుస్తోంది. మా దగ్గర డబ్బులు లేవు. ఎవరినైనా అడిగి డబ్బులు తెస్తానని మా తమ్ముడు నన్ను, మా అమ్మని హాస్పటల్లో వదలి వెళ్ళాడు. హాస్పటల్లో అందరి దేవుళ్ళని పిలిచాను నన్ను కాపాడమని, కాని జవాబు లేదు. కరుణించేవాళ్ళు ఎవ్వరూ లేరా అని అనుకున్నప్పుడు, ప్రభువు జ్ఞాపకానికి వచ్చారు. ప్రభువా నన్ను కాపాడమని అడిగాను. ప్రార్థన చెయ్యడము రాదు. నా కన్నీటిని ప్రభువు చూశారు. హాస్పటల్లో ఉన్న అందరికి ప్రార్థన చెయ్యటానికి ఒక ఆవిడ వచ్చింది, ప్రార్థన చేసింది, బైబిల్ ఇచ్చి చదవమన్నారు.

"అయితే యాకోబు నిన్ను సృజించిన యెహోవా ఇశ్రాయేలు నిన్ను నిర్మించిన వాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు. భయపడకుము, పేరు పెట్టి పిలిచియున్నాను. నీవు నా సొత్తు. నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును. నదులలో బడి వెళ్ళునప్పుడు అవి నీ మీద పొర్లిపారవు. నీవు అగ్నిమధ్యను నడుచునప్పుడు కాలిపోవు జ్వాలలు నిన్ను కాల్చవు".

యెషయా 43:1-3. ఈ వాక్యము చదువుచున్నప్పుడు నా ఆయాసము తగ్గిపోయింది. ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక, నాకు అబ్బాయి కావాలి అని అనుకున్నప్పుడు, నాకు అబ్బాయిని ప్రభువు ఇచ్చారు. ముగ్గురు పిల్లలు మా వారు హైదరాబాద్‌లో కాపురము ఉండేవారము. మా ప్రక్క ఇంటిలో కుమారి గారని ఒక సిస్టర్ ఉండేవారు. మన రాజులే ఆవిడతో మాట్లాడమని మా వారు చెప్పారు. కాని ఆవిడ ప్రభు ప్రార్ధన చేస్తారని మా వారికి తెలియదు. సమస్యలు వచ్చినప్పుడు ఆవిడతో చెప్పినప్పుడు కూకట్‌పల్లిలో ప్రక్కనే ఒక సిస్టర్ ఉన్నారు. ఆవిడ దగ్గర ప్రార్ధన చేయించుకోమని చెప్పారు. ఆ సిస్టర్ గారి పేరు రత్న మాణిక్యమ్మ గారు. ఆ సిస్టర్ గార్కి ప్రవచనావరము ఉండేది. మా వారు లేనప్పుడు అబ్బాయి 6వ నెల, ఇద్దరు అమ్మాయిల్ని తీసుకొని ప్రార్ధనకి వెళ్ళేదాన్ని. ప్రభువు ఆవిడ ద్వారా మాట్లాడేవారు. నాకు సమాధాన మనిపించేది. నా సమస్యలు ప్రభువు తీర్చేవారు. మా వారికి యేసు ప్రభువు అంటే ఇష్టము లేదు. నా బైబిల్ పెట్టెలో ఎక్కడో ఉండేది. ఒక రోజు నేను ప్రార్ధనకి వెళ్ళడము తెలిసి కొట్టారు. యేసు ప్రభువును నమ్ముకుంటే మతం మారదాము అనుకొన్నారే గాని మంచి మార్గము సమాధానము కలుగుతుంది అని మా వారికి తెలియదు. ఈసారి ప్రార్ధనకి వెళ్తే ఒదిలేస్తానని చెప్పారు. బాత్రూములో ప్రార్ధన చేసుకునే దాన్ని. మా నాన్న గారు ఇచ్చిన 1/2 ఎకరము పొలం, డబ్బులు, నగలు అన్నీ పోయాయి. మా వారికి భయపడి ప్రార్ధనకి వెళ్ళేదాన్ని కాదు. ఎన్నో ఋణ బాధల్ని ఎదుర్కొనవలసివచ్చింది అనుకోని రీతిలో నష్టము ఆర్ధిక పరిస్థితుల వలన కుటుంబముగా చెన్నైకి వచ్చేశాము. ఇక్కడే మీ అమ్మగారి ఇంటి ప్రక్కన ఇల్లు చూడమన్నారు. మా వారు ఒక ఫొటో స్టూడియో లో పని చూచుకున్నారు. ఒక నెల పని చేశారు. నాకన్నిటికి

నీవు లోబడుతున్నావు. ప్రార్ధనకైతే వెళ్ళవద్దని చెప్పారు. ఒక నెల పని చేసిన జీతము తీసుకొని ఊరు వెళతానని మళ్ళీ తిరిగి రాలేదు. నేను, పిల్లలము మా అమ్మ గారి ఇంట్లో ఉండేవాళ్ళము. మా నాన్న గారు, అమ్మ, చెల్లి, ఇద్దరు తమ్ముండ్లు మమ్మల్ని బాగా చూచుకున్నారు. వాళ్ళ కళ్ళలో ఏసు ప్రభువు దయ కలిగించారు. కరపత్రిక ద్వారా చర్చ్‌కి వెళ్ళాను. బాబుకి 5వ సం॥, పెద్ద పాపకి 9వ సం॥, రెండవ పాపకి 7వ సం॥. 1991లో నేను బాప్తీసము తీసుకున్నాను. ముగ్గురు పిల్లల్ని ప్రభువులో పెంచే భాగ్యం ప్రభువు ఇచ్చారు. చదువులో ఫస్టు రావాలంటే ప్రార్ధన, బట్టలు కావాలన్నా, ఏమి కావాలన్నా ప్రార్ధన చేసుకొనేవారు. చర్చ్‌లో 5 సర్వీసులు ఆదివారం మొత్తం చర్చ్‌లోనే ఉండేవాళ్ళము. క్రొత్త ఆత్మలకి ఎడ్రసు వ్రాసేదాన్ని. సువార్త చెప్పేదాన్ని, శనివారం హాస్పటల్‌కి వెళ్ళి సేవ చేసేదాన్ని. గ్రామాలకి వెళ్ళి ప్రసంగం చేసేదాన్ని నెలకొక్కసారి, కర పత్రికలు పంచేవాళ్ళము, నా కొఱకు జీవమునిచ్చిన ప్రభువు కొరకు నేనేమైనా చెయ్యాలని, సేవలో పాల్గొనేదాన్ని. పెద్ద అమ్మాయి పేరు హేన, రెండవ అమ్మాయి పేరు రిబ్కా, అబ్బాయి పేరు క్రిస్ట్ డేవిడ్ సాముయేలు. ముగ్గురు పిల్లల్ని ప్రతిష్ఠ చేయించాను. బైబిల్ చదవగా ప్రభువు ఎవ్వరని పూర్తిగా తెలుసుకున్నాను, తెల్లవారుజామున ప్రార్ధన చేసుకొన్నప్పుడు దేవుని స్వరము విన్నాను. మాకు ఏది కావాలన్నా ప్రార్ధన చేసుకొనే వాళ్ళము. 21వ రోజు ఉపవాసమున్నా దేవదూతను ప్రత్యక్షముగా చూశాను. మా అబ్బాయి 5సం॥లో కాని దేవదూతల్ని స్వప్నములో చూశానని చెప్పాడు. చదువుకొనే రోజుల్లోనే నడుస్తున్న అందర్ని చూసి రోడ్డు పైన కన్నీరు కార్చేవాడినని చెప్పాడు. ఆత్మల కొరకు భారం ఉండేది. చిన్నప్పుడే యవనస్థులకి సువార్త చెప్పేవాడు. నేను స్కూల్లో ఉన్నట్లు, ఒక అతను నాకు ఇలాగ ఉండాలి అలాగ ఉండాలని చెప్పారు, మీ పేరేమిటి అని అడిగాను పరిశుద్ధాత్మ అని నాకు చెప్పారు. కలలో దేవుడు మాట్లాడినట్లు మా అబ్బాయి చెప్పాడు. పిల్లలు ముగ్గురు దేవుని భయభక్తులతో పెంచు కృప ఇచ్చారు. 2002లో మా పెద్ద పాప (హేమ) చనిపోయింది. ప్రభువు రాజ్యమునకు వెళ్ళిపోయింది. స్మశానములోనే అందరూ నన్ను తిట్టారు. నా హృదయము విరిగి నలిగింది. బండ మీద కట్టిన ఇల్లు ఎంత గాలి వీచినా ఎంత వరదలు వచ్చినా అదిపడదు. ఇసుక మీద కట్టిన ఇల్లు పడిపోతుందని ప్రభువు చెప్పారు. వాక్యానుసారముగా

జీవించిన ఏమి జరిగినా ఎన్ని బాధలు వచ్చినా, మన జీవితము ప్రభువులో స్థిరముగా ఉంటుంది. చెన్నైలో పాస్టర్ గారు దినకరన్ గారి అమ్మాయి చనిపోలేదా, అని అనేకమంది నాతో చెప్పారు. దేవున్ని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవి. ఈ వాక్యము నన్ను బలపరచింది. మా నాన్న గారు అమ్మ ఆర్థిక ఇబ్బందుల వలన ఇల్లు అమ్ముకొని హైదరాబాద్‌లో ఉన్న తమ్ముడింటికి వెళ్ళిపోయారు. ఈ పరిస్థితుల్లో అబ్బాయి చాలా బాధపడుతున్నప్పుడు చర్చ్‌లో నుండి పాట వినిపిస్తే లోపలికి వెళ్ళాడు అది పాస్టర్ సామ్‌జెబదురై అయ్యగారి సంఘము. అయ్య గారి ద్వారా వచ్చిన వాక్యము విని బలపడ్డాడు. నేను ఈ సంఘానికి వెళ్దామనుకుంటున్నాను, మీరు వస్తారా అని నన్ను మా అమ్మాయిని అడిగినప్పుడు ముగ్గురము ఆ సంఘానికి వెళ్ళే వాళ్ళము. ఆ సంఘంలో అబ్బాయికి పని ఇవ్వండి అని అడిగినప్పుడు పని ఇచ్చారు. అబ్బాయికి 17వ సం॥. రాత్రంతా వాల్ పోస్టర్లు అంటించేవారు. సంఘంలో జరిగే మీటింగు కొఱకు పగలు ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేసేవారి పాప ఒక క్రిష్టియన్ బుక్స్ ప్యాకింగ్‌లో పని చేసేది. వాళ్ళ జీతంతో ఇళ్ళు గడిపే వాళ్ళం.

మా అబ్బాయి డేవిడ్ సామ్యూల్ 17సం॥, 21 రోజులు ఉపవాసం ఉంటానని అయ్య గారితో చెప్పినప్పుడు అయ్యగారు ఒప్పుకున్నారు. తిరుప్పతూరులో వాళ్ళ సంస్థలో ఒక రూములో 21 రోజులు ఉపవాసం ఉండేందుకు పని ప్రభువు ఇచ్చారు. బైబిల్ ట్రైనింగ్ వెళ్ళడానికి అయ్యగారు సహాయం చేశారు. బ్రాంచ్ చర్చ్‌లో ప్రసంగము చెయ్యడానికి ప్రభువు, మా అబ్బాయికి కృప ఇచ్చాడు. 19 సం॥, సామ్‌దురై అయ్యగారు రామాపురం అన్న చోట, పాస్టర్‌గా ప్రతిష్ఠ చేశారు. దేవునికి మహిమ కలుగును గాక. ఆ సంఘాన్ని 5సం॥ నడిపాము. ఆ సంఘంలో అనేకులు పాస్టర్స్‌గా రూపొందింపబడ్డారు. 3 1/2 సం॥ ఇవాంజిలిస్టుగా, మలేషియా, శ్రీలంకలో ప్రసంగం చెయ్యడానికి అబ్బాయికి కృపనిచ్చారు. సామ్ జెబదురై అయ్య గారు వేలచ్చేరిలో సంఘంలో ఉంటావా అని అడిగినప్పుడు దేవుని చిత్త ప్రకారము వేలచేరితో సంఘంలో క్రిస్ట్ డేవిడ్ సాముయేల్, పాస్టర్‌గా ఇక్కడ సేవ చేస్తున్నాడు. నేను అబ్బాయి దగ్గర ఉన్నాను. మా అమ్మాయి రిబ్కా వివాహములో దేవుడు ఆశ్చర్యకార్యాలు చేశారు. ఒక నెల ఉపవాసముండి

మా అమ్మాయి ప్రార్ధన చేసింది. రోజు దేవునికి స్తుతులు చెల్లించేది, ఏవేవి కావాలని ప్రభువునడిగిందో అవన్నీ ఇచ్చి అప్పు లేకుండా వివాహము జరిగింది. అల్లుడు పాస్టర్‌గా ఉన్నారు. మా పిల్లలు 10వ తరగతి చదివేటప్పుడే భవిష్యత్తులో ఏమి చేస్తారని అడిగినప్పుడు ప్రభువు కొఱకు సేవ చేస్తామని చెప్పారు. మా పాప (హేన) చనిపోయిన రెండు నెలలకు మా వారు వచ్చారు. మా నాన్న గారు అడిగారు, అమ్మాయిని పిల్లల్ని మీతో పాటు తీసుకొని వెళ్ళమని అన్నప్పుడు యేసు ప్రభువు కావాలా? అని మా వారు అడిగారు. నేను మౌనముగా ఉన్నాను. యేసు ప్రభువును నమ్ముకుంది యేసు ప్రభువునే చూడమనండి అని వెళ్ళిపోయారు. యేసు ప్రభువునే నమ్ముకొనుట వలన ప్రభువు మమ్మల్ని విడవలేదు. అబ్బాయికి వివాహము ఘనముగా జరిగింది. దేవుని నామమునకే మహిమ కలుగును గాక!

మరణమైననూ జీవమైననూ దేవదూతలైననూ ప్రధానులైననూ, ఉన్నవైననూ రాబోవునవైననూ, అధికారులైననూ, ఎత్తైననూ లోతైననూ మన ప్రభువైన యేసుక్రీస్తునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను. రోమ 8:27.

మా వారిని హృదయపూర్వకముగా క్షమించుచున్నాము. మమ్మల్ని రక్షించిన దేవుడు మా వారిని రక్షిస్తారని ప్రార్థిస్తున్నాను. అమ్మ బాప్తీస్మం తీసుకున్నారు, నాన్న గారు, రక్షింపపడ్డారు. 2014, 2015, అమ్మ, నాన్న గారు చనిపోయారు, చాలా బాధపడ్డాను. నాన్న, అమ్మ నీవే ప్రభువా అని అన్నాను. ప్రభు ఓదార్చాడు. ప్రభు నా సేవలో చాలా సహాయము చేశారు. ఒకరోజు సేవ చేసి వస్తున్నాను. రోజులా కరంట్ లేదు. మోకాళ్ళ లోతు నీళ్ళు, మా ఇంటికి ఎలా వెళ్ళాలో తెలియలేదు. ప్రభువా అని పిలిచినప్పుడు ఆకాశంలో మెరుపు మెరిసింది. ఆ వెలుగు మా ఇంటికి వెళ్ళటానికి దారి చూపింది. దేవుని నామమునకు మహిమ కలుగును గాక! 1 కొరింథి 4:7.

అయిననూ ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునటువంటి ఘటములలో ఐశ్వర్యము మాకు కలదు. ఎటు బోయిననూ శ్రమ పడుచున్నాము. ఇరికింపబడువారము కాము. అపాయములో ఉన్నను కేవలము ఉపాయము లేని వారము కాదు.

తరుమబడుచున్నను దిక్కు లేని వారము కాము. పడద్రోయ బడిననూ నశించువారము కాము.

యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచబడినట్లు సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింపబడుచున్నాము. కావున మాలో మరణమును మీలో జీవమును కార్యసాధకమగుచున్నది. గొఱ్ఱెల కాపరియైన ఏసు అను మన ప్రభువు నిత్యమైన నిబంధన రక్తమును మృతులలో నుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు యేసు క్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూలమైన దానిని మనలో జరిపించుచూ ప్రతి మంచి విషయములోను తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును (నన్ను) స్థిరపరుచును గాక!

కావున సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవయాగముగా మీ శరీరమును సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు ఉత్తమము అనుకూలమును సంపూర్ణమైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందండి. చెన్నై వేలచేరిలో ఉంటున్నాము. వేల చేరికి వచ్చిన క్రొత్తలో తండియారపేటలో ఉన్న ఒక ఇంటికి వెళ్ళి ప్రార్ధన చేయమన్నారు. నా వలన కానన్నాను, 3వ సారి స్వరము విన్నాను. వాన వస్తోంది ఆ ప్రాంతం ఎక్కడుందో తెలియదు, అయినా బయలుదేరాను. ట్రైన్, బస్, ఆటో ఎక్కి వెళ్ళాను. వాళ్ళకి ప్రార్ధన చేశాను. నేను ఆ రోజు వెళ్ళకపోయినట్లైతే ఆత్మహత్య చేసుకొని ఉండేవారు. వాళ్ళకి ప్రార్ధన చేసినప్పుడు, దేవుడు నా ద్వారా మాట్లాడి వాళ్ళని ఓదార్చాడు. ప్రభువుకే మహిమ కలుగును గాక. చర్చ్‌లో పాటలు పాడేటప్పుడే దేవుని మెల్లని స్వరము విన్నాను. కొవ్వూరు వెళ్ళమని కొవ్వూరు రక్షిస్తానని ప్రభు స్వరం విని వెళ్ళాను. 7 సంఘాలలో ప్రసంగం చేయటానికి 7 సంఘాలలో ఉన్న జనానికి ప్రార్ధన చెయ్యటానికి దేవుడు నాకు ఇచ్చారు. నిడదవోలుకు ఒక పాస్టర్ దగ్గరికి తేనె అమ్ముకొనే ఇద్దరు అబ్బాయిలు వచ్చారు. ఒక అబ్బాయికి ప్రార్ధన చేసినప్పుడు క్రింద పడిపోయాడు, అక్కడున్న అందరికి ప్రార్ధన చేశాక ఆ అబ్బాయిని లేపాను, ఎందుకు లేపారమ్మా నేను దేవుని వెలుగును చూశాను, దేవుని స్వరము

విన్నాను అని చెప్పాడు. ఆదివారం తేనె అమ్ముకొని, చర్చ్‌కి వెళతాను అని ఆ అబ్బాయే చెప్పాడు. ఆ అబ్బాయికి ఫోన్ చేసినప్పుడు నేను డిగ్రీ చదువుకున్న అబ్బాయిని ఆర్థిక పరిస్థితుల వలన తేనె అమ్ముకొన్నాను మీరు ప్రార్థన చేసిన తరువాత నా జీవితమే మారిపోయింది. నాకు ఉద్యోగం దొరికింది. నా జీతము రూ. 40,000/- లు అని చెప్పాడు. దేవుని నామమునకు మహిమ కలుగును గాక!

బెంగుళూరులో ఒక డాక్టరమ్మ ఫోన్ చేసి ఒక అమ్మాయికి పిచ్చి పట్టింది. కొన్ని సంవత్సరాలుగా తాళం వేసి ఇంట్లో ఉంచుతున్నాము. భోజనము పెడతానికే తీస్తామని చెప్పి నన్ను ప్రార్థన చెయ్యమని అడిగినప్పుడు ఆ అమ్మాయికి ప్రార్థన చేశాను. ప్రభువు స్వస్థత ఇచ్చారు. మరునాడే వాళ్ళాయన ఆ అమ్మాయిని కాపురానికి తీసుకొని వెళ్ళారు. ఆ అమ్మాయిని, డాక్టరమ్మను కూడా నేను చూడలేదు.

మా అబ్బాయి క్రిస్ట్ డేవిడ్ సాముయేలు కోడలు కారుణ్య (తమిళము అమ్మాయి, పాటలవరం ఉంది చిన్న పిల్లల సేవ చేస్తుంది). మనుమరాలు గ్రేసలిన హైడి (2 1/2 సం॥) అమ్మాయి రిబ్కా అల్లుడు జాన్సెన్. అమ్మాయి (పాటల వరం ఉంది, శుక్రవారాలు ప్రసంగము చేస్తుంది). పాస్టర్ జాన్సెన్ (మీరు పంపులాని జరిపిస్తున్నారు). మేమందరము సేవలో ఉన్నాము. మా కుటుంబము సేవ కొఅకు ప్రార్థన చెయ్యండి. మనుమరాలు (9 సం॥) ఇవాంజిలిన మనుమడు జేష సాముయేలు (4 సం॥) ఇంతగా మా కుటుంబాన్ని దీవించిన యేసు ప్రభువుకు మహిమ కలుగును గాక! 1991 నుండి ఇప్పటి వరకు చేసిన సేవలో ఎన్నో అద్భుతకార్యాలు, మహత్కార్యములు చేశాము.

దేవునికే మహిమ కలుగును గాక! ఆమెన్.

# 15. క్రీస్తు కొరకు శ్రమపడుట ధన్యతగా తలంచి వెలివేయబడినను వేదాంత విద్య నేర్చుకొని క్రీస్తు కొరకు సాక్షిగా మారాను.

శ్రీమతి ఎస్తేర్ సురేష్, విజయవాడ, ఫోన్ : 8328125314

**"ప్రభువు మాట సెలవిస్తున్నాడు. దానిని ప్రకటించు స్త్రీలు గొప్ప సైన్యముగా నున్నారు. కీర్తనలు 68:11**

**పరిచయము :-** ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీ అందరికి వందనములు. నాన్నగారి పేరు ఆదినారాయణ చారి, తల్లి లక్ష్మిదేవి దంపతులకు కల్గిన రెండవ సంతానమును. నా అక్క పేరు నాగరత్నం, తమ్ముడు వీరాంజనేయులు యిద్దరే తోబుట్టువులున్నారు. అతినిష్టగల పూజారుల వంశము. మేము అనంత పురము ప్రాంతానికి చెందినవారము మా తండ్రి అనేక సంవత్సరములు వీరాంజనేయులు గుడిలో పూజారిగా ఉండేవారు మా యింటి యిలవేల్పు వీర బ్రహ్మం గారు మేమంతా పూజారుల పని నిర్వహించేవారము. నేను చాలా శ్రద్ధగా పూజలు చేసేదానను ఇంటరు రిజల్టు వచ్చే రోజుల్లో లలితాదేవి అనే పేరు గల దేవతకు పూజ చేసి మ్రొక్కుబడి చేసికున్నాను. ఒక వేళ ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించగల్గితే చేతిలో కర్పూర ముంచి హారతి యిస్తానని వాగ్దానం చేసికొన్నాను. ఆ రోజుల్లో పూనకాలు వచ్చిన వారు ప్రవచనాత్మకంగా మాట్లాడేవారు. అమాయకులంతా చాలా నమ్మేవారు మా వూరిలో ఒక వ్యక్తికి పూనకము వచ్చింది. పెద్దమ్మ దేవత వచ్చి పూనకము మహిమతో నా తలపై నిమ్మకాయపెట్టి, అమ్మా, నీవు ఇంటరులో ఫస్టుక్లాసు ఉత్తీర్ణురాలివి కాగలవని తెల్పింది. నేను కూడా అమాయకంగా నమ్మాను. చాల ఆనందించాను. ఆ సంతోషంలో రిజల్ట్ రాక ముందే మ్రొక్కుబడి చెల్లించాను. చేతిలో హారతి పెట్టి వెలిగించినందున చేయి కాలింది. అయిననూ తప్పక పాస్ కాగలననే ధీమాతో ఆనందంగా బాధను భరించాను. విధి తప్పించుకోలేము కదా! నా అంచనా తప్పయింది. నేను ఫెయిల్ అయ్యాను. చాలా నిరాశపడ్డాను



నిరుత్సాహం ఆవరించింది. ఆ రోజుల్లో అక్క స్నేహితురాలు వైశ్యకుటుంబం నుండి రక్షింపబడిన కమల మాకు క్రైస్తవ్యం క్రీస్తు సువార్తను వివరంగా బోధించింది. క్రీస్తు ప్రేమ ఆ సిలువలో మనకై రక్తము త్యాగం చేసి నిత్య జీవాన్నందించిన రీతి చాలాసార్లు బోధించినను లక్ష్య పెట్టలేదు. సరే ఆమెను గౌరవించి ప్రార్థన ఎలా చేయాలో అడిగాను ఒక పేపరులో ప్రార్థన వ్రాసియిచ్చింది. యింటికి వచ్చాక నా పరీక్ష వివరాలు నా తల్లిదండ్రులు అడిగారు నా అపజయమును గూర్చి చెప్పగానే చాలా కోపపడ్డారు. అక్కడనే బస్సు క్రిందపడి చావలేక పోయావా? ఏ ముఖం పెట్టుకొని యింటికి వచ్చావు? అని చాలా తూలనాడారు. నా స్వంత తల్లి దండ్రులే యీ రీతిగా మాట్లాడితే ఇక నేను ఎవరి కోసం బ్రతకాలి? అనిపించింది. వెంటనే పురుగుల మందుత్రాగి చనిపోదలిచాను. అది చేతిలో నుంచుకొనిన సమయంలో ప్రభువును గూర్చిన సంగతులన్నీ గుర్తుకు వచ్చాయి. ఒక్కసారి ప్రభువును తలంచి ప్రార్థించి చూడు అన్న కమలక్క మాటలు జ్ఞాపకములోకి వచ్చాయి. వెంటనే పురుగులమందు సీసాను ప్రక్కగా పడవేసాను. ఆ రాత్రి ప్రార్థన చేసి చూద్దామని అందరూ నిద్రపోయిన సమయంలో ప్రార్థన వ్రాసిన కాగితము తీసాను. ప్రార్థన చేసాను. వెంటనే నా గత జీవితంలో చేసిన పాపాలన్ని జ్ఞాపకము వచ్చాయి. ఆయన సన్నిధిలో నా పాపాలన్ని ఒప్పు కున్నాను. ఏదో తెలియని నెమ్మది సమాధానము గతంలో లేని ఆనందం పొందుకో గల్గాను. ఆ క్షణంలో రక్షణానందం యిదేనా అని తలంచి దేవుని స్తుతించాను. నాలో కల్గిన గొప్ప నెమ్మది మార్పును బట్టి క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించి, బ్రతికితే ప్రభువు కొరకే, చనిపోయినను ఆయన కొరకే అని దృఢ తీర్మానం చేసికొన్నాను. కమలక్క చెప్పిన మాటలను బట్టి ప్రభువు ప్రతి ప్రార్థనను ఆలకిస్తారనియు, మాట్లాడు సజీవుడని విన్నందున, ఆ ప్రభువు నాతో మాట్లాడాలనే పట్టుదల నాలో పెరిగింది. బాగా ప్రార్థించి వెక్కి వెక్కి ఏడ్చాను. తప్పక మాట్లాడాలని అడిగాను. ఆ క్షణంలో దేవుడు చాలా స్పష్టంగా మెల్లని మృదు మధురమగు స్వరంతో మాట్లాడారు. నాకు బైబిలు గూర్చిన జ్ఞానంలేదు. కాని ఆయన చెప్పిన మాటలన్నీ ఇంగ్లీషులో స్పష్టంగా జ్ఞాపకమొచ్చాయి. ఆ వాక్యమును మనస్సులో గుర్తుంచుకొని

ఒక దైవజనునితో పరిచయము చేసికొని వివరించమని అడిగాను ఆ వాక్యాను సారంగా ప్రభువు తన సేవ చేయుటకై నిన్ను పిలుస్తున్నారని తెల్పారు.

**యెషయా 45:3-6 "నేను నీకు ముందుగా పోవుచు మెట్టగానున్న స్థలములను సరాళం చేసెదను. ఇత్తడితలుపులు పగుల గొట్టెదను. ఇనుప గడియలను విరుగగొట్టెదను. పేరు పెట్టి నిన్ను పిలిచిన ఇశ్రాయేలు దేవుడనైన యెహోవాను నేనేయని తెలిసికొనునట్లు నిన్ను పేరు పెట్టి పిలిచితిని"**

మా అక్క నేను కూడా కమలక్క చెప్పిన క్రీస్తును నమ్ముకొని క్రమంగా ప్రార్ధన చేసుకుంటున్నాము. మా నాన్నగారు పూజలు చేయునపుడు సహకరించేదాన్ని అక్క నేను పూజలు చేయుటకు అలక్ష్యము చేస్తున్న విషయము గ్రహించి, నిలదీసి అడుగగా మేమిద్దరము ప్రభువును విశ్వసించు చున్నామని తెల్పాము. మా విశ్వాసం, మా ప్రార్ధనల ఫలితంగా అమ్మ, నాన్న కూడా క్రీస్తును నమ్మారు. మాతాతగారు నిష్టతో పూజారిగా పూజలు చేస్తున్న తన గృహములో మేము క్రీస్తును నమ్ముటను బట్టి ఆగ్రహముతో ఊగిపోయారు. మేము వెళ్తున్న క్రీస్తు మార్గాన్ని పూర్తిగా వదిలి వేయాలని హెచ్చరించారు. అయిననూ మేమంతా రహస్యంగా ప్రార్ధించుట ప్రభువును వెంబడించుట, విగ్రహారాధన మాని వేయుట అన్ని గమనించి ఆ వూరిపెద్దలలో కొందరిని పిలిపించి, పంచాయితీ పెట్టించి మీకు ప్రభువే కావాలని నమ్మితే మీరు యిక్కడి నుండి వెళ్ళి పొండి మా ఆస్థిలో మీకేమీ యివ్వను అని బెదిరించారు. మాకు ఆస్థి పోయిన పర్వాలేదు క్రీస్తును వదులుకోము క్రీస్తు కావాలి ఏమీ అవసరము లేదన్నాము. వెంటనే మా వూరి నుండి గుడినుండి మా కుటుంబాన్ని బహిష్కరించారు. అంత మాత్రమే కాక మా స్వంత బంధువులతో ఎట్టి సంబంధాలు వుండవని బంధువులతో వివాహాలు జరగవని చెప్పారు. కట్టు బట్టలతో మేమంతా ఆ గ్రామము నుండి వెళ్ళి పోయాము.

**క్రీస్తును వెంబడించి సేవలో ప్రవేశించుట :** ఈ రీతిగా తృణీకరించ బడిన వారమై క్రీస్తు వాసులుగా దేవుని సేవించుట, వాక్య పఠనము ప్రార్ధనలలో సహవాసంలో మాకు మేమే ఆత్మీయంగా బలపడ్డాము. ప్రభువు వాగ్దానాల ద్వారా బలపర్చారు. పిల్లలముగా నేను అక్క తమ్ముడే దైవ పిలుపు మేరకు ప్రభువు సేవలో కొనసాగుచున్నాము. నా తండ్రి రక్షణ పొందాక

2013 నవంబరు 20వ తేదీన ప్రభువు చెంతకు చేరారు. అమ్మ మాత్రం సేవలో లీనమై సాక్షిగా జీవిస్తుంది.

**వేదాంత విద్య ముగించి సేవ చేయుట :** ప్రభువు మహా కృపవల్ల నన్ను తన దర్శనమిచ్చి రక్షించి నడిపిస్తూ గొప్ప శాంతిని ప్రసాదించారు. హైదరాబాదులో క్రిష్టియన్ వేదాంత కళాశాలలో జి.టి.హెచ్. కోర్సు చదువు భాగ్యం లభించింది. మరణించవలసిన నన్ను క్రీస్తు రక్షించారు. ఆయన నన్ను ప్రేమించి ప్రార్థించి చిత్తము కనిపెట్టగా పాస్టరుగా నున్న గొప్ప విశ్వాసిని భర్తగా అనుగ్రహించారు. మంచి బిడ్డల నిద్దరిని యిచ్చారు. జాన్ ధియోఫిలాసీ 8వ తరగతిలో కుమార్తె కరిష్మా 6వ తరగతిలో నున్నారు. నా అక్కయ్యకు కూడా దైవజనుని ప్రభువు భర్తగానిచ్చారు. ఆమె భర్తతో సేవలో లీనమై ఆత్మజాలరిగా నున్నది. దేవుని చిత్తములో ఏ ప్రాంతంలో సేవ చేయాలో దేవుడే తెలియజేయాలని తీవ్రంగా ప్రార్థించాము. విజయవాడలో బెంజిసర్కిల్ ప్రాంతంలో ఒక చిన్న సంఘము ప్రభువిచ్చారు. కొద్దిమందితో ఉజ్జీవంతో పరిచర్య కొనసాగిస్తున్నాము. తెలిసిన వ్యక్తుల ద్వారా గ్రేస్ విజయాంటీ, అంకుల్ సుందరరావుగార్లు అమెరికా నుండి వచ్చి మాకు సమీపంగా నివాసముంటూ మాకు ప్రార్థనా కూటము ద్వారా పరిచయమగుట వారి సాక్ష్యాల పుస్తకాలు స్వీకరించి ఆనందించగా నా సాక్ష్యము కావాలని కోరినందున ఈ సాక్ష్యము చదువరులకు స్ఫూర్తిని ప్రోత్సాహాన్ని అందించి అన్నింటికన్నా మిన్నయైన క్రీస్తు సేవ చేయుట భాగ్యము అని ధైర్యంగా మీకు చెప్పగలను. అందరిని ప్రభువు దీవించుగాక ఆమెన్.

# 16. విగ్రహారాధికుడనైన నేను యేసు క్రీస్తును రక్షకునిగా స్వీకరించి సజీవుడని ప్రకటిస్తూ పయనిస్తున్నాను.

**హరినాథ్ రెడ్డి, హైదరాబాద్**

**పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురు. – అపొ 1:8**



**పరిచయం :** ప్రభువు నామంలో మీకు వందనములు. నా పేరు హరినాథ్ రెడ్డి. ఒక హైందవ కుటుంబంలో పుట్టాను. బాల్యం నుండి 17 సంవత్సరముల వరకు క్రీస్తును ఎరుగని స్థితిలో జీవించాను. అది 1999 సంవత్సరం నవంబర్ 7వ తేది నా జీవితంలో మరువలేని రోజు ఇంటరు చదువుతున్న నాతో పాటు చదివే క్రైస్తవ స్నేహితుడు నన్ను మందిరానికి రమ్మని ఆహ్వానించాడు. ఆరాధన కొత్తగా ఉంది. పాటలు, ఆరాధన, ప్రార్థన, వాక్యము కొనసాగింది. ఆ ప్రాంతంలో విన్న ఉదాహరణ ఏదనగా గతంలో 10 సంవత్సరాల క్రితం ఒక దేశంలో భూకంపం వచ్చింది. అప్పుడు శిథిలాలు తొలగించే సమయంలో ఒక పసిపిల్ల ఏడుపు వినిపించిందంట జాగ్రత్తగా వెదికిన వ్యక్తులకు ఆ బిడ్డ ఏడుపు వినిపించిన తల్లి కూడ కనిపించింది. ఆమె ఆ రాళ్ళ సందుల్లో ఇరుక్కొని పోయింది. ఇద్దరినీ జాగ్రత్తగా కాపాడి ఆసుపత్రికి తరలించారు. ఆ పాప సజీవంగా ఉంది, తల్లి మాత్రము స్పృహ కోల్పోయింది. ఆమెకు వెంటనే రక్తం ఎక్కించి గ్లూకోజ్ ఎక్కించారు. ఆమె ఆరోగ్యం కుదుట పడిన తరువాత డాక్టరు ఆమెను ప్రశ్నించాడు. అమ్మా, నీవు పెద్దదానివి గనుక ఆహారం లేకపోయినా బ్రతుక గలిగావు నీ చిన్న పాప ఎలా బ్రతికిందో ఆశ్చర్యం కల్గిస్తుంది అన్నారు. ఆ ప్రశ్నకు జవాబుగా తల్లి నా చేతి వేలిని గరుకు ప్రదేశంలో రుద్ది రక్తమును బిడ్డకు ఆహారంగా అందించాను అందుకు

ఆ బిడ్డ బ్రతికిందని చెప్పింది. క్రీస్తు కూడ మన కొరకు సిలువలో రక్తము చిందించి ఆయన అపార ప్రేమను చూపించారు. ఆ ప్రేమను గుర్తించగలుగు చున్నావా? అని ప్రశ్నించారు. క్రీస్తు మనతో చెప్పు సందేశం ఇదే. నీవు ఈ భూమిపై జీవించే కాలం 30, 40, 70 సంవత్సరములు కావచ్చు కానీ క్రీస్తును అంగీకరిస్తే నీ పాపాలు క్షమించబడతాయి. పరలోక రాజ్యంలో ప్రవేశం లభిస్తుంది. యేసు రక్తము మనలను ప్రతి పాపము నుండి పవిత్రులనుగా చేయును. 1యోహాను 1:7

మన పాపములను మనం ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడు నీతిమంతుడు గనుక మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి పవిత్రులనుగా చేయును. ఈ వాక్యం వివరంగా బోధించిన తీరును బట్టి నాకు మేల్కొలుపు కలిగింది. క్రీస్తును స్వంత రక్షకునిగా ఆ రోజే స్వీకరించాను. ఆ రోజు నుండి వింతైన శాంతి, ఆనందం కలిగాయి. బైబిలు వాక్యాలను చదివి ధ్యానిస్తూ ఉంటే ప్రార్థన చేయుట నేర్చుకున్నాను. ప్రార్థన ద్వారా ఆత్మీయ నేత్రాలు తెరువబడి బైబిలులో అమూల్య సత్యాలన్ని అవగాహనతో ధ్యానిస్తూ నేను వెళ్ళిన పరిస్థితులలో తగిన ప్రోత్సాహం ధైర్యం లభిస్తున్నాయి. విద్యాభ్యాసం అయిన తరువాత మంచి ఉద్యోగంలో స్థిరపరిచారు. అనుకూలవతియైన భక్తి గల విశ్వాసిని ప్రతిభా భారతిని ప్రభువు భాగస్వామిగా దయచేసాడు. విశ్వాస యాత్రలో కొనసాగుతున్నాము. అవకాశమున్నపుడెల్లా క్రీస్తే సజీవుడు, రక్షకుడు, మంచి కాపరి, గొప్ప కాపరి అని ప్రకటిస్తున్నాము. పరలోక రాజ్యం చేర్చగలరనే నిరీక్షణ కల్గియున్నాము. చదువరీ మీకా నిశ్చయత కలదా? అమెరికాలోని న్యూజెర్సీలో ప్రేయర్ సెల్ సభ్యులతో సాక్ష్యమును వివరించగా ప్రభువు చిత్త ప్రకారం నా సాక్ష్యము, నా భార్య సాక్ష్యము మీతో పంచుకొను అవకాశం ప్రభువే ఇచ్చారు. క్రీస్తు పరిచర్యలో ఆయనకు అందుబాటులో ఉండే అవకాశమిచ్చి సవ్యంగా వాడుకొని అనేకుల జీవితాలకు ప్రోత్సాహాన్ని స్ఫూర్తిని అందించగలమని సాక్ష్యమివ్వగలను. నా సాక్ష్యాన్ని పాట రూపంగా వివరిస్తాను.

విశ్వాసి సాక్ష్యానుభవం పాట రూపంలో వ్రాయబడింది.

1. పాపము, శాపము నరకపు వేదన మరి తొలగించితివి
అపరాధముచే చచ్చిన నన్ను ధర బ్రతికించితివి

2. దేవుని రాజ్య వారసునిగా క్రీస్తులో చేసితివి
చీకటి రాజ్యపు శక్తుల నుండి నను విడిపించితివి
చెర నను విడిపించితివి.

3. ముద్రించితివి శుద్ధాత్మతో నన్ను భద్రము చేసితివి
సత్య స్వరూపి నిత్య నివాసి సొత్తుగ చేసితివి, నీ సొత్తుగా చేసితివి

4. అన్యుడనై నిన్ను ఎరుగయున్నను ధన్యుడ చేసితివి
ప్రియ పట్టణ పౌరుల సేవింపను వరములనొసగితివి
కృపవరములనొసగితివి

క్రీస్తు అందించిన రక్షణ భాగ్యము కృతజ్ఞతతో వ్రాయబడిన గీతము
మరొకటి పాటలో – విశ్వాసిని ప్రభువెన్నడు ఓడిపోనీయడు.
ఓడిపోనియ్యడు నా క్రీస్తు నన్ను ఓడిపోనీయ్యడు
ఓడిపోనియ్యడు, ఓడిపోనియ్యడు (3)
ఓటమి తప్పని రోజయిననూ ఓడిపోనీయడు
చేజారిపోయిన స్థితిలోనైననూ ఓడిపోనీయడు

1. పందెమందుండగా ఓపికతో సాగాలిగా
ధైర్యం మనలో నింపెనుగా ప్రభువు
పౌలువలె సాగాలిగా గురియొద్దకే నీ ప్రయాణము
ఉన్నత పిలుపుకు నీ బహుమానము
సీయోనులో మన స్థానము సుస్థిరము ॥ఓడి॥

2. నా అన్నవారే కాదనగా రక్త సంబంధులే వెలివేయగా
బానిసను చేసి అమ్మారుగా యోసేపును చూసారుగా
తోడుందునన్న వాగ్దానము రాజుల యెదుట మనకున్నను
మహా చక్రవర్తి యేసు మదిలో స్థానము ॥ఓడి॥

# 17. అన్య దేవతలను పూజించే నన్ను క్రీస్తు అద్భుత రక్షణనిచ్చి క్రీస్తును ప్రేమించే కుటుంబంలో చేర్చాడు.

**ప్రతిభ హరినాథ్ రెడ్డి, ప్రొద్దుటూరు**

**యేసు రక్తము మనలను ప్రతి పాపము నుండి పవిత్రులనుగా చేయును.**
**-1యోహాను 1:7**



**పరిచయం :** ప్రభువు నామంలో మీకు వందనములు నా పేరు ప్రతిభ హరినాథ్ రెడ్డి ఒక హైందవ కుటుంబంలో పుట్టాను. నిత్య రక్షణ ఇచ్చిన ప్రభువును స్తుతిస్తున్నాను. నా బాల్యంలో 10వ తరగతి ప్రొద్దుటూరులో చదివాను. నా విద్యాభ్యాసం ఆహ్లాదంగా గడిచింది. బాల్యం నుండి నాకు మరణమంటే భయముండేది. మరణం తరువాత ఏమి జరుగనైయున్నదోనన్న తీవ్ర బాధ నను వెన్నంటి ఇబ్బంది కలవరాన్ని కల్గించేది. కొందరి విశ్వాసంలో పునర్జన్మ ఉందనేవారు. కొందరు మరణించాక పరలోకంలో ఉన్న దేవుని చెంతకు చేరగలరనే నమ్మకంతో ఉండేవారు. ఈ రెండు నమ్మకాల్లో ఏ ఒక్కటి నాకు తృప్తికరమైన జవాబునివ్వలేదు. కొందరు మంచి పనులు చేస్తే పరలోకం లభిస్తుందనే ధీమాతో నమ్మకంతో ఉండేవారు. సమాధానం గల జవాబును కోరుకునేదానిని. ఏయే మంచి పనులు చేయాలో అర్థం కాలేదు. నేను ఏ కాలేజిలో చేరాలో అర్థం కాలేదు చివరకు ఒక కాలేజిలో చేరవలసి వచ్చింది. నాకు ఆ కాలేజి నచ్చకపోయినప్పటికీ దైవ నిర్ణయమని అర్థమయింది.

**క్రీస్తుతో పరిచయం :** నేను క్రొత్తగా ఇంటరులో చేరిన రోజు ఆ సమీపంలో ఒక వయసు మళ్ళిన పెద్దావిడ నివసిస్తూ ఉండేది. ఆమె క్రీస్తును నమ్మిన విశ్వాసి. పెద్దావిడ క్రీస్తును నమ్మిన విశ్వాసి సువార్త ప్రతి వ్యక్తితో చెప్పేది. దగ్గరున్న విద్యార్థినులు క్రమంగా ఆమెను చేరేవారు. ఆమె బైబిలులోని మంచి విషయాలు బోధించి ప్రార్థన చేసేది. నా స్నేహితులు ఆనందంగా ఉండేవారు. వారు నన్ను కూడ ఆమె దగ్గరకు తీసుకు వెళ్ళారు. ఆమె చెప్పిన మంచి విషయాలు విన్నాను. అవన్నీ నన్ను ఆకర్షించాయి.

నేను కూడ ఆమె దగ్గరకు అప్పుడపుడు వెళ్ళేదానిని. వినుట వలన విశ్వాసం కలుగును అన్న బైబిలు సత్యం ఆధారంగా దేవుని ప్రేమ గురించి అవగాహన కలిగింది. ఆయన సిలువ, శ్రమలు త్యాగము, పునరుత్థానము ద్వారా పరిశుద్ధాత్మ తోడుగా ఉంటాడని నమ్మాను. నా ప్రశ్నలకు జవాబు లభించింది. నేను పాపినని పాపానికి జీతం మరణమని గ్రహించాను. పాపంలో ఉండి చనిపోతే నా గమ్యం నరకమని అర్థమయింది. పాపం చేసినందువల్ల నేను పాపిని కాలేదు. పుట్టుకతోనే పాపిని గనుక మంచిని చేయాలనుకున్నా చేయలేక పోతున్నానని నాకు అర్థమయింది. మంచి పనులు చేసినా దేవుని దగ్గరకు వెళ్ళలేనని తెలుసుకున్నాను. నా పాపమును పరిహరించడానికి యేసు ప్రభువు మానవునిగా కన్యక మరియ గర్భమందు జన్మించాడు. నా కొరకై సిలువ శిక్షను భరించి మరణించి తిరిగి లేచాడు. నా పాపాల కొరకు మరణించాడని విశ్వసిస్తే క్షమించి పరలోకం చేర్చగలడని నమ్మాను. నన్ను ఇంతగా ప్రేమించిన ప్రభువు ప్రేమను త్రోసివేయుటకు కారణం కనిపించలేదు. 2001 జనవరి 25వ తేది యేసు క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించాను.

నన్ను బాధించిన మరణ భయం తొలగిపోయింది. నా పాపములు క్షమించబడినవను రక్షణ నిశ్చయత కలిగింది. నా జీవితంలో గణనీయమైన మార్పు కల్గింది. వాక్యం, ప్రార్థన, సహవాసం ద్వారా ఆత్మీయంగా ఎదిగాను మంచి సంఘ సహవాసంలో నీటి బాప్తిస్మం పొందాను. ఆ దినం పరిశుద్ధమైన దేవునికి ఇష్టానుసారమైన జీవితం జీవిస్తున్నాను. ప్రభువే సహాయం చేసారు. యేసు నన్ను రక్షించిన నాటి నుండి నేటి వరకు సంతోషం ఉప్పొంగింది. ఏ దినం దేవుడు నన్ను ఎన్నడు విడువలేదు ప్రతి పరిస్థితిలో నాకు తోడై ఉండి నన్ను నడిపించి ఆదరించి నిత్య జీవంతో పాటు చదువులో రాణించాను. మంచి ఉద్యోగం దయచేసాడు. సహృదయుడైన క్రీస్తు విశ్వాసి హరినాథ రెడ్డి గారితో ఘనమైన వివాహం జరిగించి సహాయం చేసాడు. ఎన్నో మేళ్ళతో నింపిన క్రీస్తుకే వందనాలు చెల్లిస్తున్నాను. నేను తీసుకున్న నిర్ణయం బట్టి కొందరు స్వకీయులు, స్నేహితులు సమ్మతించలేదు. నిజ దేవుని తెలుసుకొని ఆయనవైపు తిరుగుతారని నిరీక్షణ కలిగి ప్రార్థిస్తున్నాను.

# 18. ఎన్నికలేని నా జీవితాన్ని ఉన్నతంగా మలచి అమెరికాలో దైవసేవకునిగా నిలిపిన క్రీస్తుకే నా స్తుతులు

**నారాయణ దాస్, అమెరికా**

**"యేసు క్రీస్తు అందరికి ప్రభువు". - అపొ 10:36**

దేవుని పరిశుద్ధ నామమునకు స్తుతి కలుగును గాక !



**పరిచయం :** క్రీస్తు నామములో అందరికి వందనాలు. నా పేరు నారాయణ దాస్. అందరికి నా సాక్ష్యం దీవెనకరంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష. నా వాక్యము సాక్ష్యము ద్వారా ఇతరుల ఆత్మలను బలపర్చాలన్నదే నా కోరిక. మా తల్లిదండ్రులకు 9 మంది సంతానములో 7వ వ్యక్తిగా పుట్టాను. మా కుటుంబంలో హిందు దేవుళ్ళను పూజించేవారము. పెద్దన్నయ్య మరణించగా 8 మందిమి ఉన్నాము. కొందరు రక్షణ పొందలేదు. నాన్న తన మరణ స్థితిలో క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. అమ్మ ముదిమి వరకు జీవించి 90 యేట వరకు జీవించుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. ఒక అన్నయ్య ఇద్దరు సోదరీలు మాత్రమే క్రీస్తును అంగీకరించారు. నా బాల్యంలో తరగతిలో సంస్కృతము టీచరు శోభ రాణి నన్ను చాలా ఇష్టపడేవారు. వారి ఇంట్లో సండేస్కూలు నిర్వహించేవారు. వారి ఇంట్లోనే భోజనం చేసేవాడిని. వారితో పాటు చర్చికి వెళ్ళేవాడిని వారు చెప్పే వాక్యం అర్థమయ్యేది కాదు. వారు పెట్టే భోజనం ఇష్టంగా ఉండేది. ఈ రీతిగా 10వ తరగతి వరకు కొనసాగించాను. క్రీస్తు అనగా అవగాహన కల్గింది. వీరంతా క్రీస్తును ఆరాధిస్తున్నారంటే ఆరాధించే దేవుడు సత్యవంతుడని తెలిసింది. మా ఇంట్లో అమ్మ చేస్తున్న పూజలు అసత్యమనిపించేవి. ఆ తరువాత పాలిటెక్నిక్‌లో చేరాను. రెండవ సంవత్సరంలో ఉన్నపుడు కొత్త వాళ్ళను ర్యాగింగ్ చేసేవారము. నా జూనియర్ మేరి సుహాసిని నా స్నేహితుడి చెల్లెలు నాకు ఆమె పట్ల ఇష్టం ఉండేది.

దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. రోమా 8:28

దేవుని చిత్తంలో సమకూడి జరుగునని నమ్మాను. వారంతా యూత్ ప్రోగ్రాములో లీనమగుట గమనించిన నేను ప్రేమించిన మేరి కొరకు మీటింగులో జాయిన్ అయ్యాను. క్రమంగా హిందూ పూజలు మానుకొని క్రైస్తవుడనయ్యాను. బైబిలు బోధనల ఆధారంగా ప్రసంగాల ప్రభావం వల్ల పాపినని గ్రహించి పశ్చాత్తాపపడి క్రీస్తు రక్తం ద్వారా రక్షణ లభిస్తుందని నమ్మి ప్రార్థించి రక్షణ స్థిరత పొంది ఆనందించాను. అయిననూ నా ప్రేమ విఫలమయింది. నేను ప్రేమించిన మేరి మరొకరిని ప్రేమించింది, నా ప్రేమను నిరాకరించగా చాలా బాధ పడ్డాను. డిప్లొమ 3వ సంవత్సరంలో ఉండగా నా స్నేహితులు వంతెన దగ్గర విరామ సమయం గడిపేవారు. బంజార హిల్స్ ప్రాంతంలో గొప్ప వారుండేవారు. పేద ప్రజలు మల్లెపల్లెలో ఉండేవారు. అమ్మ హిందూ పూజలు చేస్తుంది. క్రైస్తవులు క్రీస్తును ఆరాధిస్తున్నారు ఏది నిజం? నాలో వింత అనుమానాలు చెలరేగాయి. ఏ దేవుడు లేడనే స్థితికి సైతాను లోబరచుకుంది. క్రీస్తును నమ్మి వెనుకబడిన విశ్వాసిని వదిలిపెట్టడని నా జీవితమే సాక్ష్యము. నా స్నేహితుడైన పద్మారావు ద్వారా టీ తాగే సమయంలో క్రీస్తు సువార్తను వివరంగా బోధించేవాడు. నిజమైన దేవుడు క్రీస్తు అయితే నాకు కనబడాలి అన్నాను. నీవు ప్రార్థన చేసుకో దేవుడు తప్పకుండా కనిపిస్తాడని చెప్పాడు. అమ్మ నాన్న పూజించే దేవుడు, ముస్లింములు ఆరాధించే దేవుడు క్రైస్తవులు ఆరాధించే దేవుడు వీరందరిలో ఎవరు నిజమైన దేవుడని నమ్మాలి?

నాకు నిజ దేవుడు కనిపిస్తే నమ్మగలనని ఆశించాను. నేను ప్రార్థించుట కారంభించాను. నాకు ఒక కల వచ్చింది. ఆ కలలో నాకు రోగం వచ్చి చాలా బాధపడుతున్నట్లు చూచాను. చాలా కృషించి పోతున్నాను. వైద్య పరీక్షలు చేసినా ఫలితం లేదు. వ్యాధిని కనుగొనలేకపోయారు. ఒక వారంలోగా మరణం తప్పదు అన్నారు. నోటిలో ఆపరేషన్ చేయాలని కాళ్ళు కట్టేశారు. నన్ను ఓర్పుతో సహకరించమన్నారు. ఆపరేషన్ చేసినా, చేయకపోయినా మరణం తప్పదన్నారు ఒక వారం బ్రతుకనీయమన్నారు.

మరణం గురించి ఆలోచించాను ఒకవేళ నేను మరణిస్తే ఎక్కడికి వెళ్తాను? గతంలో ప్రసంగాలు జ్ఞాపకం రాగా క్రీస్తును నమ్మితే పరలోకం చేరగలం, లేనిచో నరకము తప్పదు. క్రీస్తును నమ్మి పరలోకం చేరాలని నిర్ణయించుకున్నాను. కల నుండి మెళకువ రాగానే నేను బ్రతికే ఉన్నానా? అని ఆశ్చర్య పడ్డాను. నా కల గురించి నా స్నేహితుడు పద్మా రావుతో చెప్పాను. ఆయన యూత్ క్యాంపుకు తీసుకొని వెళ్ళాడు. అక్కడ రక్షణ గురించి సిలువ, పునరుత్థానం గురించి వివరంగా గ్రహించాను రక్షణ మారుమనస్సు పొందాను. క్రమంగా బైబిలు స్టడికి వెళ్తు ఆత్మీయంగా ఎదుగుటకారంభించాను. డిప్లోమా తరువాత, ఇంజనీరింగు పూర్తి చేశాను.

టైఫాయిడ్ జ్వరం వల్ల రాత్రి వేళలో బాధపడేవాడిని. ఆస్పత్రిలో జాయిన్ చేశారు. నేను మరణించినా క్రీస్తును చేరగలనని నమ్మాను. కల 1998లో వచ్చినది దాని నెరవేర్పు 2004లో జరిగింది. 6 సంవత్సరాలు పట్టింది. దేవుడు ఎవరినైనా సువార్తకు వాడుకోగలరని తలంచి నా తల్లిదండ్రులకు ఏమి సహాయం చేయలేదు గనుక బ్రతుకుట కొరకు జీవాన్ని ప్రసాదించమని ప్రార్థన చేశాను. ప్రశాంతంగా జీవించసాగాను. సమర్పణతో కూడిన ప్రార్థన చేసిన తరువాత డాక్టర్లు పరీక్షలు చేయగా జ్వరం తగ్గింది. ఐ.సి.యు నుండి జనరల్ వార్డుకు మార్చారు. ఆత్మీయంగా బలపరచుటకు అద్భుత కార్యాలు జరిగించారు. దేవుని స్తుతించాను. ఆ తరువాత 3 రోజులకు డిశ్చార్జి చేశారు. నా విద్యను బట్టి అసిస్టెంట్ ప్రొఫెసరుగా ఉద్యోగం లభించింది. ప్రభువు సేవ పిలుపు నన్ను తొందర పెట్టసాగింది. ఉద్యోగాన్ని వదలి పూర్తి సమర్పణతో దైవ పరిచర్య చేయదలిచాను. దేవుని సేవ చేయాలంటే వేదాంత విద్యాభ్యాసం చేయాలి. కొంత కాలం ఉద్యోగం చేసి 50 సంవత్సరములు వచ్చాక సేవ చేయవచ్చునని తలంచాను. ఆ తరువాత 9 సంవత్సరాలు ఉద్యోగం చేశాను. స్వంతంగా సాఫ్ట్‌వేర్ కంపని ఆరంభించదలిచాను. అందరికి తెలియచేయుటకు అడ్వర్‌టైజ్‌మెంట్ చేయదలిచాను.

### ప్రభువు మరొక దర్శనం ద్వారా మాట్లాడారు:

ఆ రాత్రి కలలో ఒక కొండను చూచాను. చాలా కష్టంగా ఎక్కాను అక్కడ ఏమీ లేదు ఎందుకు కష్టపడి ఎక్కావని జవాబిచ్చారు. సేవకై డబ్బు

కావాలని చూస్తున్నావు. అది వ్యర్థమే సేవకు రమ్మన్నారు. ఈ అనుభవం పాస్టరు గారితో చెప్పగా ప్రభువు సేవకు పిలుస్తున్నారు, వేదాంత విద్య పూర్తి చేశాకా సేవ చేయాలన్నారు. అమ్మ క్రీస్తును నమ్మింది కాని కుల పిచ్చి, దాసరి వంశంలో అమ్మాయిని వివాహం చేసుకోవాలని పట్టు పట్టింది. అమ్మాయిని వెదికింది తప్పకుండా చేసుకోవాలని దేవుని చిత్తమా కాదా అని ప్రార్థించుకొనగా మంచి జవాబు లభించింది. నెల రోజులు ఫోనులో మాట్లాడుకున్నాము. మేము ఒకరినొకరము చూసుకోలేదు గాని మా ఇద్దరి అభిరుచులు కలిశాయని తలంచాము. ఆకారం ఎలా ఉన్నను ఆమెను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. నేను హైదరబాదు నుండి అమ్మాయి ఊరు వరంగల్ వెళ్ళాను. అమ్మాయిని చూడాలనే ఆశతో ఉన్నాను. ఒక అమ్మాయి త్రాగుటకు నీరు తీసుకొని వచ్చింది. నా చూపులకు నచ్చినట్లు లేదు పొట్టిగా ఉంది. నాకు అసంతృప్తి కల్గింది గాని వాగ్దానం చేశాను గనుక వివాహమునకు సమ్మతించాను. వివాహం జరిగింది మాకు ఇద్దరు బాబులు పుట్టారు. తరువాత పాప పుట్టింది. పాపకు గుండెలో రంధ్రముందన్నారు. పాప పుట్టకముందే లోపాలున్నాయని చెప్పగా చాలా బాధ పడ్డాము. వైద్యం చేయించగలమా అని చింతించాము. శోధనలో ఆనందించాలని చెప్పగలనా? భారంతో ప్రార్థించసాగాము. మనం నమ్మిన దేవుడు శక్తికి మించిన శ్రమలను రానీయడు కద, అనేక సాక్ష్యాలు విని ధైర్యం తెచ్చుకున్నాము. దేవునికి దగ్గరగా నిలిచియుండుటకు శ్రమ ఒక సాధనం. నాలుగు నెలలుగా ప్రార్థించాము గతంలో ఊపిరితిత్తులలో లోపం ఉందని చెప్పిన డాక్టర్లు స్కానింగు తీసి ఆరోగ్యంగా ఉంది ఏమి లోపం లేదని తెలిపారు. అసాధ్యాలు సుసాధ్యం చేసిన దేవునిని మనసార స్తుతించాము. డాక్టరు అద్భుతం అన్నారు. పాప నేటికి చాలా ఆరోగ్యంగా ఉంది. ప్రేయర్ సెల్ సభ్యులు పాప గురించి ప్రార్థించారు. చాలా ధైర్యం చెప్పి ఆదరించారు. స్వాతి శ్రీనివాస్‌గారు అమెరికాలో అండగా నిలిచారు. దేవునికే మహిమ కలుగును గాక. అమెరికాలో వేదాంత విద్య చదువు కృపనిచ్చి కుటుంబంతో జీవించు అవకాశమిచ్చి ఆదుకొనే వ్యక్తుల ఆదరణలో నేడు జీవించగల్గుతున్నాము.

ప్రార్థనలు వినే దేవుడు మా ప్రార్థనలను అలక్ష్యం చేయలేదు. యేసు

లాజరు మరణించినపుడు అందరితోపాటు ఆయన కన్నీరు విడిచెను. ఆయన ఆదరణ కొరకే ఏడ్చాడని నమ్మాను. ఎట్టి సమస్యల గుండా వెళ్ళినను దేవుడు తప్పక తోడుంటాడు. మనం నమ్మిన క్రీస్తు సజీవుడు. సర్వశక్తుని మనం ప్రార్థిస్తున్నాము

మన ప్రార్థనలో పూర్తి విశ్వాసముండాలి. సంపూర్ణ విశ్వాసంతో చేసిన ప్రార్థనకు జవాబు లభిస్తుంది. స్నేహితుల కొరకు, కుటుంబస్తుల కొరకు, సంఘస్తుల కొరకు నమ్మదగిన దేవుడు ప్రార్థనలన్నిటికీ అద్భుతంగా జవాబిస్తారు. మనం రోజు ఆత్మీయ శక్తికై పఠించే పరిశుద్ధ గ్రంథము అనేక సాక్ష్యాల సంపుటి ఎందరో జీవిత గాథలు చరిత్రలు క్రోడికరించి వ్రాయబడ్డాయి. అనేకుల జీవితాలను బలపర్చుటకు బైబిలులో జీవిత చరిత్రలు ఉపయోగపడుతాయి. వెలిచూపు వల్ల కాక ఆత్మీయ జీవిత యాత్ర న్యూయార్కులో కొనసాగిస్తున్నాను. ప్రభువు విశ్వాసుల ద్వారా పరిచర్య చూపారు. నేను నా కుటుంబము యెహోవానే సేవిస్తున్నాము. ఎన్నికలేని నా జీవితానికి విలువనిచ్చి సువార్త ప్రకటించే గొప్ప యోగ్యత ఇచ్చి నడిపిస్తున్న క్రీస్తుకే సదా మహిమ కలుగు గాక ఆమెన్.

# 19. జ్ఞానవంతులను సిగ్గుపరచుటకు అనామకుడనైన నన్ను వెదకి రక్షించి అత్యున్నత స్థానంలో ఉంచిన క్రీస్తు నా రక్షకుడు

**నిరీక్షణ్, హైదరాబాదు**

**నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని నేడు నేను నీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలనన్నిటిని అనుసరించి నడుచుకొనినయెడల నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్ను హెచ్చించును. ద్వితి 28:1**

**పరిచయం:** ప్రభువు నామంలో అందరికి వందనాలు నా పేరు నిరీక్షణ్ నా సాక్ష్యాన్ని పంచుకొను ధన్యతనిచ్చిన క్రీస్తుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా సాక్ష్యం అనేకుల ఆత్మీయ జీవితానికి ఆశీర్వాదకరంగా ఉండాలని నా దీన ప్రార్ధన. ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు 40 కి.మి. దూరంలో ఒక మారు మూల గ్రామంలో నివసించేవారు. మా తల్లిదండ్రులకు పుట్టిన ఇద్దరు కుమారులు వరుసగా మరణించారు. నేను మూడవ సంతానంగా సజీవుడనైనందున నిరీక్షణ్ అనే పేరు పెట్టారు. అదే ఆశతో కనిపెట్టుట అనే అర్థం గలది నేను కూడ దక్కనని మా తల్లి నేను పుట్టగానే చూడాలని కోరలేదు. మా తల్లిదండ్రులకు చదువు లేదు వేలి ముద్రలు వేసేవారు. మా ఊరిలో మూడవ తరగతి పూర్తి చేసాను. మరొక గ్రామంలో 4వ తరగతిలో చేర్పించి హాస్టలులో ఉంచారు. నాకు స్కూలు నచ్చలేదు. 9వ తరగతి వరకు ముగ్గురు టీచర్లు 6 సబ్జెక్టులు చెప్పేవారు. మార్చి 27వ తేది నా జీవితంలో విషాదం కల్గిన రోజు మా ఊరి నుండి ఫోను వచ్చింది. మా ఊరు వెళ్ళాలంటే 4 కి.మి నడిచి వెళ్ళాలి. నన్ను సైకిలు మీద తీసుకొని వెళ్ళారు. ఏదో జరుగరానిది జరిగిందని తలంచేలోపు మా నాన్న చనిపోయారని తెలిసింది. మా తల్లికి నేను ఒక్కడినే మిగిలాను నన్ను చేరి బాబు నిరంజన్ నిన్ను చదివించే స్తోమత నాకు లేదు ఇద్దరము ఏదైనా పని చేసి బ్రతుకుదాము అన్నది. నేను సమ్మతించలేదు. 10వ తరగతి పూర్తి చేసిన తరువాత ఆలోచిస్తాను అని చెప్పిస్కూలుకు వచ్చి 10వ తరగతిలో ప్రథమ వ్యక్తిగా

ఉత్తీర్ణుడయ్యాను. సినిమా పోస్టర్లను నోట్సుగా చేసుకొని లెక్కలు చేసుకునేవాడిని. పేదరికంలో ఉన్నా ప్రగతి సాధించే ధన్యత ప్రభువు ఇచ్చారు. ఒంటరి పోరాటంలో అమ్మకు డబ్బు లేని స్థితి బంధువుల సహకారం లేనపుడు నా వద్ద రూపాయి కూడ లేదు. నాకు 10వ తరగతిలో ఫస్టు ర్యాంకు వచ్చినందున కొంత సొమ్ము బహుమతిగా ఇచ్చారు. ఇంటరు ఎలాగైనా చదువుకోవాలన్న తపనతో అమ్మను బ్రతిమిలాడాను. నెలకు 600 రూపాయలు మెస్ బిల్లు కట్టవల్సి వచ్చింది. హొటల్‌లో క్యాటరింగు చేస్తూ చిన్న పనులు చేసి డబ్బులు సమకూర్చుకోగలిగాను.

ప్రభువు నా పట్ల దయ కలిగినందున ఒక లెక్చరరు గారు కెమిస్ట్రీ నేర్పించేవారు. నన్ను పిలిచారు బాబు గులాబి తోట బాగు చేయుటకు ఎవరినైన చూడమన్నారు. నేనే చేస్తాను అని అడిగాను. మెస్ బిల్లు కట్టడానికి డబ్బులు ఇచ్చేవారు. ఇంటరు రెండు సంవత్సరాలు ఆయన దయతో పూర్తి చేశాను. డిగ్రీ కాలేజిలో చదువుటకు గుంటూరులో ఎ.సి కాలేజిలో చేరాను. ఆయన దయ గలవాడు గనుక నాకు డబ్బులు పంపేవాడు. రెండు వందలు అదనముగా ఇచ్చేవాడు. లోకాశలకు లోనై సినిమాలు, షికార్లు ఆరంభించాను. పల్లెటూరులో పెరుగుట వల్ల అసభ్యకరమైన మాటలు మాట్లాడేవాడిని. పైకి మంచివాడిగానే నటించేవాడిని. ఇది తప్పు ఇది కరెక్టు అని హెచ్చరించే వారెవరు లేరు. 2004 వ సంవత్సరంలో డిగ్రిలో చేరి గుంటూరులో ఉన్న 24 సినిమా టియేటర్లను దర్శించి ప్రతి సినిమా చూచేవాడిని. కాలేజిలో చదువుట మాని సినిమాలు చూచి డబ్బులు ఖర్చు చేసేవాడిని. చాలా వినోదంగా భావించేవాడిని. ఒక రోజు కాలేజికి వెళ్లగా నా దిశ మారిపోయింది.

## క్రీస్తుతో నా పరిచయం :

సినిమా పిచ్చిలో ఉండే రోజులలో మా హాస్టలులో రోజు 6 గంటలకు ప్రార్థన జరిగేది. నాకు అయిష్టంగా ఉండేది కాని ఆచారంగా వెళ్లేవాడిని. మా లెక్చరర్లు వచ్చి బైబిలులోని వాక్యాలు బోధించేవారు. ప్రార్థన చేసేవారు. ఒక లెక్చరరు సవాలు మాముందుంచారు బైబిలులోని 66 పుస్తకాల పేర్లు నేర్చుకున్నవారికి 500 రూపాయలు బహుమానం ఇస్తానని వారం రోజులు గడువు ఇచ్చారు. నేను చాలా సినిమాలు చూడవచ్చుని ఆశించాను. నా ఆశ

నెరవేరాలని 66 పుస్తకాల పేర్లు ఒక కాగితం మీద రాసుకొని రోజు చదువసాగాను. నా స్నేహితుని సినిమాకు తిసుకొని వెళ్లిన రోజు ఇంటర్ వెల్‌లో చదువసాగాను. డబ్బు మీద ప్రీతి సినిమా మీద మోజుతోనే గాని బైబిలు మీద అఇష్టంతో చదువసాగాను. ఆ తరువాత వారం లెక్చరరుగారు వచ్చారు. నాతో పాటు అందరు 66 చెప్పిననూ వారు పూర్తిగా చెప్పలేకపోయారు. నేను 66 పుస్తకాల పేర్లు స్పష్టంగా చెప్పాను. 500 రూపాయలు ఇచ్చారు. ఎంతో ఆనందంతో సినిమాకు వెళ్లవచ్చని తలంచాను. కొత్త సినిమా చూడాలని వెళ్ళగా అదే దారిలో లెక్చరరు గారు కనిపించగా భయపడ్డాను. నా సినిమా ప్రయత్నం విఫలం చేసాడని చాలా కోపం వచ్చింది. ఆయన నా యోగ క్షేమాలన్ని అడుగుతూ నిరీక్షణ్ నీకు మారుమనస్సు అనుభవం ఉందా అని అడిగారు. నేను ఆ మాట వినలేదు సర్ అన్నాను. ఎంతో భక్తితో మోకరించి నా కొరకు ప్రార్థించి పంపాడు. ఆయన మాటలను విన్నాను. ఆగష్టు 13, 14, 15 తేదీలలో ఏలూరులో సువార్త దండయాత్ర ఉన్నది రావాలని కోరారు. సరే అని చెప్పాను గాని దండ యాత్ర అనగానేమి నాకు అర్థం కాలేదు. నా సీనియర్ అన్నయ్యలను అడిగాను. బైబిలులో వాక్యాలు కర పత్రాలు ఉంటాయి అవి అందరికి పంచాలి అని చెప్పారు. భక్తసింగ్ గారి వంటి జీవిత చరిత్రలు చిన్న పుస్తకాలు ఉచితంగా పంచుతారు అని వివరంగా తెల్పాడు నాకు అర్థం కాకపోయినా నేను గుంటూరు తప్ప ఏ ప్రాంతాలు చూడలేదు. విజయవాడ గుండా ఏలూరు వెళ్తాము కద ఆనందంగా ఆ ప్రాంతాలు చూడడం ఉచితంగా భోజన వసతి కల్పిస్తారు. అందరితో కలిసి సరదాగా వెళ్ళాలని ఆలోచించి సమ్మతించాను. ఏలూరు చేరాము మందిరంలో మాకు పడక సిద్ధం చేసారు. నేను వెళ్ళే మందిరం చిన్నది పైన సిలువ గుర్తు ఉండేది.. ఈ మందిరం చాలా విశాలంగా ఉంది. ప్రతి గోడపై దేవుని వాక్యాలు వ్రాయబడి ఉన్నవి. వింతైన ప్రశాంతత ఆ ప్రాంతంలో అనుభవించాను. మనసు నెమ్మదితో నిండింది. నేను పండుకొని బీముపై చూడగా రోమా 2:21లో ఎదుటివానికి బోధించు నీవు నీకు నీవే బోధించుకొనవా? అనే వాక్యం వ్రాసి ఉంది. ఆ వాక్యం నా హృదయాన్ని సూటిగా తాకింది. అన్నా రేపు మనమేమి చేయాలి అని అడుగగా సువార్త బోధించాలి కద! అన్నాడు. నాకు కాస్త భయం కల్గింది. ఆ మాట నాకే వర్తించింది. ఎదుటివానికి బోధించాలంటే నేను

బోధనొందుకోవాలి. ప్రసంగంలో అదే వాక్యం బోధించారు. యేసును గూర్చి చెప్పవల్సి ఉండగా నీకు ఆ గొప్ప రక్షణ అనుభవం ఉన్నదా? ఈ ప్రశ్న మరలా నన్ను తాకింది. క్రీస్తు త్యాగం గురించి వివరించారు. క్రీస్తు నీ పాపాల కొరకు రక్తం కార్చి మరణించారని తెలుసుకున్నావా? పశ్చాత్తాపంతో నీ పాపాలు ఒప్పుకోవాలి. ఆయన రక్తం ప్రతి పాపం నుండి రక్షించగలదు. ఈ రీతిగా ప్రసంగం సాగింది. ఆ మాటలన్ని నాతో వచ్చిన 12 మంది కొరకు కాదు గాని నాతో మాత్రమే చెప్పిన అనుభూతి పొందాను. నాకు తెలిసి చేసిన పాపాలన్ని ప్రభువు దగ్గర ఒప్పుకున్నాను. చాలా ఏడ్చి క్షమాపణ కోరుకున్నాను. దయ గల క్రీస్తు నన్ను క్షమించి రక్షించారు. రక్షణానుభవాన్ని చెప్పనశక్యము కాని ఆనందాన్ని ప్రసాదించారు. 2004వ సంవత్సరము ఆగష్టు 13వ తేది నాకు దేవుడు మారుమనస్సు ఇచ్చారు. సైతాను నన్ను శోధించుటకారంభించి సినిమాపై ప్రేమ కల్గించింది. మీటింగు ముగించి తిరిగి వచ్చు దారిలో సినిమా కొత్తది కనిపించింది. గుంటూరులో నాకిష్టమైన హీరో సినిమాకు వెళ్ళదలిచ్చాను. శోధన జయించలేక హాలు చేరాను నన్నెవరు గుర్తించకుండునట్లు చేతి రుమాలు ముఖమునకు కప్పుకున్నాను. టికెట్ కౌంటర్ ఎడంగా ఉన్నందున లెక్చరరు కనిపించి నిరీక్షణ్ అని పిలిచారు. ఎవరు నన్ను చూడకూడదు అని అనుకున్నానో ఆయనే కనిపించాడు. చాలా బాధపడ్డాను హాస్టలుకు వెళ్ళి ఏడ్చాను. ఆ తరువాత లెక్చరర్‌ను కలిసినపుడు సార్ నేను శోధనను జయించలేకపోయాను క్షమించండి అన్నాను, పర్వాలేదు నిరీక్షణ్ ఇలాంటి శోధనలు వస్తాయి వాటిని ప్రార్థన ద్వారా జయించాలి. నీవు వెళ్ళలేదు ప్రభువే శోధనలో పడకుండా తప్పించారు. ఆయన సలహాను బట్టి శోధనలో ప్రవేశించకుండా ప్రార్థించాలని నేర్చుకున్నాను. ఆనాటి నుండి సినిమాకు వెళ్ళాలన్న కోరికపై సంపూర్ణ జయం పొందాను. విశ్వాసంలో స్థిరపడి ఆత్మీయంగా బలపడుతూ ప్రార్థన, వాక్యం, సహవాసంలో నిలిచిపోయాను. అదే సంవత్సరం డిసెంబర్ 31 రాత్రి వాచ్‌నైట్ సర్వీసులో రాత్రంతా చర్చిలో జాగారం చేస్తూ వాగ్దానాలను స్వీకరించాము. ఆ రోజు ఏలూరు వెళ్ళాను. వాగ్దానం తీసుకునే ముందు ఆ రోజంతా ప్రార్థనలో గడిపేవారము. సంవత్సరమంతా ఆ వాక్యం ధ్యానిస్తూ గడపాలి. డబ్బు విషయంలో చాలా దీన స్థితిలో ఉన్నాము. మెస్ బిల్లు కొరకు లేబరు పనులు చేసి కొంత సొమ్ము కూడబెట్టుకునేవాడిని.

బార్‌లో కూడ పని చేసేవాడిని. మంచి వాగ్దానం కొరకు భారంతో ప్రార్థించాను. అపుడు నా వయసు 18 సం॥లు గనుక అమాయకంగా ఉండేవాడిని. ప్రభువు నాకందించిన వాక్యం చాలా ఆశ్చర్యం కల్గించింది.

ఆనందంతో నింపబడి దేవునిని మనస్పూర స్తుతించాను.

యెహోవా నీ దేశముమీద వర్షము దాని కాలమందు కురిపించుట కును నీవు చేయు కార్యమంతటిని ఆశీర్వదించుటకును, ఆకాశ మను తన మంచి ధననిధిని తెరచును. నీవు అనేకజనము లకు అప్పిచ్చెదవు కాని అప్పు చేయవు ద్వితీ. 28:12

నేను డబ్బు గురించి కోరగా ధన నిధి అనే మాటను ఇచ్చారు. నేను శోధనకు లొంగకుండ క్రీస్తులో స్థిరంగా నిలిచి ఉండాలని ఆయన ప్రేమలో సాగిపోవాలని దృఢంగా నిర్ణయించుకున్నాను. జనవరి 1వ తేది మందిరంలో గడిపి 2వ తేది గుంటూరు వెళ్ళాను. ప్రతి నెల మెస్ బిల్లు 1200 కట్టాలి. మా తల్లి దగ్గర డబ్బు ఉండదు. నాకిచ్చేవారెవరు లేరు. నా సంపాదన స్వల్పము ప్రార్థించి కనిపెట్టాను. నేను నమ్మిన నా రక్షకుడు తన ఐశ్వర్యం చొప్పున ప్రతి అవసరం తీర్చును. నేను మంచిగా చదువుతున్నానని కెమిస్ట్రి లెక్చరర్ గారు పేదవాడినని గుర్తించి డబ్బు ఇవ్వాలని నన్ను పిలిచాడు. నా పిల్లలకు లెక్కలు చెప్పు నీకు ఎంత ఫీజు ఇవ్వాలి అని అడిగాడు. దేవుడే లెక్చరర్‌గారిని ప్రేరేపించి ఈ రీతిగా సహాయపడుతున్నారని గ్రహించి వినయంతో జవాబిచ్చాను. నాకు మెస్ కట్టడం కష్టంగా ఉంది అది సహాయం చేస్తే చాలు అన్నాను. నేను నీకు సహాయపడతాను అన్నారు. లెక్కలు చెప్పుటకారంభించాను. మంచి మార్కులు తెచ్చుకొనగా ప్రతి నెల మెస్ బిల్లు కడతానన్నారు. పిల్లలు 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్నందున ఇంటరులో కూడ లెక్కలు చెప్పాలని కోరారు. నా మెస్ బిల్లు కొరకు సహాయం చేసారు. డిగ్రీ చదువుటకు ప్రభువు సమకూర్చి సహాయపడ్డారు. హల్లెలూయా.

నేను పిల్లల కొరకు కృషి చేసి మంచి ఫలితాలు వచ్చినందుకు నాకు యంయస్సి చదువుటకు కాలేజిలో ఫీజు చెల్లించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో యం.యస్సి చదవడానికి అర్హత లభించింది. 2009 వసం॥

కొత్త కాలేజిలో చేరాను. సైనిక్‌పురి ప్రాంతంలో కొందరు విశ్వాసులతో పరిచయం కల్గింది. ముషీరాబాద్‌లో ఉండగా హెబ్రోను దగ్గరలో ఉండేది. సైనిక్‌పురిలో స్కూల్ ఉంది లెక్కల టీచర్ అవసరమని చెప్పారు. కొంత కాలం పని చేశాను. కొంత కాలం తరువాత కొత్త ఉద్యోగం కొరకు అన్వేషించి భారంతో ప్రార్థన చేసాను.

నా చదువంతా తెలుగు మీడియంలో జరిగినందున ఇంగ్లీష్ సరిగ్గా రాదు పేపరు కూడ చదువలేకపోయేవాడిని. ఇంగ్లిష్ పేపరు కొనుక్కొని ఉద్యోగం కొరకు చూడగా ఒక టీచరు పోస్టు గురించి కనిపించింది. పిల్లల మధ్య టీచర్‌గా ఉండాలి చాలా జాగ్రత్త అన్నారు. నేను క్రైస్తవుడిని నా వలన ఏ ఇబ్బంది కలుగదని హామి ఇచ్చాను. 9 సంవత్సరాలుగా ఆ సంస్థలోనే పని చేస్తున్నాను. బైబిలు కథలను పేర్లు మార్చి వివరించి చెప్పేవాడిని. నేను మత ప్రచారం చేస్తున్నానని మెనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసారు. జాగ్రత్తగా ఉండు అని హెచ్చరించారు. దేవుని ఘనపరిచాను.

నేను నమ్మకంగా చేసిన పనిని బట్టి ఆ సంస్థలన్నిటికీ ప్రిన్సిపాల్‌గా నియమించారు. బైబిలు వాగ్దానం ప్రకారం నీవు కొంచెంలో నమ్మకంగా ఉన్నావు అనేక బాధ్యతలనప్పగిస్తున్నానని ప్రశంసిస్తూ నమ్మకమైన మంచి దాసుడా అన్నారు. నేడు హైస్కూలులో 450 మంది విద్యార్థులకు వైస్ ప్రిన్సిపాల్‌గా నియమించి నన్ను గమనించి ప్రిన్సిపాల్‌గా 3 సంస్థలను అప్పగించారు.

బి.ఇడి కాలేజి, జూనియర్ కాలేజి, హైస్కూల్ నిర్వహణ అప్పగించారు పని చేయు సమర్థత ప్రభువే అనుగ్రహించారు. వారికి నమ్మకంగా పని చేయగల్గు తున్నాను. ప్రభువు సేవలో కొనసాగుతుండగా ఆ సంవత్సరం వాగ్దానం నీ గర్భఫలం దీవించబడును అని వచ్చింది. నన్ను వివాహం కొరకు సిద్ధపరుస్తు న్నారని విశ్వాసులకు చెప్పాను. 11 నెలల వరకు ఏమి జరుగలేదు. తోటి వారంతా హేళనగా మాట్లాడుటకు ఆరంభించారు. నేను నమ్మిన ప్రభువు మాట తప్పనివాడు సరిగ్గా నవంబర్ 24వ తేది నాకొక ఫోన్ కాల్ వచ్చింది. మంచి సంబంధం లభించిందని వివరాలు పంపుతాను నీవు కూడ ప్రార్థించి దేవుని చిత్తం కనుక్కొ అన్నాడు. నన్ను అపహాస్యం చేసినవారి ముందు విజేతగా నిలిపారు. ఆమెతో ప్రధానం జరిగింది ఆమె

మరాఠి అమ్మాయని అనుకోలేదు. నాకు హిందీ రాదు ఆమెకు తెలుగు రాదు. ఒప్పుకున్నాను గనుక ఒక మీటింగు సమయంలో నాశాంతినే నీకనుగ్రహిస్తాను అనే వాగ్దానం పొంది సాగిపోయాను. ప్రభువే అద్భుతంగా ఆర్థిక సహాయం చేసారు. 2015 డిసెంబర్ 28వ తేదిన నా వివాహము జరిగింది. నేను ప్రభువుతో నిబంధన చేసుకున్నాను. నాకు డబ్బు అవసరమని ఎవరితో చెప్పను. లోను గాని ఎవరిని అడుగను నా దగ్గర ఒక లక్ష డబ్బు మాత్రమే ఉంది. అయితే వివాహ సమయంలో 7 లక్షలు ఖర్చు పెట్టి చాలా ఘనంగా ఉద్యోగం చేయువారి సహకారంతో విశ్వాసులంతా ప్రార్థించగా గొప్పగా వివాహం జరిగించాడు. 2019లో నా భార్యకు బాబు పుట్టినందుకు దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. నన్ను ప్రభావితం చేసిన వాక్యాలు ఎస్తేరు గ్రంథంలో నేను యూదుడను గనుక ఆ పనిని చేయజాలను శోధనలలో జయం పొందేవాడిని దేవునికి అవమానం కల్గే పని చేయరాదని తీర్మానించుకున్నాను.

పనిలో ప్రవీణత గల వాడు రాజుల యెదుట నిలుచును. నెహెమ్యా వలె భయభక్తులు కల్గి జీవించాలని ఆశించాను. చేతికి వచ్చిన పనిని శక్తి వంచన లేకుండా చేయాలని నేర్చారు. నా జీవితం దేవుని చిత్తానుసారంగా ప్రార్థనతో, వాక్యధ్యానంతో విశ్వాసుల సహవాసంలో విశ్వాస యాత్ర కొనసాగిస్తున్నాను. నేడు యం.యస్సి తరువాత బి.ఇడి చదివి యం.ఇడి పూర్తి చేసాను. నా ప్రవర్తనలో, మాటలలో, ప్రభువుకు విరోధంగా ఏది చేయలేదు. ఆయన నన్ను కాపాడుతూ ఆశీర్వదిస్తున్నాడు. కటిక పేదరికం నుండి అత్యున్నత స్థానంలో నిలిపిన క్రీస్తుకే కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఆమెన్.

# ౨౦. క్రీస్తు తెలియని స్థితిలో పరిశుద్ధాత్ముడే క్రీస్తు నిజ దేవుడని తెలిపి గొప్ప సాక్షిగా నిలబెట్టిన గొప్ప దేవుడు

**శ్రీమతి శ్యామల సుధాకర్ రావు. నెల్లూరు**

**ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. కీర్తనలు 19:1, 2**

**పరిచయం :** ప్రభువు నామములో అందరికి వందనములు.



క్రీస్తు నన్ను తన బిడ్డగా స్వీకరించి రక్షించి సాక్షిగా నిలిపినందుకు ఆయనకే స్తుతి కలుగును గాక. నా పేరు శ్యామల క్రీస్తును నమ్మి బాప్తిస్మం పొందిన తరువాత శాంతమ్మగా మార్చారు. బాల్యం నుండి పూజలు చేయు కుటుంబంలో యాజకుల వంశంలో జన్మించాను. విగ్రహారాధన ప్రాధాన్యత గల జనాంగంలో పుట్టి పెరిగాను. మా తల్లిదండ్రులు నోములు, పూజలు, వ్రతాలు చేసేవారు తీర్ధ యాత్రలు చేయునపుడు వారితో ఏకీభవించి చాలా శ్రద్ధగా విగ్రహారాధన చేసేదానను. నాకు విధ్యావంతుడైన శ్రీ సుధాకర్ రావు గారితో వివాహం జరిగింది. వారు కూడ పూజలు చేసేవారు. వివాహం తరువాత కుటుంబ పరిస్థితులను బట్టి మరి ఎక్కువగా పూజ సంస్కారాలు వ్రతాలు నోములు అధికంగా చేసిననూ కోరిన శాంతి లభించలేదు, ముక్తి పొందలేదు. సుధీర్ఘ 18 సంవత్సరాల పూజల వల్ల నా జీవితంలో ఎట్టి మార్పు సంభవించలేదు.

నాకు దేవుళ్ళపై భక్తి సన్నగిల్లింది. అసలు దేవుడే లేడనే నాస్థిక స్థితికి చేరాను. నాకారోజుల్లో ప్రభువే ఆత్మ ద్వారా బోధించి బైబిలు వాక్యం ద్వారా సృష్టికర్త చేసిన సృష్టి గురించి దాని ప్రభావం గురించి తెలిపారు. నాకు ఎవరో స్వయంగా చెప్పిన రీతిగా ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది.

పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. కీర్తనలు 19:1,2.

సృష్టి గురించి ఆలోచించు దేవుని శక్తి ప్రభావం స్పష్టంగా బోధిస్తుంది. ఈ మాటలు నాలో ఆలోచనలు కల్గించి మరలా దేవుని శక్తిని గురించి ఆలోచించే అవకాశం కల్గించింది. నీవు ఏరూపంలో ఉన్నావో తెలియదు నీవు ఎవరు గ్రహించలేని శక్తి అని అర్థమయింది. నీ రూపము గురించి నాకు తెలియచేస్తే దానిని ఆరాధిస్తానని మనసులో తలంచాను.

ఆ రోజుల్లో అక్క వారి స్నేహితుల ప్రభావం వల్ల క్రీస్తును రక్షకునిగా స్వీకరించి వాక్యం చదివి ప్రార్థన చేసుకునేది. ఆమె నాకు క్రీస్తును గురించి ఉత్తరము వ్రాసి క్రీస్తు నిజమైన సజీవుడగు దేవుడు ఆయనను నమ్ముకో అని హెచ్చరించింది. ఆమె నా దగ్గరకు వచ్చి మరి కొంత సువార్త చెప్పింది. మాకు తెలిసిన లారి డ్రైవరు క్రీస్తును నమ్మి మంచి సహవాసంలో మందిరానికి వెళ్ళేవాడు. గనుక మమ్ములను ఆ మందిరానికి ఆహ్వానించాడు. అక్క నేను ఆ మందిరంలో చేరి భక్తితో ఆరాధిస్తున్నవారితో ఏకీభవించాము. ఆ రోజు దైవసేవకుడు బోధించిన వర్తమానము నా హృదయాన్ని స్పదింపచేసింది.

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగ జేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చు కొనుడి,అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. మత్తయి 11:28

ఈ మాటలు ఆకర్షణీయంగా తోచగా క్రీస్తును గురించి తీవ్రంగా ఆలోచించి పరిశీలించాను. అన్యదేవతలను ఆరాధించే కొందరు క్రీస్తును నమ్మి సాక్ష్యములు చెప్పగా విన్నాను. బైబిలు పొంది చదువగలిగాను. ఇతర భక్తుల జీవిత అనుభవాలు సాక్ష్యాలు, దైవ సందేశాలు, ప్రార్థనా సమావేశాల ఫలితంగా క్రీస్తే నిజ దేవుడు మనిషిగా జీవించి మంచి బోధలు చేసి చాలా మందిని స్వస్థపరిచి మరణించి తిరిగి లేచిన సజీవుడని నమ్మాను. గతంలో నమ్మిన విగ్రహాలు మనుషులు చేసినవి, నోరుండి మాట్లాడలేవని గ్రహించగలిగాను.

క్రీస్తునే సేవించుటకు ఆరంభించాను. ప్రభువు ఆయన పరిశుద్ధాత్మ

ప్రేరణ ద్వారా నాతో సూటిగా మాట్లాడారు. నేను పాపినని ఒప్పింపచేశారు. పశ్చాత్తాపంతో కూడిన నా పాప క్షమాపణ ప్రార్థన ద్వారా నాలో మారుమనసు అనుభవం కల్గింది. నా పాపములు క్షమించబడినవన్న నిశ్చయత కలిగింది. ప్రభువే ఆత్మ ద్వారా నాతో సూటిగా మాట్లాడి నేను పాపినని ఒప్పింపచేశారు. ఆ తరువాత 1994వ సంవత్సరం జనవరి 2వ తేది నీటి బాప్తిస్మం తీసుకొని క్రైస్తవురాలినయ్యాను. ప్రతి సంవత్సరం కొత్త సంవత్సరం వాగ్దానం ద్వారా మాట్లాడేవారు. ఆత్మలో బలం పొందుచూ విశ్వాసంలో సాగిపోతున్నాను. వాక్యమే నన్ను బలపర్చుచూ, హెచ్చరిస్తూ ఆత్మీయంగా నడిపించగా ఎన్నో అద్భుతాలు చూచాను. నా భర్త కూడ ప్రభువును నమ్మి చాలా సేవ చేసి అకస్మికంగా మరణించారు. మా బిడ్డలు ఉన్నత విద్యలో విదేశాలు చేరారు. ప్రభువుని నమ్మారు. కుటుంబ సమస్యలలో నేను నా భర్త కలిసి ప్రార్థించేవారము ప్రభువును నమ్మిన కుటుంబీకులతో మా బాబు, మా అమ్మాయి వివాహాలు పెద్దల సమక్షంలో జరిగాయి. బంధువుల సమక్షంలో మా సాక్ష్యములు ప్రకటించి ఆశ్చర్యము కల్గించాము. నా భర్త పదవి విరమణ తరువాత స్వంత ఖర్చులతో అనేక ప్రాంతాలు పర్యటిస్తూ క్రీస్తే నిజ రక్షకుడు నమ్మి మోక్షం పొందండని ప్రకటిస్తూ అవిరామంగా కృషి చేసేవారు. శ్రీవేణు గోపాల్ రెడ్డి గారి సలహా మేరకు విశ్వాసురాలిని కోడలుగా తెచ్చుకున్నాము. కుమార్తె ఇండియాలో స్థిరపడగా బాబు కోడలు లండన్‌లో ఉంటూ మంచి సాక్ష్య జీవితం జీవిస్తూ మా దంపతులకు చాలా ఆనందం కలిగించేవారు. నా జీవితంలో భర్తను కొల్పోయాక ప్రార్థన అధికం చేసి క్రీస్తు ప్రేమలోనే సాగిపోతున్నాను. నా అనుభవంలో దేవుని చిత్తం తెలుసుకొని జీవించగలిగినచో జయ జీవితం లభిస్తుంది. నేను చేయవల్సినది దేవుడే బోధించి సరి చేస్తున్నారు. అందరిని దేవుడు దీవించునుగాక. ఆమెన్.

# 21. అన్ని మతాలలో ఎక్కడ కనిపించగలడో పరిశీలన చేస్తూ దుష్ట శక్తులను ఆహ్వానించగా సజీవుడగు క్రీస్తు నన్ను రక్షించాడు.

**శ్రీమతి నళిని, మద్రాసు**

**అతడు నాకు మొఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడైయుండెదను. కీర్తనలు 91:15**

**పరిచయం :** ప్రభువు నామములో వందనములు.

నేను సామాన్య కుటుంబంలో జన్మించాను, మా నాన్న వ్యసనాల వలన మంచి తండ్రి కాలేకపోయాడు, అతని ప్రేమ నాకందలేదు, నేను అన్ని మతాలను ఆశ్రయించాను, బౌద్ధమతంలో శాంతి లభిస్తుందని కొంత కాలం వారితో చేరాను, నాకు నెమ్మది కలుగలేదు, జైన మతమును ఆశ్రయించాను ఆ పద్ధతులు సులువుగా లేక మానుకున్నాను, ముస్లిం స్నేహితుల ద్వారా ఆ మతంలో చేరాను, దానిలో కూడ తృప్తి లభించలేదు. యోగాసనం మంచిదని స్నేహితులు చెప్పగా 23 సంవత్సరాలు లీనమయ్యాను, నేనే ఒక దేవుడిగా మారాలన్న దుష్ట ఆలోచన కలిగింది, నాకు వివాహమయింది, బిడ్డ కావాలనే కోరిక ఉండేది. నేను నా భర్త ఎప్పుడు వాదించేకునేవారము ప్రేమ లేని మా బంధంలో ఎపుడు తిట్లు, దెబ్బలు, చిరాకు అశాంతి అనుభవించాను. ఏడు సంవత్సరాలు కనిపెట్టాను పిల్లలు కలుగలేదు. నా భర్త నన్ను కించపరచి దూషించేవాడు, నేను గర్భవతినని తెలియగా నా భర్త నన్ను వదిలి తెలియని దూరాలకు వెళ్ళిపోయాడు, ఒంటరిగా మిగిలిపోయాను. నాకు నా తల్లిదండ్రుల ప్రేమ లేదు, బాల్యం కూడ బాధతోనే గడిచింది. వివాహ జీవితంలో చేదు అనుభవాలు ఎదురయ్యాయి. రోజు యోగా సెంటరుకు వెళ్ళి యోగా చేసేదాన్ని ఒక మహర్షి నన్ను చూచి అమ్మా, నీలో ఏదో పెద్ద సమస్య ఉంది నీ సమస్య సమసిపోవాలంటే క్రైస్తవమతంలో దైవజనులను కలిసి యేసు నామంలో ప్రార్థన చేయించుకో అని హెచ్చరించాడు. ఒంటరి జీవితంలో అనేక సమస్యలు ఆవరించగా అశాంతితో ఉన్న నేను చర్చికి వెళ్ళాను.

వారంతా ఆప్యాయంగా ఆహ్వానించి నాపై చేతులుంచి యేసు రక్తమే జయము, యేసునకే స్తుతి, ఆయన నామమునకే విజయం అని పలికారు. భయంకరమైన దుష్ట శక్తులు నిన్ను ఆవరించాయి, బలమైన ప్రార్థనలు కావాలని వారంతా ప్రార్థనలు చేశారు కొన్ని రోజులు ఉపవాస ప్రార్థన ఫలితంగా నాలో దాగిన దయ్యపు శక్తులు అరుస్తూ వదిలిపోయాయి. ఆ దైవజనుడు నీటిని తీసుకొని ప్రార్థించి నాపై చల్లాడు. నాలో దాగిన దయ్యాలన్ని పారిపోయాయి. ఆ దైవజనుడు చెప్పినదేమనగా అమ్మా, నళిని నీ నిర్లక్ష్యం వలన చెడు అలవాట్ల వల్ల దుష్ట శక్తులను ఆహ్వానించి నీలో ఉంచుకున్నావు, అవే నిన్ను బాధించాయి. నీవే యేసు నామంలో ప్రార్థించుకో, అవి నీ దరికి రావు అని ప్రార్థించే విధానం నేర్పించారు. నేను పాపస్థితిని క్రీస్తు దగ్గర ఒప్పుకొని పశ్చాత్తాపం చెంది రక్షణ పొందాను. ఆ క్రీస్తు నన్ను క్షమించి తన బిడ్డగా చేసుకున్నాడు, క్రైస్తవ సహవాసంలో బాప్తిస్మం తీసుకొని సంఘంలో చేరి క్రీస్తు విశ్వాసిగా మారాను. పరిశుద్ధ దేవుడు నాలోకి రాగా నావలె దురాత్మలు పట్టిన వారి కొరకు ప్రార్థిస్తున్నాను. నా కొరకు, కుటుంబం కొరకు ప్రార్థించండి. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.

# 22. క్రీస్తు ప్రతి అవసరాన్ని ఆయన ఐశ్వర్యం చొప్పున తీర్చగలడని నా జీవితమే సాక్ష్యం.

**జార్జి గారు, ఎర్నాకులము**

**తల్లి ఒకనిని ఆదరించునట్లు నేను మిమ్ములను ఆదరించెదను.**
**- యెష 66:13**

**పరిచయము :** క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. నా బాల్యంలో 18 నెలల బిడ్డగా నుండగా నా తల్లి మరణించింది. నా పెంపకాన్ని అమ్మమ్మకు అప్పగించి నాన్న రెండవ వివాహము చేసికున్నారు. చాలా శ్రద్ధగా చదువు కున్నాను. బాల్యంలో మరణావస్థ నుండి అమ్మమ్మ ప్రార్థనల ద్వారా రక్షింపబడ్డాను. అస్సాంలోనే ఉద్యోగిగా స్థిరపడ్డాను. అమ్మమ్మ మంచి ఉ జ్జీవంతో ఆరాధించే పెంతుకోస్తు సంఘస్తురాలు. నన్ను కూడా అక్కడే చేరమన్నది. కొందరు తెల్ల బట్టలు ధరించి బాగా కేకలు వేస్తూ ఆరాధించేవారు. అంతగా పట్టించుకోలేదు. అస్సాము నుండి బొంబాయి చేరాను. లోకాశలు ఎక్కువయ్యాయి. పతనమయ్యే రీతిగా త్రాగుడు మొదలగు దురభ్యాసాలకులోనై ఉద్యోగం పోగొట్టుకున్నాను. తినుటకు కూడా ఏమీ ఉండేది కాదు. చనిపోవాలని భావించాను. మెరీనా బీచ్ తీరానికి చేరాను. ఆక్షణంలో బాల్యంలో నమ్మిన క్రీస్తు జ్ఞాపకమునకు వచ్చారు. ఆయన ప్రేమిస్తారని నమ్మాను. ఆ క్షణంలో దారిలో 100 రూపాయలనోటు దొరికింది. దేవుడే సమకూర్చాడని తలంచాను. వెంటనే ప్రార్థించాను. ప్రభువా నన్ను దయతో క్షమించు అని ఏడ్చాను. నా పాపాలకై కఠినంగా శిక్షిస్తాడని చాలా భయపడ్డాను. నా పాపాలన్నీ వరసగా జ్ఞాపకమొచ్చాయి. ప్రభువు దయ గలవాడు నన్ను క్షమించి తన మెల్లని స్వరంతో నాతో మాట్లాడారు. నీ పాపాలు జ్ఞాపకం చేసికొనను ఆ తీయని మృదుమధుర స్వరము విను ధన్యతకై స్తుతించాను.

ఆయన నా పాపాలన్ని తన రక్తంలో కడిగి శుభ్రపరిచానన్నారు. ఏదో చేయాలనే తపన కల్గింది. బైబిలు చదివి ప్రార్థించుటలో క్రమము పాటించారు. సి.ఎస్.ఐ. చర్చివారు. నన్ను వేదాంత విద్యకై పంపి పాస్టరుగా

మార్చారు. చాలా గౌరవంగా జీవించుట కారంభించాను. రెండవసారి ప్రభువు సన్నిధి తాకాలని కోరారు. గ్రుడ్డివానికి చూపు కూడా చెట్లువలె కనబడిన స్థితిలో రెండవసారి ముట్టారు కదా! నా గుండెలో వ్యాధి ఆరంభమయింది. నాలుగు బ్లాకులున్నాయని బైపాస్ ఆపరేషన్ చేసారు. 41/2 లక్షలు డబ్బు ఖర్చయింది. నా పడకపై సగపాలు మరణ స్థితిలో నుండి పోయాను. నా ఆపరేషన్ జరుగుటకు ముందుగా ఒక దర్శనమును చూచాను పెద్ద ఆకారంలో స్టేజిమీద క్రీస్తు తన అనుచరులతో తెల్లని వస్త్రాలు ధరించి కన్పించారు. నేను చాలా బలహీన స్థితిలో నుండగా ఒక స్థంభమును ఆనుకొని కూర్చునివున్నాను. ఆరాధన సమయంలో తలపై నీరు ప్రవహించ సాగింది. విశ్వాసులంతా చాలా ఆనందంగా నుండుట గమనించాను. నన్ను తట్టిలేపి, నీవు పాస్టరుగారివే కదా! అని అడిగారు. నన్ను పెద్ద పాస్టరు గారి వద్దకు తీసికొని వెళ్ళారు. నా హృదయములో ఉన్నదంతా ఆయనతో చెప్పుకున్నాను. రెండు చేతులు నా తలపై ఉంచారు. నేను కంపించసాగాను. నాకు నీటి బాప్తీస్మము ఎర్నాకులంలో కావాలన్నారు. గతంలో సి.ఎన్.ఎస్. చర్చిలో చిలకరింపు నిర్ధారణ చేసి కొన్నాను. గాని నీటి బాప్తీస్మములో శక్తి గలదన్నారు. నాకు బాప్తీస్మమిచ్చిన దైవ జనుని పేరు జోసెఫ్ కుట్టీగారు. ఆయన ముఖం చాలా ప్రకాశిస్తూ ఉంది. ఎంతో ప్రశాంతంగా ఉన్నారు. నా పేరు చెప్పి ప్రార్థించారు. సంఘము వారంతా ప్రార్థించారు. దైవ సేవకులంతా తెల్లని వస్త్రాలలో గొప్ప విశ్వాసులు కనిపించారు. ఎవరో నా భుజములు తట్టి నట్లు భావించాను. ఫాదర్ జార్జి గారు, వూపిరి గట్టిగా పీల్చండి అన్నారు. నా శరీరంలో మిషన్లన్నీ తీసి వేసారు. 6నెలలు పూర్తిగా బెడ్ రెస్టు కావాలన్నారు.

ప్రార్థన ఆసక్తితో చేసినందున 6 నెలల రెస్ట్ బదులుగా 3 నెలలలోనే సంపూర్ణ స్వస్థత లభించింది. నా కుమారుడు కూడా పెంతెకోస్తు సభ్యుడిగా నుండి బెహరిన్‌లో నీటి బాప్తీస్మం తీసికొన్నాడు. నన్ను మద్రాసు వెళ్ళమన్నాడు. నా భార్య కూడా నాకు కల్గిన అద్భుత స్వస్థతను బట్టి సంపూర్ణ సమర్పణతో ఖరీదైన వస్త్రాలు తీసివేసి ఆభరణాలన్నీ విసర్జించింది. నేను ఏకాగ్రతలో ప్రార్థించగా నా నోట అస్పష్టమైన మాటలు వెలువడ్డాయి. ఒక్క

సంవత్సరంగా యీ అనుభవం కొనసాగింది. జోసెఫ్ పాస్టర్ గారిని సంప్రదించాను. పరిశుద్ధాత్మ శక్తిలో ధైర్యంగా బిగ్గరగా క్రీస్తు గూర్చి ప్రకటించాలని తెలియజేసారు. కేరళలో అనేక స్థలాలలో కన్వెన్షన్ల లో నా స్వీయ సాక్ష్యాన్ని వివరించాను.

ఒకసారి స్నానాల గదిలో స్నానం చేసి వచ్చే సమయంలో పడి పోయాను. నా తలరాతికి తగిలింది. తలవెనుక చాలా పెద్ద గాయమయింది. నా ఎముక విరిగి తీవ్రంగా రక్తస్రావమయింది. రెండు చేతులను తలపై పెట్టి నొక్కాను. యేసు నామంలో కన్నీటిలో ప్రార్థించాను. అద్భుతంగా ప్రభువు నాకు నెమ్మదినిచ్చారు. జోసెఫ్ పాస్టర్ గారి ప్రార్థన శక్తిగలది నీతి మంతుల ప్రార్థన బహుశక్తి గలదని యాకోబు పత్రికలో తెల్పారు. కదా! అది జ్ఞాపకమునకు వచ్చింది. స్థానికంగా నున్న విశ్వాసులు ఎంతో ఆదరించారు. యేసు నామంలో గొప్ప ప్రభావము కలదు గనక ఉపవాస ప్రార్థన ద్వారా పూర్తి స్వస్థత లభించింది. మనలను బట్టి ప్రతిది ఆశీర్వాదించబడుతుందని గ్రహించాను. తిరు వళైవ్ కన్వెన్షన్ సిలోన్ పెంతెకోస్తు వారు సేవలోనున్నారు. ఆ సంస్థలో పని చేస్తే గొప్ప ఆశీర్వాదాలుంటాయని ప్రభువు బయలు పర్చారు. దేవునితో గడిపిన సమయము ఎంతో మధురమైన అనుభవముగా భావిస్తాను ఎన్నో శ్రమలు శోధనలు రోగాలు వెన్నంటే బోధించిననూ క్రీస్తుద్వారా అద్భుత స్వస్థతను విడుదలను పొందాను. క్రైస్తవ కుటుంబంలోనే పుట్టి ముంబాయిలో లోకంతో రాజీ పడి దిగజారిన స్థితిలో నన్ను క్రీస్తు వెదకి రక్షించారు. అనేక ఆత్మలకు సేద తీర్చునట్లు అద్భుతాలు చవిచూచుటకు ఆయన కట్టడలు నేర్చుకొనుటకు శ్రమనొందాను. క్రీస్తు నాకు తోడు గానుండిన రీతిగా మీతో ఉండుగాక ఆమెన్.

# 23. చిరిగిన వ్యర్థ జీవితాన్ని మార్చి తన బిడ్డగా చేసుకున్న నా రక్షకుడైన యేసుకు సాక్షిగా జీవిస్తున్నాను.

**రాజేష్ నాంపల్లి, సామర్లకోట**

**యెహోవాను ఆశ్రయించు నరుడు ధన్యుడు. కీర్తన 34:8**

**పరిచయం :** ప్రభువు నామంలో మీకు శుభములు క్రీస్తును నమ్ముకొని ఆయన కొరకు సాక్షిగా జీవిస్తూ ఆనందిస్తున్నాను. చాలా మంది మత మార్పిడి చేస్తున్నారని అంటారు. డబ్బులిచ్చి మతం మార్పిడి చేయుట సరికాదని నా నమ్మకము. రాజ్యాంగంలో మత స్వాతంత్ర్యం పాటించుట హక్కు గనుక మనస్సు మార్చుకొని నిజమైన దేవుని కనుగొనుట మారుమనస్సు పొందుట అనేది నా సాక్ష్యం. ఆ దేవుని ఇష్టపడ్డాను సాక్షిగా జీవిస్తున్నాను. నా అనుభవాలు చదువరులకు ఆశీర్వాదకరంగా ఉండాలని నా ప్రార్థన మా తల్లిదండ్రులతో నేను నివసించిన గ్రామము తూర్పు గోదావరి జిల్లా సుత్తిపాడు దగ్గర ఉత్తర గంజి అనే గ్రామము. మా అమ్మమ్మ గారి ఊరు కాకినాడ దగ్గర సామర్లకోట.

ఆ ప్రాంతంలో రాడికల్స్ ఉండేవారు నేను కూడ చిన్నతనం నుండి ఆ వాతావరణంలో జీవిస్తూ అనేక దురభ్యాసాలకు గురై పోయాను. రోజు గొడవలు, కొట్టుకొనుట వల్ల శాంతి కొల్పోయేవాడిని. మా నాన్న గారికి 5 ఎకరాల పొలం ఉండేది. అదే ఆ రోజుల్లో చాలా గొప్ప గనుక చాలా ధనవంతులమే అతిశయము నాలో ఉండేది. అందువల్ల ఇతరులను చిన్న చూపు చూచేవాడిని. నేను గ్యాంగు లీడర్నన్న ఆలోచనతో ఇతరులను కొట్టి బాధిస్తుండేవాడిని. చెడు అలవాట్లకు బానిసనయ్యాను. మత్తు మందు ప్రభావం వల్ల ఇతరులను కొట్టి హింసించుట ద్వారా జైలుకు తరచుగా వెళ్ళేవాడిని. డబ్బులుండుట వల్ల జైలులో చేరగానే బెయిలుతో విడిపించే వారు. నేను ఇంటికి పెద్దవాడిని గనుక పెద్దా అని ప్రేమతో పిలిచే వారు. కులము గూర్చి తగాదాలు పల్లెటూరులో ఎక్కువగా ఉండేవి. సాతాను ఆధీనంలో ఉండి భ్రష్టుడుగా జీవించాను.

ఒక రోజు క్రైస్తవుల మత గురువు పాస్టర్‌గారిపై దాడిచేసి బాధపెట్టాను. ఆ తరువాత రోజు సామర్లకోట జూనియర్ కాలేజి విధ్యార్థులు పాతిక మంది నాపై దాడి చేశారు. పాస్టరును బాధించినందుకే ఈ స్థితి కల్గిందనుకున్నాను. ముఖ్యంగా క్రిస్టమస్ వాచ్‌నైట్ సర్వీస్ సమయాల్లో చర్చిలపై దాడిచేస్తూ తాగి వచ్చి దుర్భాషలాడి ఆ వాతావరణాన్ని చెడగొట్టేవాడిని. ఒకసారి ఒక స్త్రీ నాపై కేసు పెట్టింది. పోలీసువాళ్ళు జైలుకు తీసుకెళ్ళారు. అక్కడ ఒక పోలీసు చాలా దురుసుగా ప్రవర్తించాడు. అతనిని తరువాత పిలిచి దాడి చేయతలచాను. పోలీసులపై దాడి చేయుట తగదని చెప్పినా లక్ష్యపెట్టలేదు. నాకు సమీపంగా ఉన్న కాకినాడ, సామర్లకోట, పత్తిపాడులలో ఉంచి చివరకు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఏ జైలులోనైన నా తల్లిదండ్రులు నాకు బెయిలు ఇప్పించుట పరిపాటి. అయితే నాతో జైలులో ఉన్నవారు నన్ను ప్రశ్నించారు నీవు కొద్ది బట్టలు తెచ్చుకున్నావేమి? నా తల్లిదండ్రులు గొప్పవారు నాకు బేయిలు ఇప్పించగలరనే ధీమాలో ఉన్నాను. 354వ సెక్షనులో జైలులో పెట్టిన వ్యక్తులు కనీసం 14 రోజులు జైలులో ఉండాలి. నేను ఆశతో కనిపెట్టిననూ నా తల్లిదండ్రులు నాదగ్గరకు రాలేదు. నా అనుభవాన్ని బట్టి సబ్ జైలులో భోజన పద్దతులు సెంట్రల్ జైలులో భోజన పద్ధతులు భిన్నంగా ఉంటాయని అర్థమయింది. చిన్న జైలులో టీ ఇచ్చి టిఫిన్ పెట్టేవారు 11 గంటలకు టీతో పాటు భోజనముండేది. మరలా 3 గంటలకు టీ ఇచ్చి 5 గంటలకు భోజనం పెట్టేవారు. నాన్న అమ్మ వచ్చి బెయిలు ఇచ్చి రక్షించేవారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చాలా కఠినంగా పనులు చేయించారు. బెయిలు రాలేదు అనే బాధతో పాటు రోజు 5 గంటలకు లేవాలి, ఒక గంట యోగా చేయాలి. తల మీద బరువు పెట్టి ఇసుక మోయించేవారు. నాకు మాత్రమే ఆ పని చెప్పేవారు నాకు దుమ్ము పడేది కాదు. ఎలర్జి ఉండేది. మేముండే గదులు 50 ఉంటాయి. విపరీతమైన దగ్గు వచ్చేది. నిద్ర ఉండేది కాదు, నీరసంగా ఉండేది చాలా క్షీణించి పోయాను. ఆహారము, నిద్ర చాలలేదు. నా ఆకారం మారిపోయింది. అద్దంలో చూస్తే నన్ను నేను గుర్తుపట్టలేక పోయాను. విపరీతమైన దగ్గు వల్ల రక్తం పడేది. నాకు పెద్ద జబ్బు వచ్చిందని తలంచాను. 10వ రోజు నా స్నేహితులు నన్ను చూడటానికి రాజమండ్రి

వచ్చారు. అమ్మ నాన్న రాలేదా అని అడిగాను ఎపుడు వచ్చేవారు రాలేదా అని బాధతో అడిగాను.

మీ అమ్మ నాన్న నీ పరిస్థితికి చాలా ఏడుస్తున్నారు. చాలా సార్లు జైలుకు వెళ్లు రీతిని బట్టి నలుగురిలో అవమానంగా భావిస్తున్నారు. పరువు పోయిన దు:ఖంలో ఉన్నారు. నీవు జైలులోనే ఉంటే మంచి బుద్ధి వస్తుందని తలస్తున్నారు. నీవు దూరంగా ఉంటే గొడవలు తగ్గి అందరు ప్రశాంతంగా ఉంటారు కద అని చెప్పారు. ఆ మాటలు నన్ను మరింత బాధ పెట్టాయి. నాలో స్వ పరీక్ష ఆరంభమయింది. నేను దుర్మార్గుడిగా జీవిస్తున్నానా అని దు:ఖించాను. నా జైలు జీవితం 14 రోజులు ముగిసింది. నాతో వచ్చిన వారికి 14 రోజులలో విడుదల కల్గింది. అమ్మ నాన్నా వచ్చారు. నాకు బెయిలు లభిస్తుందని ఆశించగా దానికి బదులు 4 జతల బట్టలిచ్చారు. నీవు ఇక్కడే ఉండాలంటా ఇవి వాడుకో అని చెప్పి వెళ్ళిపోవు చుండగా అమ్మా నేను నిజంగా మారిపోతాను బయటకు తీసుకెళ్ళండి అని ప్రాధేయపడ్డాను. ఇంత బలహీనమయ్యావు ఇక్కడే చనిపోతావనిపిస్తుందిరా అని అమ్మ భోరున ఏడ్చింది. తరువాత కొన్ని రోజులు భారంగా గడిచాయి. చాలా బలహీనమయ్యి చిక్కిపోయాను. అమ్మ చెప్పినట్లు జైలులోనే మరణం వస్తుందని అనిపించింది. నేను మరణించినా నా కొరకు ఏడ్చేవారు లేరని హృదయం కఠినం చేసుకున్నాను. ఈ రీతిగా 23 రోజులు జైలులో జీవితం కొనసాగింది.

నా జీవితంలో క్రీస్తు పరిచయమగుట : నేను ఉన్న జైలు గదులు 50 ఉంటాయి. చివరి మూడు రూములలో హత్య నేరంతో జైలు చేరిన ముగ్గురు వ్యక్తులు దైవ సేవకుని బోధ ద్వారా క్రీస్తును నమ్మిన వారని వారు క్రీస్తు నామంలో ప్రార్థించుకొనుట ప్రథమంగా గమనించాను. ఆసక్తితో వారి దగ్గరకు వెళ్ళాను వారు మనసు విప్పి ప్రార్థించుట నాకు వింతగా తోచింది. నేను వారిని సమీపించి వారితో పాటు కళ్ళు మూసుకున్నాను. తెలియకుండా కన్నీరు ప్రవహించసాగింది నాలో నేను ప్రార్థించుకున్నాను. నేను చెప్పుచున్న అనుభవాలు యధార్థమైనవి. క్రీస్తు నా ముందు నిలిచి నా చేత పలికిస్తున్న అనుభూతి కల్గిఉన్నాను. క్రీస్తును నమ్ముకొని క్రమంగా ప్రార్థించుచున్న ముగ్గురి ప్రార్థనా జీవితం ద్వారా నా ఆత్మీయ నేత్రాలు తెరవబడి క్రీస్తు

అపార శక్తిని గుర్తించే అవకాశం కల్గించింది. నాకు ప్రార్థించుట తెలియదు. ముగ్గురి ప్రార్థన కొంచెం అర్థమయింది. నేను ఒకే మాట అడిగాను ప్రభువా నన్ను ప్రేమించేవారెవరు లేరు. అందరు నన్ను వదిలిపెట్టి దూరమయ్యారు. కుక్క వంటి హీనమైన జీవితం నాకు వద్దు నేను మరణిస్తే ఏడువడానికి ఒక్కరైనా ఉండాలి. నేను నా చెడు అలవాట్లన్ని వదిలివేస్తాను ప్రభువా అని ప్రార్థించాను. ఆ ఒక్క కోరిక కోరి ప్రశాంతంగా నిద్ర పోయాను. నా పడక నుండి లేచే సరికి వింతైన ప్రశాంతత లభించింది. యధావిధిగా పనిలో లీనమయ్యాను. ఆ రాత్రి 8 గంటలకు నన్ను పేరు పెట్టి పిలిచారు రాజేష్ నిన్ను పిలుస్తున్నారని చెప్పగా సెంట్రీలు నీకు బెయిల్ మంజూరయింది నీవు విడుదల అయ్యావన్న వార్త తెల్పారు. రాత్రి సమయంలో బెయిలు మంజూరగుట అసాధ్యము. గతంలో నీవు దాడి చేసావు గనుక నిన్ను చంపుటకే ప్రయత్నించుచున్నారని నన్ను నిరుత్సాహపరిచారు. ఈ రాత్రి వెళ్ళుట క్షేమకరం కాదు ఉదయాన్నే వెళ్లు అన్నారు. నా కొరకు అమ్మ, నాన్న, మామయ్య వస్తారని చూచాను. ఎవరు రాలేదు. ఎవరు నాకు బెయిలు ఇచ్చే ప్రయత్నం చేయలేదు గాని స్వంతంగా లభించిన బైయిలు చూచి ఆనందం కల్గింది. గత రాత్రి ప్రార్థించి నందుకు క్రీస్తు నాపై కనికరం చూపారని నమ్మాను. బెయిలు వచ్చి ప్రాసెస్ అయ్యేసరికి రాత్రి 10 గంటలు అయింది. మఫ్టిలో పోలీసులు కనిపెట్టుకొని ఉన్నారు. వారు నన్ను బయటకు తెచ్చారు. నీవు ఏ నేరం చేసి ఇక్కడికి వచ్చావు అని అడిగారు? వారు నన్ను బండి ఎక్కమన్నారు శవముగా పాడె ఎక్కిన భావన కల్గింది. నన్ను ఎన్‌కౌంటర్ చేసి చంపదలిచారా? నన్ను విడిపించుటకు తల్లిదండ్రులు, మామయ్య, స్నేహితులు రాలేదు. నేను వారికి అవసరం లేని స్తితిలో నేను మరణించినా పర్వాలేదనిపించింది. నా దగ్గర డబ్బులు ఆశించిన పోలిసులు ఎలాగు వెళ్ళిపోతున్నావు నాకు డబ్బులిస్తావా అని అడిగారు. నా దగ్గర లేవు అన్నాను. నీకు తెలిసిన వారికి ఫోను చేసి డబ్బు తెప్పించుకో అన్నారు. రాజమండ్రిలో ఉన్న నా స్నేహితునితో ఫోను మాట్లడగా నా దగ్గరకు వచ్చి 500 ఇచ్చాడు. పోలిసులకు 200 ఇచ్చి 300 రూపాయలతో కాకినాడ చేరాను. నన్ను చూచి ఆనందించ లేదుగాని ఏరా పారిపోయి వచ్చావా? మాకుకూడ జైలు తప్పదా మరలా పోయి చేరు అన్నారు. అమ్మ, నాన్న లాయరులను సంప్రదించగా మేము బెయిలు ఇచ్చే ప్రయత్నం చేయ

లేదన్నారు. నలుగురము జడ్జి దగ్గరకు చేరాము నా పేరు రాజేష్ గనుక మరొక రాజేష్‌కు బెయిలు వస్తే నా పేరు చెప్పారా అని భ్రమ కలిగింది. విశదంగా తెలుసుకొనుటకు లాయరు గారు లోపలికి వెళ్ళారు. ఆయన కోపం గల జడ్జిగారు కోర్టుకు హాజరు కానందున 28 మందిని జైలు పాలు చేశాడు. రాజేష్‌ను జైలుపాలు చేయాలన్నాడు. పోలీసులు బాధ్యత వహించలేదు. 14వ రోజు వచ్చియుండినచో బెయిలు లభించేది అవకాశం పోలీసులు ఇవ్వనందున నా స్వంత రిస్కుతో బెయిల్ మంజూరు చేస్తున్నాను అని గొప్ప మనస్సు కనబరిచారు. దేవుడు నా ప్రార్థన ఆలకించి చేసిన మొదటి అద్భుతము. బెయిలు పేపర్లపై ఇద్దరి సంతకం ఉండాలి. ఆఫీసరు సర్టిఫై చేయాలి. అది తీసుకొని లాయరు దగ్గర 20 వేలు చెల్లిస్తే బెయిల్ వస్తుంది. ఈ పద్ధతిలో ఏ లోపం ఉన్న బెయిల్ రాదు. గతంలో మా తల్లిదండ్రులు ఈరీతిగా శ్రమించారని అర్థమయింది. ఇట్టి పరిస్థితిలో నా కొరకు బాధ్యత తీసుకొనువారెవరు లేకపోయినా బెయిల్ లభించింది. దేవుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసారు. జడ్జిగారికి కృతజ్ఞతలు తెలిపాను. నా కోసం వ్యక్తిగత బాధ్యత తీసుకున్నారు. నేను పారిపోతే ఆయన బాధ్యత వహించవల్సి వచ్చేది కద. నేను ప్రార్థించిన 24 గంటలలో ఒక అవకాశం ఇవ్వండి నా జీవితాన్ని మార్చుకుంటానని అడిగాను. త్రాగుడుకు బానిసై అనేకులను బాధించిన క్రూరుడను. నా అభ్యర్థన ఆలకించిన ప్రేమామూర్తి క్రీస్తు నన్ను మన్నించాడు 24 గంటలలో ప్రభువు జవాబిచ్చాడు. అమ్మ నాన్న బెయిలు ప్రయత్నిస్తే దానిలో గొప్పతనమేమి లేదు. దేవుడు సూటిగా మాట్లాడి నాకు జవాబునిచ్చిన అనుభవం కల్గింది. జడ్జిగారి సహాయం పొందిన రీతి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అద్భుతమని నమ్మాను. క్రీస్తు జవాబు ఇచ్చే దేవుడని నమ్మాను. ఈ అనుభవం జరిగి 12 సంవత్సరాలు దాటింది. నాలో త్రాగుడు అలవాటు, చెడు అలవాట్లు పోయాయి. నన్ను మార్చిన ప్రభువును వెంబడిస్తున్నాను.

**కొత్త ఉద్యోగము లభించుట :**

ప్రభువు దయ నాపై ఉన్నందున నాకు మంచి ఉద్యోగం లభించింది. సంపాదన కూడ సమృద్ధిగా ఉండగా యస్సి సభ్యులను ఎక్కువగా చేర్చి ఒక గుంపును తయారు చేస్తున్నానన్న అనుమానంతో నా ఉద్యోగం తీసివేసారు.

ప్రభువు మరొక ఉద్యోగం దయచేసాడు. బట్టల వ్యాపారం ప్రారంభించాను. 50 మంది పనివారు పని చేస్తూ జీతం పొందేవారు. మరొక 100 మందికి ఉపాధి దొరికే అవకాశం లభించింది. సవ్యంగా కొనసాగే వ్యాపారంలో అవాంతరాలు వచ్చాయి. లోను రూపంగా 26 లక్షలు 14 లక్షల బంగారు నగలు అమ్మి పెద్దగా వ్యాపారం ఆరంభించాను. చాలా బాగా కొనసాగింది. అందులో పని చేయువారికి లాభం లభించగా ఆనందించేవారు. ఆ బ్యాంకు మేనేజరుకు లంచం ఇవ్వలేదని 6 నెలలు కట్టలేదని నా ఆస్తిని వేలం వేసారు మొత్తం కంపనీ కూలిపోయింది. బ్యాంకువారు స్వాధీనం చేసుకున్నారు. అది 2017వ సం॥ గవర్నమెంటు బ్యాంకు మోసం చేయరని నమ్మాను. వేలం వేయు స్థితి తప్పాలంటే కొంత పెద్ద అమౌంటు కట్టాలి గనుక సొమ్ము నాకు అందలేదు. స్నేహితులు కొంత సొమ్ము చెక్కులిచ్చారు. నన్ను నష్టపరచిన ఆఫీసరు తిరస్కరించాడు. నేను చాలా కృంగిపోయాను, నిరాశ ఆవరించింది. నేను బ్రతుకుట వ్యర్థమే అని తోచింది. ఆత్మహత్య చేసుకోదలిచాను. నా వల్ల పరువు పోయింది నేను చనిపోతే మీరు పరువుగా బ్రతుకవచ్చు సందేశం పంపాను. భార్య చాలా సార్లు ఫోన్ చేసింది. ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారని అడిగింది. మనం కట్టవల్సిన సొమ్ము కట్టాము సమస్యలన్ని పరిష్కార మవుతున్నాయి. అప్పు తీరికగా తీర్చుకోవచ్చు మీరు ప్రశాంతంగా ఇంటికి రండి పిల్లలు చాలా బెంగతో ఉన్నారని మాట్లాడింది. బ్యాంకు మేనేజరు బదిలీ పెట్టుకొని వెళ్ళిపోయాడు. పరిస్థితులు ప్రభువు చక్కపరిచాడు. నన్ను నా కుటుంబాన్ని నిలబెట్టారు. ఆయన చేసిన ఉపకారాలకు రక్షణ పాత్రను చేత పట్టుకొని కృతజ్ఞత అర్పించగలను. ప్రతి చోట సాక్షిగా జీవించదలిచాను. గతంలో స్వామిగారిపై జరిపిన దాడుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి అట్టి దౌర్జన్యాన్ని ఖండిస్తూ ఆ పోరాటానికి కొందరు నాకు సహకరించగా 9 మందితో ఆరంభమయి లక్షల సంఖ్యగా మారాము. దళితులు క్రైస్తవులుగా మారరాదనే పంతంలో ఉంటున్నారు. ముగింపుగా నాకీ అనుభవాలు కోర్టు కేసులు, జైలు శిక్ష వ్యాపార నష్టాలు గ్రహించే అనుభవం ప్రభువు నేర్పారు. బాధలో మనుష్యులు ఆదుకోలేరని నా 39 సంవత్సరాల వయసులో 90 సంవత్సరాల అనుభవం పొందాను. అవినీతిని ఖండించే ధైర్యమిచ్చారు. క్రీస్తులో ఆనందించే తరుణమిచ్చారు. గతంలో పోలీసువారినే దాడి చేసే తెగింపు గల అనుభవం ఉండేది. ప్రాణ భయం

నాలో లేకుండా ఉండాలని ముందే సిద్ధం చేసారు. వ్యాపారాలలో నష్టాలు, వ్యక్తుల మోసాలు అవమానం కల్గించే దుర్ఘటనలన్ని చవిచూచాను. వీటి ద్వారా మొండి ధైర్యాన్ని ప్రభువిచ్చారు. ప్రతి పనిలో సామర్థ్యం కల్గించారు. ఈ రోజుల్లో అందరికి నా జీవిత సాక్ష్యాన్ని వివరించాలని ఆహ్వానించిన వారి మందిరాలకు వెళ్ళి ప్రకటించి ఆనందిస్తున్నాను. ఉత్తర గంజిలో బాల్యం గడిపాను. భయంకర వ్యసనాలకు బానిసనై తల్లిదండ్రులకు అవమాన భారంతో విసిగిపోయే స్థితి కల్గించి ఎందరినో కొట్టి బాధించి, త్రాగుడు వ్యసనాలలో గొడవలో చిక్కుకొని జైలుపాలయ్యాను.

అట్టి జిగట గల ఊబిలో నుండి పైకి లేవనెత్తి బండపై నా అడుగులు స్థిరపరచి కొత్త గీతాన్ని సాక్ష్యాన్ని నా నోట ఉంచిన నా రక్షకుడు నా ప్రాణ ప్రియుడు ఆయన ప్రేమించు అర్హత పొందిన నేను ధన్యుడను. అనేకులకు ఉపకారిగా నన్ను మార్చారు. నా పరిచర్య శక్తివంతమైనదని ప్రముఖుల ప్రశంశల నందుకుంటున్నాను. చిత్త శుద్ధితో చేసే పని ఏదైనా దేవుడు సఫలతనిస్తాడు. 2006 సంవత్సర కాలంలో నా పేరు 3 ఊర్లలో పోలీసు స్టేషన్లలో నమోదు చేయబడుట చూడగలరు. బైబిలులో సౌలు రాజు తరుమగా దావీదు ప్రాణభయంతో పారిపోయి తన అనుచరులు ఆకలి, నష్టం, బాధలను గ్రహించే నేర్పు పొంది వారికి తన గీతాల ఊరటనిచ్చాడు. నన్ను కష్టాలలో నుంచి మంచి తర్ఫీదును ఇచ్చారు. ఈ సాక్ష్యం మీ జీవితాలకు ఆత్మీయ మేల్కొలుపు ఇవ్వాలని నా ప్రార్థన. ఆమెన్.

# 24. సంతానం లేక చింతతో ఉండగా క్రీస్తు నాకు బిడ్డలను ఇచ్చి ఆయనను సేవించే ధన్యత ఇచ్చారు.

**శాంతి మాల, విజయవాడ**

**"కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన ఇచ్చు బహుమానము." - కీర్తన 127:3**

**పరిచయం:** ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు శాంతి మాల హిందూ సాంప్రదాయులలో చాలా కాలం గడిచింది. చాల సంవత్సరాలు క్రైస్తవుల దేవుడిని తెలియని స్థితిలో ఉన్నాను. వివాహం అయిన 7 సంవత్సరాల తరువాత సంతాన హీనురాలనై గొడ్రాలుగా బాధతో చింతించేదానను. క్రైస్తవ స్నేహితులు నన్ను చేరి క్రీస్తును నమ్ముకో ఆ దేవుడే సంతానమిస్తారని చెప్పారు. అన్ని దేవతలకు మొక్కి పూజించినా జవాబు రాలేదు. క్రీస్తును నమ్మి చూస్తానని ప్రార్థించాను. ఆ దయగల క్రీస్తు నా మొఱను ఆలకించి దర్శనమిచ్చారు. నాకు ఎలా సంబోధించాలో తెలియక నమస్కారమని చెప్పాను. తెల్ల వస్త్రములతో వెలుగులో కనిపించారు. "అమ్మా, నీకు ఏమి కావాలి? అని అడిగారు. నీ దర్శనం కావాలి అన్నాను. నీకు బిడ్డలనిస్తానని వాగ్దానం చేసారు. నా వైద్య పరీక్షలలో నాకు బిడ్డలు కలిగే అవకాశం లేదమ్మా, ఒకవేళ కలిగినా బ్రతికే అవకాశం లేదని తెలిపారు. దేవునికి అసాధ్యమైనదేదైనా కలదా? అసాధ్యాలను సుసాధ్యం చేయు ఆ ప్రభువు ఆరోగ్యకరమైన ముగ్గురు బిడ్డలను ఇచ్చి దీవించి చెప్పిన వాగ్దానము నా పట్ల నెరవేర్చారు. హల్లెలూయా. నేను స్వయంగా నా సంతానాన్ని ఎత్తుకొని పెంచుకున్నాను. వారు దేవుడిచ్చిన బిడ్డలు మాకు ఆత్మీయ తండ్రి ఎలియాజరు పాస్టరు గారు వాక్యం ద్వారా సాక్ష్యం ద్వారా చాలా బలపడ్డాను. నిజంగా దేవునిని నమ్ముకుంటే వారి జీవితాలలో అద్భుతాలు చూస్తారు. క్రీస్తును నమ్మిన తరువాత చాలా శ్రమలు, శోధనలు, బాధలు ఎదుర్కొన్నాము. మమ్ములను దేవుని సేవ చేయమని



పిలిచారు. భోజనానికి బియ్యం కూడ లేనపుడు నా భర్త దేవునితో నిబంధన చేసుకున్నాడు. భార్యకు ఏదైనా సహాయం లభిస్తే ఉద్యోగం మానివేసి నీ సేవ చేస్తాను. ఆ తరువాత ఉదయం ఒకరు పావు మూట బియ్యం తెచ్చి ఇచ్చారు ప్రభువు ఇమ్మని చెప్పారు. ఆయన మాటకు లోబడి మీకు ఈ బియ్యంనందిస్తున్నాము అన్నారు. దేవుడు అవసరాలు తీర్చువాడు. ఆ బియ్యం తీసుకొని నేను నాభర్త కన్నీరు కార్చాము. 24 గంటలలో మా ప్రార్థన విని జవాబిచ్చారు. నా భర్తకు గుండె జబ్బు వచ్చింది. పదవి విరమణ చేసి సేవకు సిద్ధమయ్యాము. ఎన్నో దర్శనాలు కలలు వాక్యం ద్వారా మాట్లాడి ఆత్మీయంగా ప్రభువు బలపర్చారు. నా భర్తకు అనారోగ్యం కలిగినపుడు ఎలియాజరు పాస్టరుగారు ప్రార్థించగా దర్శనంలో మరణ దూత చెట్టు నరకుట గొడ్డలి చేతిలో పట్టుకొనుట చూచారు. ప్రార్థనా శక్తితో మరణ దూతను ఓడించగా హిజ్కియా వలె 15 సం॥ ఆయుష్షును ఇచ్చి దీవించారు.

**నివాసము కృష్ణలంక వద్ద నిర్ణయము :**

ఆర్థికంగా చాలా దీన స్థితిలో ఉన్ననూ శాంతితో ఆనందంతో ఉండేవారము. కృష్ణలంకలో రౌడిగా ఉండే వ్యక్తి సమీపంలో నివసించేవారము. ఆక్కడే సేవ ఆరంభించాము. చాలా శోధనలు శ్రమలు ఎదుర్కొన్నాము. మాకు తెలిసిన వారు హేళనగా మాట్లాడేవారు.

మీరుండే దగ్గర రౌడి బ్రతుకనిస్తాడా? మీ దేవుడు నిద్రపోతున్నాడా? మాట్లాడే దేవుడా? అని అడిగేవారు. బస్సు ఎక్కి వెళ్ళుటకు డబ్బులుండేవి కాదు. నడచి వెళ్ళి సేవ చేసేవారము. ఒకే చీర కట్టుకొనేదానిని. ఒక స్త్రీ చీర బహుమతిగా ఇచ్చింది. అది 1978వ సం॥ ఆమె ప్రేమకు గుర్తుగా ఆ చీరను దాచి పెట్టాను దేవుని ప్రేమ కొరకు ఆయనను స్తుతిస్తునే ఉంటాము. మూర్ఖులైన ప్రజల మధ్య నన్ను కూడ వాడుకున్నారు. బాప్తిస్మం తరువాత నా భర్త పేరు మోషేగా మార్చారు. పాస్టరు ఎలియాజరుగారితో కలిసి ప్రార్థించి ఇళ్ళు దర్శించుటలో తోడుగా ఉండేవారు. అనేక అద్భుతాలు జరిగేవి రక్తం కక్కుకున్న స్త్రీ ప్రార్థన వలన స్వస్థత పొందింది. ఆ సమాజంలో చాలా మంది స్వస్థత పొందారు. సాతాను శక్తుల నుండి విడుదల పొందారు. అనేక గడ్డు సమస్యలలో విజయం సాధించారు. మా ద్వారా రక్షణ పొందినవారు సేవకులుగా తర్ఫీదు పొందేవారు మనుషులతో పోరాడి దేవుని

సహాయంతో బలమైన సేవ చేసాము. ఆ రోజులలో భక్తి స్వచ్ఛమైనది. గొప్ప అద్భుతాలు చూచాము. ఏమి వంట తినాలి ఏమి ధరించాలి అనే ధ్యాస ఉండేది కాదు. సేవ, ప్రార్థన రెండే ధ్యాస ఉండేది. ప్రభువును ప్రేమించి ఆయన గురించి ప్రకటించాలన్న తపన అధికంగా ఉండేది. కృతజ్ఞతతో, ప్రేమతో సేవ కొనసాగిస్తున్నాము. నేను సువార్త చెప్పలేనని కొందరు భావించేవారు. బాగా ప్రార్థించి దేవుడు చేసిన అద్భుతాలను వివరించే దానను. ప్రభువు ధైర్యమిచ్చేవారు. నన్ను అవమానించి బాధించినపుడు నా యేసయ్యా సిలువపై ఎన్నో అవమానాలు భరించాడు కద! ఈ చిన్న శ్రమను ఓర్చుకోలేనా అని ప్రశాంతంగా ఓర్చుకొనేదాన్ని. ప్రార్థనలో విశ్వాసులంతా ప్రార్థిస్తే అగ్ని అభిషేకం అనుభవించేవారం. అనేక రోగాలతో వచ్చినవారు స్వస్థత పొందేవారు.

**బాబుకు శ్రమ, సేవా పిలుపు :**

ఒక రోజు 6 గంటల ఉదయం నా భర్తకు మరణం అని వినిపించింది. నా బాబు కరెంటు షాకు తగిలి ప్రమాద స్థితి పొందాడు. బకెట్టు ముట్టుకొనగా దాని కరెంటు బాధించింది. క్రింద ఇసుకలో కరెంటు ఉండగా షాకు కొట్టింది. మేము భారంతో ప్రార్థించగా రక్షింపబడ్డాడు. ప్రభువు ఆ బిడ్డను సేవకు పిలిచాడు. ఈ శోధన ద్వారా మరణం తప్పించిన యేసును సేవిస్తానని చెప్పి నేడు కృష్ణలంకలో ప్రభుని సేవకునిగా పరిచర్యలో కొనసాగుతున్నాడు. మరొక బాబు గుంటూరు దగ్గర నల్లపాడు వద్ద సేవలో ఉన్నాడు. ప్రతి శ్రమలో పాస్టరు గారి మాటను అక్షరాల పాటించి విధేయత చూపుచూ సేవ చేస్తూ ప్రభువును ప్రేమిస్తున్నాము. మాకొరకు ప్రార్థించండి. ఆమెన్.

# 25. కఠినమైన శోధనల ద్వారా గొప్ప సాక్షిగా ప్రభువు నన్ను నిలబెట్టి కుమారుని విషయంలో గొప్ప అద్భుతము చేసిన ప్రభువు ఆశ్చర్యకరుడు

**శ్రీమతి మేరీ రత్నం, ఖమ్మం**

**తన నిత్యమహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపా నిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట తానే మిమ్మును పూర్ణులనుగాచేసి స్థిరపరచి బల పరచును. 1 పేతురు 5:10**

**పరిచయం :** ప్రభువు నామములో అందరికి వందనములు.



ప్రభువు చూపిన అద్భుతమైన కృపకు నేనేమివ్వ గలను. ఏమి ఇచ్చి ఆ క్రీస్తు ఋణము తీర్చుకొనగలను. నా జీవిత సాక్ష్యము అనేక చోట్ల చెప్పు ధన్యత ఇచ్చిన రక్షకునికి సదా స్తుతి మహిమ కలుగును గాక. నా పేరు క్రీస్తును నమ్మిన తరువాత మేరి రత్నంగా పిలువబడు చున్నాను. నేను అన్య కుటుంబంలో జన్మించాను. చాలాపూజలు చేసేవారము. మా తల్లి ఉదయం నాలుగు గంటలకు లేచి పూజ చేసేది. క్రైస్తవుల గురించి తెలియదు నాకొక స్నేహితురాలుండేది. ఒకసారి ఆ అమ్మాయి ఒక వారం రోజులుగా స్కూలుకు రాలేదు. నొసటన బొట్టు లేకుండా చేతులకు గాజులు లేకుండా కనిపించింది. కారణమడిగినపుడు మేము యేసుక్రీస్తును నమ్ముకున్నామన్నది. ఎందుకు బొట్టు పెట్టుకోనివ్వని దేవుని నమ్మావు? నీతో స్నేహం చేయనన్నాను నా చదువు పూర్తి అయిన తరువాత వివాహం జరిగింది. సుపరిచితులైన క్రైస్తవ కుటుంబం ముందుకు వచ్చి వివాహం నాతో కావాలని అడిగినపుడు నేను చర్చికి రాను అనగా సరేనని ఒప్పుకున్నారు. నేను యేసు విషయాలు పట్టించుకోలేదు. నాకు యేసు గురించి తెలుసుకొనుట ఇష్టం ఉండేది కాదు. నా మట్టుకు నేను పూజలు చేయుట ఆచరించాను. ఆ తరువాత ఒక బాబు జన్మించాడు. ఆ బాబు పేరు స్టాలిన్. ఆ బాబుకు చలనం ఉండేది కాదు. కదలిక ఉండేది కాదు. హైదరాబాద్‌లో డాక్టర్లందరికి చూపించాము. బాబుకు స్పర్శలేదు. బొమ్మలాగ

ఉండేవాడు. బాబు బ్రతకడని డాక్టర్లు చెప్పారు. ఎన్నో విగ్రహాలకు పూజలు చేసాను, వెయ్యి కొబ్బరి కాయలు కొట్టాను. నూటొక్క వత్తులు చేసి వెలిగించాను. నేను నా భర్త బాబును తీసుకొని డాక్టర్లను దర్శించి 4 సంవత్సరాలు తిరిగాము. మా స్నేహితులలో ఒకరు మాకు ఇచ్చిన సలహ ఏమనగా అమెరికా నుండి ప్రముఖ వైద్యుడు వస్తున్నాడు. బాబును చూపించండి అన్నారు. డాక్టరు దగ్గరకు వెళ్ళగా ఆయన బాబును చూచి అమ్మా, ఇటువంటి బాబు అవసరమా? ఏదో ఒక రోజు మరణించక తప్పదు, మీరు వయసులో ఉన్నారు గనుక మరొక బిడ్డను కనవచ్చు, నా దగ్గర 150 రూపాయల ఇంజక్షన్ ఉంది అది ఇస్తే క్షణాల్లో మరణిస్తాడు ఊపిరి ఉన్నా అదే స్థితిలో ఉన్నాడు ఒకసారి ఆలోచించండి అన్నాడు. ఇద్దరము దు:ఖపడి సమ్మతించలేదు.

4 సంవత్సరాల బాబుకు పరిచర్యలు మంచం మీద చేయవలసి వచ్చేది. చాలా ఓపికతో పరిచర్య కొనసాగించాను. మా బిడ్డను చంపుకోలేము అని మా నిర్ణయం తెలిపాము. సరే మీ ఇష్టం జ్వరానికి మందు ఇవ్వమని నిరాకరించారు. నేను నా భర్త ఏడ్చి బాధపడేవారము. తృప్తిగా భోజనం చేసేవారము కాదు. ఎక్కడికి వెళ్ళినా మందు లేదు. మా ఇరుగు పొరుగు వారు ఏం పాపం చేశారో వీరికి ఇలాంటి బాబు పుట్టారని చెప్పుకునేవారు. ఎవరు ప్రేమగా ఆదరించేవారు కాదు. మా ఎదురింటి సోదరి నన్ను సమీపించి యేసును నమ్ముకో ఆయన స్వస్థపరుస్తారని తెలిపింది. మాకు నూటొక్క దేవతలు ఉన్నారు ఈయన మాకేమి చేయగలడు అన్నాను. ఆమె క్రీస్తును నమ్ముకో అని పదే పదే హెచ్చరించగా సరేనన్నాను. ఒక రోజు రాత్రి ఒళ్ళంతా చీమలు పట్టాయి. నేను ఆ స్థితి చూచి ఆత్మహత్య చేసు కోవాలనుకున్నాను. నాలుగు సంవత్సరాల ప్రయాసను గురించి ఆలోచించి నిరాశతో ఫ్యాన్‌కు ఉరివేసు కోవాలని ఆలోచించాను. నా క్షణికావేశంలో మరణమే గమ్యంగా తోచింది. స్టూలు ఎక్కి నెట్టివేయాలనుకున్న సమయంలో మృదుమధుర స్వరం వినిపించింది. బాగా విన్నాను. ఒక్కసారి యేసయ్యను నమ్ముకో అని బిగ్గరగా వినిపించింది. వెంటనే ఆ స్వరము యేసయ్యదని నమ్మాను. స్టూలు దిగాను నిజమైన దేవుడు యేసయ్య అని తెలుసుకున్నాను. గతంలో నిన్ను అసహ్యించుకున్నానయ్యా క్షమించు నా బిడ్డను బాగా

చేయమని అడిగాను. నా బాబుకు స్వస్థత లభిస్తే నీ సేవ చేస్తానన్నాను. మరొక దర్శనం చూచాను. ఒక మందిరంలో సేవకుడు కనిపించాడు నేను ఏడుస్తూ ఉన్నట్లు చూచాడు అమ్మా, ఇక్కడ ఏడుస్తున్నా వెందుకు యేసయ్య బాగు చేస్తాడని చెప్పి చూడు అన్నాడు ఆక్షణం బాబు మందిరంలో పరుగెత్తి వస్తున్నట్లు చూచాను. ఈ అనుభవం ఆసక్తికరంగా ఉంది గనుక నన్ను క్రీస్తును నమ్ముకోమని చెప్పిన సోదరితో నా దర్శన వివరాలు తెలిపాను. ఆమె నన్ను ప్రశ్నించింది ఎన్నో పూజలు, వ్రతాలు చేశావు కదా ఏ దేవుడైనా కనిపించాడా? అనగా లేదని జవాబిచ్చాను. ఆ దర్శనంలో మాట్లాడిన వ్యక్తి తెల్లని వస్త్రములు ధరించాడని తెలిపాను. ఆయనే క్రీస్తు నీ బిడ్డను స్వస్థపరచ గల శక్తిమంతుడు అని తెలిపింది. ఎంతో మంది దేవుళ్ళను పూజించినా ఎవరు కనిపించలేదు, మాట్లాడలేదు కేవలం ఒక్కసారి ప్రార్థించగా దేవుడు దర్శనమిచ్చాడు. ఈ క్రీస్తే నిజమైన దేవుడని చెప్పి ప్రార్థన చేసిన నూనె ఇచ్చింది. అది ప్రార్థిస్తూ బాబు శరీరానికి రాయమని చెప్పింది. నేను నమ్మకంతో ప్రార్థించి 3 నెలలు నూనెతో శరీరాన్ని మర్ధన చేశాను. అదే రీతిగా 5 నెలలు కొనసాగింది. గొప్ప డాక్టరు బాబు బ్రతుకడమ్మా అని వదిలి పెట్టగా కేవలం కొబ్బరి నూనెతో అద్భుతాలు సంభవించగలవా? అని తెలిసిన స్నేహితులు అపహసించారు. నా విశ్వాసాన్ని నేను కోల్పోలేదు. సరిగ్గా 6 నెలలు రాసిన నూనె అద్భుతాన్నిచ్చింది. యేసు రక్తంగా మారి ఆ శక్తి బాబులో చలనం కల్గించింది. నోరు సడలింది. 4 సుధీర్ఘ సంవత్సరాలు ఏ స్వరం గాని, చలనం గాని చూడని నాకు ఏడ్పు వినిపించింది. శరీరం మెల్లగా కదిలింది. కేకలు పెట్టిన స్వరం చాలా ఆశ్చర్యం కల్గించింది. చుట్టు పక్కల వారు ఆ స్వరం విని ఆ ఇంట్లో పిల్లవాడి ఏడుపు కొత్తగా వినిపించిందని చెప్పుకున్నారు. ఆ కొత్త మార్పును గమనించిన నేను నా భర్త చాలా ఆనందించి దేవుడు గొప్పవాడని మరి ఎక్కువగా విశ్వాసముంచి ప్రార్థించాము. దేవుని స్తుతించాము. బాబు కళ్ళు లోపలికి ఉండేవి నూనెతో కళ్ళను మర్ధన చేయగా బయటికి వచ్చాయి. ఉదయాన్నే బాబును తాకి చూచేదానిని సజీవంగా ఉన్నాడా లేదా అని పరిక్షించేదానిని. కాళ్ళు కదిలించి తిరుగుతున్నాడు. పుట్టినపుడే ఒక కాలు పెద్దది ఒక కాలు చిన్నదిగా ఉండేది. రెండు కాళ్ళు ఒకే సైజుకు రావడం చాలా అద్భుతంగా అనిపించింది. రెండు చెవులు వినిపించడం లేదని ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించాము.

చెవులకు ఆ దేవుడే వినికిడి శక్తినిచ్చాడు. చిన్నగా పలికి ప్రార్థించినా జవాబు ఇచ్చాడు. పరలోకం నుండి అపార శక్తిని మా బాబుకు దయచేశాడు. అన్ని చూస్తునే ఉన్నాడు డాక్టరు పరీక్షించి మిషను అబద్దము చెప్పదమ్మా అన్ని సవ్యంగా ఉన్నాయన్నారు. దేవుడు మా యెడల చేసిన మేలులకై ఏమిచ్చి ఆయన ఋణము తీర్చగలము నా కుమారుడు స్టాలిన్‌కు సంపూర్ణ స్వస్థత దయచేశాడు. గతంలో చీమలు పట్టినపుడు వాటిని దులిపి బాబును గుండెలకు హత్తుకున్నాను. గట్టిగా ఏడ్చాను, నా బిడ్డను స్వస్థపరిస్తే నిన్నే సేవిస్తాను ప్రభువా అని నిబంధన చేసుకున్నాను. ఆ మాటను పూర్తిగా మర్చిపోయాను. నా రెండవ బాబు పుట్టినపుడు ఆకారము పల్చని చర్మము పాలు తాగినపుడు అన్ని అవయవాలు కనిపించేవి. కప్పలా ముఖం ఉండి కళ్ళు పెద్దగా ఉండేవి. సామాన్యంగా కనిపించేవాడు కాదు. ఆకారం సరిగా లేనందున ఎవరు ముట్టుకునేవారు కాదు. ఆకలి ఉండేది కాదు, స్పూనుతో పాలు తాగించేదానిని జీవమున్న బొమ్మలాగ ఉండేవాడు. అటువంటి మా బాబు మంచి రూపమును క్రీస్తు దయచేసాడు ఆయనే కీర్తనీయుడు. చాలా గంటలు నేను ప్రార్థనలో గడిపేదానిని ప్రభువుతో జీవిస్తున్నట్లు ఆత్మలో నింపబడిన ఒక సోదరి నా కోసం ప్రార్థించి నా తలపై చేతులుంచి ప్రార్థించింది. నాలో కోపం, అసహనం ఉండేవి. ఆ బలహీనతలన్ని తగ్గిపోయాయి. ప్రభువు నన్ను ఆత్మతో అభిషేకించి ప్రత్యేక తలాంతులనిచ్చి సేవకు వాడాలని నేర్పించి ప్రోత్సహించారు. చాలా దర్శనాలు చూపేవారు, జరుగబోవు సంగతులు తెలిపేవారు. ఏ స్థలానికి వెళ్ళి సాక్ష్యం పంచుకోవాలో తెలిపేవారు. ఒకరోజు తెల్లవారు 2 గంటల సమయంలో తెల్లని మహిమ నన్ను ఆవరించింది.

**పరిశుద్ధాత్మ పరిచర్య ఆరంభము :** ఒకరోజు ఆత్మలో పరవశించిన మహిమ కమ్మిన రోజు ప్రవచనాత్మకంగా ప్రభువు సూటిగా మాట్లాడారు. అమ్మా, నేను అన్యజనులకు తల్లిగా ఉంచి అబ్రహామును విశ్వాసులకు తండ్రిగా నియమించిన రీతిగా అనేక జనాలకు తల్లిగా ఉండునట్లు నిన్ను వాడుకుంటాను అన్నాడు. ప్రభువా నాకు బైబిలు జ్ఞానం లేదు, హిందువుగా ఉన్నపుడు భగవద్గీత వేదాలు నేర్చుకున్నాను నేనెట్లు సేవ చేయగలను అని అడిగాను. స్టాలిన్ కొరకు ప్రార్థన చేస్తుండగా దేవుని స్వరం మానవుని వలె సజీవంగా మాట్లాడుట స్పష్టంగా విన్నాను. నన్ను ఆత్మీయతలోకి నడిపించిన

సోదరితో నా అనుభవాలు అనేక విషయాలు పంచుకున్నాను. ఆమె ఆశ్చర్యపడి ప్రభువు నిన్ను ఘనమైన పాత్రగా వాడుకోగలరని అభయమిచ్చింది.

ఆ రోజుల్లో దైవజనుడు థామస్ గారు ప్రార్థనా కూటమిలో ప్రవచనాత్మకంగా మాట్లాడారు. నా ఇంటి పేరుతో సహా నన్ను పిలిచారు. అన్య జనుల మధ్య దేవుడు ఘనముగా వాడుకుంటారని చెప్పారు. నేను భయపడి వెళ్ళలేదు. నేను కూర్చుండిన స్థలములో నుండి ప్రార్థించాను. ప్రభువా నేను ప్రార్థించగలను గాని సేవ చేయలేను, వాక్యం తెలియదు నాకు భయం కల్గుచున్నది అన్నాను.

మొదటి అద్భుతము : నేను యధావిధిగా ప్రార్థనలో చాలా సమయం గడుపుచూ సాగిపోవుచుండగా ఇద్దరు స్త్రీలు మా ఇంటికి వచ్చారు. శారా, రిబ్కా అనువారు వారి బాబును తీసుకొని నా ఇల్లు చేరారు.

అమ్మా "నా బాబు యవ్వనస్తుడు 20 ఏళ్ళు ఉండగా వానిపై చేతబడి శక్తులు ప్రయోగించబడ్డాయి. మీ ప్రాంతంలో క్రైస్తవులెవరైనా బాబు కొరకు ప్రార్థిచగలవారున్నారా" అని అడిగారు. మీరు క్రైస్తవులే కదమ్మా మీరు ప్రార్థించవచ్చు అని ప్రాధేయపడి అడిగింది. పక్కనే పాస్టరు గారింటికి వెళ్ళమన్నారు. నేను ఈ రాత్రి వేళ ఎటు వెళ్ళలేను మీరే ప్రార్థించండి అని అడిగింది. ఆమె అభ్యర్థన కాదనలేక పోయాను. మౌనంగా ప్రార్థించి నా చేయి ఆ బాబుపై వేసాను. ఆత్మతో ప్రార్థించగా వెంటనే ఆ బాబులో ఉన్న దయ్యం మాట్లాడసాగింది. నేను నా భర్త చాలా కలవరపడ్డాము. నాకు చెమటలు పట్టాయి. 15 నిమిషాలు నేను నా భర్త చూసుకున్నాము. ఆ బాబు తల్లి ఆశ్చర్యంగా చూస్తుండగా నా భర్త ఏమి మాట్లాడలేకపోయారు. ఆ దయ్యము నాతో నేను నిన్ను తీసుకొని వెళ్ళిపోతా అని బెదిరించింది. యేసు నామంలో ఈ బిడ్డను వదిలిపో అన్నాను. ఆ బాబులో దయ్యం వెళ్ళిపోయింది. విడుదల పొందిన వెంటనే క్రింద పడిపోయాడు. తల్లి చాలా ఆశ్చర్యంగా గమనించ సాగింది. ఆ బాబును తెచ్చిన తల్లి ఆనందంతో దేవుని స్తుతిస్తూ నాకు కృతజ్ఞత తెలిపింది. ఆ బాబు క్రింది నుండి లేచి ఇక్కడెందుకున్నాను అమ్మా అని అడిగాడు. బాబులో దయ్యం పోయినదని నిర్ధారణ అయిన తరువాత ప్రార్థన గొప్ప కార్యాలు చేయగలదని, ఆయన పరిచర్య చేయుటకు సంసిద్ధపరిచాడని బాగా తెలుసుకోగలిగాను. ప్రభువే

స్వరంతో నాతో మాట్లాడేవారు. నాకు భయం కల్గేది. ఈ రీతిగా నన్ను తన సేవలో వాడుకొనుటకు ఆరంభించారు.

నేను మీయొద్ద ఉండగానే యీ మాటలు మీతో చెప్పితిని.

ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును. యోహాను 14:25 ఆధారంగా ప్రభువు ఆదరణకర్త పరిశుద్ధాత్మను అందరు పొందాలి. అది అవసరమని నమ్మాను. ప్రార్థనా జీవితం మొదటి మెట్టు ఆత్మను పొందుకొనుట ఆత్మీయ వరాలు ప్రయోగించుట అంచెలంచెలుగా ప్రభువు నాకిచ్చిన ధన్యతగా భావించాను. ముఖ్యంగా మా బాబు స్టాలిన్‌కు ప్రభువిచ్చిన స్వస్థత గొప్ప ధన్యత క్రీస్తు ఆశ్చర్యకార్యాలు చేయువాడు.

గతంలో నాకు పరిశుద్ధాత్మ అనుభవం తెలియని స్థితిలో ఉండేదాన్ని మా బంధువుల ఇంటిలో ప్రార్థన సమయంలో అన్య భాషలు మాట్లాడి ఆత్మతో నింపబడి కేకలు వేసేవారు. నాలో అసూయ, కోపం అనే బలహీనతలుండేవి. ఎందుకీరితిగా కేకలు వేస్తున్నారు? వీరికేమయింది. ఈ రీతిగా ఆలోచిస్తూ వారిని చూస్తూ ఉండిపోయాను, మా చిన్నమ్మ గారి అమ్మాయిని ప్రశ్నించాను నీవు అందరికి తెలియని భాషలో మాట్లాడు తున్నావేమి అని అడిగాను ఆమె ఇచ్చిన జవాబు నన్ను ఆశ్చర్యపరిచింది. పరిశుద్ధాత్మ అభిషేకం పొందినపుడు మనలో చెడు పూర్తిగా తొలిగిపోతుంది. గొప్ప శక్తి ఆవరిస్తుంది. అపొస్తలుల కార్యాలలో పెంతెకోస్తు పండుగ రోజు అనుభవమే వస్తుంది. ఆ నూతన స్వభావం, అన్యభాషల అనుభవం పొందుటకు నాలుగు సుధీర్ఘ సంవత్సరాలుగా కనిపెట్టి పొందాను. ఒకసారి నేను చిత్తూరులో ఉండగా ఒక ఫంక్షన్‌లో ఆత్మపూర్ణురాలితో పరిచయం కల్గింది. ఆమె నన్ను చూడాలని మా ఇంటికి వచ్చింది. లోపలికి టీ తయారు చేయడానికి వెళ్తుండగా ఆమె తన చేతిని నా తలపై ఉంచింది. ఆ సమయంలో ఏదో వింత వెలుగు నాలో ప్రవేశించింది ఆత్మాభిషేకముతో నింపబడ్డాను. ఆ కదలికలోన చేతి గాజులు పగిలిపోయాయి. గాజులు గుచ్చుకొని రక్తం కారసాగింది. ఆ తరువాత నాలో బలహీనతలన్ని నాలుగు రోజుల్లో సమసిపోయాయి. కోపం, ద్వేషం, అసూయ నాలో ఇక లేవు. నా మాట మృదువుగా మారింది. ప్రేమ గుణం నాలో నిలిచింది. ఇతరులను గౌరవించి

ప్రేమించసాగాను. ఇతరులను అస్యహించుకొనుట మానివేసాను. క్రీస్తు కోరిన ఆత్మ ఫలాలు నాలో ఫలించాయి. దైవ స్వభావం నాలో నిలిచింది. ఆత్మ పని ఏమనగా మనం తప్పిదాలు చేసినపుడు ఆత్మ జ్ఞాపకం చేస్తూ అంతరంగంలో గద్దించి సరి చేయగలదు.

యాకోబు కుమారుడైన యోసేపు బాల్యంలో కలలు కనేవాడు అన్నదమ్ములంతా అసూయతో అమ్మివేసారు. పరిశుద్ధాత్మ అతనిలో నిలిచియుండుట వల్ల శోధనలో పాపములో పడకుండా తన్ను తాను రక్షించు కోగలిగాడు. అతను జైలు నుండి సింహాసనానికి చేర్చబడ్డాడు. ఆశీర్వాదాలు విజయం ఘనత, ప్రతిభ అతనిని ఆవరించాయి. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. యోహాను 16:13

దావీదు కూడ ఆత్మతో నింపబడి నీ ఆత్మను నానుండి తీసివేయకు రక్షణానందం మరలా పుట్టించుము సమ్మతి గల మనస్సును ఇచ్చి దృఢపరచుము అని ప్రార్థించాడు. కృపా వరాలు మనలో నింపబడాలంటే ఆశీర్వాదాలు కావాలంటే సత్య మార్గంలో నడవాలంటే తప్పక ఆత్మ పూర్ణులము కావాలి. నా అనుభవంలో చెప్పగల విషయం ఏమనగా ఎందరో దైవజనులు సేవార్థము తల్లులముగా కన్నీటి ప్రార్థన చేసే తల్లులముగా ప్రార్థనాత్మతో నింపబడాలి. అపవాది చాలాసార్లు ప్రార్థనాపరులను శోధించి దేవుని నుండి దృష్టిని మరల్చి మనసు లేనివారిగా చేయగలదు. నా మనస్సులో స్వల్ప జీవులు గొప్పకార్యాలు చేయగలవని జీవిత సత్యాలు నేర్పించే కథ మీతో చెప్పాలని ఉంది. ఒక ఊరిలో అనేక మంది వ్యాధి గ్రస్తులుండేవారట కానీ ప్రార్థన చేసేవారు లేరు 100 కుటుంబాలు గల ఆ గ్రామములో ఒక పేద కుటుంబం ఉండేదట. ఆ ఇంటిలో ప్రార్థన చేసే పాప ఉండేది. ఆ పాప అందరి క్షేమము కొరకు కన్నీటితో భారంగా ప్రార్థన చేసేదట. అందరూ రక్షింపబడాలని భారంతో చేసిన ప్రార్థన ఫలించింది. ఆ కన్నీటి బిందువులన్ని మిణుగురు పురుగులుగా చీకట్లో నుండి ఆ ఊరికి పట్టిన తెగులును కాల్చి

వేసేదట. అందరు స్వస్థత పొందాలని భారంతో చేసిన ప్రార్థన గ్రామస్తులకు స్వస్థత లభించేదట. ఆమె ప్రార్థించగానే ఆ కన్నీరు వెలుగుగా మారిందని తెల్పిందట.

ఒక రోజు ఆ ప్రాంతమంతా ఒక ఏనుగు వచ్చి సంచరిస్తూ ఆ గృహాలు కూల్చివేస్తూ మనుషులను చంపివేసేదట. ఎవరు పట్టుకోలేకపోయేవారట. చాలా భయంకరమైన పరిస్థితి ఎదుర్కొనేవారు. ప్రక్క గ్రామాలవారు కూడ భయపడి వణికిపోయేవారట. ఆ చిన్నారి తల్లిదండ్రులు ఆపాపతో ఎందుకింతగా ఏడుస్తున్నావు? ఏడుపు ఆపివేయి అనేవారట. ఏనుగు మన ఇంటికి వచ్చి మన ఇల్లు కూల్చివేస్తుందని బెదిరించిందట. చివరకు ఏడుపు మానుకోనందున పాపను కొట్టిందట, ఏ మాత్రము ఏడుపు మానక ఆ గ్రామస్తులంతా రక్షింపబడాలని ఏడుస్తూనే ఉందట చివరకు ఆ ఏనుగు రానే వచ్చింది. ఆ చిన్న గుడిసెను ఊపేస్తుందట ఆ ఇంటి కట్టెలలో దాగిన ఒక చిట్టెలుక బయటకు వచ్చి ఆ ఏనుగు తొండంలోకి దూరిందట. మెల్లగా కడుపులోకి చేరి ఏనుగు పేగులన్ని కొరికివేసిందట. పేగులు ముక్కలయ్యాక ఆ ఏనుగు చనిపోయింది. అంత పెద్ద ఏనుగును ఎవరు ఎదుర్కొనలేక, చంపుటకు చేత కాకపోయినపుడు చిన్నారి కన్నీటి ప్రార్థన వల్ల గొప్ప అద్భుతంగా చిన్న ఎలుక ఏనుగు ప్రాణాలను తీయుట కేవలం అసాధ్యాలను సుసాధ్యం చేయగల దేవునికే సాధ్యము.

ప్రియ చదువరీ మీ కుటుంబాలలో ఎదుర్కొనే శోధనలు, బాధలు, ఇరుకులు, ఇబ్బందులు సమస్తం తప్పించి రక్షించగల గొప్ప కృప ప్రార్థన ద్వారానే లభిస్తుంది. దేవుని సన్నిధిలో ప్రార్థన చేసినచో అది మహిమ తేజస్సు కల్గించకలదు. అనేకుల రక్షణ కొరకు, అవసరాలు తీర్చబడుటకు కన్నీరు కార్చాలి. అపుడు ఆ కన్నీటికి గొప్ప ప్రభావం ఉండి వెలుగుగా మారుతుంది. ఆ వెలుగు అందరిని రక్షిస్తుంది. నినెవె పట్టణస్తులు ఉపవాసంతో కన్నీటితో ప్రార్థించగా దేవుడు కనికరించి రక్షించాడు. వేకువనే ప్రార్థించేవారుగా ఉండాలి. రోజుకు 18 గంటలు ప్రార్థించిన ఫలితంగా అద్భుత వరాలనిచ్చి దర్శించి స్వరము వినిపించి సేవలో కొనసాగిస్తున్న నా రక్షకునికి సదా స్తుతి మహిమ కలుగును గాక. ఆమెన్.

# 26. అగ్ర కులంలో జన్మించి పూజలు చేసే మేము క్రీస్తు ఏకైక దేవుడు అని తెలుసుకున్నాము. ఆత్మల జాలరిగా మార్చాడు

డా॥ కోడూరు అనూష యం.డి. అమెరికా

**"నీకు ప్రయోజనము కలుగునట్లు నీ దేవుడనైన యెహోవానగు నేనే నీకు ఉపదేశము చేయుదును నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపించుదును." యెషయా 48:17**

**పరిచయం:** ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక. నేను బాల్యమంతా హిందూ సాంప్రదాయాలలో గడిపాను. ప్రస్తుతము క్రీస్తు విశ్వాసిగా ఒక డాక్టరుగా అమెరికాలో స్థిరపడ్డాను. నా సాక్ష్యం నన్ను బలపర్చిన సంఘ పాస్టరు గారితో సభ్యులతో పంచుకొనుటకై విజయవాడ, ఇండియా వచ్చాను. ఎన్నో అద్భుతాలు చవి చూచాను. నన్ను రక్షించి నడిపించుచున్న క్రీస్తుకే సదా కృతజ్ఞత కల్గి యున్నాను. నేను వైద్యురాలిగా నా విద్యాభ్యాసాన్ని ఖమ్మంలో చేశాను. నాతో చదివిన క్రైస్తవ స్నేహితులు పరిచయమయ్యారు. నా స్నేహితురాలి జీవితము పత్రికగా చదివాను. ఆమెతో సహవాసం నన్ను స్పందింపచేసింది. 2007వ సంవత్సరము క్రైస్తవులలో చాలా ప్రేమ సహనం ఉంటాయా? అని ఆశ్చర్యపడ్డాను. నా కొరకు ఆమె సమయాన్ని వెచ్చించి సహాయపడిన రీతిని గమనించి ఆమె నమ్మిన దేవుని గురించి తెలుసుకోవాలనుకున్నాను. క్రీస్తును గూర్చిన సువార్త విన్నాను. రక్షణ పొందుటకు ఏమి చేయాలి, ఎలా ప్రార్థించాలి అని తెలుసుకున్న తరువాత క్రీస్తును రక్షకునిగా స్వీకరించి చాలా నెమ్మదిని శాంతిని పొందాను. ఆయన ప్రేమను రుచిచూచి తెలుసుకొనిన తరువాత ఆయననే సదా సేవించాలని నిర్ణయించు కున్నాను. క్రీస్తు పరిచర్య చేయు పాస్టరు గారు నాకు కొన్ని హెచ్చరికలు చేశారు. ఆత్మీయంగా బలపర్చిన ఆ దైవజనుని కుటుంబంలోకి కోడలుగా చేరి ఆనందిస్తున్నాను. నేను డాక్టరుగా ఉండి అమెరికాలో రెసిడెన్సిలో సీటు



పొందాలంటే చాలా పరీక్షలు రాసాను. స్టెప్ 1, 2, 3 దాటితే ఆ స్థాయి చేరగలము. ఒక్కొక్క పరీక్ష 9 గంటలు ఉంటుంది. ఒక్కొక్క పరీక్షకు ఒక సం॥ వ్యవధి తీసుకొని సిద్ధపడాలి. పరీక్షలు త్వరగా పూర్తి చేసి రెసిడెన్సీకి అప్లై చేశాను. ప్రతి పరీక్ష కొరకు ప్రార్థన చేసి స్టెప్ వ్రాయడానికి అప్లికేషన్ పెట్టుకో ప్రభువు నీ కొరకు సిద్ధపరిచారు అని చెప్పారు. ప్రభువు మా ప్రార్థనలకు జవాబు ఇవ్వగా ఇంటర్వ్యూలు వచ్చాయి. స్టెప్ 3 పరీక్ష రాసి ఇంటర్వ్యు సమయానికి విజయం పొందాను. ఎంతో మంది రెసిడెన్సీ కొరకు అర్హత లేక చిన్న ఉద్యోగంతో సరిపెట్టుకుంటారు. వారి మధ్య ప్రభువు నాపై దయ ఉంచి విజయం ఇచ్చారు. అది ఒక అద్భుతము. మంచి ఆస్పత్రిలో దొరకాలని ఆశించాను. ప్రార్థించగా మంచి ఆస్పత్రిలో రెసిడెన్సీ లభించింది. దేవుడు వివాహం జరిపించి మంచి గర్భఫలం ఇచ్చాడు. మొదట భయం కల్గింది. మా అమ్మకు, అమ్మమ్మకు ప్రసవ సమయంలో గుఱ్ఱపువాతం రావడం వల్ల నాకు కలుగునని నేను భయపడ్డాను. రక్తపోటు కూడ తీవ్రంగా ఉండేది.

నా జాబులో రాత్రివేళ డ్యూటీకి వెళ్ళవల్సి వచ్చేది. నా వెనుక అనేక విశ్వాసుల ప్రార్థన ఉండగా ధైర్యం తెచ్చుకునేదానను. నాకు 8వ నెలలో కాళ్ళు వాచాయి. నా శ్రమ చూచి ఉద్యోగం సెలవు పెట్టుకో అని అడిగేది. మా అమ్మ బాధపడితే నేనే ధైర్యం చెప్పేదానిని. నా పని నా స్నేహితులు చేయవల్సి వస్తే వారు విసుగు చెందవచ్చునని ఆలోచించి చివరి వరకు పని చేయుటకు నిర్ణయించు కున్నాను. అద్భుతంగా ప్రీమెచుర్ బేబి పుట్టింది. ఆరోగ్యంగా నార్మల్‌గా పుట్టింది. ఇంతటి క్లిష్ట పరిస్థితులలో పాప ఆరోగ్యంగా ఉండుట ప్రభువు చేసిన అద్భుతమే మాకు నెల మాత్రమే సెలవు ఉంటుంది. రెసిడెన్సి 3వ సంవత్సరంలో 2వ సారి గర్భవతిని అయ్యాను. పని చాలా కష్టంగా ఉండేది. రెండవ బిడ్డతో ఎలా మేనేజ్ చేయాలో బాగాప్రార్థించేదాన్ని. నాకు నొప్పులు అకస్మాత్తుగా వచ్చి పని మానివేస్తే నా డ్యూటీ చేయాల్సి వస్తుందని భయపడేవారు. నా భర్త చాలా ప్రేమ చూపి అభయమిచ్చేవారు. మొదట పాప పుట్టింది తరువాత డాక్టర్లు పాప పుట్టవచ్చు అన్నారు మా అత్త బాబు కావాలని ప్రార్థించగా దేవుడు బాబును దయచేసాడు. నాకు రెసిడెన్సీ ఇంటర్నల్ మెడిసిన్ పూర్తి అయిన వెంటనే రెగ్యులర్ డాక్టర్

ఉద్యోగం కొరకు అనేక చోట్ల ధరఖాస్తులు పెట్టాను. పెద్ద ఆసుపత్రిలో పని చేయాలనేది నా ఆశ. నాలుగు ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయ్యాను మా పాస్టరు గారి పెద్దబ్బాయి సేవలో ఉన్నారు వారు కూడ శ్రద్ధగా ప్రార్థించేవారు వారి ప్రేమ అండ ధైర్యాన్ని నిబ్బరాన్ని ఇచ్చాయి. నా అత్త మామగార్ల నిరంతర ప్రార్థనలు అమెరికా జీవనంలో అద్భుతాలు ఎదుర్కొను ధన్యత నిచ్చాయి. చివరకు ఇండియానాలో యూనివర్సిటి ఆసుపత్రిలో చాలా ఉత్తమ డాక్టర్లు అనుభవం గలవారు పని చేస్తున్నారు. ఇండియా నుండి వచ్చిన డాక్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటారు. ప్రతి ఇంటర్వ్యూలో ఒక వారం పని చేస్తే మరొక వారం సెలవు ఇస్తారు. నిండు జీతమిస్తారు. ఇండియానా ఆస్పత్రివారు చెప్పినది చాలా ఆశ్చర్యం కలిగించింది. ఒక్క వారం చేస్తే రెండు వారాల జీతమిస్తా మన్నారు. ఈ స్థితి కేవలం దేవుడు శక్తిమంతుడు, ఆశ్చర్యంగా దీవించి ఆశీర్వాదంగా జీవితమిస్తారని నిరూపించుటకే నాకీపరిస్థితినిచ్చారు. ఆయనను నమ్మిన వారికి ఆయన దీవెనలు మెండు. అమెరికాలో ప్రతి ప్రార్థనలో ఏకీభవించి ఆనందిస్తున్నాను. పాస్టరు గారికి సంఘస్తులకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఆమెన్.

# 27. క్రీస్తును ద్వేషించిన నన్ను ప్రేమించి రక్షణానుభవాన్నిచ్చి ఆత్మల జాలరిగా మార్చారు.

**ఆశ్వీరాదం గారు, గుంటూరు**

**యెహోవా కొరకు నేను ఎదురుచూచెదను. రక్షణ కర్తయగు దేవుని కొరకు నేను కనిపెట్టెదను. 1యోహాను 1:7**

**పరిచయం :** ప్రభువునకు స్తుతి మహిమ కలుగును గాక. నా పేరు ఆశీర్వాదము. నేను గుంటూరు జిల్లాలో చిన్న గ్రామంలో నా బాల్యం గడిపాను. యేసంటే తెలియని స్థితిలో గడిపాను. క్రీస్తును నమ్మినవారిని చూస్తే చాలా అసహ్యించుకునేవాడిని. క్రీస్తు దేవుడని ఎలా అనగలరు? సరైన వస్త్రములు లేనివాడు దేవుడా అని దూషించేవాడిని. అనేక వ్యసనాలకు బానిసనై నా జీవితాన్ని వ్యర్ధంగా గడిపాను. నా జీవనం ఒక కారు డ్రైవరుగా గడుపుట వల్ల బ్రతుకు సాఫీగా సాగిపోయేది.

ఒక రోజు నేను పని చేస్తూ కారును ఒక స్థలంలోనుంచి మధ్య రాత్రి వేళ భోజనం చేయుటకు దూరంగా వెళ్ళిన సమయంలో తిరిగి చూసుకునే సరికి నా కారు లేదు ఎవరో దొంగతనం చేసారు. నన్ను దొంగగా ఎంచి పోలీస్ స్టేషన్లో ఉంచి బాధించారు. చాలా ఏడ్చాను, గతంలో అన్య దేవతలను ఆరాధించేవాడిని. ఆ దేవతలందరిని సహాయం చేయమని అర్ధించాను. ఎవరూ సహాయ పడలేదు. చాలా బాధపడ్డాను మా తల్లి నా బాల్యంలో క్రీస్తును నమ్మి ఆరాధించేది. ఆ క్రీస్తు ఆపదలలో ప్రార్ధిస్తే ఆదుకునే దేవుడని చెప్పిన విషయం గుర్తొచ్చి నాకు సహాయపడగలరని ఎంచి ప్రార్ధించాలని తలంచాను.

నా ఆఫీసర్లకు రెస్ట్ రూమ్ అవసరమని అనుమతి పొంది లోపల మోకరించి ఏడ్చి ప్రభువా గతంలో నిన్ను దూషించాను. క్షమించు నన్ను ఆదుకొని ఈ గండం నుండి విడిపించినచో సదా నిన్ను కొనియాడి సేవిస్తాను దేవా. అని దీనంగా వినయంతో ప్రార్ధించాను. అన్ని విధాలుగా నన్ను శోధించి తెలుసుకొని నిర్దోషిగా విడుదలనిచ్చారు. దేవుడే నా ప్రార్ధన ఆలకించి విడుదల ఇచ్చినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపాను. బైబిలు కొనుక్కొని

చదువుటకారంభించాను. నా ప్రవర్తనలో గొప్ప మార్పు వచ్చింది. వ్యసనాలన్ని దూరమయ్యాయి. గతంలో ఎవరింటికి వెళ్ళిననూ ఏదో ఒక వస్తువు దొంగతనం చేసేవాడిని. ఆ దొంగ బుద్ధి మానుకున్నాను. మంచి విశ్వాసులు ఆరాధించే సంఘం వెదికి సభ్యుడనయ్యాను. కల్వరి బాప్టిస్టు సంఘానికి వెళ్ళి ఆత్మీయంగా బలపడ్డాను

యేసు క్రీస్తును గూర్చి సువార్తలో బోధించు పద్ధతులన్ని తెలిసికో గలిగాను. నా స్వకీయులందరి ముందు నా గత జీవితంలో బలహీనతలన్ని యేసు తొలగించాడని సాక్ష్యం చెప్పగా అనేకులు విని క్రీస్తును అంగీకరించారు. క్రీస్తు కొరకు ఆత్మల జాలరిగా నిలిచి యేసు పాపములన్ని క్షమించి నిత్యజీమిచ్చువాడని జీవగ్రంథములో పేరుందన్న నిరీక్షణ గల వారంగా ఉండాలని ప్రతి వ్యక్తికి చెప్పు అవకాశమును కల్గించుకొనుచున్నాను. ప్రతిచోట నీసాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకమునిమ్ము ఆత్మీయ రూపుండ అని ప్రార్థిస్తున్నాను. ప్రతి వ్యక్తి అదే అనుభవం పొందాలని నా దీన ప్రార్థన.

పరిశుద్ధాత్మ ప్రభూ మా మధ్యకు దిగండి, ఆత్మ వశులను చేసి అభిషేకించండి. కరిగించి రూపునీయండి. విరిగించి నింపించి వాడుకొనండి ఆమెన్.

# 28. అవిధేయురాలిగా ఉన్న నా జీవితాన్ని మార్చి అనేక ప్రమాదాల ద్వారా కృపను కనబర్చి ఆత్మల జాలరిగా మార్చిన క్రీస్తు నా రక్షకుడు

**దెబోరా స్నేహలత, హైదరాబాదు**

**మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి.**
**- మార్కు 16:15**

**పరిచయం** : ప్రభువు నామములో మీకు శుభములు. నేను దేవుని సేవ చేయు కుటుంబంలో పుట్టాను. మా నాన్నగారు లూథరన్ సంఘానికి వెళ్ళేవారు, రక్షణ అనుభవం, వాక్య బోధన కావాలని ఆశించి హెబ్రోను సహవాసంలో చేరి పరిచర్య కొనసాగించారు. మేము చాలా భక్తి బావంతో బాల్యం గడిపాము. ఇంట్లో ఎన్నో పూలు ఉన్నా అవి



పెట్టుకొని అలంకరించు కోలేదు. గాజులు కూడ వేసుకునేవారం కాదు. మేము నలుగురం అక్కాచెల్లెల్లం. నేను చిన్న దానిని నన్ను అల్లారు ముద్దుగా పెంచారు. నా పేరు దెబోరా స్నేహలత నన్ను బుజ్జి అని పిలిచేవారు. బుజ్జి అంటే మొండిదని అనేవారు. అనుకోని రీతిగా నా 12వ యేట మా తల్లి మరణించింది. నాన్నగారు మా నలుగురి వివాహాలు కష్టపడి చేశారు. ఉన్నత విద్య చదివించారు. నా భర్తతో ఆనందంగా ఉండి హైదరాబాదులో సెటిల్ అయ్యాము. ఇద్దరం ప్రైవేట్ స్కూల్లో ఉద్యోగం చేసేవారము. మేము ఇల్లు వసతి సమకూర్చుకొని సుఖంగా జీవనం చేయు రోజుల్లో ప్రభువు నన్ను సేవకు పిలిచాడు. నేను వి.బి.యస్ సండే స్కూలు పరిచర్యలో పాల్గొనేదానను. నేను చురుగ్గా మాట్లాడు సమర్థత గల దానని సంఘ పెద్దలు దేవుని సేవ చేయడానికి చాలా ప్రోత్సహించారు. కాని నేను చేయుటకు ఇష్టత చూపలేదు. అది నా పని కాదనిపించేది.

**మొదటి శ్రమ ద్వారా క్రీస్తు పలిచారు:**

నేను టీచరుగా పని చేయు రోజులలో పిల్లలతో కలిసి నాగార్జున సాగర్ టూర్‌కు వెళ్ళాము. బస్సులో సినిమా పాటలు పాడుకుంటూ ఒకరిపై

ఒకరు పడిపోగా లావుగా ఉన్న విద్యార్థి నా మీద పడడం వల్ల గాయపడ్డాను. ఆ దెబ్బ వల్ల నేను కోమాకు చేరాను. 15 దినాలు తరువాత ప్రార్థన వలన కోలుకున్నాను. ఆపద మొక్కులవాడు దేవుడు అన్నట్లు నన్ను కాపాడితే నీ సేవ చేస్తానని మొక్కుకున్నాను. అద్భుతంగా స్వస్థత లభించింది. నేను శపథము చేసిన దానిని త్వరగా మర్చిపోయాను. నేను నా భర్త కలిసి ఒక స్కూలు ఆరంభించాలని జనవరి నుండి సిద్ధపడ్డాము. జూన్ నాటికి ఆరంభించాలని స్థిరంగా నిలిచే రోజులలో గాయపడ్డాను. నేను నా కుడిచేతిపై పడినందున స్పర్శ కోల్పోయాను. నా దేహం కదిలే స్థితిలో లేనపుడు నా భర్త నన్ను మోసుకొని తీసుకెళ్ళేవాడు. పడకపై ఉన్నపుడు వీపు మీద పుండు రాకుండా రోజు స్నానం చేయించేవారు. పౌడరు వ్రాస్తూ శ్రద్ధగా చూసుకునేవారు. నాకు నైటీలు తొడిగించి కనుపాపవలె చూసుకునేవారు. నా మెడ కూడ నిలబడలేక ఇబ్బందులు పడగా ప్రభువుకు ప్రార్థన చేశాను. నా సేవ చేస్తావా లేదా అని పదే పదే వినిపించేది. మరోసారి సమ్మతించగానే అద్భుత స్వస్థతను ఇచ్చాడు. ప్రభువు తన పని చేయించుకొనుటకు ఎంత కాలమైనా వేచి చూస్తాడు. ఎన్నో శ్రమలు, శోధనలు అనుమతిస్తాడు. ప్రభువు హస్తము తోడుగా ఉంటుంది.

**రెండవ ప్రమాదం వలన క్రీస్తు సేవ చేయాలని కోరుకొనుట :**

మా బంధువుల పెండ్లి సంబంధంలో సంప్రదించుటకు ఆహ్వానించగా మా కుటుంబ సభ్యులము 8 మందిమి ఆటోలో బయలు దేరాము. రెండు ఆటోలు మాట్లాడగా అందరిని నేనే తీసుకొని వెళతాను అన్నాడు. 8 మందిమి ఇబ్బందిగానే ఒకే ఆటోలో చేరాము. ఒక బ్రిడ్జి మీద వెళ్తుండగా ఆటో టైరు విడిపోయి కిందకు దొర్లిపడింది. ఆటో కూలిపోగా అందరము చెదిరి కింద పడ్డాము. నాకు తగిలిన గాయాలను బట్టి కోమాకు చేరాను. పైకి చూడగా ఆకాశంలో నక్షత్రాలు కనిపించగా నాకు మరణం తప్పదనిపించింది. ఆ క్షణంలో పరిశుద్ధాత్ముడు నన్ను మెల్లని స్వరంతో మళ్ళీ ప్రశ్నించాడు.

నా సేవ చేస్తావా అని అడిగారు. ప్రభువా నన్ను రక్షించి ఇల్లు చేరిస్తే నీ సేవ చేస్తానని చెప్పాను. ఆ క్షణంలో శరీరానికి తగిలిన గాయాలతో మెడ నరాలు పట్టేసాయి. ఈసారి రెండు చేతులు పని చేయడం లేదు.

చాలా మొండిగా ఉండేదాన్ని. ఏదైనా పని తలపెడితే ముగించేంత వరకు ఆగేదాన్ని కాదు. పట్టుదలతో కార్య సాధన చేసే దాన్ని.

**మూడవసారి ప్రమాదమెదుర్కొనుట:**

అందరం పడక మీద పడుకొని కబుర్లు చెప్పుకుంటున్నాము మా అక్క కొడుకు మానసిక వికలాంగుడు మాతోనే ఉన్నాడు మా ఇంట్లో ఉండే కుక్కలు ఇంట్లో ఫోను మోగింది వెంటనే లేచిన అక్క కుమారుడు తన తల్లికి ఫోను అందించాలని పెద్ద పెద్ద అడుగులతో నా పైన అడుగు వేయగా బరువుకు కోమా చేరాను. వాంతులయ్యాయి అపస్మారక స్థితికి చేరాను. డాక్టరు నా చేయి పట్టుకోనగా స్పృహ వచ్చింది. నా కొరకు పని చేస్తావా అనే స్వరాన్ని మూడవసారి విన్నాను.

ప్రభువా నేను తప్పక చేస్తానయ్యా అని జవాబిచ్చాను. 2012 పాస్టరు గారిని ఇంటికి ఆహ్వానించి భోజనం పెట్టాలని నిర్ణయించుకొని చేపలు తీసుకువద్దామని నా కొడుకుతో సైకిలు మీద బజారుకు వెళ్ళాను. అనుకోని రీతిగా ఒకడు వచ్చి గుద్దాడు. అమాంతంగా రోడ్డుపై పడిపోయాము. నా తలకు పెద్ద గాయమైంది రక్తం కారసాగింది. పెద్ద ప్రమాదంలో చనిపోతానని తెలిసింది. డాక్టరు గారు పరిక్షించి 5 నిమిషాలు ఆలస్యమైతే చనిపోయేది అన్నారు. ఇది నాలుగవసారి జరిగిన ప్రమాదం. అనేక సార్లు నన్ను రక్షించగా సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. ఇన్ని సార్లు రక్షించినందుకు చాలా స్తుతించాను. కృప గల దేవుడు నన్ను కనికరించాడు. ఉదయాన్నే 5 గంటలకు మెళకువ వచ్చింది. ఎన్నికలేని దేవుడు నన్ను కనికరించిన రీతి ఏ తలాంతులు లేని నన్ను సేవ కొరకు పిలచుట ఆశ్చర్యపరచింది. జ్ఞానులను సిగ్గుపరచుటకు అజ్ఞానులను ఎన్నుకునే దేవుడు. నా ముగ్గురు అక్కలను సేవకు కోరుకొనక నన్ను పిలిచాడు. పదే పదే పిలిచినందుకు ప్రార్థించాను. ఎట్టి సేవ చేయాలని కోరుతున్నారు? ప్రార్థన, విజ్ఞాపన లేదా ఇతరులకు సేవ చేయడమా అని అడిగాను. చివరకు సంఘ పెద్దలు సండే స్కూలు పరిచర్య కొరకు నియమించారు. నా కుమార్తెకు అస్వస్థత కల్గి ఆసుపత్రిలో చేరింది. నేను సేవ మానుకొని పాపతో ఆసుపత్రిలో ఉండగా నా భర్త నా సేవా భారం గుర్తించి నన్ను ప్రోత్సహించారు. ఆ రోజుల్లో ఆరు రోజులుగా దూర ప్రాంతంలో సండేస్కూలు రిట్రీటు జరుపవలసిన నన్ను ఆహ్వానించారు.

స్నేహ దేవుడు నిన్ను ఈ ప్రత్యేక సేవ కొరకు పిలిచాడు నీవు వెళ్ళు. నేను పాపను సంరక్షించగలనని నా భర్త అన్నారు. ధైర్యం చేసి దేవుని పని కొరకు ప్రాముఖ్యత ఇచ్చి సేవకు వెళ్ళి లీనమయ్యాను. నేను ఇంటిలో ఉంటే పాపకు మాత్రమే ఉపయోగపడేదానిని అక్కడయితే అక్కడ బిడ్డలంతా ఆత్మీయ మేలు పొందగలిగారు. నా కుమార్తె కొరకు స్థానిక సంఘంలో 800 మంది ప్రార్థించుట ప్రభువు చిత్తముగా నమ్మి ఆమె స్వస్థత పొందగా దేవుని స్తుతించాను.

నేను అడిగిన దానిని దయచేసి నన్ను సంతోషపెట్టుటను బట్టి సదా స్తుతిస్తున్నాను. నా కుటుంబం కొరకు సేవ కొరకు ప్రార్థించండి. బాల్యంలో మొండిదానిగా ఉన్న నన్ను, ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొన్న నన్ను ప్రోత్సహించి చివరకు ప్రభువు సమ్మతి అందుకొని ఓర్పుతో కనిపెట్టిన నా రక్షకుని ప్రేమ ధీర్ఘశాంతం నేను వర్ణించలేను. చిన్న పిల్లలు సేద్యం చేయబడిన మాగాణి వంటివారు, ఏది విత్తితే అది నాటుకుంటుంది. వాక్యమనే నారుమడి వారి హృదయాలలో ఫలించి వాక్యాలు నేర్చుకొని యవ్వనంలో వాక్యం ద్వారా భద్రపరచబడి నేటి సమాజానికి ఉత్తమ విశ్వాసులను అందించే బాధ్యతనిచ్చారు. అందరము దేవుని సేవలో ఉండి ఆయన ఆశయం నెరవేర్చాలని నా ప్రార్థన. ఆమెన్.

# 29. పలు భయములు చుట్టుకొనగా నాకు అభయమిచ్చి నిరీక్షించుట నేర్పారు

**సజ్జా సుప్రియ, విజయవాడ**

**"దేవునియందు నిరీక్షణ యుంచుము ఆయన నా రక్షణకర్త నా దేవుడు ఇంకను నేనాయనను స్తుతించెదను." – కీర్తన 43:5**

**పరిచయం:** ప్రభువు నామమునకే సదా స్తుతి కలుగును గాక.

నా పేరు సుప్రియ విజయవాడలో మెస్సియా ఫెలోషిప్ సంఘ నిర్వహణలో ఉన్న సజ్జా రత్న కుమార్ గారి రెండవ పుత్రికను. ప్రభువు నా జీవితంలో ఏమి చేశారో మీకు వివరించాలని ఆశపడుతున్నాను. అమెరికా నుండి వచ్చి మా సంఘంలో సాక్ష్యమిస్తూ నిలిచాను. క్రీస్తు చనిపోయిన రోజు మంచి శుక్రవారం తరువాత పునరుత్థాన దినమైన ఆదివారం ఘనంగా జరుపుకుంటాము. మగ్ధలేనె మరియ ఆదివారం సమాధిని దర్శించింది. శనివారం సహనంతో వేచియుండే సమయం. నేను ఆస్ట్రియాలో సేవ చేయుటకు వెళ్ళి తిరిగి అమెరికా చేరాను. ప్రస్తుతం వేచియున్నాను. ఈ అద్భుత సమయంలో దేవుడు గొప్పగా నా పట్ల పని చేస్తున్నాడు. నా జీవితంలో అన్ని ద్వారాలు మూయబడి ఉండగా ప్రార్థనలకు జవాబు పొందని స్థితిలో కాదు అన్నట్లుంది. క్రీస్తు జీవితంలో శుక్రవారం తరువాత శనివారం మౌనంగా ఉంటుంది. అందరూ స్నేహితులు, సన్నిహితులు క్రీస్తు లేచినాడని చెప్పినా సందేహించారు. దేవుడు మన కొరకు ఇచ్చిన వాగ్దానాలు మరచిపోరాదు.

ఆ సమయంలో గొప్ప అభివృద్ధిని విశ్వాస పరిమాణాన్ని పెంచగలరు. అది 3 రోజులు కావచ్చు, 3నెలలు కావచ్చు. లేదా 30 సం॥లు కావచ్చు కనిపెట్టుట మనకు తప్పదు. మన విడుదల సమీపించిందని కనిపెట్టాలి. ఒక్కొక్కసారి పెద్ద హాలులో ఉండగా అన్ని వైపులా తలుపులు మూసి ఉండవచ్చు అలా తోచినపుడు హాలులో కూడ నిలిచి స్తుతించి కృతజ్ఞత చెల్లించాలి.

దేవుని యందు నిరీక్షణ ఉంచాలి. శనివారం ఉన్నపుడు తరువాత ఆదివారం రాబోతుందని నిరీక్షించాలి. ఓపికతో కనిపెట్టు అనుభవం ప్రాముఖ్యమైనది. ఆ సమయం శ్రేష్టమైనది. గొప్ప దీవెనలు అందించే దేవుడు మనకున్నాడు. చాలా సార్లు దేవుడు ఇచ్చే గొప్ప ఆశీర్వాదాలు తెర వెనుక దేవుడు పని చేస్తాడు. దేవుడు గొప్ప విడుదలనిస్తాడని నమ్మాలి. నా జీవితంలో ఆ కనిపెట్టు అనుభవాన్ని స్తుతించి కృతజ్ఞత తెలుపు అనుభవంగా నేర్పించాడు. మా తల్లిదండ్రుల సేవను సంఘస్తులను దర్శించు భాగ్యమిచ్చిన దేవుని స్తుతిస్తున్నాను. మిమ్ములను మీ సంఘాన్ని దేవుడు సదా దీవించును గాక. ఆమెన్

# ౩౦. అన్ని భయాల నుండి విడిపించు క్రీస్తు నా ప్రభువు రక్షించి కాపాడారు.

**సజ్జా సుచరిత, విజయవాడ**

**"యెహోవా, నీవే నాకు కేడెముగాను నీవే నాకు అతిశయాస్పదముగాను నా తల ఎత్తువాడవుగాను ఉన్నావు." – కీర్తన 3:3**

**పరిచయం:** ప్రభువు నామమునకే సదా స్తుతి కలుగును గాక.



నా పేరు సుచరిత. అమెరికా నుండి విజయవాడ వచ్చి మా నాన్న గారి సంఘము దర్శించి సాక్ష్యమిచ్చుటను బట్టి దేవునియందు ఆనందిస్తున్నాను. గతంలో 5 సంవత్సరాల తరువాత మిమ్ములను చూడగలుగు తున్నాను. మా అమ్మ నాన్న గారు జరిగించే పరిచర్యను చూచి చాలా సంతోషిస్తున్నాను.

వారి పరిచర్యను దీవించి గొప్ప సంఘముగా దేవుడు దీవించాడు. స్వతంత్రంగా పరిచర్య కొనసాగిస్తున్నారు. అమెరికాలో ఉన్న మా కొరకు ప్రార్థిస్తున్నందుకు వందనాలు, మేము మీ కొరకు ప్రార్థిస్తున్నాము.

ఎలుగెత్తి దేవునికి మొఱపెట్టినపుడు తన పరిశుద్ధ పర్వతం నుండి నాకుత్తరమిచ్చును. యెహోవా నాకు ఆధారము నేను భయపడను. ఈ వాక్యం నన్ను చాలా బలపర్చింది. 2018 సంవత్సరం చాలా బాధతో గడిచింది. వేదన, దిగులుతో గడిపాను. నా సోదరి సుప్రియ చెప్పిన సాక్ష్యములో శుక్రవారం గుడ్ ఫ్రై డే ధ్యానములు ఆదివారం ఈస్టర్ జరుపుకొనుట శనివారం మౌనంగా ప్రభువు కొరకు కనిపెట్టుట. దేవునిపై నిరీక్షణ కలిగి జీవించుట. నాకు 2018 సంవత్సరం శనివారం అనుభవంగా తోచింది. వ్యాకులతతో గడిపాను. నా జీవితంలో జరిగిన సంభవాలను బట్టి నా బాధ వల్ల భయం వేదన వల్ల ప్రజలనెదుర్కొనుటకు దేవుని సన్నిధి చేరుటకు భయం కలిగేది. దేవుడు నా ప్రార్థనలను అలక్ష్యం చేస్తున్నాడు అనుకున్నాను. భయం పాపం అని తెలుసు సిగ్గుతో కూడిన భయం కలిగేది. ఆ భయం పీడిస్తుంది. నాకు జవాబు రాని ప్రార్థనలు ఉన్నవి. బైబిలులో

భయపడవద్దు అని వ్రాయబడింది. అయితే భయము నా స్వాస్థ్యము కాదని నా భయం నుండి విడిపించమని దేవుని కోరాను. కొందరికి జవాబు వెంటనే వస్తుంది నాకు ఆలస్యం అయినందుకు సహనం నేర్పించారు. నా స్వస్థతకు ఒక సంవత్సర కాలం పట్టింది. ఆ సమయంలో ప్రభువు స్పష్టంగా దర్శించారు. ప్రత్యక్షతలో యేసును చూచాను. నేను నా ప్రభువు నేలపై కూర్చున్నాము. ఆయన చేతులలో గాయాలు కనిపించాయి. నా కన్నా ఎత్తుగా ఉన్నందున ముఖ దర్శనం కలుగలేదు. నా రెండు చేతులు గుప్పిలి మూసికొని భయంతో నిలబడ్డాను. నా చేతులను తాకారు అప్పటి నుండి భయం లేకుండా జీవించాను. సంకెళ్ళు మోయుట అలవాటయినపుడు మామూలయిపోతుంది. మరొక్కసారి ప్రభువు నాతో మాట్లాడారు. నా జీవితంలో ఏమి చేయనైయున్నారో తెలిపారు.

క్రీస్తు నన్ను దర్శించిన తరువాత ఆనందంగా సాగిపోతున్నాను. నిరుత్సాహంతో కృంగిపోతున్నారా? బాధలో, వేదనలో, పాపంలో ఉన్నారా? యేసును మీ జీవితాలలోకి ఆహ్వానించండి. మీ చీకటిలో క్రీస్తు వెలుగు నింపగలరు. దేవుడు పరిశుద్ధ పర్వతం నుండి జవాబిస్తాడు. దేని కొరకు భయపడుతున్నావో దేవునికి అప్పగించుకో. దేవుడు నీకు సహాయం చేయుటకు వేచి యున్నాడు. క్రీస్తును చేరు, దీవెనలు పొందు. దేవుడు అందరికి తోడుగా ఉండును గాక ఆమెన్.

# 31. భయంకర కరోనా తెగులు ఆవరించగా ఆస్పత్రిలో ఏకాకిగా ఉండగా నా రక్షకుడు క్రీస్తు ఒక వ్యక్తి ప్రార్థన ద్వారా నన్ను రక్షించారు

**మిస్టర్ లీ నదర్, ఐర్లాండ్, అమెరికా**

**యెహోవాయందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన దూత కావలి యుండి వారిని రక్షించును. – కీర్తనలు 34:7**

**పరిచయం :** ప్రభువు నామములో వందనములు.

ప్రపంచమును గడగడలాడించే తెగులు కరోనా అన్నారు. దానికి సరైన మందు కనిపెట్టలేకపోతున్నారు. వ్యక్తుల ద్వారా, వ్యక్తులు తాకిన వస్తువుల ద్వారా, కరచలనం ద్వారా, గాలిలో నుండి, ఉత్తరాల ద్వారా సోకుతుంది. మరణమునకు దారి తీస్తూ కొన్ని వూల మందికి భయంకర బాధను కలిగిస్తుంది. ప్రపంచమంతటా మరణాల సంఖ్య పెరుగుతూ వస్తుంది. దేవుని ఉగ్రత, శాపం నుండి రక్షించుకొనుటకు ప్రార్థనయే ఆధారం.

ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే పొడి దగ్గు, జ్వరము, గొంతు పట్టినట్లు అవడం, ఊపిరితిత్తులలో అలజడి కలిగి చివరకు ఊపిరి ఆడక చాలా మంది మరణిస్తున్నారు.

నా పేరు లీ. నాకీవ్యాధి ఎలా సోకిందో నాకే అర్థం కావడం లేదు. నా వ్యాధి లక్షణాలను బట్టి ఆసుపత్రిలో కొన్ని రాత్రులు ఒక గదిలో ఉంచారు. వైద్యం చేయసాగారు. డాక్టర్లు, నర్సులు చేతికి తొడుగులు, ముక్కుకు మాస్కులు ధరించి వైద్యం చేస్తున్నారు. పాస్టర్లు, స్నేహితులు రాలేని పరిస్థితిలో ఒంటరిగా ఉంచారు. నేను ఏకాకిగా దు:ఖ భారంతో ప్రార్థించాను. ప్రభువా నన్ను రక్షించు, స్వస్థపరుచు అని ఎలుగెత్తి ఏడ్చాను.

ఒకరోజు నా గదిలోకి వ్యక్తి ప్రవేశించుట చూచి ఆశ్చర్యపడ్డాను. ఏ వ్యక్తికి నాదగ్గరకు వచ్చుటకు అనుమతి లేనపుడు అతని రాక కారుచీకట్లో కాంతి వలె తోచి ఆనందించాను. నన్ను దూరం నుండి చూస్తూ ఆప్యాయంగా

చిరుమందహాసంతో పలుకరించాడు. అతను నాతో ఏదో చెప్పాలని తపనతో ఉన్నట్లు చూచాను. అతను తన గురించి పరిచయం చేసుకున్నాడు. నైజీరియాలో 14 సంవత్సరాలు క్రైస్తవ మిషనరీగా పని చేశాడంట, క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించి బాప్తిస్మం తీసుకొని క్రీస్తు కొరకు మంచి సాక్షిగా నిలిచి ఆత్మల సంపాదనపై ఆసక్తి కలిగి సువార్త బోధిస్తూ ఎందరినో క్రైస్తవులనుగా మార్చుడానికి కృషి చేశాడంట. అతని అనుభవాలు ఆసక్తికరంగా విన్నాను. చాలా ఆనందంగా సేవ చేశాడని తన స్వంత ప్రాంతం నెదర్లాండ్స్‌లో ఈ పనులు చేస్తున్నానని చెప్పాడు. అతని మాటలు ఆనందాన్ని ప్రోత్సాహాన్ని కలిగించాయి. అతనిలో దేవుని ప్రేమ సమృద్ధిగా ఉంది. దేవుని గూర్చిన ఆలోచనలతో మాటలతో నింపబడిన మంచి క్రైస్తవుడని తెలుసుకున్నాను. దేవుడు నాలాంటి అసహాయులను స్వస్థపరచాలనుకుంటే ఎపుడైనా, ఎవరితోనైనా తన సంకల్పములో సిద్ధపరచి ఏర్పరచుకొని పని ద్వారా గాని, మాట ద్వారా గాని బయలుపరచుకుంటారు. దేవుని పద్ధతిలో ఆయన తలపెట్టిన కార్యాన్ని నిర్వహించగలరు. ఆయన తలపెట్టిన పనికి ఏ వ్యక్తి తగినవారో, ఏ రీతిగా పనులు నిర్వహించాలో నేర్పించే నేర్పు ఓర్పు అవగాహన మన దేవునికే ఉందని నేను నా అనుభవంలో తెలుసుకోగలిగాను.

నా దగ్గరకు వచ్చే వ్యక్తి శుభ్రపరిచే క్లీనరు కావచ్చు గాని దేవుడు నా కొరకు పంపిన ప్రతినిధి అని తోచింది. ఎవరునూ నా గదికి రాలేని స్థితిలో నా గది చేరాడు. అయ్యా, లీ గారు మీ గదిని శుభ్రం చేసిన తరువాత మీరు బాధలో ఉన్నారు కాబట్టి మీ కొరకు ప్రార్థన చేయమంటారా అని అడిగాడు. నన్ను సమీపించి చేతితో తాకకుండా తలుపు దగ్గర నుండి ప్రార్థన చేసాడు. అతని అభ్యర్ధనలో నాకు రక్షణ స్థిరత కావాలని, నా భయంకర వ్యాధి నుండి స్వస్థత పొందాలని, నా ఊపిరితిత్తుల బాధ నుండి విడుదల పొంది ఆరోగ్యంగా జీవించాలని కోరాడు. పరిశుద్ధాత్ముడు నన్ను దర్శించాలని కోరాడు. నేను సజీవంగా ఉండాలని ఒక అపరిచితుడు ప్రార్థించుట నాకు ఆశ్చర్యం కలిగించింది. అతని ప్రార్థనలో చివరిగా నేను దేవుడు రక్షించిన వ్యక్తిగా మారి అనేకులకు ఉపకారిగా జీవించి దేవుని సేవించేరీతిగా జీవించాలని ప్రార్థన చేశాడు. ఆ తరువాత సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

ఆ తరువాత నాలో వ్యాధి తగ్గుముఖం పట్టిన భావన కలిగింది. ఆకలి దాహం కలిగాయి. కూల్ డ్రింక్ ఎవరైనా ఇస్తే బాగుంటుంది అనుకున్నాను, ఆకలితో ఉన్న నాకు పీతలతో తయారు చేసిన కుకీలు తినాలనిపించింది. నా దగ్గర ఎవరు లేరు క్రీస్తుకు ప్రార్థిస్తే ఇవ్వగలడనే నమ్మకం కలిగింది. నాలో మార్పు నన్ను తలక్రిందులు చేసింది. ప్రార్థించాలనే తపన కలిగింది. ప్రభువా నాకు కోక్ తాగాలని ఉంది, పీతల కుకీలు తినాలని ఉంది నాకెవరు తెచ్చి పెట్టగలరు? నీవు ప్రార్థన ఆలకించే దేవుడవు కద, నా ప్రార్థన ఆలకించండి ఆమెన్ అని ప్రార్థించాను. ఆ క్లీనరు జ్ఞాపకాలతో నా ఆరోగ్యం కుదుట పడినందున ప్రార్థన చేసుకొని నిద్రపోయాను తెల్లవారింది. లేచి చూడగా మరలా క్లీనరు కనిపించాడు ఆనందంగా ఉన్నాడు అతని చేతిలో సంచి ఉంది, మీ కోసమే తెచ్చాను అన్నాడు. నేను తినాలకున్న కుకీలు, రెండు కోకు డబ్బాలు, రెండు ఆరెంజ్ పండ్లు ఉన్నాయి. నేను అడిగిన వాటిని రహస్యంగా క్లీనరు ద్వారా దేవుడే ఇప్పించారని అర్థమయింది. ప్రభువు దూతను మానవ రూపంలో నా దగ్గరకు పంపాడు. నేను కోరిన రెండు వస్తువులతో పాటు అదనముగా పండ్లు కూడ తెచ్చాడు దేవుని కార్యాలు ఎంత అద్భుతంగా ఉంటాయో నాకు అర్థమయింది. క్లీనరు ప్రార్థించిన రీతిగా నాకు అద్భుత స్వస్థత లభించింది. నా హృదయం ఆనందంతో నిండిపోయింది. మన హృదయ కోరికలు ఎరిగినవాడు దేవుడని నమ్మాను, ఆయన ఆశ్చర్యకరుడు, బలవంతుడైన దేవుడు, సమాధానకర్త, నిత్యుడగు తండ్రి నా రక్షకుడు గొప్ప ప్రజ్ఞావంతుడు. ఆత్మ దయచేసి శక్తిమంతులుగా చేయగలడు. ప్రియ చదువరీ నాకు చేసిన దేవుడు నీకు సమస్తము చేయగలడని నమ్మి, ఆయనవైపు నిరంతరం చూడాలి, పరలోకం గూర్చిన దర్శనం రానీయాలి. నిత్యత్వం కొరకు నిరీక్షించాలి, ఎంత పాపినైన రక్షిస్తాడని నమ్ము. పరిశుద్ధాత్మను పొంది క్రీస్తు కొరకు జీవించాలి. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్.

# 32. ఆందోళన పరిస్థితులలో దేవుని భద్రత ఆశీర్వాదము ఇచ్చువాడని నారక్షకుని గురించి సాక్ష్యమివ్వగలను.

**మూర్తి/దానియేలు, కల్వరి లవ్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్**

**అబ్రహామా భయపడకుము, నేను నీకు కేడెమును, నీ బహుమానము అధికమగును. యెషయా 55:9**

**పరిచయం :** ప్రభువు నామములో వందనములు. దేవుడు సదా స్తుతించబడును గాక, నా జీవితంలో రెండు పరిస్థితులలో దేవుని హస్తము నన్ను సంరక్షించింది. మరియు ఆశీర్వాదాలనిచ్చింది, నేను ఉద్యోగ రీత్యా నా స్నేహితులతో కలిసి విదేశంలో ఉద్యోగం చేసేవాడిని, ఆరోజులలో ఒకరికి భయంకరమైన అంటువ్యాధి కల్గింది. జనవరి నుండి నాలుగు నెలలుగా అది కొనసాగి బాధించింది. నేను అతని స్నేహితుడను గనుక నాకు ఆ వ్యాధి సంక్రమిస్తుందన్న భయంతో సకల పరీక్షలు చేశారు. నేను అసహాయుడను నా కుటుంబం నాపై ఆధారపడి యున్నది. నేను చాలా దు:ఖ పడుట చూచి నా కుటుంబం కూడ నాతో చేరి యేడ్చేవారు నన్ను స్నేహితులతో గాని స్వకీయులతో గాని కలుసుకొననీయక వెలివేసారు. నేను క్రీస్తును నమ్మిన తరువాత బాప్తీస్మం తీసుకున్నాను, నా పేరు దానియేలుగా మార్చారు. బైబిలులో దానియేలు బహు ప్రియునిగా ఉండి దేవునికి ధైర్యముగా ప్రార్ధించిన ప్రార్థనా పరుడు గనుక సింహాల బోనులో ఉంచిన దానియేలు సంరక్షించబడ్డాడు, రాజు చూచి ఆశ్చర్యపడ్డాడు, నేను నా కుటుంబం చేసిన కన్నీటి ప్రార్థనల ఫలితంగా నా శరీరంలో తెలియని స్నేహితుని వలన చేరిన బాక్టీరియా ఇతర భాగాలకు విస్తరించకుండగానే దానియేలును ప్రాణాపాయం నుండి రక్షించిన రీతిగా నన్ను కూడ ప్రభువు సంరక్షించి భద్రపరచి సజీవంగా నిలిపి స్తుతులనందుకున్నారు, దేవుడు నా కుటుంబానికి చేసిన గొప్ప అద్భుతం. నాలో ఏవిధమైన వ్యాధి లక్షణాలు కనుగొనలేకపోయారు. డాక్టర్లు వారి రిపోర్టులలో నేను ఆరోగ్యంగా ఉన్నానని తెలిపారు.

నేను చేయు ఉద్యోగములో ఆశీర్వాదాన్ని అందించుట రెండవ అద్భుతంగా నా జీవితమంతా స్తుతించాను. ఆమెరికాలో కొన్ని సంఘాలలో

డిసెంబర్ 31వ తేది వాచ్‌నైట్ సర్వీస్ సమయంలో రాత్రి 12 గంటలకు దైవజనుడు ప్రార్థన చేసి వాగ్దానాలు అందచేయుట పరిపాటి, నేను నా కుటుంబంతో సహా ఆరాధనలో పాల్గొన్నాను, నాకొక వాగ్ధానం లభించింది,

ఆకాశములు భూమికిపైన ఎంతయెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి. యెషయా 55:9 చాలా గంభీరమైన వాగ్దానం సంతోషంగా స్వీకరించి బైబిలులో దాచి మర్చిపోయాను, ఆ దైవజనుని సందేశానుసారము ఆ సంవత్సరమంతా వాక్యాధారంగా మన జీవితం స్పష్టంగా కొనసాగుతుందని నమ్మాలి. నేను నా వీసా స్టేటస్ గమనిస్తే గ్రీన్ కార్డు రాలేదు గాని హెచ్ వన్ వీసాలోనే ఉన్నాను. కొత్త ఉద్యోగం వెదకి కొత్త ప్రాంతం వెళ్ళాలి లేదా ఎక్కడ ఉన్నానో అక్కడే స్థిరపడాలి అనే ఆలోచనలతో గడిపాను, ఒక ప్రోడక్ట్ కంపెనీవారు నన్ను ఉద్యోగం నిమిత్తం ఇంటర్వ్యూకు పిలిచారు, అప్పటికే ఒక ఉద్యోగంలో స్థిరపడి పోయాను, నా చిన్న కుటుంబంలో ప్రశాంతంగా గడుపుతూ మంచి ఆరాధనలో పాల్గొని వాక్యం, ప్రార్థన చేసుకుంటూ ఆనందంగా ఉన్నాను. భయభక్తులతో నా స్వరక్షణను వినయంగా కొనసాగించే రోజులలో నాకు కొత్త సంవత్సరంలో ప్రత్యేకించి ఇవ్వబడిన వాగ్దానం జ్ఞాపకం వచ్చింది. ఇంటర్వ్యూ వివరాలు మాటలు కొనసాగే రోజులలో నాకు ఇవ్వబడిన వాగ్దానం జ్ఞాపకం వచ్చింది, దేవుని చిత్తం మాత్రమే నెరవేరునన్న నిశ్చయత నాలో కల్గింది. వినయంతో దేవుని చిత్తం కొరకు ప్రార్థించాను, నా జీవితంలో నీ చిత్తం బయలుపర్చు దేవా అని ప్రార్థించాను ఆ తరువాత కొన్ని నెలలుగా దైవజనుల సందేశాలన్ని ఉద్యోగ అవకాశాలు ఉద్యోగంలో అభివృద్ధి ఫలితాల ఆధారంగా కొనసాగుట ఆశ్చర్యం కలిగించింది, పాస్టర్లు నన్ను ధైర్యపరుస్తూ చెప్పుమాటలు, చేయు ప్రార్థనలు ఇచ్చిన వాగ్దానాలన్ని నాలో ఆధ్యాత్మికతను పెంపొందించాయి, చివరకు కంపెని ఇంటర్వ్యూ చివరి దశలో వారు నన్ను ఎన్నుకొనుట దేవుని గొప్ప సంకల్పమని నమ్మాను. ఆయనే నా పట్ల ఉన్నతమైన తలంపులను కల్గి ఉన్నాడు. అపజయం లేని దేవుని ప్రేమను కనుగొన్నాను, ఆయన చిత్తం వాగ్దానం ద్వారా స్థిరపరిచారు, గ్రేస్ మినిస్ట్రీస్‌లో అబ్రహాము గారి నాయకత్వమున ప్రభువు సన్నిధిలో గడుపుచూ క్రీస్తులో నేను నా కుటుంబం ఆనందిస్తున్నాము. నా రక్షకుడు, భద్రత ఆశీర్వాదం ఇచ్చువాడు. అందరిని దేవుడు దీవించును గాక. ఆమెన్.

# 33. సనాతన హిందువుగా బాల్యం గడిపిన నేను క్రైస్తవ స్నేహితుని ద్వారా సజీవుడైన రక్షకుని కనుగొన్నాను.

**శౌరి రాజన్ గారు, మద్రాసు**

**సముద్రములో త్రోవ కలుగజేయువాడును వడిగల జలములలో మార్గము కలుగజేయువాడును. యెషయా 43:16**

**పరిచయం :** ప్రభువు నామములో మీకు శుభములు. నా జీవిత సాక్ష్యం ద్వారా దేవునికి మహిమ కలుగును గాక. ఈ సాక్ష్యం యూట్యూబ్ ద్వారా మీకు అందించే భాగ్యము కలిగించిన నా దేవునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నన్ను నా ప్రభువు గర్భములో ఉండగానే ఏర్పరచు కున్నారు. క్రీస్తు సిలువలో కార్చిన అమూల్య రక్తము ద్వారా నాకు మారుమనసు అనుభవం ఇచ్చారు. బాల్యంలో నా తల్లిదండ్రులు సనాతనాచారాలతో పూజలు, వ్రతాలు, నోములు దేవాలయాలన్నీ దర్శించి పుణ్య క్షేత్రాలకు వెళ్ళి ఆరాధించుట పరిపాటి. వారితో నేను కూడ ఏకీభవించాను. మా పూర్వీకులంతా గొప్ప విద్యావేత్తలు, రచయితలు, ప్రముఖ న్యాయ వాదులుగా ఉండేవారు. ప్రజలలో గౌరవ మర్యాదలు పొందేవారు, సంస్కృతంలో పుస్తకాలు రాసి అనేకుల ప్రశంసలు పొందారు. మా తల్లి కూడ గొప్ప ఇంటి వారసురాలు, ఆస్తి గలది, సంస్కారం గలది, జీవిత విలువలు తెలిసినది. అందరి దేవుళ్ళు ఒక్కటే అని నమ్మేవాడిని, ఒక క్రమ పద్ధతిలో నీతిగా పెరిగాను, చదువు పట్ల అధిక ఆసక్తి ఉండేది. క్రైస్తవ సిద్ధాంతాలను గూర్చిన అవగాహన లేదు. క్రైస్తవుల దేవుడు క్రీస్తు అని తెలుసు.ఎవరి మతస్థులకు వారి దేవుడుంటాడు, వారు శ్రద్ధతో పూజించు కుంటారు, ఒక మతం నుండి మరొక మతానికి మారే రీతిని ఇష్టపడే వాడిని కాదు. నిర్మోహమాటంగా నా ఆశయాలను గౌరవిస్తూ విద్యను పూర్తి చేశాను. పి.జి. చేసి టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఒక మంచి ఉద్యోగం సంపాదించుకున్నాను. నేను ఎన్నడు బైబిలు చూడలేదు దానిలో ఏమున్నదో తెలుసుకోలేదు. అది చదివే అవకాశం రాలేదు. అనుకోని రీతిగా

మా బంధువులలో ఒక వ్యక్తి వారి స్నేహితుల ప్రభావం వల్లనో, ప్రార్థనా సమావేశాల బోధల వల్లనో క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాడు. ఆయన పూజలు చేసేవాడు గాని క్రీస్తును గూర్చిన సువార్త ఆయనకు ఇష్టమయింది. ఆయన అనుభవ సాక్ష్యాన్ని వివరిస్తూ క్రీస్తు సజీవుడు ఆయనే మార్గం సత్యం జీవం అన్నాడు. ఆయనను వెంబడిస్తే నరకం తప్పించి పరలోక వారసులను చేస్తాడని ఆయన సుబోధలు ఆచరణీయమని వివరించాడు.

బాల్యం నుండి తెలిసిన బంధువులు గనుక ఆయన మాటలను నమ్మాలనిపించింది. ఆయన చాలా తరచుగా నన్ను కలిసినపుడు క్రీస్తును గురించి చాలా విషయాలు చెప్తూ ఉండేవారు. ఒకరోజు నన్ను పిలిచి బాబూ మా ఇంటికి ఈ రోజు క్రైస్తవ దైవజనుడు వస్తున్నాడు ప్రార్థన, సుబోధ, ఆరాధన ఉంటుంది. నీవు తప్పక రావాలి అని ఆహ్వానించాడు. నేను కాదనలేక వారి ఇంటికి వెళ్ళాను. ఆ గృహ కూడికలో ముఖ్య ప్రసంగికుడు సిక్కుమతం నుండి క్రీస్తును నమ్మి గొప్పగా సేవిస్తున్న భక్తుడైన భక్తసింగు. ఆయన మాటలు ముత్యాల మూటలు. గొప్ప అనుభవంతో కూడిన సత్యాలు చెప్పారు– క్రీస్తు తన శిష్యులతో ప్రయాణిస్తూ తుఫానును ఎదుర్కొను సంఘటన. ఆ క్రీస్తు తన మాటచేత గొప్ప తుఫానును అణిచివేయగలిగి శిష్యులను చాలా ఆశ్చర్యపరిచారు. తుఫానును చూచి శిష్యులు భయాక్రాంతులైన సందర్భంలో మాట చేత అధికారంతో తుఫానును గద్దించగా నిమ్మళించింది. ఆ వివరాలు నాకు చాలా ఆసక్తిని కలిగించాయి. దేవుని మహా శక్తిని నేను గ్రహించాను. ఆయన చెప్పిన మాటలన్నీ శ్రద్ధగా విని నమ్మాను. ఆ తరువాత భక్తసింగు గారు నన్ను సమీపించి మా ప్రార్థనలకు రండి, మేము చేస్తున్నది వచ్చి చూడండి అని ఆహ్వానించారు. ఆ తరువాత తరచుగా మందిరానికి వెళ్లుటకారంభించాను. రక్షణ పొందు అవసరత తెలిసింది. నా పాపాలు బలహీనతలు దేవుని ముందు పశ్చాత్తాపంతో ఒప్పుకున్నాను. క్రీస్తు రక్తం ప్రతి పాపం నుండి విడిపించి పవిత్రులను చేయునని నమ్మి క్రీస్తు ఉచితముగా కృప ద్వారా అందించిన రక్షణను స్వీకరించాను.

గతంలో నా పాత అలవాట్లు మారిపోయాయి, సినిమాలపై ఇష్టత

పోయింది, బైబిలు చదవాలన్న ఆసక్తి కలిగింది. అపొస్తలుల కార్యములు ఆరంభించి శ్రద్ధగా చదివి ఆశ్చర్యపడ్డాను. పూర్తిగా బైబిలు చదివి గొప్ప సత్యాలు తెలుసుకొనుటకు ఆరంభించాను. నా భార్య నాలో మార్పును గమనించి నా ప్రోద్బలం వల్ల కాక తనకు తాను క్రీస్తును నమ్మింది. నేను నా భార్య క్రైస్తవ ఆరాధనలలో పాల్గొనుట ద్వారా ఆనందంగా జీవితాన్ని కొనసాగించాము. మా ముగ్గురు పిల్లలు మా విశ్వాసాన్ని అనుకరించి సండేస్కూలు పాటలు, వాక్యాలు నేర్చుకునేవారు. శ్రద్ధగా విద్యాభ్యాసం ముగించి ఉన్నత స్థానంలో స్థిరపడ్డారు. మా విశ్వాసాన్ని దేవుడు దీవించి మా కుటుంబాన్ని వర్ధిల్లచేసి సకల దీవెనలు మాకు మా బిడ్డలకు అందచేసారు.

నేను క్రీస్తును నమ్మిన అనుభవ సాక్ష్యాన్ని మా బంధువులతో చెప్పేవాడిని. కొందరు దేవునిని నమ్మారు, కొందరు పట్టించుకునేవారు కాదు, చెప్పుట బాధ్యతగా భావించి ప్రతిచోట క్రీస్తు మాటలు చెప్పేవాడిని. నా జీవితం అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలన్నదే నా ఆశయం. నా ఉద్యోగ బదిలీ వలన అనేక ప్రాంతాలు దర్శించాను. నేపాల్, సిక్కిం, భోపాల్, శ్రీలంక, సింగపూర్, అమెరికాలో లాస్ ఏంజిల్స్, హవాయి ప్రాంతాలు దర్శించాను. ప్రతిచోట అవకాశం కల్పించుకొని క్రీస్తుకు సాక్షిగా జీవించేవాడిని. అది నాకు తృప్తిని ఆనందమును కలిగించేది. ఈ భయంకరమైన ప్రపంచంలో క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ఆశీర్వాదకరమైన, నిరీక్షణ గల హృదయాలతో పరలోకంలో నిత్యం గడపగలమని ఆశిద్దాం. నాకు ఎదురైన శోధనలు, బాధలు, కష్టాలలో దేవుడు నన్ను కాపాడారు. ఇతరులను క్రీస్తు ప్రేమలో నడిపించ గలిగిన రీతిని బట్టి ఆనందిస్తున్నాను. అందరం ప్రభువు సేవలో తరించాలని నా దీన ప్రార్థన. ఆమెన్.

# 34. నవ్వుల రాజ్యానికి రారాజుగా మారిన జాని క్రీస్తు రాజ్యానికి ఆత్మల జాలరిగా మారాడు

**జానీ లీవర్**

జానీరావు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలో ప్రకాశరావు, కమలమ్మ దంపతులకు జన్మించాడు. తండ్రి ముంబాయి లోని హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ సంస్థలో కార్మికుడిగా పనిచేసేవాడు. ఇతడికి ముగ్గురు చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్ళు. తండ్రి కంపెనీలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో బాలీవుడ్ పాటలకు నాట్యం చేస్తూ ప్రముఖుల ప్రశంస లందుకున్నాడు. అప్పటినుండి కార్మికులందరూ అతడిని జాని లివర్‌గా పిలువసాగారు.



ఆసియా ఖండంలో అతి పెద్ద మురికివాడగా పిలువబడే ముంబయిలోని ధారావీలో కింగ్స్ సర్కిల్ దగ్గర ఇతడి కుటుంబం జీవనం సాగించేది. 7వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. ఇక ఆపై చదివించే ఆర్థిక స్తోమత తన తండ్రికి లేదని తెలుసుకొన్న జానీ లివర్ చదువు ఆపేశాడు. డబ్బు సంపాదించి తండ్రికి చేదోడుగా ఉండాలని నిశ్చయించుకున్నాడు. ముంబయి రోడ్ల మీద మరియు లోకల్ ట్రెయిన్లలో తినుబండారాలు అమ్మేవాడు. సాయంత్రంపూట హెూటళ్ళలో, బార్లలో పనిచేసేవాడు. తన కుటుంబం కోసం అష్టకష్టాలు పడ్డాడు. ఇలా వారమంతా కుటుంబ పోషణ కోసం చెమటోడ్చినా ఆదివారం మాత్రం ఖచ్చితంగా చర్చికి వెళ్ళేవాడు.

జానీ లీవర్ 14 ఏండ్ల వయసులో ఉండగా తన కుటుంబ కష్టాలను చూసి కుమిలిపోయాడు. జీవితం మీద అతడికి అసహ్యం వేసింది. ఆత్మహత్యకు సిద్ధపడ్డాడు. రైలు ట్రాక్ మీద నడుస్తుండగా అతడికి తన తమ్ముళ్ళు, చెల్లెళ్ళు జ్ఞప్తికి వచ్చారు. నేను లేకపోతే పాపం వారేమైపోతారో అనే ఆలోచన రాగానే ఇక ఆత్మహత్యా ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

కాలక్రమంలో జానీ లీవర్ బాలీవుడ్లో హాస్య నటుడుగా మంచి గుర్తింపు

పొందాడు. సుజాతతో అతడి వివాహం జరిగింది. అతడు తెరమీద కనిపించగానే ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వుకునేవారు. 300 బాలీవుడ్ సినిమాలలో నటించిన జానీ లివర్ 13 సార్లు ఫిలింఫేర్ అవార్డులను అందుకున్నాడు. అంతా బాగుంది అనుకుంటుండగా తన కొడుకు అనారోగ్యం పాలయ్యాడు. పరీక్షించిన వైద్యులు ఆ పసికందు గొంతులో ట్యూమర్ ఉన్నట్టు నిర్ధారించారు.

"నీ కొడుకు గొంతులో నిదానంగా పెరుగుతున్న ట్యూమర్ గడ్డ ఉంది. దాన్ని తొలగించాలంటే ఆపరేషన్ చేయాలి. ఆపరేషన్ సమయంలో అతడి శరీరంలోని ఒక నరాన్ని తొలగించాల్సి ఉంటుంది. దీనివల్ల జీవితాంతం అతడి ఎడమ చెయ్యి పూర్తిగా చచ్చుబడిపోతుంది. ఇక తాను బ్రతికినంతకాలం ఒక చేతితోనే జీవించాల్సి ఉంటుంది. మా తప్పు లేకుండా మేము చెప్పాల్సింది చెప్పాము. బాగా ఆలోచించి ఏ నిర్ణయం చెప్పండి" అంటూ వైద్యులు చెప్పడంతో జానీ లివర్ ఆపరేషనుకు సాహసించ లేకపోయాడు.

కొంతకాలం హోమియోపతి, ఆయుర్వేద మందులు వాడారు. ఫలితం లేదు. ఈ హఠాత్ పరిణామానికి అతడి భార్య సుజాత కలత చెందసాగింది. బాబును ప్రముఖ ఋషుల వద్దకు తీసుకువెళ్ళింది.

"ఈ బాబు బ్రతకడు తల్లీ. మరి కొద్దిరోజులలో ఇతడికి ప్రాణ గండం పొంచి ఉంది. ఇతడి ఆయుషు ఇలా అర్థాంతరంగా ముగిసిపోవడమే ఈశ్వరేచ్ఛ" అంటూ ఆ ఋషులు ఆమెను మరింత భయపెట్టసాగారు.

అన్ని దారులు తిరిగి నిరీక్షణను కోల్పోయిన జానీ లీవరుకు చివరకు క్రీస్తు గుర్తుకువచ్చాడు. ప్రభు పాదాల చెంతకు చేరి కన్నీటి పర్యంతం అయ్యి, యేసయ్యను ప్రార్థించ సాగాడు. ఇలా కొద్ది రోజులు గడిచింది. అద్భుతం జరిగింది. ట్యూమర్‌ను తొలగించడానికి ఆపరేషన్ చేయాలంటూ చెప్పిన ఆ హాస్పిటల్ వైద్యులు మరోసారి పరీక్షలు చేశాక ఆ గడ్డ మాయమై పోయినట్టు నిర్ధారించారు,

"ఆశ్చర్యమనండి, లేక అద్భుతమనండి. ఇంతకు ముందు స్కానింగ్‌లో బాబు గొంతు భాగంలో ఉన్న ప్రమాదకరమైన ట్యూమర్ ఇప్పుడు

కనిపించడం లేదు. నీ కొడుకు ఇప్పుడు ఆరోగ్యంగానే ఉన్నాడు. ఇంటికి తీసుకొని వెళ్ళవచ్చు" అంటూ పలికారు.

ఇక అప్పటినుండి జానీ లీవర్ నిష్టగల క్రైస్తవుడిగా మారిపోయాడు. తన కొడుకు సాక్ష్యాన్ని ఎందరికో ఎలుగెత్తి చాటుతున్నాడు. కొడుకు స్వస్థతతో కదిలిపోయిన జానీ లివర్ తన శేష జీవితాన్ని క్రీస్తుకు అంకితం చేశాడు. సినిమాలకు స్వస్తి పలికాడు. ముంబయి, చెన్నై పట్టణాలలో క్రీస్తు సువార్తికుడుగా పనిచేస్తున్నాడు.

"పేదరికంలో పుట్టాను. ముఖానికి రంగు వేసుకుని వందల సినిమాల్లో నటించాను. సంజయ్ దత్, సల్మాన్ ఖాన్ వంటి మరెందరో అగ్ర కథానాయకులతో కలిసి తిరిగాను. ఖరీదైన విలాసాల మధ్య బ్రతికాను, కోట్లాది రూపాయలు సంపాదించాను. కాని మనశ్శాంతిని మాత్రం సంపాదించుకోలేక పోయాను. వెండితెర మీద ఎందరినో నవ్వించిన నేను క్రీస్తు చెంతకు వచ్చేవరకు అలజడిలో బ్రతికాను. నా కొడుకు అస్వస్థత నన్ను పరిపూర్ణ క్రైస్తవుణ్ణి చేసింది. అప్పటివరకు నామకార్థ క్రైస్తవునిగా జీవించాను. ఇప్పుడు నా సాక్ష్యాన్ని అందరికీ వివరిస్తూ క్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రకటిస్తున్నాను.

డబ్బు ఉంటే ఆనందంగా లేకుంటే అగమ్యగోచరంగా ఉంటాడు నాస్తికుడు, అన్య మతస్తుడు. డబ్బు ఉన్నా లేకున్నా క్రైస్తవుడి మనస్సులోని ఆనందాన్ని ఏ కష్టమూ కాజేయనేరదు. ఇదే నా స్వీయానుభవం" అంటూ జానీ లివర్ ఒక ప్రముఖ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

# 35. నేను నమ్మిన రక్షకుడు సజీవుడు చీకటి నుండి వెలుగులో నడిచే కృపను ఇచ్చి రక్షించి నడిపిస్తున్నారు.

**శ్రీమతి సరస్వతి, న్యూయార్కు**

**"దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును, పాపులారా, మీ చేతులను శుభ్రముచేసికొనుడి, ద్విమనస్కులారా, మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి." యాకోబు 4:8**

**పరిచయం:** ప్రభువు నామముకు మహిమ కలుగును గాక.



నాకింత గొప్ప తరుణమిచ్చి, నా అనుభవ సాక్ష్యాన్ని మీతో పంచుకొను ధన్యతనిచ్చిన నా రక్షకుడైన క్రీస్తుకే సదా మహిమ, ఘనత కలుగును గాక.

నేను హిందూ సాంప్రదాయాలను గౌరవించే కుటుంబంలో ఇండియాలో పుట్టి పెరిగాను. నేను అమెరికా రాకముందు విగ్రహాలను పూజించేదానిని. హైదరాబాదులో హాస్టలులో నివసించేదానిని. నాకు ప్రీతి పాత్రమైన అలవాటు ఏదనగా పుస్తక పఠనమే.

నేను చదివిన విషయాలన్ని హాస్టలులో ఉండే స్నేహితులతో వివరించి చెప్పుటలో ఆనందించేదానిని. ఒకపుస్తకంలో దయ్యాల గురించి వివరణ ఉండగా చెప్పాను. నేను చేతి రేఖలు చూచి చెప్పే దాని గురించి, భవిష్యత్తులో వివరణ గురించి, మాంత్రిక విద్యకు సంబంధించిన విషయము గురించి ధ్యానించగా ఆ తరువాత ఆశక్తుల ప్రభావం వల్ల నిద్ర కరువయింది. బైబిలులో 4:8 వచనంలో దేవుని యొద్దకు రండి అపుడు ఆయన మీయొద్దకు వచ్చును. నేను సెలవులకు మా ఇంటికి వెళ్ళినపుడు మా తల్లితో కలలు వివరించి తెలిపాను. అమ్మా నీవు హిందూ దేవాలయాలకు వెళ్ళి పూజలు చేయాలి, వేదాలన్ని చదవాలి. ఈ పని చేస్తే నీ భయం తొలగిపోతుందని తెలిపింది. ఆమె సలహా చిత్త శుద్ధితో అవలంబించిననూ నా భయం పోలేదు.

విద్యార్థులలో నమ్మకం ఉన్నవారికి సువార్త బోధించుట ప్రార్థించుట జరిగేది. నేను హిందూ మత సిద్ధాంతాలు పాటిస్తూ, వేద గ్రంథాలు చదివి దేవాలయాలు దర్శించిననూ నా కలలో మార్పు రాలేదు. యేసుక్రీస్తును గూర్చి చెబుతున్న సోదరిని సంప్రదిస్తే ఈ ప్రయత్నంలో నాకేమైనా ఉపశమనం దొరుకునేమో ప్రయత్నించాలని ఆలోచించాను. ఆమెను సమీపించి నా కలల గురించి, భయాల గురించి చెప్పి ప్రార్థించమని కోరాను. ఆమె నాకు మంచి సలహా ఇచ్చింది. భయంకల్గినపుడు యేసు రక్తమే జయం అని పలుకమని తెలిపింది. కొన్ని రోజుల తరువాత భయంకరమైన కల వచ్చింది. యేసు పేరు చెప్పగా దయ్యం నాతో మాట్లాడింది. యేసు పేరు ఎందుకు చెబుతున్నావు అన్నది.మరుసటి రోజు ఆమెను సాతాను ఎందుకని యేసు పేరును సహించలేదు అని అడిగాను సాతాను శక్తులన్ని యేసు నామములో భయపడతాయని చెప్పింది. ఇల్లు చేరగా ఒక కరపత్రము కనిపించింది.

ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము. ప్రకటన 3:20

నేను ఎంతో కాలం నుండి ఆ అనుభవం కావాలని కోరుకునే దానను. నేను ఏ రీతిగా ప్రభువు కొరకు హృదయాన్ని తెరువగలను? ఆయన నా వద్ద ఏ విధంగా భోజనంచేయగలరు? నాకు ఆ విషయాలు అర్థంకానందున కరపత్రం పక్కన పెట్టాను.

**2. క్రీస్తుతో పరిచయం :** కొంత కాలము గడిచాక మా హాస్టల్లో ఉంటున్న ఆమె నన్ను పలుకరించింది. నీవు హెబ్రోను చర్చికి రావడానికి ఇష్టం ఉందా అన్నది. నేను సమ్మతించగా ఇద్దరము కలిసి హెబ్రోను మందిరానికి వెళ్తుండగా గొప్ప దైవజనుడైన భక్తసింగ్ గారు పంజాబీయుడు విదేశాలలో ఇంజనీరింగు చదివాడు. క్రీస్తును నమ్మి ప్రపంచ వ్యాప్తంగా సంఘాలు స్థాపించి గొప్ప ఆత్మల జాలరి అయ్యాడని వివరించింది. నీ కొరకు ప్రార్థించమని కోరతాను. నీకు ప్రత్యేక దీవెన లభిస్తుందని తెలిపింది. ఆయనను నేను సమీపించగా మోకరించమన్నారు. నాకు అలవాటు లేదు గనుక అంత గొప్ప దైవజనుడు తగ్గించుకొని మోకరించాడు. నా కొరకు క్రీస్తు ప్రభువును ప్రార్థించారు. ఆ ప్రార్థన ఫలితంగా నాలో గొప్ప మార్పు

కల్గింది. నేను వేదాల పుస్తకాల చదువుట మానివేసాను, విగ్రహాలను పూజ చేయుట మానివేసాను. కలలు రావడం ఆగిపోయాయి. ఇతర దేవుళ్ళ కన్నా ప్రభువు గొప్పవాడని సర్వ శక్తిమంతుడని నమ్మాను. ఆ రోజు నుండి సువార్త సందేశాలు వినుట పాటలు వినుట ఆరంభించాను. అన్ని ఆచారాలు చేస్తూనే క్రీస్తుపై ఆసక్తి కల్గి ఉండేదానిని. నేను హెబ్రోను వెళ్ళినపుడు గిద్యోను బైబిలు బహుకరించగా రోజుకొక అధ్యాయం చదువుకారంభించాను.

**వివాహం అనుభవం:** నా తల్లిదండ్రులు అందరి వలె మంచి సంబంధం చూచి హిందూ ఆచారాలు పాటించి విగ్రహారాధన చేసే వ్యక్తిని భర్తగా నిర్ణయించారు. నా భర్త నా విశ్వాసానికి ఆటంకం కల్గించగా క్రీస్తు పట్ల నా విశ్వాసం సన్నగిల్లింది. ఆత్మీయంగా వెనుకకు తిరిగిపోయి లోకాశలతో నిండి సాధారణ జీవితానికి అలవాటయిపోయాను. ఆధ్యాత్మిక విలువలకు స్థానమియ్యక లోక ఆశలకు స్థానమిచ్చి రాజీపడి జీవించసాగాను. ఇద్దరు బిడ్డలకు తల్లిదండ్రులమయ్యాము, నా భర్త ప్రముఖ డాక్టరుగా పని చేసేవారు. నేను కూడ మంచి ఉద్యోగం చేస్తున్నాను. మా కుటుంబమంతా అమెరికా ప్రవేశించాము. క్రొత్త జీవితాన్ని కొనసాగించే రోజుల్లో నా జీవితంలో ప్రాముఖ్యమైన సంఘటన నా జీవితాన్ని తారుమారు చేసింది.

**పెద్ద కుమారుని అస్వస్థత అనుభవాలు:** 1981వ సంవత్సరములో తీవ్రమైన జ్వరం వచ్చింది. డాక్టర్లను సంప్రదించగా రక్తంలో క్యాన్సరు ఉందని చెప్పారు. దానిని లుకేమియా అంటారు. చిన్న వయసులో ఆ రోగం వచ్చుట వల్ల చాలా బాధపడ్డాము. ఏమి తోచని తీవ్ర వ్యధకు గురయ్యాము. నేను ఈ వార్తతో షాక్‌కు గురయ్యాను. నాముందున్న ప్రపంచమంతా కూలిపోయినట్లయింది. నేను అగ్ని గుండములో సంచరిస్తున్న భావన బాధతో కుమిలి పోయాను.

**క్రీస్తును ధ్యానించాలన్నా మనస్సులో గాఢమైన వేదన కలుగుట :** నా ఇంటి పక్కన ఇండియాలో నాతోపాటు చదివిన ఆమె దగ్గర తెలుగు బైబిలు ఉంటే ఇవ్వమని అడిగాను. బైబిలు తీసుకున్న వెంటనే మోకరించి ప్రార్థించాను. బైబిలులో విషయాలు నాకు తెలియదు బోధించు కొన్ని ఉపమానాల గురించి తెలుసు, దయ్యాలపై విజయం, యేసు నామములో

శక్తి ఉన్నదని తెలుసు, గ్రుడ్డివారికి కళ్ళు ఇచ్చావు, చనిపోయిన వారిని తిరిగి బ్రతికించావు. సకల రోగులను స్వస్థపరచువాడవని తెలుసు. నా బిడ్డను కరుణించి ఆరోగ్యము ఇవ్వండి అని మొఱపెట్టాను. ఆ తరువాత బైబిలు తీసి చదువుటకారంభించాను. ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను, భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను. ఆది 1:1

అదే నా క్రైస్తవ విశ్వాస జీవితానికి ఆరంభమైనది. అతి జాగ్రత్తగా బాగా ధ్యానిస్తూ చదువుతున్న పరిశుద్ధ గ్రంథ వాక్యము ప్రార్ధనా పూర్వకంగా ఏకాగ్రతతో చదువుటకారంభించాను. దేవుడు నాలో ఆసక్తిని గుర్తించారు. ఆయన వాక్యం చాలా స్పష్టంగా అర్థం కాసాగింది. నా అనుభవ సాక్ష్యములో 3 సంఘటనలు వివరించాలని ఆశిస్తున్నాను. వాక్యం ఏరీతిగా సఫలత పొందినదో తెలుపగలను. అమెరికాలో ఉద్యోగ రీత్యా న్యూ జెర్సీలో నివసించే సమయంలో మంచి ఆస్పత్రిలో న్యూయార్కులోనే ఉంచాము. బాబు దగ్గరకు వెళ్ళాలంటే 2 గంటల సమయం పట్టేది. చిన్న బాబు దగ్గర బేబి సిట్టరును పెట్టాము. పెద్ద బాబు నన్ను వదలి ఉండేవాడు కాదు. నా భర్త సహాయం చేయడానికి వీలు లేదు ఆయన ట్రైనింగు పీరియడ్‌లో నిమగ్నమైయున్నాడు. నా స్నేహితులందరికి నా పరిస్థితి తెలిపాను. వారిలో ఎవరైనా అండగా ఉంటారని అనుకున్నాను. అందరూ సాకులు చెప్పి తప్పించుకున్నారు. ఒంటరి జీవితంలో బైబిలు వాక్యాలపై ఆధారపడ్డాను.

**కీర్తన 108:12**

“మనుష్యుల సహాయము వ్యర్థము. శత్రువులను జయించుటకు నీవు మాకు సహాయము దయచేయుము”

పెద్దబాబును చూచే నర్సు దేవదూతలాగ అనిపించింది. చిన్న బిడ్డను ఇక్కడికి తెస్తే మంచి బేబి సిట్టరును చూపించగలనని అభయమిచ్చింది. ఆ రీతిగా వాక్యంపై ఆధారపడగా దేవుడే సహాయం చేసారు.

**రెండవ అద్భుతము వివరణ :**

బాబు దగ్గరకు వెళ్లుటకు మరొక బస్సు ఎక్కవలసి వచ్చేది. ఆ సమయంలో బైబిలు చదువుకునేదాన్ని. ఎందుకు శ్రమ సంభవించిందని

బైబిలు చదివాను యోహాను 9వ అధ్యాయంలో యేసు శిష్యులతో కలిసి నడుస్తూ ఉండగా పుట్టు గుడ్డివాడు కనిపించాడు. ఎందుకు గుడ్డితనం సంభవించిందని అడుగగా క్రీస్తు మహిమ బయలుపరచుట కొరకే అన్నాడు. నేను అదే మాట నాభర్తతో చెప్పాను. దేవుని వాక్యంపై ఆధారపడుట కొనసాగించాను. దేవునికే సదా మహిమ కలుగును గాక.

**మూడవ సంఘటన :** బాబు 2వ సంవత్సరం వచ్చిన లుకేమియా చాలా బాధ కల్గించేది గనుక నేను చాలా బాధపడ్డాను. కళ్ళతో చూడలేక దు:ఖించాను. దీని వలన చాలా మంది చనిపోయారు అని నిరుత్సాహ పరిచేవారు. నాకున్న ఆధారం ఆదరణ వ్యక్తులు కాదు క్రీస్తు, ఆయన వాక్కు మాత్రమే గనుక బైబిలు తెరిచి చదివాను.

నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుకకుము, ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును హెబ్రీ 12:5

డాక్టరు బాబు గురించి చెప్పాడు బాబు పరిస్థితి చేయి దాటిపోయిందని మందులు పని చేసే స్థితి దాటిపోయింది. అతనికి ఏది ఇష్టమో అవి పెట్టి తృప్తి పరచండి అని చూడాలనుకుంటే ప్రత్యేక దుస్తులు ధరించాలి అన్నారు. ఆ తరువాత రోజుపిల్లలతో పార్కులో ఉన్నాను. నేను బాగా ఏడుస్తున్నాను. మధ్య వయసు ఉన్న వ్యక్తి బాబు క్రింద పడకుండా చేతితో ఆపాడు. ఆయన చేయి తాకిన అనుభూతి కల్గింది. ముందర చెక్క సిలువ కనిపించింది. దేవుని ప్రార్థించగా ఆదరణ కలిగింది. ఎవరు ఇవ్వలేని ఆప్యాయత అనుభవించాను. నీ కుమారునికి బోన్ మారోలో అంతా స్వచ్ఛంగా ఉంది. క్యాన్సరు లక్షణాలు మాయమయ్యాయి అన్నారు. ఇది ఆశ్చర్యం అద్భుతం అన్నారు. నాలో ఆనందం కల్గి దేవుని స్తుతించాను. ఆ తరువాత నేను నర్సుకు బోధించే ఉద్యోగము లభించగా చేయదలిచాను. ఒక ఆసుపత్రిలో చిన్న పిల్లల నర్సరీలో ఉద్యోగం లభించింది. ఆసుపత్రిలో పిల్లలు డిశ్చార్జి అగు సమయంలో తల్లులకు హెచ్చరికలు చెప్పుట. దేవుని విషయాలు కూడ చెప్పేదాన్ని. చాలాసార్లు కలలో మొక్క జొన్న విత్తనాల పొలం కనిపించేది.

లూకా 6:1 ఒక విశ్రాంతి దినమున ఆయన పంట చేలలో బడి వెళ్ళుచుండగా ఆయన శిష్యులు వెన్నులు తుంచి చేతులతో నలిపి తినుచుండిరి.

అర్థమేమని దేవుని అడుగగా నా భర్తకు ఉద్యోగం వచ్చింది. వెళ్ళు దారిలో పొలములలో కంకులు చూచాము. వాక్యం ద్వారా ఆత్మీయంగా బలపర్చారు.

యోహాను 1:31 నేను ఆయనను ఎరుగనైతిని గాని ఆయన ఇశ్రాయేలుకు ప్రత్యక్షమగుటకు నేను నీళ్లలో బాప్తిస్మ మిచ్చుచు వచ్చితినని చెప్పెను.

32 మరియు యోహాను సాక్ష్యమిచ్చుచు ఆత్మ పావురమువలె ఆకాశమునుండి దిగివచ్చుట చూచితిని, ఆ ఆత్మ ఆయనమీద నిలిచెను.

అపొ 10:48 యేసు క్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. తరువాత కొన్ని దినములు తమయొద్ద ఉండుమని వారతని వేడుకొనిరి.

అపొ 8:36 36 వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మ మిచ్చుటకు ఆటంక మేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను.

వాక్యం ద్వారా బాప్తిస్మ అనుభవం కావాలని ప్రభువు నేర్పించారు. ఒక మంచి స్నేహితురాలు పరిచయం అయింది ఆమె సహాయంతో బాప్తిస్మం తీసుకున్నాను.

ఆమె పరిచయం చేసిన సంఘంలో నా సాక్ష్యాన్ని వివరించాను. పాస్టరు గారి భార్య పరిచయమయింది. వారి ద్వారా మంచి బైబిలు పుస్తకాలు పొందాను. మంచి ఆత్మీయ సహవాసం లభించింది. ఒక దైవజనుడు రాసిన పుస్తకము వైట్ గారి సందేశాలలో ఉపవాస ప్రార్థన, బైబిలు పఠనము మంచి వాక్య బోధన గల చర్చికి వెళ్లాలని హెచ్చరింపబడ్డాను. నేను నాఅనుభవాలు పుస్తకములో వ్రాసేదానిని. నేను కోరుకున్న సంఘానికి ప్రభువు నడిపించారు. నా భర్త ఉద్యోగం కొరకు జార్జియా, మిస్సిసిపి, ఫ్లోరిడా

ప్రయత్నాలన్ని ఫలించాయి. ఏ ప్రాంతం వెళ్లాలో ప్రార్థించగా వాక్యం ద్వారా మాట్లాడారు. చాలా నెమ్మది కలిగింది.

"నేను నోరు తెరువగా ఆయన ఆ గ్రంథము నాకు తినిపించి, నరపుత్రుడా, నేనిచ్చుచున్న యీ గ్రంథమును ఆహారముగా తీసికొని దానితో నీ కడుపు నింపుకొనుమని నాతో సెలవియ్యగా నేను దాని భక్షించితిని, అది నా నోటికి తేనెవలె మధుర ముగా నుండెను." యెహె 3:2

అమ్మ మీరు ఫ్లోరిడా వెళితే నాకు తెలిసిన చర్చి ఉంది పరిచయం చేస్తాను అన్నది. ఏ ప్రాంతం వెళ్లాలి, ఏ చర్చికి వెళ్ళాలో దేవుడు ముందుగానే నిర్ణయించాడు.

**ఇండియా పయనించుట :** ఉద్యోగములో స్థిరపడిన రోజుల్లో మామగారికి ఆరోగ్యం సరిగా లేనందున వారిని దర్శించుటకు ఇండియా ప్రయాణ మయ్యాము. విమానాశ్రయంలో ఇండియా వీసా లేదని నిరాకరించారు. నా భర్త మానసికంగా కృంగిపోయారు. ఆ రోజుల్లో ప్రభువు కుటుంబ ప్రార్థన చేయాలని ప్రేరేపించారు. మా బాబు ఆయన గదికి వచ్చి నాన్న బైబిలు చదువుకుందామా అన్నాడు ప్రార్థించు అన్నారు.

**నా భర్తలో క్రీస్తు పట్ల ఆసక్తి కలుగుట :** ఒక రోజు నా భర్త పెద్దబాబుతో కలిసి స్నేహితుని ఇల్లు చూచుటకు వెళ్దామని అడిగారు ఆయన పేరు లింగప్ప ఆయన తన ఆఫీసు చూపించారు. వారి అన్నయ్యను పరిచయం చేసాడు ఆయన ఎముకల డాక్టరుగా పని చేసేవాడిని కాని క్రీస్తు గొప్ప దేవుడని తెలుసుకొని ఆయనను సేవిస్తున్నానని తెలిపాడు. నా ఉద్యోగం మానుకొని క్రీస్తు కొరకు సువార్తికునిగా పని చేస్తున్నాను అని తెలిపారు. ఆయన చెప్పిన సువార్తను అంగీకరించాడు. ఆదివారం బట్టలు ధరించి చర్చికి వచ్చాడు కొన్నినెలలు కుటుంబమంతా చర్చికి వెళ్ళి ఆనందించాము.

ఒకరోజు నేను ప్రముఖ ప్రసంగీకుడైన జాక్‌పూనెన్ గారి ప్రసంగాలు విన్నాను నా భర్తను కూడ వినమని తెలిపాను. ఆసక్తిగా విని కుమారుని వినమని ప్రోత్సహించారు. ఈ రీతిగా క్రీస్తును ప్రేమించుటకారంభించాము. నేను కుటుంబంతో కలిసి ప్రార్థనలో గడుపుట దేవుని చిత్తం. నా స్నేహితురాలి ద్వారా మా ప్రార్థనా సెల్ కూడికలో న్యూజెర్సిలో నా సాక్ష్యము వివరించాను.

అందరూ ఆశ్చర్యంగా విన్నారు. ఒక సోదరి పుస్తకములో ఉంచుటకు ఆసక్తి చూపారు. ప్రియ చదువరీ హిందూ సంప్రదాయాలలో మునిగి ఉన్న నన్ను క్రీస్తు వెదకి రక్షించి, వాక్యం ద్వారా తన చిత్తం తెలిపి రక్షించుకున్నారు. బాబును స్వస్థపరచి సజీవుడని నిరూపించారు. మనము నమ్మిన దేవుడు మాట తప్పనివాడు. ఒంటరిగా ఉన్నపుడు చేయిపట్టి నడిపించగల సమర్థుడు. అవసరాలలో మనుషుల సహాయం అందించుచూ ఆదుకొనువాడు. నా భర్త విగ్రహాలను పూజించేవారు. నేను ప్రార్థించగా వారిని రక్షించినందుకు దేవుని స్తుతిస్తున్నాను. నా బంధువులలో నేను మాత్రమే దేవుని నమ్మాను. నా బిడ్డలను క్రీస్తు మార్గములో నడిపిస్తూ వారు సంఘంలో దేవుని సేవిస్తున్న రీతిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను. మనమందరం అద్భుతాలను అనుభవించుట సాధ్యమే. ప్రభువు మనలను దీవించును గాక. ఆమెన్.

# 36. కష్ట సమయంలో నా భర్త సోదరి క్రీస్తును పరిచయం చేయగా యేసు మా కుటుంబాన్ని రక్షించి అద్భుతాలు చేశారు

**శ్రీమతి శాంతి, కేరళ**

**ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింప బడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.**

**-యెషయా 9:6**

**పరిచయం:** గొప్ప అద్భుతాలు చేయు యేసు నామంలో మీకు నా శుభములు నా పేరు శాంతి. బ్రాహ్మణ వంశంలో పూజారులుగా ఉన్న తల్లిదండ్రులకు జన్మించాను. అమ్మ, నాన్న సనాతన భక్తి ఆచారాలతో ఎందరికో ముడుపులు కట్టారు. పూజలు చేస్తూ గడిపేవారు. మమ్ములను కూడ హిందూ భక్తిలో పెంచారు. నాకు 1980వ సం॥లో వివాహం అయింది. ఆయన కేరళ బ్రాహ్మణుడు. మా కుటుంబంలో అనుకోని శ్రమలు ఆరంభమయ్యాయి. మా తండ్రిగారు మంత్రాలు వల్లించేవాడు. ఎందరికో పూజల వలన మేలు జరిగిననూ నీకు మేలు జరుగలేదని నా కొరకు పూజలు చేసేవారు, బాధపడేవారు. నా భర్త సోదరి నా యెడల ప్రేమగా మంచి స్నేహితురాలివలె ఉంటూ ఆమెకు క్రీస్తుతో గల అనుభవాలను క్రీస్తు జీవితం సువార్త తెలిపి నా కష్టాలు తీరగలవని సలహా ఇచ్చింది. ఆమె పని చేయు స్థలంలో క్రైస్తవ స్నేహితురాలి ప్రభావం వల్ల క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించింది. నాకు మా తండ్రిని బట్టి మతాసక్తి ఎక్కువగా ఉండేది. నీ యేసును గురించి మాట్లాడితే నా దగ్గరకి రావద్దు అని తృణీకరించాను. ఆమె మాటలు ఇష్టంగా ఉండేవి కాదు. ఆమె మాటలను బట్టి నా కష్టాలను బట్టి దేవుడు లేడనే భావంతో ఉండేదాన్ని. ఒక రోజు నా దగ్గరకు వచ్చి దు:ఖంతో ప్రార్థన చేసింది. నా భర్త నేను ఇద్దరు పిల్లలు



కలిసి హిందువులుగానే జీవించేవారము. నా కుమారుడు, కుమార్తెను వెంట బెట్టుకొని ఆమె ఇంటికి రమ్మని ఆహ్వానించింది. ఆ రోజుల్లో నా భర్త వ్యాపారం కొరకు క్యాంపుకు వేరే ప్రాంతం వెళ్ళారు.

నేను ఇల్లు వదలి వెళ్ళుచున్నందుకు నా భర్తకు చెప్పాను. ఆయన అమావాస్య రోజు పూజ కొరకు ఇల్లు కడుగమని చెప్పాను కదా అయినా నీ ఇష్టం వెళ్ళు అన్నాడు. పిల్లలను ఇద్దరిని తీసుకొని ఆమె ఇంటికి వెళ్ళాను. రాత్రి అంతా ఆమె ఇంటిలో గడిపాము. ఆమె మాటలు శ్రద్ధగా విన్నాను క్రీస్తు ప్రేమను గురించి కరుణను గురించి నాకు వివరంగా తెలిపింది. నాకు ప్రార్థించే విధానం నేర్పించింది. "యేసయ్య నీ గురించి విన్నాను నాకు నెమ్మది శాంతి కావాలి" అని భారంతో ప్రార్థన చేశాను. ఆ తరువాత పడుకున్నాను. ఉదయం లేవగానే నా హృదయంలో గొప్ప శాంతి నెమ్మదితో పాటు ఆనందం కల్గింది.

నా భర్త సోదరి ఆనందించి సంఘ పాస్టరుకు పరిచయం చేసింది. క్రీస్తు నన్ను ప్రేమించి నెమ్మదినిచ్చారని తెలిపారు. నా అనుభవాలు భర్తకు తెలిపాను. నా భర్త కూడ నాతాను పాస్టరు గారిని కలిసి మాట్లాడారు. ఆయన ఇంటి నిండా దేవుడి వాక్యాలున్నాయి. నా భర్త ఇది ఏమని ప్రశ్నించాడు. బైబిలు అనే పరిశుద్ధ గ్రంథంలో మంచి వాక్యాలని చెప్పారు. మీ అక్క దేవునిని నమ్మింది గనుక నేను క్రీస్తును వెంబడించదలిచాను. ఆ క్రీస్తు నెమ్మది ఆనందం నాకిచ్చారు అని వివరంగా నా భర్తకు చెప్పాను.

నా భర్తలో మార్పు కలుగగా మాతో పాటు దేవుని వెంబడించసాగాడు. నేను నా భర్త సోదరి ఆనందించాము. స్కూలులో టీచరుగా పని చేసే దానిని. నాతో పని చేసే ఒక టీచరు గారు క్రీస్తును నమ్మిన విశ్వాసి. ఆమెను సంప్రదించి ఏదైనా సంఘము చూపమని అడిగాను. ఆమె తాను వెళ్తున్న సంఘాన్ని పరిచయం చేసింది. సరిగ్గా 6 వారాలు ఆమె చూపిన చర్చికి వెళ్ళాము. వ్యాపార పరంగా ఒక వ్యక్తితో పరిచయమయింది. ఆయన క్రీస్తును వెంబడించేవారు గనుక మంచి బోధలు బోధించే సంఘానికి నడిపించారు.

క్రీస్తును గూర్చిన సువార్త ఆయన స్నేహితుల ద్వారా తెలుసు

కున్నందున మంచి విశ్వాసంలో స్థిరపడ్డారు. దేవుని స్తుతించాను. మేము వెళ్ళే చర్చిలో నన్ను సాక్ష్యం చెప్పమని అడిగారు. క్రీస్తును నమ్మిన విధానం ఒక బ్రాహ్మణ స్త్రీ వివరించి చెప్పింది. నాకు చాలా ధైర్యం కలిగింది. క్రీస్తు ఇచ్చిన రక్షణ అనుభవంతో ఆయన ప్రేమలో సాగిపోతూ ఆమె ఆనందంగా జీవిత యాత్ర కొనసాగిస్తున్నట్లు తెలిపింది. మేము 1984లో రక్షణ పొంది పెంతెకోస్తు అనుభవంలో నీటి బాప్తిస్మం పొందాము.

మంచి స్తుతి, ఆరాధన, వాక్య బోధ, గొప్ప విశ్వాసుల సహవాసంలో చాలా క్రమంగా సంఘంలో కూడికలలో ఆనందించసాగాము.

ఎంతో ఆసక్తితో క్రీస్తును వెంబడించే రోజులలో సాతాను నా భర్త విశ్వాసాన్ని బలహీన పర్చింది. నా భర్త వివాహనికి ముందు ఒక ఇల్లు కొన్నారట అది కొన్ని చిక్కుల వలన పూర్తిగా నష్టపోయారట. వాళ్ళ నాన్నతో చేసిన వ్యాపారంలో లాభాలు రాలేదు. పిరికి వాడై యాసిడ్ తాగి స్పృహ కోల్పోయాడు. పాస్టరు గారికి ఫోను చేయగా ఆయన ప్రార్థన వలన ఆసిడ్ వాంతి ద్వారా బయటికి వచ్చేసింది. ప్రార్థన ద్వారా ప్రమాదం నుండి బయట పడ్డారు. ఎడతెగక ప్రార్థన చేస్తూ ఉండేవారు.

నా భర్త జీవితంలో మరొక అద్భుతం జరిగింది. వాళ్ళ నాన్న ఇంకు వ్యాపారం చేసేవారు. వ్యాపారం నష్టపోగా చాలా దిగులు పడిపోయారు. నేను నా భర్త భారంతో ప్రార్థించాము. ఆ రాత్రి ప్రభువు కలలో దేనిలో ఎంత సిరా కలపాలో అంతా సవివరంగా చూపించిన విధం అధిక ఆశ్చర్యం కల్గించింది. కలలో చూపినట్లు తయారు చేయగా గొప్ప విజయాలతో వ్యాపారం వర్ధిల్లింది. నా భర్తలో గొప్ప విశ్వాసం కల్గింది వ్యాపారం అభివృద్ధి చెంది మా కుటుంబం దీవించబడింది. ఎంతగానో దేవుని స్తుతించాము. సిరా వ్యాపారానికి మిషన్లు కలకత్తా నుండి తెప్పించుకొని వ్యాపారం అభివృద్ధి చేశాము. మా అత్త గారు క్రీస్తును నమ్మలేదు. ఆమె దేవుని నమ్మకుంటే ఆత్మ నరకానికి వెళ్తుందని బాధ కలిగింది. క్రీస్తును గురించి చెప్పాలని ప్రార్థించుకొని సువార్త బోధించగా ఆమె క్రీస్తును అంగీకరించింది. బాప్తిస్మం తీసుకొనుటకు ఆశించింది. భక్తుల సమక్షంలో బాప్తిస్మం తీసుకొని దేవుని

మహిమ పర్చింది. ఆ తరువాత 6 నెలలు జీవించింది. క్రీస్తు సన్నిధికి చేరింది. నేను నా భర్త ప్రభువులో ఆనందించాము. దేవుని స్తుతించి ఘన పరిచాము. హల్లెలూయా.

నాకు ముగ్గురు బిడ్డలు కలిగారు. వారిని క్రీస్తులో పెంచు ధన్యత నిచ్చారు. నా ప్రార్థనా జీవితం దేవుడు దీవించారు. ఏ అంశం గురించి గాని సమస్యను గురించి గాని ప్రార్థించగానే జవాబు లభించేది. నా భర్త 2013లో మరణమునకు చేరువయ్యారు. ఆయన ఐసియులో ఉండగా నా కొడుకును పిలిచారు. దైవ సేవకుల ప్రార్థన కావాలని కోరారు. నేను వెంటనే పాస్టరు గారిని పిలిపించాను. దైవ సేవకులు ప్రార్థన చేయగా జవాబుగా బ్రతికి ఇల్లు చేరారు. అందరితో మనసు విప్పి మాట్లాడి కొందరితో సమాధానపడి క్షమాపణ కోరవల్సిన వారిని అడిగి నెమ్మది పొందారు. నా జీవిత సాక్ష్యం మీకు మేలు కలగాలని నా దీన ప్రార్థన. సజీవుడైన దేవునికే స్తుతి మహిమ కలుగును గాక ఆమెన్.

# 37. క్రీస్తు ప్రేమ నన్ను తాకింది. క్రీస్తును సేవించి ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను.

**జక్కయ్య, నిమ్మ గూడెం**

**"మరియు మాంత్రిక విద్య అభ్యసించినవారు అనేకులు తమ పుస్తకములు తెచ్చి, అందరియెదుట వాటిని కాల్చివేసిరి. వారు లెక్క చూడగా వాటి వెల యేబదివేల వెండి రూకలాయెను." - అపొ 19:19**

**పరిచయం:** ప్రభువు నామమునకే సదా స్తుతి కలుగును గాక.

నా పేరు జక్కయ్య. నా జీవిత సాక్ష్యం అనేకులకు ఆత్మీయ మెళకువలను అందించాలని దేవున్ని కోరుతున్నాను.



రక్షణను బట్టి కృతజ్ఞతలు చెబుతున్నాను. నిత్యము విగ్రహారాధన చేసేవారము. నేను కర్నూలు జిల్లాలో జక్కంపేటలో జన్మించాను. దండకాలు వల్లించి అధిక పూజలు చేసేవారము. ఈశ్వర దండకము పుస్తకాలు కొని నేర్చుకున్నాను. చాల మాంత్రిక పూజలు చేసేవాడిని. కొన్ని స్త్రీలను వశం చేసుకునే మంత్రాలున్నాయి. ఈ పనులు చేస్తూ సొమ్ము సంపాదించేవాడిని. 100 మంత్రాలు నేర్చుకున్నాను ఆ పేరు పెట్టి పిలిచేవారు.

కొందరు క్రైస్తవులు నా జీవితాన్ని గమనించి క్రీస్తును నమ్ముకో దుష్ట శక్తులు మంచిది కాదని సలహా ఇచ్చారు కాని నేను ఉపేక్షించేవాడిని. యేసు దేవుడు కాదు మాకు ముక్కోటి దేవతలున్నారని చెప్పేవాడిని. 5 సం॥లుగా మంత్రాలు చదివేవాడిని. పాపంలో జీవించినందుకు డాక్టర్ల పరీక్ష ద్వారా నేను పెండ్లికి యోగ్యుడను కాదన్నారు. నా లోపం ఎవరికి చెప్పుకోలేదు చాలా బాధ కల్గింది. 20 సం॥లో నా శక్తిని కోల్పోయాను. గోదావరిలో దూకి చనిపోవాలని నిర్ణయించుకున్నాను. శంకరుడి భక్తుడిని గనుక మోక్షానికి తీసుకొని వెళ్తారనే ధీమాతో ఉన్నాను. ఒక సంఘ పెద్ద నాకు కర పత్రం ఇచ్చారు. నా బలహీనతను తీసివేయగలదు అనుకున్నాను. చాలా మందిని పూజించి అలసిపోయాను. యెషయా 53 లో ఆయన గాయాల ద్వారా

స్వస్థత అని రాయబడింది. కీర్తన 51లో దావీదు చేసిన పాపమును ప్రవక్త ద్వారా గద్దించబడి ప్రార్థించినట్లు హిస్సోపుతో కడగమని ప్రార్థన చేశాను. ప్రార్థన ద్వారా నాలో స్వస్థత లభించింది. గతంలో మంత్రాలు చదువుకొని తాయత్తులు కట్టుకున్నాను. ప్రభువు ఇచ్చిన స్వస్థతను బట్టి ఎంత గొప్ప దేవుడో అర్థం చేసుకున్నాను. దైవజనుల మాటలను బట్టి యేసు ప్రభువు దేవుడు అని తెలుసు కొని నా జీవితాంతం ఆయన సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. నాకు లభించిన మారుమనస్సు అనుభవం పొందిన కాలం 1991వ సం॥ మరుపు రానిది. రక్షణ బాప్తిస్మం పొందిన తరువాత క్రీస్తు వరాలను ఇచ్చారు. అగ్ని జ్వాలల వంటి నాలుక కనిపించి నన్ను తాకి పవిత్రపరచుట చూచాను.

నేను అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను, అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించు వాడను, నేను నశించితిని, రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని. అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠముమీదనుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నాయొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించి ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగి పోయెను అనెను. యెషయా 6:5

నాలాంటి మాంత్రికులు ఎక్కడ జీవించినా ఆ గ్రామానికి కీడు కలుగుతుంది, దుర్మార్గపు జీవితాన్ని జీవించాను. ఇతరుల మంచిని సహించేవాడిని కాదు. మాంత్రికులు అపవాది బిడ్డలు అన్నాడు నేను ప్రధాన పాపినని ఏడ్చి ఒప్పుకొని పశ్చాత్తాపపడిన తరువాత క్రీస్తు నన్ను క్షమించి రక్షించి ఆయన బిడ్డగా మార్చారు. నమ్మి బాప్తిస్మం పొంది క్రీస్తుతో క్రొత్త జీవితం ఆరంభించాను.

బైబిలు ట్రైనింగ్ అవసరం గ్రహించి పాస్టరు కోర్సులో చేరి వాక్యం గూర్చి సరైన అవగాహన పొంది క్రీస్తు ప్రేమలో ఆనందంతో సేవను కొనసాగించాను. దయ్యముల దాడి వలన శ్రమలు వస్తాయని నాకు తెలుసు గనుక యేసు రక్తము జయమిచ్చునని నా ప్రార్థనా జీవితంలో స్వస్థత వరం పొంది నేను ఎందరికో స్వస్థత ఇస్తూ యేసును మహిమపరుస్తున్నాను. 18

సంవత్సరాలుగా స్త్రీకి నడుము వంగిపోయింది దయ్యం బలం వలననే అని వ్రాయబడింది. ప్రతి బాధ నుండి విడిపించగలిగేది పాప బంధాల నుండి రక్షించేది క్రీస్తు రక్తము. ప్రతి పాపము నుండి రక్షించి ప్రతి వ్యక్తి క్రీస్తును ఆశ్రయిస్తే తన స్వకీయ స్వాస్థ్యముగా తీర్చి దిద్దగలరని నమ్మాను. ఒకపుడు భయంకర మాంత్రికుడను, నేడు క్రీస్తు నన్ను స్వస్థపరచి రక్షించి తన పరిశుద్ధ పరిచర్యలో నియమించారు. క్రీస్తును ప్రేమిస్తూ సేవ చేయుటలో నిండైన తృప్తి ఆనందం ఉంటుంది. క్రీస్తు రెండవ రాకడ సమీపిస్తుందని అందరు గ్రహించి రక్షణ పొందాలని అందరిని హెచ్చరించు బాధ్యత నా వంటి సేవకులు వహించాలి. అంతే కాదు ఆ రాజ్యం ఎట్లుండునో, ఎలా చేరాలో మెళకువలు తెలుపుట అవసరము. ఆ రాజ్యంలో సింహాలు గడ్డి మేస్తాయి. సర్పాలు హాని చేయవు పిల్లలు ధైర్యంగా ఆడుకుంటారు. ఎంత పాపినైన క్రీస్తు క్షమించగలరు. ఒక్క మాట పశ్చాత్తాపంతో క్షమించమని అడగాలి. క్రీస్తు కార్చిన అమూల్య రక్తంలో అపార శక్తి ఉందని నమ్మాలి. క్రీస్తు సేవ సముద్ర తీరంలో  కొనసాగిస్తున్నాను. అన్యులు క్రీస్తును కనుగొనుటకు ప్రయాసపడుతున్నాను. నాకు దేవుడిచ్చిన భార్య పని చేయుచుండగా నేను సంపూర్ణ సేవలో కొనసాగుచున్నాను. నా సేవ నిరాటంకంగా సాగునట్లు చదువరులు ప్రార్థించగలరు. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్.

# 38. క్రీస్తును గూర్చి తెలియని నన్ను వెదకి రక్షించి సాక్షిగా నిలిపిన ప్రభువుకు నా స్తుతి చెల్లిస్తున్నాను

బొంతల కృష్ణరామ చంద్రయ్య శెట్టి, మదనపల్లి

"యెహోవా మహాత్మ్యం గలవాడు. అధిక స్తోత్రము పొందదగినవాడు."
- కీర్తన 96:4

**పరిచయము :-**

హిందూ సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను. బాల్యంలో చదువు సరిగా రాలేదు. ప్రతి తరగతి రెండు సార్లు చదివేవాడిని. చివరకు నాతో చదివిన వాడే నాకు లెక్చరరుగా వచ్చే స్థితి కలిగింది. బాగా చదివే విద్యార్థుల ప్రక్కగా కూర్చొని కాపీ కొట్టి ఎస్.ఎస్.ఎల్.సి పాసయ్యాను. నీ నంబరు తప్పు పడి వుంటుందని మా నాన్న అన్నారు. నేను చాక్లెట్లు కొనుక్కొని చప్పరించాను. వ్యాపారం చేసే కుటుంబము గనుక డబ్బు చాలా ఉండేది. యిల్లు వదలి పుణ్య క్షేత్రాలన్నీ దర్శించాలని బయలుదేరి, తిరుపతి నుండి కన్యాకుమారి వరకున్న చిన్న పెద్ద దేవాలయాలన్నీ దర్శించాను. అర్థం లేని జీవితం వ్యర్థమనిపించింది. చనిపోదామని తలంచేవాడిని. నీటి చెంతకు చేరాను. ఏదో ఒక స్వరం అని వినిపించింది. వెంటనే ఆలోచించాను. ఒకవేళ దూకిననూ చావకపోతే నా గతి ఏమి? కాలు చేయి విరిగిపోతే నన్నెవరు చూస్తారు? దేవుడే వివేకమిచ్చి నన్ను బ్రతికించారు. కన్యాకుమారి వెళ్ళాలా? గోవా వెళ్ళాలా ఆలోచించాను. నెమ్మది ఎలా లభిస్తుంది? అని ఆలోచించాను. సికింద్రాబాద్ గోడ మీద దైవ వాక్యం వ్రాయబడియుండగా చదివాను.

**రోమా 6 : 23**

పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవము" ఆ వాక్యమెన్నడూ ఎక్కడా చూడలేదు. ఆహా! క్రైస్తవులు ఏదో వ్రాస్తారులే అనుకున్నాను. కాని ఆ వాక్యం

చదువుట వల్ల మనస్సుకు ఊరట, నెమ్మది కల్గింది. దేవుని వాక్యం శక్తి గలది. రెండంచుల ఖడ్గమే కదా! గతంలో రూ.500/-లు చేత పట్టుకొని యిల్లు వదిలిపెట్టాను. అది 1964వ సంవత్సర కాలంలో చాలా ఎక్కువ సొమ్ము అనవచ్చును. గతంలో దమ్మిడీలు, అర్ధణాలు, బేడలు, కాణీలు ఉండేవి. ఒక దమ్మిడీకి జేబు నిండా మరమరాలు నిండిపోయాయి. ఆ కాలంలోనే పుట్టాను. ఎందుకో ఆ వాక్యం నన్ను వెంటాడింది. దగ్గరలోనున్న హెబ్రోను చర్చిని చేరాను. అక్కడ యిద్దరు వ్యక్తులు కన్పించారు. నన్ను ముందుకు రమ్మన్నారు. అక్కడ శ్రావ్యంగా అర్ధవంతంగా పాడే పాట నన్ను ఆకర్షించింది. ప్రభువు సన్నిధి ప్రతి స్థితిని తాకుతుంది అనే అర్థం వుంది. మరొక పాట పాడితే బాగుండును వినాలనిపించింది. దైవ వర్తమానం వినిపించారు. రొట్టె పంచారు. అందరూ క్రమముగా తీసుకున్నారు. మా హిందూ దేవాలయాల్లో ప్రసాదానికి ఎగబడే అలవాటుంది. రొట్టె చిన్న ముక్క నోట్లో వేసుకొని ఒక చుక్క ద్రాక్షా రసం త్రాగారు. రొట్టె యిది క్రీస్తు శరీరము, ద్రాక్షా రసం క్రీస్తు రక్తానికి సాదృశ్యమని ప్రార్థించారు. నేను కూడా అనాలోచనగా ఒక చుక్క త్రాగాను. ఆ దైవజనుడు ప్రార్థించాడు. నా పేరు, ఊరు ఏమీ తెలియని నా గూర్చి ప్రార్థించుట నన్ను ఆశ్చర్యపరిచింది.

ఒక్కొక్కరి అవసరాల గూర్చి భారంతో క్రీస్తు నామంలో ప్రార్థించాడు. ఆ పద్ధతి నన్ను తాకింది. ఆశ్చర్యం కల్గించింది. రెండవ వర్తమానం ఆరంభమయింది. ఆ సందేశ సారాంశములో "నీ బ్రతుకు వల్ల ఎవరికి ఉపయోగము? ఓ తిరుగుబోతా! త్రాగుబోతా! ఓ దొంగా! అబద్ధికుడా, నీవు ఈ రోజే మరణిస్తే ఎక్కడికి వెళ్ళగలవో తెలుసా? నీ బ్రతుకు మార్చుకో దేవుని దగ్గర నీ పాపాలు ఒప్పుకో ఆయన రక్తధారలలో నిన్ను ప్రక్షాళన చేసి పునీతుణ్ణి చేసి పరలోకం యిస్తారని తెలుసా? ఆ దైవజనుడు కళ్ళు మూసుకొని చెప్పుటకు ఆరంభించాడు. మన పాపాలు మనల్ని తరుముతాయి. కుల గోత్రాలు నిన్ను రక్షించలేవు, యేసును విశ్వసించు. నీవు రక్షింపబడతావు" అని హెచ్చరించాడు. ఆ మాటలన్నీ నా హృదయంలో చలనాన్ని కల్గించాయి. ఆయన నన్ను సమీపించారు. "బాబూ, నీవు ప్రార్థిస్తావా?" అని అడిగారు. "నాకు రాదండి" అని చెప్పాను. అందరితో

పాటు నేను కళ్ళు మూసుకుని ప్రార్థించుటకు ఆరంభించాను. క్రీస్తు ప్రభువా! నీవు నా కోసం, అందరి కోసం యీ లోకానికి వచ్చావు. నీ సమాధి ఖాళీగా ఉందన్నారు. సజీవుడవైన దేవుడవు నీవే యేసయ్యా, నా ప్రాణం, దేహం, నా ఆత్మను సంపూర్ణంగా నీకే సమర్పిస్తున్నాను అని తెలియకనే ప్రార్థించాను. అదే పరిశుద్ధాత్మ ఉచ్చరింపశక్యము గాని మూల్గులతో ప్రార్ధన ఆ క్రమంలో నేర్పించారు. అది 1964వ సంవత్సరము ఏప్రిల్ నెల, 27వ తేదీ. నా వయస్సు 40 సంవత్సరాలు. నాకొక బైబిలు యిచ్చి చదివి ప్రార్థించుకో మన్నారు. సహవాసంకై మందిరానికి క్రమంగా రమ్మని ఆహ్వానించారు. భక్తితో బైబిలు మోకాళ్ళ మీద చదువుటకు ఆరంభించాను. తలుపులు గడియ పెట్టి ఏకాంతంలో చదువుటలో ప్రశాంతత లభించేది. ఎందుకనో పరమానందం కల్గింది. ఆ సంతోషంలో దు:ఖం కూడా వచ్చింది. ఎన్నో పుణ్యక్షేత్రాలు తిరిగాను. ఏ ప్రాంతంలో లభించని దివ్యానుభూతి, ఈ దేవుని సన్నిధిలో లభ్యమయిందని కృతజ్ఞతతో స్తుతించాను. నా తల్లిదండ్రులను చేరాను. నా రక్షణానుభవ వివరాలన్నీ తెల్పాను. నాకు మత పిచ్చి పట్టిందని మూడు రోజులు పిచ్చి ఆస్పత్రిలో ఉంచారు. గతంలో అక్క దగ్గర అమ్మ దగ్గర డబ్బులు దొంగతనం చేసానని జ్ఞాపకము వచ్చింది గనుక వారిని క్షమించమని క్షమాపణ అడిగాను. నా హృదయంలో ఈ మాట మారు మ్రోగింది. "మారుమనస్సుకు తగిన ఫలాలు ఫలించాలి." నెమ్మదిగా యవ్వనస్తుల సదస్సులో పాల్గొన్నాను. మూడు వందల మంది యవ్వనస్తులు పాల్గొన్నారు. బాప్తీసము యిస్తున్నామని నా పేరు తీసుకున్నారు. డాసన్ అను దైవజనుడు బిర్రుగా నిలబడిన నన్ను మంచి నీటిలో ముంచి బాప్తీసమిచ్చారు. నా అసలు పేరులో కృష్ణ మూర్తి అని ఉంది. అతను గోపికాలోలుడు. ఆ పేరు వద్దని నీ పేరు మార్చుకో అని తెల్పి తిమోతి అన్నారు. ఆ తిమోతి గానే బ్రతికాను. ఆ కృష్ణ మూర్తి చనిపోయి తిమోతిగా బ్రతికాలి. నీ డబ్బు, నీ సమయము కాదు నీవే కావాలి. నాకు కాదీ బోధ అనుకోవద్దు. చేయిఎత్తు నీసమ్మతి తెలియజేయి ప్రభుపాదసేవకు సమర్పించుకో అన్నారు. నా మనస్సులో మాట ఆ దైవజనుడు మాట్లాడసాగాడు.

యింటికి వెళ్ళి నాన్నతో చెప్పాను. దైవసేవకు అంకితమయిపోతా

నన్నాను. ఆస్తి యివ్వను అన్నారు. నాకేమి ఆస్తి వద్దు, దేవుడే చాలు అన్నాను. 2 రోజులు గడువిస్తాను. ఆలోచించి తేల్చుకో అన్నారు. నా స్వకీయులంతా నేను దూరమయిపోతున్నానని ఏడ్చుట ఆరంభించారు. మా చిన్నాయన నన్ను చేరి మనయింటి తలుపులు తెరిచి ఉంటాయి. నీవు వస్తే పెండ్లి చేస్తామన్నారు. చేతిలో 100రూ పెట్టారు. బట్టలు సర్దారు. ఇక ప్రభువే నా నాయకుడు నా అండ ఆయనే. హెబ్రోను చేరాను నా కాపరి నన్ను పోషిస్తారని నమ్మాను వివిధ ప్రాంతాలలో సేవ చేయగలిగాను ఖమ్మం, గుంతకల్లు, కడపలో పని చేసాను. నా దేవుడు నాకు విశ్వాసియైన భార్యనిచ్చాడు. మంచి బిడ్డలు సంతానంగా యిచ్చాడు. గతంలో మాది ఉమ్మడి కుంటుంబం అందరూ పాప భ్రష్టుడవు నీవు క్రీస్తును వదులుకోవాలని నిర్భంధించారు. దేవునితో సంప్రదించాను. గంభీరమైన స్వరంతో ప్రభువు మాట్లాడారు. దావీదు సమస్తము సంపాదించుకున్నాడు. చాలా ఆశ్చర్యం కల్గింది. అది చాలా స్పష్టమైన స్వరం నా కర్తవ్యం, బోధించి నా భవిష్యత్తును చూపింది. అదే వాక్యము. హల్లెలూయ.

నేను బైబిలు సందేశాలను తర్జుమా చేసే పని నిర్వహించాను. 40 సుదీర్ఘ సంవత్సరాలు సేవ చేసాను. నరక పాత్రుడనైన నన్ను ధూళిగా నున్న నన్ను కృపచూపి దీవించి కాపాడారు. లోకస్తులైన యవ్వనస్తులతో సువార్త పంచుకొనునపుడు నీలో మదం గర్వంతీసి వేసికో. పాపంతో చెలగాట మాడరాదు. క్రీస్తును నమ్ము మహిమ కొరకు జీవించు. ఇదే అనుకూల సమయము రక్షణ దినము అని తీవ్రంగా హెచ్చరించి వారిని రక్షణాను భవంలోనికి నడుపుట చాలా ఆనందం కల్గించేది. గమ్యం లేని నిరాశలో కృంగిన నన్ను దైవ వాక్యం నిత్య జీవమందు ధన్యత కల్గించు గమ్యంకై నడిపించింది. మంచి కుటుంబమిచ్చింది. ప్రియ చదువరి నీలో క్రీస్తున్నాడా? క్రీస్తు కొరకై జీవించు ఆమెన్.

# 39. ఇశ్రాయేలు స్తుతులపై ఆసీనుడైన క్రీస్తు వాక్యానుసారముగా ఆయన చిత్తం తెలియజేసి నడిపించారు.

**శ్రీమతి సోనియా స్టెల్లా, కర్నెల్ కాలనీ**

**"నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును." -సామెతలు 3:6**

**పరిచయం:** ప్రభువు నామమునకు స్తుతి మహిమ యుగయుగములకు చెందును గాక. అందరికి వందనములు.

నా పేరు సోనియా స్టెల్లా. ప్రభువు కృప వల్ల తల్లిదండ్రులు మంచి విశ్వాసులుగా ఉన్న గృహంలో జన్మించాను. క్రైస్తవ విశ్వాసులుగా క్రీస్తు ప్రేమతో సండేస్కూలు వాతావరణంలో ప్రశాంతంగా బాల్యాన్ని గడిపాను. 7వ తరగతిలోనే నా ఆత్మీయ నేత్రాలు ప్రభువు తెరిచారు. 2007లో ప్రభువును నా స్వంత రక్షకునిగా స్వీకరించాను. 2010లో నీటి బాప్తిస్మం తీసుకొని సంఘ సభ్యురాలిగా ప్రభు రాత్రి భోజన సంస్కారాలను ఆచరించసాగాను. అడుగడుగున వాక్యం నాకు దీపమై నా త్రోవను నడిపించగా స్పష్టమైన మార్గంలో నా ప్రగతి సాధించుకునే ధన్యత పొందాను. ఒక యవ్వనస్తురాలిగా దేవుని సహాయం వాక్యం ద్వారా పొందాను.



**మొదటి వాగ్దానము పొందుట :**

21 మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును. యెషయా 30:21

మొదట నాకు సరిగ్గా అర్థం కాలేదు. గాని విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము జీవితము నాకు ఆదర్శంగా ఉండేది. నీతిమంతుడు వెలిచూపు వలన కాక విశ్వాస మూలముగా జీవించును అనే సత్యము గ్రహించగలిగాను. దేవుని చిత్తమును ఎలా తెలిసికొనగలము? ప్రార్థన ద్వారానా? వాక్యం

ద్యానించుట ద్వారానా? అని ఆలోచించి వాక్యం, ప్రార్థన సహవాసం జీవితంలో భాగంగా కనిపెట్టాను. చాలా పెద్ద విషయాలలో దేవుని చిత్తం జరగాలని ఆశిస్తాము. తెలుసుకోవాలని కోరుకుంటాము గాని అతి చిన్న విషయాల్లో కూడ దేవుడు స్పష్టంగా తెలియచేస్తాడని అనుభవం ద్వారా తెలుసుకోలిగాను. భక్తసింగు, అబ్రహాము జీవితాలు ఆదర్శమయ్యాయి.

ఆ సంవత్సరం డిసెంబరు 31 రాత్రి పొందిన వాగ్దానాలలో ఒక వాక్యం నన్ను ఆత్మీయంగా బలపర్చింది. క్రీస్తు గొప్ప కాపరిగా ఉన్నాడు.

14 నీ సరిహద్దులలో సమాధానము కలుగజేయువాడు ఆయనే మంచి గోధుమలతో నిన్ను తృప్తిపరచువాడు ఆయనే కీర్తన 147:14

నా జీవితంలో డాక్టరుగా కెనడా వెళ్లాలని కోరుకున్నాను. మా నాన్నగారికి ఆస్ట్రేలియా వెళ్లాలని ఉంది ఏ ప్రాంతం నీ చిత్తములో ఉందో స్పష్టంగా తెలుపండి అని ప్రార్థించాను.

యెహూవాను స్తుతించుడి. ఆకాశవాసులారా, యెహూవాను స్తుతించుడి ఉన్నతస్థలముల నివాసులారా, ఆయనను స్తుతించుడి ఆయన దూతలారా, మీరందరు ఆయనను స్తుతించుడి ఆయన సైన్యములారా, మీరందరు ఆయనను స్తుతించుడి. కీర్తన 148:1-2

బైబిలులోఆ పేర్లు కనిపించవు గాని వాక్యం ద్వారా చూపాడు. ఆయన మీకొరకు ఎన్ని గొప్ప కార్యములను చేసెనో అది మీరు తలంచుకొని, మీరు యెహూవాయందు భయభక్తులు కలిగి, నిష్కపటులై పూర్ణ హృదయముతో ఆయనను సేవించుట ఆవశ్యకము. 1సమూ 12:24

నీకు ఉపదేశము చేసెదను నీవు నడవవలసిన మార్గ మును నీకు బోధించెదను నీమీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను. కీర్తన 32:8 ఈ వాక్యాలు బలపర్చాయి.

అద్భుతంగా జూలై నెలలో ఆఫర్ వచ్చింది. వీసా కొరకు పేపర్లు సిద్ధపర్చాలి. నా స్నేహితురాలు సర్టిఫికెట్ల కొరకు ప్రిన్సిపాల్ గారిని అడుగగా ఊహించని రీతిగా చాలా ప్రేమగా మాట్లాడారు. అమ్మా, నీకు ఏ డాక్యుమెంట్లు కావాలన్న ఇస్తాను అన్నారు. వాక్యమే బలపర్చింది.

ఒకడు తనకేర్పరచుకొనిన మార్గము ఎట్టిదైనను తన ద ృష్టికది న్యాయముగానే అగపడును యెహోవాయే హృదయములను పరిశీలన చేయు వాడు.

**సామెతలు 21:2**

ESI ఆస్పత్రిలో ఇంటర్న్‌షిప్ చేసే రోజుల్లో ఉన్నత విద్య ఉద్యోగం చేయదలచి విదేశాలు వెళ్లాలని కోరుకున్నాను. సెప్టెంబరులో క్లాసులు జరుగుతాయి. గనుక అన్ని పేపర్లు పూర్తి చేసి నింపాలి. నీ చిత్తమైతే సమయానికి అన్ని సమకూడితే వెళ్తాను లేకపోతే ఆగిపోతాను అని ప్రార్థించాను.

ఆ రోజుల్లో ఆర్థికంగా నా తల్లిదండ్రులు క్లిష్ట పరిస్థితులలో ఉన్నారు. బైబిలు స్టడీ సమయంలో పాస్టరుగారి సందేశముతో సుస్పష్టముగా నీ ఆదర్శాలేమి? నీ గురి ఏమి? నీ ప్రాధాన్యత ఏమి? ప్రార్థించి తెలుసుకున్నావా? తాపత్రయంతో విదేశాలు కోరుతున్నావా? ఆలోచించుకో. నా స్వంత చిత్తమా దేవుని చిత్తమా? అని చాలా లోతుగా ఆలోచించాను. స్వంత చిత్తంలో స్వకార్యాలు చేస్తే పేక మేడలుగా కూలిపోతాయి. నిరాశ మిగులుతుంది. నా కుటుంబానికి అగౌరవం లభిస్తుంది. అదే సంపూర్ణంగా దేవుని చిత్తమైతే ఆశీర్వాదకరము. స్వంత చిత్తములో తల్లిదండ్రుల ప్రమేయం ఉండదు. తీవ్ర నష్టం ఎదుర్కొనవచ్చు దేవుని చిత్తంలో ఆయన ఇచ్చే ఆశీర్వాదాలు నిత్యత్వం వరకు నిలుస్తాయి. శాశ్వత ఆనందమును ఇస్తాయి. తలగా ఉంటాము విజేతలము కాగలము.

మనలను దేవుడు హృదయ పూర్వకంగా తీసుకొని వెళ్ళదలిస్తే ఆ అనుభవాలు వేరొకరికి మంచి ప్రయోజనాలనిచ్చే కృప తప్పక ఇస్తారని నమ్మి స్తుతించాలి. మొదటిది ఆలస్యంగా జవాబు పొందు సంధర్భాల్లో ఆలస్యాలు నిరాకరణకు ఆదారం కానేరవు.

రెండవది దారిలేక ఆగిపోవు స్థితి ప్రభువు రానీయరు. ప్రతి సమస్యకు ఆయన దగ్గర జవాబు ఉంటుంది.

మూడవది ఎండి పోవుట లేక డబ్బు లేకపోవుట ఆర్థిక లోటు లేదా లేమి వీటిని బట్టి బాధ్యతగా భారంతో ప్రార్థించాను. ప్రభువు కృపలో

డిసెంబరు మొదటి వారంలో ఆఖరుగా ఫైలు చేసి పంపాను. జనవరిలో తరగతులు ఆరంభం కానున్నాయి. కాస్త నిరాశకు ఒత్తిడికి గురయ్యాను. ప్రతిసారి నాకు ఆ సంవత్సరంలో ప్రభువు నాకిచ్చిన వాగ్దానం జ్ఞాపకం చేసుకొని ధైర్యం కలిగించేవారు. అది డిసెంబరు 18వ తేదిన ఉదయాన్నే లేచి ప్రార్థించి క్యాలెండరులో వాక్యాన్ని చూచాను. కీర్తన 147:14 ప్రభువు సూటిగా మాట్లాడారు. నన్ను ఆకర్షించిన వాక్యం మంచి గోధుమలతో తృప్తి పరుస్తాను అనగా మంచి శ్రేష్టమైన విశ్వాసుల సహవాసము నాకొరకు సిద్ధపరచి విదేశంలో ఉంచారని నమ్మాను. గోధుమలు అనగా వాక్య సమృద్ధి నేనెక్కువగా అన్య ప్రాంతాలలో అపరిచితుల మధ్య ఉన్నాను. నేను ఆత్మీయంగా బలపడిన సహవాసం ఉంటుందా లేదా అని దిగులుపడేదాన్ని. వాక్యంలో జవాబు పొందాను.

ప్రభువా నేనిపుడు ఎదుర్కొనే పరిస్థితులలో సంపూర్ణంగా నీ చిత్తము జరుగనీయుడి. గతంలో ఇశ్రాయేలీయులు కానాను చేరుటకు ఐగుప్తు నుండి తక్కువ సమయం ఉండగా జీవిత పరమార్థం దేవుని చిత్తం తెలుసుకొని దేవునిపై పూర్తిగా ఆధారపడాలని స్పష్టంగా దేవుడు మాట్లాడి ఆకలి దప్పిక తీర్చి వారు పూర్తిగా దేవునిపై ఆధారపడునట్లు నేర్పించిన రీతిగా నా జీవితంలో నాకు దేవుడే ఆధారమని నేర్పించారు. నా కొరకు నా సంఘము నా తల్లిదండ్రులు భారంతో ప్రార్థించారు. భక్తి గల తల్లిదండ్రుల ద్వారా దేవుని తెలుసుకునే కృపను ఇచ్చారు. సవాళ్ళనెట్లు ఎదురుకోవాలో పోరాటాల్లో జయం పొందుట ఎట్లు ప్రార్థన ద్వారా నేర్పించారు. బాల్యంలో నా అవసరాలను నాన్నను అడిగితే ప్రార్థన చేయి నా ద్వారా దేవుడు నీకిస్తాడమ్మా అనేవారు. విదేశంలో ఉంటూ సాక్షిగా జీవిస్తున్నాను. హల్లెలూయ ఆమెన్.

# 40. సువార్త పక్రటించే పాదాలుగా నన్ను మార్చి ఆయన సేవలో ఘనపరిచారు.

**బిషప్ డా. ఎలీషా కాలేపల్లి గారు**

**నీవు నా సేవకుడవు... నేను నిన్ను నిర్మించితిని" – యెష. 44:21**

**పరిచయం:** నా పేరు కాలేపల్లి ఎలీషాగారు అన్యజనులకు అందించబడిన అమూల్యమైన దేవుని దీపము. ఎక్కడో మారుమూల గ్రామంలో దేవుని ఎరుగని అన్య కుటుంబములో పుట్టి, శరీరంలో దాచుకోలేని ఎన్నో వ్యాధి బాధలను అనుభవిస్తూ దేవుని దర్శనము ద్వారా తూర్పు గోదావరి జిల్లా, ధవళేశ్వరంలోని ఎర్రకొండకు వచ్చి దేవుని ధ్యానంలో గడిపి అనతికాలంలోనే ఆత్మ కలిగిన అతిపెద్ద సంఘమును స్థాపించిన అద్భుత దైవజనుడు.



కాలేపల్లి ఎలీషాగారు... సౌమ్యుడు, సహనశీలి మరియు ప్రార్థనా యోధుడు. దేవుని రాజ్య స్థాపన కొరకై అహర్నిశలు శ్రమించిన అలుపెరుగని ఆణిముత్యం. వాక్యాన్ని బోధించడమే కాదు... వాక్యానుసారముగా జీవించడమే ఆయనకున్న సాక్ష్యం.

యేసుప్రభుని సేవ మిక్కిలి దొడ్డదనియెంచి, నిత్యజీవాధిపతియైన పరమ తండ్రి సేవలో కన్నీటి ప్రార్థనా విజ్ఞాపనలతో, నశించుచున్న ఆత్మల యెడల భారము కల్గి, క్రీస్తు చూపిన ప్రేమే మాదిరిగా గల నిజమైన భక్తితో అనేక వేల మందిని రక్షణ సువార్త ద్వారా ప్రభువు పాదముల చెంతకు చేర్చిన మహనీయుడు కాలేపల్లి ఎలీషాగారు.

2000 మందికి పైగా బాప్తీస్మములిచ్చి, "హౌస్ ఆఫ్ ప్రేయర్" పరిచర్యలను స్థాపించి వాటిని 40 సంఘములుగా విస్తరింపజేసి, తాను తీర్చిదిద్దిన 100కు పైగా గల సంఘాలను దైవసేవకులకు అప్పగించిన నిస్వార్థ జీవి కాలేపల్లి ఎలీషాగారు. తన ఇరువురు కుమారులను,

కుమార్తెలను కూడా దేవుని పరిచర్యకు సమర్పించి, తాను మరియు తన కుటుంబము దేవుని కొరకే అంకితం అని చాటి చెప్పిన మాదిరి కల్గిన సేవకుడు కాలేపల్లి ఎలీషాగారు.

విశ్వాసము, విధేయత, ప్రేమ, ప్రార్థన, ఐక్యత, సఖ్యత, సంతోషము, సమాధానము, ఆత్మీయత, అనురాగము అన్నీ తానై, అంతటా సువార్తకు సాక్షిగా, దేవుని చేతిలో సాధనముగా జీవించడమే లక్ష్యంగా బ్రతుకుతున్న సత్యశీలుడు కాలేపల్లి ఎలీషాగారు.

క్రైస్తవ సంఘమునకు, సమాజమునకు ఎనలేని సేవలందించిన ఇట్టి ఘనుడైన దైవజనుని సన్మానించుట, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ధన్యత. ఇది దేవునికి మహిమ. దేవుని ఉచితమైన కృపద్వారా ఇంతగా హెచ్చించబడిన మా ప్రియులు ఎలీషాగారు, మరింత ఆయురారోగ్యములతో వర్ధిల్లుతూ, అనేక మందిని దేవుని పనిముట్లుగా తీర్చిదిద్దుతూ, దేవుడు అనుమతించిన జీవితకాలమంతయు మరియు ఆయన రాకడ పర్యంతము నమ్మకమైన సేవలో మరింతగా ఎదుగుచూ కొనసాగాలని ఆకాంక్షిస్తూ...

**ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్**
**ఆంధ్ర ప్రదేశ్**
**ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్**
**క్రౌన్ ఆఫ్ క్రిస్టియన్ కౌన్సిల్ - 2019 అవార్డు గ్రహీత**

# 41. నన్ను శ్రమల నుండి రక్షించి కాపాడిన క్రీస్తుకే మహిమ

మరియ భాగ్యం, విజయవాడ

**“యెహోవా మందిరములో నిలువబడినవారు వర్ధిల్లుదురు”. కీర్తన 92:13**

దేవుని పరిశుద్ధ నామమునకు స్తుతి కలుగును గాక !



**పరిచయం :** నా పేరు మరియ భాగ్యం. నా యొక్క నివాసము విజయవాడ. నేను క్రైస్తవ కుటుంబములో జన్మించాను. నా తల్లిదండ్రులకు నలుగురు ఆడపిల్లలము. నేను రెండవదానను. మా నలుగురు అక్కా చెల్లెళ్లలో నేనే దేవుడంటే ఎంతో ఆసక్తిగా ఉండేదానను. సి.యస్.ఐ చర్చికి వెళ్లే దానను. కాని దేవుడు మాట్లాడే అనుభవంగాని, రక్షణను గురించి గాని నాకు తెలిసేవి కాదు. నామకార్ధ స్థితిలో ఉండే వారము. మా తల్లిదండ్రులు చాలా ప్రేమ కలిగినవారు. చాలా ప్రేమతో మమ్ములను పెంచారు. మేము నలుగురు ఆడపిల్లలము గనుక మాకు చిన్న వయస్సులోనే వివాహము చేసినారు. నాకు 9వ తరగతి చదివే సమయములోనే చేశారు. నా భర్త పేరు దుర్గారావు. మా అత్తగారి కుటుంబము దేవుడంటే తెలియనివారు. నేను మాత్రము ప్రార్థించేదానను. మాకు ఒక బాబు పుట్టాడు. క్రాంతికుమార్‌కి 10 నెలలు వచ్చినప్పుడు నా భర్తకు ఎవరో చేతబడి చేయించారు. కాళ్ళు రెండు పడిపోయి నడవలేని స్థితి. ఆసుపత్రిలో చూపించుకొని మందులు వాడాము కాని ఏ మాత్రం తగ్గలేదు. ఇది చేతబడి అని భూతవైద్యుని యొద్దకు తీసుకొని వెళితే 41రోజులు గడువుపెట్టి బాగు చేయటం ఎవరి వలన కాదు. నీవు మరికొన్ని రోజులలో మరణిస్తావని చెప్పారు. బాగు చేసినా తగ్గదని చెప్పారు. ఆ సమయంలో ఎంతో దు:ఖించాము. అప్పటికి మా అత్తగారు దేవుని నమ్ముకొని బాప్తీస్మము పొందారు. చేతబడి చేసిన గడువు వచ్చింది. ఆ రాత్రి ఆయన చనిపోయే స్థితి. కాళ్ళు, చేతులు, నాలుక వెనుకకు లాక్కుపోవడం మరణావస్థలో ఉన్నారు. దేవుడు మా అత్తగారిని తట్టి లేపి ప్రార్థించమని

చెప్పగా ఆమె ప్రార్థిస్తూ ఉండగా ఆయన దగ్గర ఉన్న అపవిత్రాత్మ వెళ్ళిపోయినట్లు, దేవుని హస్తము ఆయన నోటిలో మందు వేసినట్లుగా దేవుడు బయలుపరచారు. ప్రాణం అయితే నిలబడింది కాని 6 నెలల వరకు నడవలేని స్థితి. తర్వాత ఆయనను నిడమానూరు దైవజనులు పి. నిరీక్షణ రావుగారి ప్రార్థన మందిరము నకు తీసుకొని వెళ్లారు. 26 రోజులు దేవుని మందిరములో ఉండి ప్రార్థించగా దేవుడు ఆయనను దర్శించి మాట్లాడి స్వస్థపరచినారు. దేవునికే మహిమ కలుగును గాక. తర్వాత నేను కూడా ఉపవాస ప్రార్థనలో ఉండి ప్రార్థించినప్పుడు దేవుడు 116వ కీర్తన ద్వారా నాతో మాట్లాడారు. మేము ఇద్దరము బాప్తీస్మము పొందాము. ఆ రీతిగా దేవుడు నా కుటుంబమును రక్షించారు. నా భర్త పేరు నిరీక్షణరావుగా నామకరణం చేశారు. తరువాత ప్రభువు సేవ కొరకు పిలిచారు. దేవుని సేవ అంటే ఎంతో కష్టం అని విశ్వాసులుగా ఉంటూ దేవునితో సాగాలని నా భర్తగారు దేవుని మాటకు లోబడలేదు.

ఆ రీతిగా ఎన్నో పనులు, వ్యాపారాలు ఎన్ని చేసినా కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉండేది. కుటుంబంలో నెమ్మది ఉండేది కాదు. మనశ్శాంతి, సంతోషం లేని స్థితి. తర్వాత రెండవబాబు పుట్టాడు కిరణ్ కుమార్. పేరుకు మాత్రము బ్రతికి యున్నాము కాని కుటుంబములో నెమ్మదిలేని పరిస్థితి. చినబాబుకు 7 నెలలు వచ్చినప్పుడు నాకు రొమ్ము మీద గడ్డ వచ్చినది. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా, ఎన్ని మందులు వాడినా ఏమి ప్రయోజనం లేదు. ఆ బాధకు రాత్రి పగలు నిద్రాహారాలు లేక ఎంతో ఏడ్చేదానను. గుంటూరు ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. డాక్టర్లు ఆపరేషన్ చేయాలని చెప్పారు. బాబు పాలు తాగేవాడు. బాబుకు పాలు కూడా లేని పరిస్థితి. ఆ సమయంలో మెడిసిన్ తీసుకొని వచ్చారు. ఏమి ప్రయోజనం లేదు. రోజు రోజుకు నా బాధ ఎంతో ఎక్కువై పోయింది. ఆ సమయంలో ప్రార్థిస్తుండగా ప్రభువు నా కుమారీ మిమ్ములను సేవ కొరకు పిలిచాను. నా సేవ చేయకుండా నా మాటకు లోబడుట లేదు. నేనే నిన్ను మొత్తాను. నా మాటకు లోబడితే ఇప్పుడే స్వస్థపరుస్తానని ప్రభువు మాట్లాడారు. నేనైతే ఎంతో ఏడుస్తూ మీ మాటకు లోబడతామయ్యా. నన్ను స్వస్థపరచమని ఎంతో దు:ఖముతో

ప్రార్థించాను. అప్పటికీ ఎన్నో రోజులుగా మందులు వాడినా ఆసుపత్రులకు తిరిగినా ఏమాత్రం తగ్గనిది ప్రభువు మాట్లాడిన వెంటనే గడ్డ పగిలిపోయింది. దేవునికి స్తోత్రము కలుగును గాక. నేనైతే సేవ చేయుటకు ఇష్టపడేదానను కాని నా భర్తగారు పిల్లలు చిన్నవారు సేవ వద్దని చాలాకాలము దేవుని మాటకు లోబడలేదు. మా చినబాబుకు 19 నెలలు వచ్చాయి. కాని నడువలేక పోయేవాడు. చాలామంది పెద్దవారు ఈ బాబును పెద్ద ఆసుపత్రిలో చూపించాలి. ఎందుకంటే వెన్నుపూసలో బలం లేదని చెప్పేవారు. ఆ సమయంలో నేను దేవుని సన్నిధిలో ఏడ్చి ప్రార్థించాను. నెల రోజులకు దేవుడు ఆ బాబును నడిపించాడు. కాని దేవుని మాట ప్రకారము సేవకు నా భర్తగారు అంగీకరించేవారు కాదు. కుటుంబంలో ఏదో వెలితి, ఏదో బాధ, మనశ్శాంతి లేని స్థితి. ఏదో కోల్పోయిన బాధ. ఆ సమయంలో నేను మూడు రోజులు ఉపవాసముండి మాపట్ల మీ చిత్తమును తెలియజేయుమని, పరిచర్యకు ఎక్కడికి వెళ్ళాలని దేవుని సన్నిధిలో ప్రార్థిస్తుండగా మూడవరోజు తెల్లవారు జామున దేవుడు సామెతలు 3:13 వాక్యభాగము ద్వారా మాట్లాడారు. ఆ వాక్య సారాంశము నాకర్థము కాలేదు. ఆ మధ్యాహ్నానికి ఒక సహోదరుడు ఒక బైబిల్ కాలేజి అడ్రసు తీసుకొని, మా ఇంటికి వచ్చి, మూడు రోజులు నుండి ఈ అడ్రస్సు మీకు ఇవ్వమని దేవుడు చెపుతున్నాడు. లోబడకపోతే కీడని చెప్పారు. అందుకే ఈ అడ్రసు మీకు ఇవ్వడానికి వచ్చానని చెప్పారు. నిజముగా దేవుడు నా ప్రార్థనకు జవాబిచ్చినందుకు ఎంతో దేవుని స్తుతించాను.

మా ఇద్దరు కుమారులు అలాగే మేము కుటుంబముగా దేవుని కృపను బట్టి మెదక్ జిల్లాలోని క్రైస్ట్ యోక్ బైబిల్ కాలేజికి దేవుడు నడిపించారు. అది 10 నెలలు కోర్సు. ఎక్కువగా ప్రార్థనలో గడిపే అవకాశం దొరికింది. తర్వాత పూర్తిగా సేవ కొరకు అక్కడే ఉండాలని మేము తీర్మానించుకున్నాము. ఎందుకంటే ఆ ప్రాంతమంతా అడవి ప్రాంతం. నక్సలైట్స్ ఉండే ప్రదేశము. అక్కడ ఏ సౌకర్యాలు కూడా ఉండని పరిస్థితి. సువార్త కొరకు ఎన్నో ప్రాంతాలు ఉన్నాయి. కాని సేవకులు చాలా తక్కువగా ఉండేవారు. గనుక మేము అక్కడే సేవ చేస్తామని వ్రాతపూర్వకముగా వ్రాసి ఇచ్చాము. మేము

సామానుతో వెళ్ళిపోయాము. అయితే ఎక్కడికి పరిచర్యకు వెళ్ళాలో ప్రభువు బయలుపరచాలని ప్రార్థిస్తుండగా, దేవుడు మెదక్ జిల్లా నుండి కృష్ణాజిల్లా వెళ్ళమని చెప్పారు. మేము సామానుతో విజయవాడ నుండి బయలుదేరి నప్పుడు ఎంతోమంది బంధువులు, కుటుంబీకులు, స్నేహితులు మెదక్ వెళ్లవద్దని చాలా బ్రతిమిలాడారు. ఎందుకంటే అది అడవి ప్రాంతం. నక్సలైట్ల ప్రాంతం అని. కాని మేము ఎవరి మాట వినకుండా మెదక్ వెళ్లాము. వెళ్ళిన 3 నెలలకు దేవుడు కృష్ణాజిల్లా వెంకట్రామ పురం వెళ్లమని మాట్లాడినారు. మేమైతే స్వతంత్రముగా లేము, సేవకుల చేతిక్రింద ఉన్నాము అని, మరల తిరిగి వస్తే వీరేదో తప్పు చేస్తే పంపించారేమో అని మనుష్యులు అనుకుంటారని ప్రభువుని అడిగినప్పుడు విజయవాడలో ఉన్న మా అత్తగారికి ప్రభువు బయలుపరిచారు కాని నా భర్తగారైతే మనం ఇక్కడే ఉండి సేవ చేద్దాము. వెంకట్రామపురం వద్దని అన్నారు. నేనైతే ప్రభువా మీ చిత్త ప్రకారమే నడిపించమని ప్రార్థించినప్పుడు మత్తయి 8:22 వాక్యము ద్వారా దేవుడు నా భర్తగారితో మాట్లాడి ఒప్పించారు. అక్కడి నుండి రావడానికి చార్జీకి డబ్బులు లేవు. నేనైతే ప్రభువా మీరు ఇస్తేనే మేము వెళతాము. మీరు వెళ్ళమని చెప్పారు. మేమైతే మనుష్యులను ఎవ్వరిని అడగము అని ప్రార్థించాను.

ప్రభువు దర్శనములో ధనమును చూపిస్తూ, అమ్మా 500రూ. ఇస్తానమ్మా అని ఏఏ నోట్లు ఇస్తారో చూపించారు. అంతేకాకుండా సేవకుల చేతిక్రింద ఉన్నాము ఏ విధముగా వెళ్ళగలము అని ప్రార్థించినప్పుడు నేను వారిని ఒప్పిస్తానని ప్రభువు మాట్లాడినారు. అంతేకాకుండా సర్వకృపావరములు నీకు ఇస్తున్నాను అని ప్రభువు మాట్లాడారు. ప్రభువు మాట్లాడిన రీతిగానే కాలేజి డైరెక్టర్ గారు ఎటువంటి ఆటంకం చెప్పలేదు. దేవుడు ఈ రీతిగా బయలు పరిచారని చెప్పినప్పుడు ఏమి అభ్యంతరం చెప్పలేదు. అంతేకాక దేవుడు చెప్పినట్లు 500రూ. ఇచ్చారు. మేమైతే ఎవ్వరిని అడుగలేదుగాని నా దేవుడే సహాయం చేశారు. ఎందుకంటే దేవుడు మాట ఇచ్చి నెరవేర్చే దేవుడు. ఇంకను అనేక వాగ్దానములు చేసి ప్రభువు మమ్ములను నడిపించారు. విజయవాడ వచ్చి నెలరోజులు ప్రార్థించాము. ప్రభువు

దర్శనములో ఒక తెల్లని ప్లేటు మీద ఒక రక్తపు బొట్టు (చుక్క) చూపిస్తూ అమ్మా, యేసు రక్తము ఎంతో అక్కర్లేదు. ఒక్క బొట్టు చాలు కదమ్మా అని స్వరము ద్వారా మాట్లాడినారు. కాని నాకు దాని భావం అర్థం కాలేదు. ఎందుకంటే ఇద్దరు కుమారులు, మా అత్తగారు మేము 5గురము వస్తున్నాము. కుటుంబముతో వస్తుంటే ఈ విధముగా మాట్లాడుట నాకర్థం కాలేదు. అంతేకాదు గాని పై కప్పు లేని ఇల్లు, గోడలు కూలిపోయే స్థితిలో ఉండగా నేను వాటన్నింటిని పడేసి, మంచిగా కట్టినట్లుగా ప్రభువు బయలుపరిచినారు. ఈ రీతిగా ప్రభువు ద్వారా అనేక వాగ్దానములు పొందుకొని 1997 సం॥ము డిసెంబర్ 10 తేదీన వెంకట్రామపురం వచ్చి, ఒక చెట్టు క్రింద దిగాము. మాకు ఏమి చేయాలో తెలియని స్థితి. ఆ ఊరు చాలా చిన్న కుగ్రామము. ఇల్లు అద్దెకు దొరికే పరిస్థితి కాదు. అయితే ఇంటిపై కప్పు అంతా పాడైపోయి గోడలు అన్ని పడిపోయిన గృహములో ఉండుటకు ప్రభువు కృప చూపాడు. చుట్టూ చీరలు కట్టుకొని ఆ గృహములో ఉన్నాము. ఏ పూటకాపూట ఆకాశ పక్షులను పోషిస్తూ దేవుడు మా కుటుంబాన్ని పోషిస్తున్నారు.

కరువు కాలములో కాకోలము చేత ఏలియాను పోషించారని వాక్యం చదువుతాము. కాని ఆ వాక్యమును దేవుడు మా జీవితములో నెరవేర్చి యున్నారు. ఎందుకంటే మన దేవుడు నమ్మదగినవాడు. సింహపు పిల్లలు లేమిగలవై ఆకలి గొనును గాని దేవుని ఆశ్రయించువారికి ఏ మేలు కొదువై యుండదని సెలవిచ్చిన దేవుడు. అంతేకాదు గాని రాత్రులు ప్రార్థించే సమయంలో పై కప్పులో నుండి తేళ్ళు, జెర్రులు పడేవి. చలికాలం గోడలు లేకపోయినా దేవుని కాపుదల మాత్రం మాకుండేది. మందిరం లేదు. ఒక గృహంలో వరండాలో ఆరాధన జరిపేవారము. 9 నెలలు ఆ రీతిగానే దేవుడు నడిపించారు. మందిరము స్థలము కొరకు మేమంతా ఉపవాసముండి ప్రార్థించగా, ప్రభువు ఒక స్థలమును చూపించి, ఈ స్థలములో మందిరం కట్టుట మంచిది అని మాట్లాడి బేతేలు మందిరం అని బయలుపరిచారు. ఆ రీతిగానే ప్రభువు 6 సెంట్ల స్థలమును ఇచ్చారు. ఒక కుటుంబము ఆ స్థలమును మందిరము కొరకు ఇచ్చారు. మనం ప్రార్థించినప్పుడు మన

ప్రార్థనలు వినే దేవుడు మన దేవుడు. ఆ స్థలములో తాటి ఆకులతో చిన్న మందిరం కట్టాము. ఆ సమయములో కొంతమంది స్థానికులు ఇక్కడ ఒక మందిరం ఉండగా రెండవ మందిరం కట్టవద్దని వ్యతిరేకించారు. కొందరు మందిరం కట్టాలని, కొందరైతే కట్టవద్దని వాళ్ళు వాళ్ళు గొడవ పడ్డారు. ఆ సమయంలో దేవుని సన్నిధిలో మా కుటుంబమంతా ప్రార్థించినప్పుడు దేవుడు 124 కీర్తన ద్వారా మాట్లాడి సమాధానపరిచారు. మందిరము కట్టిన కొన్ని నెలలకు సేవకుడైన నా భర్త పరిచర్య కొరకు విజయవాడ వెళ్ళి తిరిగి రాత్రికి సత్యనారాయణపురం స్టేషన్‌కు వచ్చారు. ఆ సమయములో నలుగురు వ్యక్తులు ఆయనను బయటకు తీసుకెళ్ళి వాళ్ళ ఇష్టం వచ్చినట్లు కొట్టి, కాళ్ళమీద యాసిడ్ పోసి, మీరు మందిరము ఎందుకు అక్కడ కట్టారు అక్కడ ఎందుకు సేవ చేస్తున్నారు. మే నెల 15వ తారీఖులోపు ఊరు వదలి వెళ్ళిపోవాలి. లేకపోతే నీ శవాన్ని చూస్తావు. ఇది వార్నింగ్ మాత్రమే అని బెదరించారు. ఆ సమయంలో ప్రభుని సన్నిధిలో ఎంతో ఏడ్చి ప్రార్థించినప్పుడు ప్రభువు షద్రకు, మేషాకు, అబెద్నెగో అగ్ని గుండములో ఉండగా, నాలుగవ వానిగా నేను లేనా అని మాట్లాడారు. అవును ప్రభువు తోడుగా ఉండుటను బట్టి గాయాలతోనైన ఇంటికి వచ్చారు.

ఆ గ్రామము నుండి వెళ్ళిపోవాలని ఎన్నో నిందలు, ఎన్నో ప్రతికూల పరిస్థితులు, అంతేకాకుండా ఎన్నోసార్లు చేతబడి చేయించారు. ఆ పరిస్థితులలో మా కుటుంబానికి కన్నీరు, వేదన తప్ప ఏమాత్రము ఆదరణ లేని పరిస్థితి. మాకు కలిగిన నిందలను బట్టి తోటి సేవకులు, బంధువులు, స్నేహితులు అలాగే కుటుంబీకులు కూడా దూరమైనారు. ఒక్క మాటలో చెప్పాలంటే వెలివేయబడిన పరిస్థితి. మా కుటుంబానికి దేవుడు తప్ప వేరొక మార్గం లేదు. ఆ రీతిగా మేము మానసికముగాను శారీరకముగా ఎంతో బలహీనులమయ్యాము. అప్పటికి పెదబాబు క్రాంతికుమార్ 1st ఇంటర్ చదువుతున్నాడు. విజయవాడలో మా అమ్మగారి దగ్గర ఉంటూ చదువుకొంటున్నాడు. చినబాబు కిరణ్ కుమార్ 7వ తరగతి చదువుతున్నాడు. ఆ సమయములో నా భర్త మరణపడకలో ఉన్నారు. ఆర్థికముగా ఏమి ధనము లేని స్థితి. ఆసుపత్రికి వెళ్ళలేని స్థితి. ఆ సమయములో మేము

ప్రభువు సన్నిధిలో నుండగా డాక్టర్లు, మనుష్యులు ఎవరు బ్రతికించలేని చేతబడి శక్తులనుండి విడిపించి బ్రతికించారు. మీ చిత్తమైతే మీరు బ్రతికించండి. లేదా నీ చిత్తమే అని ప్రార్థించాము. నా కుమారుని నేను పిలుచుకొంటున్నానని ప్రభువు మాట్లాడారు. 2005 సం॥ ఫిబ్రవరి 21వ తేదీన ఈ లోక యాత్ర ముగించారు. బంధువులంతా వచ్చారు. కార్యక్రమం ముగించి వెళ్లారు. కాని ఎవరు కూడా మా గురించి ఆలోచించేవారు లేరు. ఫోన్ చేసి అయినా అడిగే వారు లేరు. మాకున్నదల్లా దేవుడే. దివారాత్రులు కన్నీరు కార్చి ప్రార్థించేవారము. ఒక నెల రోజులకు నేను పెదబాబుతో మీటింగ్స్‌కు వెళ్లాను. మా అత్తగారు చినబాబు ఇంటిదగ్గర ఉన్నారు. బయటకు పరిచర్య కొరకు వెళ్ళకపోతే ఇంట్లో జరగని పరిస్థితి. ఆ మీటింగ్స్‌లో ఉండగా మా అత్తగారు చనిపోయారని ఫోన్ వచ్చింది. ఫిబ్రవరి 21న సేవకుడు చనిపోతే మార్చి 26వ తేదీని మా అత్తగారు చనిపోయారు. మా కుటుంబానికి పెద్దగా, ఆదరణగా ఉన్న ఆమె కూడా లేరు. దిక్కులేని పరిస్థితి. పిల్లలు నిద్రపోయిన తర్వాత రాత్రంతా కన్నీరు కార్చి ప్రార్థించేదాన్ని. ఎందుకంటే నేను ఏడ్చుట చూస్తే వారు ఎంతో కృంగిపోయేవారు. వారు తట్టుకోలేరని ఆ విధంగా ప్రార్థించేదాన్ని. అలా నా జీవితంలో నిద్రలేని రాత్రులు గడిపిన రోజులు కోకొల్లలు. మాకు ప్రభువు తప్ప, వేరొక ఆదరణ, దిక్కులేదు.

ఆయన మాత్రమే సహాయము చేయగలిగినవాడు. నాకున్న పరిస్థితి నాదేవునికే చెప్పుకొనేదానను. మనుష్యులకు గాని, నా కుటుంబ సభ్యులకు గాని ఎవరికి నా బాధ చెప్పేదాన్ని ఆదు. నాకు తెలిసిందల్లా ప్రభుని సన్నిధిలో కన్నీరు కార్చుట మాత్రమే. ఎవరైన ఆ మార్గము గుండా బంధువులు వెళ్లినా, ముఖం చాటేసుకొని వెళ్లేవారు. ఎందుకంటే మాకేమైనా సహాయం చేయవలసి వస్తుందని. కాని నా దేవుడు ఎక్కడ నన్ను విడిచిపెట్టలేదు. నా దేవుడే నాకు పరమతండ్రి. నా కాపరి నా యొక్క యజమాని. ఆయనే మా పోషకుడు. ఒకరోజు దర్శనంలో ప్రభువు అమ్మా నీ కన్నీరు నేను చూచాను. నీకు సహాయము చేయుట కొరకే వచ్చాను అని మాట్లాడారు. సేవకుడు ఉన్నప్పటి దేవుడు ఆశ్చర్యకరమైన సహాయము నా ప్రభువు అనుగ్రహించారు. నేనైతే

బయటకు వెళ్లాలంటే తెలియని స్థితి. ఆ సమయములో ఒక సహోదరిని ప్రభువు మందిరమునకు నడిపించారు. ఆమె నర్సుగా విజయవాడలో జాబ్ చేసేవారు. ఆమెకు 20సం॥లు. గడువు పెట్టి ఎవరో చేతబడి చేయించారు. ఆఖరి సమయములో ఆమెను మందిరమునకు తీసుకొని వచ్చారు. ఆమె కొరకు 40 రోజులు ఉపవాసం ఉండి ప్రార్థించాము. ఆశ్చర్యకరముగా ప్రభువు మరణపడక నుండి ఆమెను బ్రతికించారు. ఆమెను జాబ్ మానేసి సేవ చేయమని, నాతో కలిసి ఉండమని మాట్లాడి నాకు సహకారిగా ఆ సహోదరిని నడిపించారు. ఆ రీతిగా మేము పరిచర్యలో ముందుకు కొనసాగుచున్నాము.

తర్వాత పెదబాబు క్రాంతికుమార్, అలాగే రెండవబాబు కిరణ్‌కుమార్ ఇద్దరు కూడా బైబిల్ తర్ఫీదు పొందారు. గుడివాడ ఇమ్మాస్ బైబిల్ కాలేజిలో దైవజనులు సజ్జా బర్నబాస్‌గారి దగ్గర తర్ఫీదు పొంది ఇద్దరు కూడా పరిచర్యలో కొనసాగుచున్నారు. ప్రభువు మందిరము కట్టమని బయలుపరచినారు. ప్రభువు మాటను బట్టి పునాది వేశాము. ప్రభువు వాగ్దానము చేశారు. నేను ధనమును పంపిస్తాను. ఎవ్వరి యొద్దకు వెళ్ళి అడగవద్దని మాట్లాడినారు. అలాగే హెబ్రీ 11:1 వాక్యం ద్వారా మాట్లాడి వాగ్దానం చేశారు. ఆ రీతిగానే మందిరము స్లాబ్ వేయుటకు కృప చూపించారు. పెదబాబు క్రాంతి కుమార్ వివాహము ఎంతో ఘనముగా జరిపించారు. ప్రభువు మాపట్ల చేసిన కార్యములు ఎంత వ్రాసినా తరగవు. అటువంటి గొప్ప కార్యాలు మా జీవితములో జరిగించారు. మారాలాంటి చేదైన పరిస్థితిని మధురముగా మార్చినాడు. మా యొక్క అంగలార్పును నాట్యముగా మార్చిన దేవుని ఎంతగా స్తుతించినా ఆయన ఋణమును తీర్చలేము. మా జీవితములో ఎన్నో మేలులు ప్రభువు చేశారు. ఈ రోజు బ్రతికి ఉన్నామంటే కేవలం ఆయన కృప.

# 42. సకల రోగాలను సైతాను శక్తులను అరికట్టి బాధల నుండి విముక్తినిచ్చి క్రీస్తు సాక్షిగా నిలిపారు.

**మయూరి, మస్కట్**

**పరిచయము:** ప్రభువు నామము లో వందనాలు. నా పేరు మయూరి నేను బెంగాలులోనే పుట్టి పెరిగాను. గొప్ప విగ్రహారాధన చేయు సనాతన హిందూ కుటుంబంలో జన్మించాను. యాజకుల వంశీయురాలిగా అధిక విగ్రహారాధన చేస్తూ అన్ని పండుగలు అతి శ్రద్ధగా ఆచరించేవారము. ఎన్ని పూజలు చేసినా సైతాను శక్తులపై జయం రాలేదు. నా తల్లి రోగిగా మారింది. చేతబడి ప్రభావమని గ్రహించినాను. ఏమీ చేయలేని నిస్సహాయుల మయ్యాము. ఒక ఉదయము నల్లని రూపము కన్పించింది. తల ఒక ప్రక్కగా నుండి శరీరము వేరుగా నుండి, నొసటిని సింధూరము, మెడలో దండలున్నాయి. ఆ పరిస్థితులలో అమ్మకు కిడ్నీలు పాడవగా ఒక సంవత్సరములో మరణించింది. నాన్న అమ్మలేని బెంగతో ఆయన కూడా మరణించాడు. నాకు 12 సంవత్సరాల వయస్సులో నన్ను ఒంటరిని చేసి అక్కలు చెదిరిపోయి వారి దారి వారు చూచుకున్నారు. 2 నెలల్లో చాలా రోగగ్రస్తురాలనై నేను ఆస్పత్రి చేరాను. నా వ్యాధి గూర్చి డాక్టర్లు తెలిసికొనలేక పోయారు. నాస్వకీయులను పిలువనంపించారు. వారు వచ్చారుగాని ఏమీ బాధ్యత తీసికోలేదు. కేవలము వారి స్వార్థంలో తిరిగి వెళ్ళి పోయారు. నాకు కల్గిన స్వస్థతను బట్టి క్రీస్తు గూర్చి మరి ఎక్కువ తెలిసి కోదలచాను. కానీ సాయిబాబాను వెంబడించసాగాను. నాలో శాంతి లేదు. మరలా ఒంటరినయ్యాను. పెంతుకొస్తు విశ్వాసులలో ఒక్కరు నన్ను దర్శించారు. యేసు గూర్చి ఆయన శక్తి గూర్చి వివరించారు. నాలో హిందూ మతా సక్తి వల్ల వదల లేక పోయాను. అయిననూ దర్శనాలు కలల ద్వారా క్రీస్తు నన్ను తన బిడ్డగా మార్చుకున్నారు. పెంతుకొస్తు విశ్వాసులు నాకు ఆత్మీయ సహవాసం కల్గించారు. నేను చాలా దుఃఖ స్థితిలో నున్నప్పుడు రోగులను దర్శించి ప్రార్థించే మిషనరీలు నన్ను చూచి జాలిపడి ప్రార్థించి పాటల కాసెట్లు, కరపత్రాలు, అందజేశారు. నేను సినిమా కాసెట్లు తీసివేసి క్రీస్తు

పాటలు వినుట కారంభించాను.  వినుటవల్ల విశ్వాసము కల్గును గనుక నాలో అద్భుతమైన శక్తి విడుదల కల్గి ఆశ్చర్య రీతిగా నేను వ్యాధి నుండి విడుదల పొందాను. నాలో నాలుగు వ్యాధులను కనుగొన్నారు. చేతబడి శక్తి ప్రభావం కూడ ఉందని తెలిసికోగల్గినాను. క్రీస్తు మరణించి తిరిగి లేచారు. తిరిగి త్వరలో వస్తారని నమ్మాను. నిజమైన సజీవుడగు రక్షకుడు క్రీస్తేనని నమ్మాను. నేను తల్లి గర్భంలో నుండగా ఎరిగిన వాడు ముంబాయిలో పెంతుకొస్తు కన్వెషన్లు జరుగు కాలంలో నేను పరిశుద్ధాత్మ అభిషేకము పొందాను ముందుగా నీటి బాప్తీస్మం తీసికొన్నాను. ప్రార్థన ద్వారా ప్రేమగల భర్తను పొందాను విశ్వాసిగానున్న నా భర్తకు నాకు ఉ ద్యోగం లభించింది. నేను నా భర్త యదార్థ హృదయంలో క్రీస్తును సేవిస్తూ సాక్ష్యంగా నిలిచాము. మా కొరకై ప్రార్థించండి వందనములతో మయూరి. ఆమెన్.

# 43. చెడు అలవాట్లకు బానిసనై వ్యర్థ జీవితం జీవించే నన్ను క్రీస్తు వెదకి రక్షించారు.

మాలాద్రి, చీరాల

**"యెహోవాకొరకు నేను ఎదురు చూచెదను, రక్షణకర్తయగు నా దేవునికొరకు నేను కనిపెట్టియుందును, నా దేవుడు నా ప్రార్థన నాలకించును." మీకా 7:7**

**పరిచయం:** ప్రభువునకే సదా మహిమ కలుగును గాక. నేను రాయ వేలూరులో జన్మించాను. నా తల్లిదండ్రులకు 14 సంవత్సరముల వరకు సంతానం కలుగ లేదు. హిందువులుగా ఉన్న మా తల్లిదండ్రులు ప్రతి శనివారం అధిక పూజలు చేసేవారు. తమిళనాడులో మా నాన్న మంచి ఉద్యోగం చేస్తూ నెలకు 25 వేల జీతంతో దర్జాగా జీవించేవాడు. అమ్మ కూడ కేంద్రంలో ఉద్యోగి చాలా కాలం తరువాత నేను పుట్టినందున చాలా గారాబంగా పెంచారు. అడిగినది కొనిపెట్టే వారు. వడ్డీ వ్యాపారం ద్వారా డబ్బు సంపాదించేవారు. నేను డబ్బు సంపాదించి వ్యసనాలకు ఖర్చు పెట్టాలనే పేరాశతో పాపంలో పడిపోయాను. 18 సంవత్సరాల వయసులో దొంగ నోట్లు అచ్చు వేసే పనిలో ఉండేవాడిని. నీకేమి లోటు లేదు చాలా డబ్బు ఉంది కదా బాగా బ్రతుకుతావులే అనేవారు. గర్వము ఎక్కువగా ఉండేది. తప్పు చేసి జైలుకు వెళ్ళినా డబ్బులిచ్చి బయటకు రాగలననే ధీమా ఉండేది. గొడవలు పడేవాడిని చాలా పంతంగా జీవించాను. నా బుద్ధి మారాలని మేనత్త కూతురుతో వివాహం చేసారు. రాత్రి స్నేహితులతో గడిపి రాత్రి 2 గంటలకు ఇంటికి వచ్చేవాడిని. అన్నం తినడం మాని వేసి నా భార్య వేదనతో ఏడుస్తూ కాలం గడిపిననూ నేనేమి పట్టించుకునే స్థితిలో లేను. కళ్ళు మూసుకుపోయాయి. మా ఇంటి కుల దైవము మాల కొండ స్వామి ఆయన పేరే నాకు పెట్టారు. పూజలపై మక్కువ ఎక్కువ. నా భార్య క్రీస్తును నమ్మినందున నేను చేయు పూజలలో ఏకీభవించలేదని చాలా బాధించేవాడిని. నా ఇష్టం లేకుండా వివాహం చేసారని చిరాకుగా గడిపేవాడిని.



నా భార్య నొసటన బొట్టు పెట్టుకునేది కాదు. నా భార్య నా పడక వద్ద మోకరించి ప్రతి రోజు ప్రార్థన చేసేది. మేము వీధిలో ఇంటింటికి రూ. 200 చందాలు జమ చేసుకొని జనవరి 1 వ తేదిన జల్సాలు చేసేవారము. చర్చి పాస్టరు దగ్గరకు చందా కొరకు వెళ్తే తరువాత ఇస్తాను ఒకసారి కూర్చో నీతో మాట్లాడాలి అన్నారు. వాక్యం చెప్పు సమయానికి వచ్చావు కాస్త కూర్చొని వాక్యం విను నా మాటలు ఆలకించు అని పాస్టరు గారు అడిగారు. ఒక బైబిలు నాకు ఇచ్చి ఇది శ్రద్ధగా చదువుకో నీలో ఉన్న అనేక ప్రశ్నలకు జవాబునిస్తుంది అని తెల్పారు. ఏమనుకుంటారోనని బైబిలు తీసుకున్నాను. ఇంటికి వచ్చాక దానిని షెల్ఫ్‌లో విసిరేసి మర్చిపోయాను. నా భార్య నా పద్ధతి గమనించి ఆ బైబిలు భక్తితో చేతిలోకి తీసుకొని నీ కోసం ఇచ్చిన బైబిలు నేను చదవనా అని అడిగింది. చదువు నేను వింటానన్నాను. ఆ వాక్యం వినుట ద్వారా నెమ్మది కలుగుట గమనించాను. వాక్యం క్రమంగా చదువుటకు ఆరంభించాను. నమ్మిన వాడు క్రీస్తు నామంలో బాప్తిస్మం పొంది రక్షింపబడాలి. పశ్చాత్తాపంతో పాపాలు క్షమించమని ప్రార్థించాలి అని తెలిసింది.

క్రమంగా మూడు నెలలు నా భార్యతో కలిసి చర్చికి వెళ్ళి దైవ వాక్యాన్ని వినేవాడిని. రక్షింపబడిన వ్యక్తికి ప్రార్థన వాక్యం సహవాసం అవసరమని గ్రహించాను. నేను క్రీస్తును నమ్మిన వార్త నా తల్లి విని ఆశ్చర్య పడింది. నా తల్లి విగ్రహారాధన చేసేది. మాకు బాబు జన్మించాడు విగ్రహారాధన భక్తిలో నా తల్లి బాబును తిరుపతిలో పూజ కార్యక్రమాలు చేయాలని కోరింది. మ్రొక్కుబడి చెల్లించనిచో శాపమని బెదిరించింది. కొందరి బంధువులతో తిరుపతి వెళ్ళవలసి వచ్చింది. రాత్రి 11 గంటలకు ఇల్లు చేరాము. మా అమ్మ అత్తగారు మాట మాట అనుకొనగా నా వల్లనే వీరికి పడుట లేదనే బాధతో నా భార్య మిద్దె పైకి వెళ్ళి కిరసనాయిలు పోసుకొని నిప్పంటించుకొని 90 శాతం కాలిపోయింది. చాలా బాధపడింది పోలిసులు వచ్చి వివరాలన్ని కనుగొన్నారు. ఇన్‌స్పెక్టరు ఆమెను మరణ వాంగ్మూలమడిగారు. ఒక బలహీన స్థితిలో నాకై నేనే కాల్చుకున్నానని చెప్పింది. నా భార్య తమ్ముడు అక్క దగ్గరకు వెళ్ళి అక్కా, ప్రాణం తీసుకునే బాధ ఏముంది? ఎంత పని చేశావు? అని అడిగాడు అత్త అమ్మ గొడవలు

సహించలేక పోయాను రా అని చెప్పింది. అతి చిన్న వయసు 14 సంవత్సరాల వయసులో నా భార్యకు పెండ్లి చేశారు. వెంటనే బాబు పుట్టాడు. జీవితంలో అవగాహన లేని ఆలోచన లేని వయసు గనుక మరణించింది. చిన్న వయసులో యువత పెండ్లి చేసుకోరాదు కాస్త విజ్ఞానం కావాలి. జీవితంలో సాంప్రదాయాలు వివాహము విలువలు తెలియాలి. గతంలో చర్చికి వెళ్ళేవాడిని నేను పూర్తిగా మానుకున్నాను మందిరంలో పాస్టరు గారు పెద్దలు చర్చికి రమ్మని కోరారు గాని వెళ్ళలేదు. మరొక మాసంలో నాకు రెండవ వివాహం జరిగింది. నా మానసిక స్థితి సరిగా లేనందున నా భార్యపై విపరీతమైన  అనుమానముండేది. ఆమె గురించి ఎవరో వ్యతిరేకంగా చెప్పిన మాటలు విన్నాను. ఆమెను పుట్టింటికి ఒంటరిగా పోనీయ లేదు. చిత్ర హింసలకు గురి చేశాను. పుట్టింటికి వెళ్ళడానికి అమ్మ నాన్నకు ఫోను చేయగా వచ్చారు. నేను వెళ్ళవద్దని చేయి కోసుకున్నాను, ప్రాధేయపడ్డాను నా మాట వినలేదు, నన్ను విడిచి వెళ్ళిపోయింది. నాకు తోడు లేదు. ఆటంకపర్చే వారు లేరు మరలా త్రాగుడు ఆరంభించాను. అదే స్థితిలో దగ్గరగా ఉన్న చర్చిలో వెళ్ళి కూర్చున్నాను. సంఘస్తులు ఆదరించి ప్రేమగా పలుకరించారు. తప్పిపోయి నీచ స్థితికి చేరుకున్నానని గ్రహించి క్రీస్తు ప్రేమను కనబరిచారు.

ఈ రీతిగా 6 నెలలు గడిచాయి. అయినా నా భార్య నా ఇల్లు చేరలేదు. కొందరు పెద్దలతో వెళ్ళి నా భార్యను మంచిగా చూచుకుంటానని చెప్పినపుడు ఆలోచించి పంపుతామని కబురు చేశారు. నేను వారు చెప్పినట్లు వెళ్ళి సంతకం  పెట్టి భార్యతో బస్టాండు చేరాను. నా వక్ర బుద్ధి మారలేదు. ఆమెను అక్కడే కొట్టసాగాను ఆమె ఊరివారు ఇంటికి కబురు చేయగా చాల గొడవలు జరిగాయి. నా బిడ్డ ఈ దుర్మార్గుడి చేతిలో బ్రతికే అవకాశం లేదని ఎంచి తిరిగి తీసుకొని పోయారు. మరలా 6 నెలలు గడిచాయి. నాకు సహాయపడుటకు అందరు నిరాకరించారు. నన్ను నమ్మి భార్యను పంపినపుడు నేను సరిగా చూచుకొన లేకపోయాను. నన్ను పరమ దుర్మార్గుడుగా చూచేవారు. ఇక నేనే స్వయంగా నా భార్య దగ్గరకు వెళ్ళి సూటిగా మాట్లాడదలిచాను.

నేను నేరుగా నా భార్యను చేరి నేను వాగ్దానం చేస్తున్నాను నిన్ను

బాధించను ఈసారి నిన్ను బాధించను బాగా చూచుకుంటానన్నాను. మా అమ్మ నీవు సుఖపడేది లేదు వెళ్ళకు వెళితే మరలా రావద్దు అన్నది. నీవు తిరిగి వస్తే ఉరి వేసుకొని చనిపోతానని బెదిరించింది. నేను మందిరానికి వెళ్తున్నాను గనుక కాస్త నెమ్మదిగా ఉంది నన్ను నమ్మి నా భార్య నన్ను చేరింది. మందిరానికి వెళ్ళిననూ పాత అలవాట్లు పోలేదు. నా భార్య ఒక ఆసుపత్రిలో పని చేసేది. ఆమె రక్తంలో వింత వ్యాధి చొరబడింది. నా భార్యకు వచ్చిన వ్యాధిని స్వస్థ పరచమని ప్రార్ధన చేశాను. మరలా పరీక్షల చేయగా రక్తంలో ఏ దోషం లేదని చెప్పారు. అసాధ్యమైనదానిని సుసాధ్యం చేయు నా రక్షకుడు అద్భుత స్వస్థతనిచ్చారు. ఈ అనుభవంతో తిరిగి నా జీవితాన్ని క్రీస్తుకే పూర్తిగా సమర్పించు కున్నాను. చాలా మందికి నా సాక్ష్యం నమ్మాలనిపించలేదు. తల్లిదండ్రులు విడిచినా సేవకుడుగా నన్ను మార్చి తోడుగా నిలిచి ఆదరిస్తున్నారు నా పాపాలు నా ముందు కనబడగా క్షమించమని ప్రార్ధన చేశాను. నా పాప స్థితి నుండి విడిపించి నన్ను తన రక్తము ద్వారా సంరక్షించారు. సేవ ప్రారంభించి 3 సంవత్సరాలు గడిచాయి. పాస్టరు గారు పెద్దలతో కలిసి అనేక ప్రాంతాలలో సువార్త బోధించుటలో సహకరిస్తూ ప్రభువు ప్రేమలో సాగిపోతున్నాను. అందరూ క్రీస్తునే ప్రేమించాలి, వెంబడించాలని సాక్షులుగా జీవించాలని నా దీన ప్రార్ధన. ఆమెన్.

# 44. పేద స్థితిలో నుండి సంపన్న స్థితికి తెచ్చి మంచి పనులకై మార్చిన క్రీస్తు.

**నిరంజన్ గారు,లాయర్, ముంబాయి**

బొంబాయిలోని మురికివాడలో పుట్టాను. నా 5 సం॥ల వయస్సులో నాన్న కూలిపనిలో ప్రమాదవశాత్తూ మరణించాడు. ఆ రోజుల్లో మాది పూరిపాక. ముందు శవం ఇంటికొచ్చింది. తర్వాతనుండి కష్టాలు ఒక్కటొక్కటిగా మా తలుపు తట్టాయి. అప్పటి నుండి అమ్మ పర్యవేక్షణలో పెరిగాను. అమ్మకు చదువుపై ఎంతో ఆసక్తి. నాన్న మరణించి పీకల్లోతు కష్టాల్లో ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ నా చదువుకు అంతరాయం లేకుండా చేసింది

"ఆస్తిపాస్తులు నీకివ్వలేనురా. నేను చేయగలిగేది నీకు చదువు చెప్పించడం మాత్రమే నీ చదువుని అలక్ష్యం చేయనని మాట ఇవ్వు కన్నా" అంటూ ఆ రోజుల్లో అమ్మ నాచేత ప్రమాణం చేయించింది. పది ఇళ్ళలో పాచిపని చేసి, బట్టలు కుట్టి డిగ్రీ వరకు నన్ను చదివించింది. అమ్మ కష్టాన్ని కంటి ముందు చూస్తున్న నేను కసిగా చదవసాగాను. ఎలాగైనాసరే బాగా చదివి మంచి ఉద్యోగం వచ్చాక అమ్మకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలనుకున్నాను.

ఆ కసే 10వ తరగతిలో స్కూల్ ఫస్ట్, ఇంటర్‌లో జిల్లా ఫస్ట్, డిగ్రీలో యూనివర్సిటీలో టాప్ రాంకర్‌గా నన్ను నిలిపింది. అంతా బాగుంది అనుకుంటుండగా అనుకోని సంఘటనలు నా జీవితాన్ని మలుపు తిప్పాయి. నేను ఇంటర్ చదువుతుండగా శిరీష స్నేహితురాలుగా కాలేజీలో పరిచయ మయ్యింది. డిగ్రీలో అది ప్రేమగా మారింది. ఉద్యోగం వచ్చాక అమ్మ ఆశీర్వాదంతో పెళ్ళి చేసుకుంటానని ఆమెకు మాట ఇచ్చాను. అయితే జీవితం సినిమా కాదు, నేను హీరోనీ కాదు.

"నిరంజన్, నేను నిన్ను ప్రేమిస్తున్నాన్నమాట నిజమే. మా కుటుంబ కష్టాలు నీకు తెలుసు మన కాలేజీలో రోహిత్ నీకు తెలుసుకదా. ఆ

కోటీశ్వరుడైన రోహిత్‌కు నేను బాగా నచ్చానట. ఫస్ట్ ఇయర్‌లోనే నాకు I love you చెప్పాలనుకున్నాడట. నేను కోప్పడతానేమోనని చెప్పలేక పోయాడట. నిన్న మన కాలేజీ చివరి రోజు కదా. రోహిత్ ఆ రోజు తనలో ఉన్న ప్రేమ చెబుతుంటే కన్నీటి పర్యంతమయ్యాను. వచ్చే సంవత్సరం నన్ను పెళ్ళి చేసుకుంటానన్నాడు, వచ్చేవారం స్విట్జర్లాండ్ వెళ్తున్నాడంట. నన్ను కూడా తనతో రమ్మన్నాడు. మనం కొన్ని సంవత్సరాల నుండి ప్రేమించుకుంటున్నాము. ఈ ప్రేమకథలు నిలబడవేమో, ప్రాక్టికల్‌గా ఆలోచించు. నువ్వు నన్ను మరచిపో. భవిష్యత్తులో నన్ను కలవాలని ప్రయత్నించకు, ప్లీజ్... అర్థం చేసుకుంటావని అనుకుంటున్నాను. భవిష్యతులో ఆత్మహత్య ప్రయత్నం చేయకు. తప్పక నిర్ణయం తీసుకున్నాను. ఇలా చేస్తున్నందుకు క్షమించు నిరంజన్. తప్పయినా అను. నువ్వు కూడా ఎవరైనా డబ్బున్న అమ్మాయిని చూసి పెళ్ళిచేసుకో. అదృష్టాన్ని దురదృష్టంగా చేతిలో ఉన్న కాగితాన్ని అలాగే చూస్తుండిపోయాను. ప్రియురాలు స్నేహితురాలుగా అయింది. మనసులోని బాధను ఆణచిపెట్టుకొని నిర్లిప్తంగా ఇంటికి చేరుకున్నాను. ఇంటి ముందు చాలామంది గుమిగూడి ఉన్నారు. కంగారుగా లోపలకు వెళ్ళాను. అమ్మ ఉరి వేసుకుంది దూలానికి వేలాడుతుంది. అమ్మను అలా చూడగానే భోరున ఏడ్చాను. కాసేపు స్పృహ తప్పింది. స్నేహితులు, సన్నిహితుల సహాయంతో అమ్మ భూస్థాపన కార్యక్రమం ముగించాను.

తన కన్నీటితో నా కడుపు నింపింది. ఆమె కష్టంతో నా విద్యకు అంతరాయం లేకుండా చేసింది. నా భవిష్యత్తు కోసం తన రెక్కలు ముక్కలు చేసుకుంది. నా ఫీజు కోసం తన అనారోగ్యంలో సైతం పని మానుకొనేది కాదు. నా కోసం తన వేదనను ఆనందంగా మార్చుకుంది. ఇప్పుడిలా మరణించింది. అమ్మ ఫోటో చూసినప్పుడల్లా కుళ్ళి కుళ్ళి ఏడ్చేవాణ్ణి.

రోజులు గడిచాయి. అమ్మ ఉరి వేసుకోవడానికి గల కారణాన్ని కనుగొన్నాను. ఆ రోజు సాయంత్రం సేట్ చమలాల్ ఎవరూ లేని సమయంలో ఇంటికి వచ్చాడు. అమ్మను వాడి ఉంపుడుగత్తెగా ఉంచుకుంటానని బేరం పెట్టాడు. అమ్మ వాడి చెంప పగలగొట్టింది.

అప్పటినుంచి సేట్ కు మా వాడలో అందరిముందు పరువు పోయింది. పగ తీర్చుకోవడానికి తగిన సమయం కోసం వేచి చూశాడు. తన షాపులో నగలు దొంగతనం చేస్తుండగా పట్టుకొన్నట్టు కట్టుకథ అల్లాడు. డబ్బుతో దొంగ సాక్ష్యాలు పుట్టించాడు. పోలీస్ స్టేషన్లో అమ్మ మీద కేసు పెట్టాడు. ఇద్దరు కానిస్టేబుళ్ళు ఇంటికి వచ్చి అందరిముందు అమ్మను బండబూతులు తిట్టారు. ఆత్మాభిమానం గల అమ్మ అవమానాన్ని భరించలేకపోయింది. ఆత్మహత్య చేసుకుంది.

అమ్మ మరణానికి గల కారణాన్ని కనుగొన్న నేను ఆలోచించాను. వెంటనే వెళ్ళి శత్రువులను చితకబాదడం, కోటీశ్వరుడైన సేట్ కొట్టు మూయించడం వంటివి అయ్యే పనులు కావని తెలుసు. 6 సంవత్సరాలుగా నన్ను గాఢంగా ప్రేమించిన శిరీష మరొకరిని పెళ్ళి చేసుకుంటానని అంటుంది. తన కష్టంతో నా కడుపు నింపిన తల్లి అవమానాల మధ్య ఆత్మహత్య చేసుకుంది. ఈ రెండు సంఘటనలకు ఒకటే కారణం, నా దగ్గర డబ్బు లేదు. రోహిత్ వద్ద కావలసినంత ఉంది. మాకు డబ్బు లేదు. ఏం చేయడానికైనా సేట్ వద్ద కోట్లు ఉన్నాయి. దీనికొక్కటే పరిష్కారం. నాకు డబ్బు కావాలి. కొంత కాదు, కోట్లు కావాలి. ఒక నిర్ణయానికొచ్చాను.

ఇక అప్పటినుంచి జీవితంలో పైకిరావడానికి ఎంతో కష్టపడ్డాను. మెరిట్ విద్యార్థిని కావడంతో కాలం కలిసొచ్చింది. నిరంజన్ & కో న్యాయ సంస్థను స్థాపించాను. చెట్టు క్రింద లాయర్ గా మొదలైన నా జీవితం మూడేళ్ళలో నా క్రింద పదిమంది లాయర్లు పనిచేసే స్థాయికి చేరుకున్నాను. బొంబాయి బార్ అసోసియేషన్లో నా సంస్థ ప్రకంపం పుట్టించింది. నా మేథస్సుతో ఎన్నో క్లిష్టమైన కేసుల్లో విజయం సాధించాను. నాకు వ్యతిరేకంగా వాదించడానికి తోటి లాయర్లు ఆలోచించుకొనేలా బొంబాయిలో ప్రముఖ డిఫెన్స్ లాయర్గా పేరుపొందాను.

అమ్మ హఠాత్ మరణం, ప్రియురాలు విడిచిపోవడం నన్ను ఉన్మాదిగా మార్చాయి. "డబ్బు సంపాదనే ధ్యేయంగా బ్రతికాను. కోట్లు సంపాదించాను. ఎందరో ప్రముఖ రాజకీయ నాయకులు, బాలీవుడ్ ప్రముఖులు నా అపాయింట్మెంట్ కోసం ఎదురుచూసే స్థాయికి ఎదిగాను.

ఎందరో మోసగాళ్ళను వేల కోట్ల నల్లధనం దేశాన్ని దాటించిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్‌ను చట్టంలోని లొసుగులతో, దొంగ సాక్ష్యాలతో న్యాయస్థానానికి చిక్కకుండా చేయగలిగాను. నా విశేష సంపదతో బొంబాయిలో రెండు మల్టీప్లెక్సులు, రెండు షాపింగ్ మాల్స్ ఇలా ఎన్నో వ్యాపారాలను బినామీలతో నడిపాను.

ఆదాయం పెరిగింది .... ఆనందం తగ్గింది. గతం మరచిపోవాలనే సాకుతో నేను ప్రారంభించిన నా త్రాగుడు అలవాటు వ్యసనంగా మారి నన్ను శాసించే స్థాయికి చేరుకుంది. మత్తులో మునిగితేలాను. మందు ముట్టుకోకుండా ఉండలేకపోయాను. త్రాగి కోర్టులో వాదిస్తుండగా జడ్జికి అనుమానం వచ్చింది. లిక్కర్ టెస్ట్ చేయించాడు. పట్టుబడ్డాను. ఇలా వరుసగా రెండుసార్లు జరిగింది. జడ్జి ఫైనల్ వార్నింగ్ అంటూ మెమో జారీ చేశాడు. మరోసారి తాగి కోర్టుకు వెళ్తే జడ్జి సస్పెన్షన్ వేటు వేస్తాడు. త్రాగకపోతే నా వేళ్ళలో వణుకు వస్తుంది.

ఎన్నో రోజుల నుండి నా పరిస్థితిని గమనిస్తున్న నా మిత్రుడు శ్రమలలో సాజిద్ నన్ను అర్థం చేసుకున్నాడు. ఆలోచన చెప్పాడు.

"నిరంజన్ భయ్యా, నీకు సలహా ఇచ్చేంత వాడిని కాదు గాని శ్రేయోభిలాషిగా చెప్తున్నాను. మనం ఒకసారి డాక్టర్ గారిని కలిస్తే మంచిది."

సుమిత్రా మిశ్రా అపాయింట్ మెంట్ తీసుకుని నేను, సాజిద్ వెళ్ళాము. మనస్సు బాగోలేకపోతే బాగుచేసే వారి అపాయింట్మెంట్ దొరకడం అంత సులభం కాదని, ఫీజు వేలలో ఉంటుందని నాకు అప్పటివరకు తెలియదు.

సుమిత్రా మిశ్రా గదిలోకి నేను వెళ్ళాను. సాజిద్‌ని బయట ఉండమన్నాను. మిస్టర్ నిరంజన్ దాస్. మీ విషయం నాకు పూర్తిగా అర్థం అయితే మీకు సహాయపడగలను. మీ అంతరంగాన్ని పూర్తిగా ఏదీ దాచకుండా నాతో చెప్పండి.

ఇది నేనే కాదు, ఏ సైకియాట్రిస్ అయినా పేషెంటును పూర్తి అవగాహన కోసం చేసే మొదటి పని."

మీ బాల్యం ఎలా గడిచింది? మీకు మీ మీద నమ్మకం ఉందా? మీ జీవిత లక్ష్యం ఏమిటి?"

60 ప్రశ్నలు ఆమె నాకిచ్చిన ఫామ్ లో ఉన్నాయి. సమాధానాలు చెప్పడానికి ఆమె తన ఐపాడ్ నా ముందు పెట్టింది. జవాబులు రికార్డు చేయసాగింది.

బాల్యం నుండి ఇప్పటిదాకా ఏదీ దాచకుండా నా అంతరంగాన్ని ఆమెకు పూర్తిగా చెప్పాను. తల్లి మరణం, ప్రియురాలి వీడ్కోలు, డబ్బు సంపాదన, త్రాగుడు, మనశ్శాంతి లేకపోవడం, వైరాగ్య భావన - ఇలాంటి ఎన్నో విషయాలను వివరించాను. ఏదీ దాచలేదు. నాకు పరిష్కారం కావాలి. "ఓకే మిస్టర్ నిరంజన్. మీ రికార్డింగ్ ను రేపు విని ఎల్లుండి మీ సమస్యకు పరిష్కారం చెప్పగలను" సరే అన్నాను. సాజిద్ కు జరిగింది చెప్పాను. ఇంటికి బయల్దేరాము.

"... మహనీయుడా, మహానుభావుడా, చచ్చేవరకు మాకు ఈ లోకంలో శ్రమలుంటాయని, ఆ శ్రమల్లో సైతం మాతో కలిసి నడుస్తావని బైబిల్ లో వాగ్దానం చేసిన క్రీస్తూ నీకు వందనాలు. శ్రమలలో అతనికి తోడైయుండెదను. అతని విడిపించి గొప్పచేసెదను అంటూ దావీదు చేత బైబిల్ లో వ్రాయించిన తండ్రి నీకు స్తోత్రములు.

ప్రభువా, నువ్వు సృష్టికర్తవు. నువ్వు తలచుకుంటే ఒక్కరోజులో లక్షలమంది ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి కనానుకు తీసుకువచ్చేవాడివే. కాకితో ఆహారాన్ని అనుదినం పంపినవాడా, గాడిదచేత మనిషిని గద్దించిన దేవుడా నీకు ఏదీ అసాధ్యం కానేకాదు తండ్రీ. కాని మా పితరులకు విధేయత నేర్పడం కోసం నీ శక్తిని వారు గుర్తించేలా 40 సం॥ల పాటు వారిని అరణ్యాలగుండా నడిపించావు. ఆ సమయంలో వారు వేసుకొన్న చెప్పులు అరిగిపోలేదు. వారి దుస్తులు మాసిపోనూ లేదు.

ఈ లోకంలో మాకు శ్రమ రావచ్చు గాని నమ్ముకున్న మా

ప్రాణనాధుడా నువ్వు మా ప్రక్కన ఉండేవాడవు కాబట్టి ఏ శ్రమా మమ్మల్ని కృంగదీయలేదు నాయనా.

"వ్యాధితో బాధపడుతున్న నా భర్తను నీ చేతులకు అప్పగిస్తున్నాను. ఘనత నీకే కలిగేలా ఆ అనారోగ్యాన్ని ఆరోగ్యంగా మార్చు ప్రభువా, మృత్యుంజయుడైన క్రీస్తు నామంలో అడుగుతున్నాను ప్రభువా, ఆమేన్".

నేను, సాజిద్ ఇంటికి వచ్చే సమయానికి మా పనిమనిషి శారా మాటలు వారి ఇంటి నుండి నన్ను ఆకర్షించాయి.

"అవును బాబుగారు, ఆయనకు జాండిస్. మరేం ఫర్వాలేదయ్యా. నా యేసు ఆయనను తప్పకుండా బాగుచేస్తాడు."

భోజనం చేయాలనిపించలేదు. శారమ్మ మాటలను తలుచుకుంటూ అలాగే నిద్రపోయాను.

రెండు రోజులు గడిచాయి. డాక్టరుగారి దగ్గరకు వెళ్ళాను. "రండి నిరంజన్ గారు. మీ గురించి పూర్తిగా స్టడీ చేశాను. చిన్ననాటి చేదు జ్ఞాపకాలు మీ మదిలో లోతుగా నాటుకుపోయాయి. సమాజం మిమ్మల్ని మోసం చేసిందన్న భావన మీలో బలంగా నాటుకుపోయింది. ఆ గతాన్ని మరచిపోవడానికి త్రాగుడు అలవాటు చేసుకున్నారు. ఇప్పుడది వ్యసనంగా మారి మిమ్మల్ని ఆడించే స్థాయికి చేరుకుంది. నా తమ్ముడు కూడా ఇదే విధంగా చాలా సంవత్సరాలు బాధపడ్డాడు. మీ ఈ రుగ్మతకు రెండు చికిత్సలను నేను చూపించగలను. అందులో రెండవది ఒక డాక్టరుగా కాక నేను నా తమ్ముడు స్వీయానుభవంతో సిఫారసు చేయగలను. ఇక మొదటి చికిత్సా విధానంలో 16 కౌన్సిలింగ్ సెషన్లు ఉంటాయి. నిద్రమాత్రలు అదనం. ఖర్చు 40 వేలు. ఈ రెంటిలో ఏది కోరుకుంటారో మీరే నిర్ణయించుకోండి."

నాకు డాక్టరుగారి మాటలు నచ్చాయి. రెండవ చికిత్సయైన బైబిల్ ఉంచింది. నాకు అర్థం కాలేదు. వివరించింది. "యాక్సిడెంట్‌లో భర్తని, క్యాన్సర్‌తో తల్లిని పోగొట్టుకున్నాను. విధి నిర్వహణలో కొడుకును

పోగొట్టుకున్న దినాలలో నా అనుకున్నవారిని కోల్పోయిన దురదృష్ట వంతురాలను ఆ కృంగిపోయిన నాలుగేళ్ళ వ్యవధిలో ఈ మానసిక క్షోభతో ఉండగా నన్ను క్రీస్తు తన అక్కున చేర్చుకున్నాడు. ఆదరించాడు... అందలం ఎక్కించాడు. నన్ను బలపరిచాడు. ప్రఖ్యాత ఆలిండియా ఇన్ స్టిట్యూట్ లో M.D, D.M. డిగ్రీలలో యూనివర్సిటీ టాపర్‌గా నన్ను నిలిపాడు. ప్రభువును నమ్మండి. పూర్ణశాంతిని పొందండి. మీరు అడిగారు కాబట్టి ఉచితమైన అత్యున్నతమైన సలహా. ఈ క్రొత్త నిబంధనను మీకు కాంప్లిమెంటుగా ఇస్తున్నాను, కౌన్సిలింగ్ సెషన్ల మార్గాన్నే కావాలంటారా, రేపటి నుంచి సెషన్లు మొదలు పెడదాం. ఏ విషయం రేపు నాతో చెప్పండి..

నాకేమీ అర్థం కాలేదు. సరేనంటూ డాక్టరుగారి వద్ద సెలవు తీసుకున్నాను

AIMSలో గోల్డ్ మెడల్ పొందిన M.D, D.M. చేసిన డాక్టరు దేవుడి గురించి మాట్లాడడం నన్ను అబ్బురపరచింది. కొద్దిరోజులు అలాగే ఆలోచిస్తూ గడిపాను.

ఔట్ హౌస్‌లో ఉండే వంటమనిషి శారమ్మ అక్షరం ముక్క రాని అనామకురాలు. డాక్టరుగారు వైద్యవిద్యలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించిన ప్రముఖులు ఈ ఇద్దరు క్రీస్తు గురించి ఒక్కటే సాక్ష్యం చెప్పారు. నాలో ఆసక్తి అధికమయింది, క్రీస్తు గురించి మరింతగా తెలుసుకోవాలను కున్నాను.

“మంచిది బాబుగారు ప్రభువు గురించి, ప్రార్థన గురించి మీరు నన్ను అడగడం నాకు చాలా సంతోషాన్నిస్తుంది. నా భర్తకు జాండిస్ తగ్గిన సందర్భంగా రేపు పాస్టరుగారు స్తుతి ప్రార్థనకు ఇక్కడకు వస్తారు. ప్రభువు గురించి నాకంటే ఆయనే బాగా వివరిస్తారు. రేపు సాయంత్రం ప్రార్థనలో మీరూ ఏకీభవించండి.”

శారమ్మ నన్ను వాళ్ళ ఇంట్లో జరిగే ప్రార్థనకు ఆహ్వానించింది. ఎన్నో సంవత్సరాల తర్వాత ఈరోజు ఉదయం నుంచి చుక్క మద్యం కూడా

ముట్టకుండా ప్రార్థనలో పాల్గొన్నాను. పాస్టరుగారు ప్రభువు గురించి నాతో చాలా సేపు మాట్లాడారు.

"షద్రక్, మేషక్, అబెద్నెగో అనే ముగ్గురు యువకులు మంటల్లోకి విసిరివేయబడ్డారు. వారు భయంతో కేకలు వేయలేదు సరికదా, ఆ మంటల్లోనే దేవుణ్ణి స్తుతించసాగారు. ఈ మంటలను అర్పి మమ్ములను రక్షించగల సమర్థుడు మా దేవుడు. అయినా ఓ రాజా, ఒకవేళ దేవుడు మమ్ములను రక్షించినా, రక్షించకపోయినా నీకు మ్రొక్కే ప్రసక్తి లేదు అని పలికిన వారి విశ్వాసాన్ని మెచ్చిన మా దేవుడు ఆ మంటలను ఆర్పలేదు. దానికి బదులుగా ఆ మంటల్లోకి తనే సహాయకుడిగా ప్రవేశించాడు. కాబట్టే చుట్టూ కాల్చి మసిచేసే మంటలు వారికి ఏ హానిని కలిగించ లేకపోయాయి. తన కృపాహస్తాన్ని చాపాడు. బూడిద కావలసినవారు మృత్యుంజయులుగా నిలిచారు. చరిత్రలో మరపురాని చరిత్రను వారు సృష్టించిన ఆ గొప్ప దేవుడు మనతో ఉంటే ఎదురుగా గొల్యాతు ఉన్నా గోలికాయంత చిన్న రాయితో బోర్లాపడాల్సిందే... సింహం ముందు ఉన్నా సలాం చేయాల్సిందే. తిమింగలం మింగినా బయట కక్కాల్సిందే. అనుకోని ఏ విపత్తు అయినా సరే, వింతగా వైదొలగాల్సిందే.

ఇది మా దేవుడికి మాత్రమే సొంతం సార్. ఏ కష్టం కూడా క్రైస్తవుణ్ణి కృంగదీయలేదు. కష్టాలలో క్రీస్తుతో కలిసి ముందుకు నడచిన క్రైస్తవుడు నష్టపోయిన సందర్భాలు చరిత్రలో ఎక్కడా మీకు కనిపించవు. ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది జీవితాలను కదిలిస్తున్న మా క్రీస్తులోకి మీకిదే నా ఆహ్వానం సార్."

పాస్టరుగారి ఈ మాటలు నన్ను సూటిగా తాకాయి. మారాను. జీవిత పంథాను పూర్తిగా మార్చుకున్నాను. నాతోపాటు సాజిద్ కూడా ప్రభువులోకి చేరాడు. ఇద్దరం అందేరీలోని సెయింట్ పీటర్స్ చర్చిలో బాప్తిస్మం తీసుకున్నాము. అద్భుతమంటారో, ఆశ్చర్యమంటారో అది మీ ఇష్టం. ఇక ఆనాటి నుండి నాకు మద్యం త్రాగాలనిపించ లేదు. డబ్బు సంపాదన మీద యావ పూర్తిగా చచ్చిపోయింది.

“పాస్టరుగారు నేను ప్రభువు కోసం ఏదైనా చేయలానుకుంటున్నాను. ఏం చేయమంటారు?”

ఈ నేపథ్యంలో “నిరంజన్ దాసుగారు బైబిలులో ఒక మాట మీకు చెప్తాను. ఇక ఈ వచనాన్ని మీరు సన్నిధిలో కనిపెట్టి మీకు ఏమి చేయాలని పరిశుద్ధాత్ముడు మీకు ప్రేరణ ఇస్తాడో దానిని చేయండి.”

కాగా విశ్వాసము, ప్రేమ, నిరీక్షణ ఈ మూడును నిలుచును. వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే’ (1కొరింథీ 13:13).

ఇది జరిగిన నెల రోజులకు నేనేం చేయాలో నాకు పరిశుద్ధాత్ముడు చూపించాడు. పనిమీద నేను, సాజిద్ ట్రెయిన్‌లో అహ్మదాబాద్ బయలు దేరాము. సబర్మతీ ఎక్స్‌ప్రెస్ రైలు మరి కొద్ది గంటల్లో అహ్మదాబాద్ చేరుతుంది. నేను చదువుతున్న బైబిలును బ్రీఫ్ కేస్లో పెట్టి వెయిటరుకు రెండు కాఫీలు ఆర్డరిచ్చాను.

**భారతదేశ చరిత్రను మలుపు తిప్పిన ప్రమాద సంఘటన:** ముగ్గురు దంపతులు మా కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చారు. వారితో ఆరుగురు చిన్న చిన్న పిల్లలు  ఉన్నారు. అప్పుడు, గోద్రా రైలు తగలబడి పోతుందని మా కంపార్ట్మెంటులోకి పరుగెత్తుకుంటూ వచ్చారు. వారి తల్లిదండ్రులకు తీవ్రమైన కత్తిపోట్ల వలన అయ్యా, నా పేరు రాఘవశర్మ, వాడు ప్రమోద్, మంటల వలన గాయాలయ్యాయి. మేము కరసేవకులం మేమెక్కువసేపు బ్రతకము. మా పిల్లల బాధ్యతను తీసుకొని దయచేసి వారిని బ్రతికించండి సార్...”

మమ్మల్ని చంపాలని శత్రువులు తరుముతున్నారు. మా ఆరుగురు పిల్లలను దయచేసి మీరు తీసుకోండి. కంపార్ట్ మెంటులోకి వెళ్ళసాగారు నిప్పంటించారు. క్షణాల వ్యవధిలో జరిగిపోయి బదులు చెప్పేలోపు పిల్లలను మా వద్ద ఉంచి ఆ ముగ్గురు దంపతులు ప్రక్క సీటులోకి వెళ్ళసాగారు. వారికి ఎదురుగా వచ్చిన ఇద్దరు దుండగులు పెట్రోలు పోసి అంటించారు. అందరి కళ్ళ ముందు వారు క్షణాల్లో కాలిపోసాగారు. ఇదంతా నిమిషాలలో జరిగిపోయింది. ఆరుగురు చిన్నపిల్లలు నన్ను, సాజిద్‌ను పట్టుకొని బిగ్గరగా

ఏడ్చినారు. వారిని నేను దగ్గరకు తీసుకున్నాను. నాకు విషయం అర్థమయ్యింది.

పూర్వం ఇక్కడ మా గుడి ఉండేదంటూ లక్షలాది మతోన్మాదులు అయోధ్యలోని బాబ్రీ మసీదును ధ్వంసం చేశారు. ఈ హఠాత్ పరిణామానికి భారతావని ఉలిక్కిపడింది. వెంటనే స్పందించిన వాజ్ పేయి ప్రభుత్వం ఉత్తర భారతదేశంలో కర్ఫ్యూ విధించింది. అల్లర్లు అదుపు చేయడానికి పోలీసు దళాలతోపాటు సైన్యాన్ని హుటాహుటిని రంగంలో దింపింది. ఈ నేపథ్యంలో ముస్లింలు పగతో రగిలిపోయారు.

అయోధ్య నుండి కరసేవకులతో వస్తున్న సబర్మతీ ఎక్స్ ప్రెస్ రైలును గోధ్రా స్టేషన్ వద్ద గొలుసు లాగి ఆపారు. ఇక అంతే, రెండు వేలమంది మతోన్మాదులు కంపార్ట్‌మెంటుల మీద విరుచుకుపడ్డారు. పెట్రోలు బాంబులతో ఎందరినో చంపారు. ఈ సంఘటనలో 60 మంది సజీవ సమాధి కాగా మరెందరో తీవ్రంగా గాయపడ్డారు. దీనిని గోద్రా రైలు ప్రమాదంగా పత్రికలు వర్ణించాయి. చుట్టూ పొగ, అరుపులు, ఏడ్పులు, పోలీసు, మరియు ఆంబులెన్సు సైరన్లు. మాతో ఉన్న ఆరుగురు పిల్లలు వారి తల్లిదండ్రులు కంటిముందు చనిపోవడం చూసి బిగ్గరగా గుక్కపట్టి ఏడుస్తున్నారు. నేను, సాజిదుకు సైగచేశాను. అతడు వెంటనే అప్రమత్త మయ్యాడు.

పిల్లల్ని భుజాన వేసుకుని నిదానంగా వారిని క్రిందికి దింపాడు. ఇక అప్పటి నుండి ఈ ఆరుగురు పిల్లలకు నేనే పెద్దదిక్కుగా మారాను.

కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ ఈ మూడును నిలుచును. వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే” (1కొరింథీ 13:13).

ఈ వచనం యొక్క భావం ఇప్పుడు నాకు బోధపడింది. పిల్లల్ని కార్పోరేట్ స్కూల్లో చేర్పించాను. దేవుడు నాకు వీరి బాధ్యతను అప్పగించినట్లు భావించాను. వీరి బాగోగులు చూసుకోడానికి సాజిద్‌ను గార్డియన్‌గా నియమించాను. సాజిద్ అందుకు సంతోషంగా అంగీకరించాడు.

"మీకు, మాకు మధ్య ఏ బంధుత్వం లేకపోయినా మమ్మల్ని మీ సొంత బిడ్డలుగా చూసుకుంటున్నారు. చాలా థ్యాంక్స్ అంకుల్" అని వచ్చీరాని మాటలతో ముద్దుముద్దుగా మాట్లాడతాడు ప్రమోద్.

"ట్రెయిన్ లో నుండి అందరూ దూరంగా పోతుంటే మమ్మల్ని చూసుకోవాలని ఎందుకనిపించింది అంకుల్?" అంటూ వేదాంత్ ప్రశ్నిస్తాడు.

"We love you uncle" ఇది అన్నదమ్ములు రాజ్, సురాఖీ అనుదిన ఊతపదం. "దీనినే క్రీస్తు ప్రేమ అంటారా అంకుల్!" అంటూ అమాయకంగా ప్రశ్నిస్తారు దీష్ అనుదీప్ అన్నదమ్ములు.

ఆ రోజు నుండి నా దినచర్య మారింది. కాదు, దేవుడే మారేలా చేశాడు. ఉదయం 7 గంటలకు అందరం కలిసి ప్రార్థన. ఉదయం 9 గంటలకు పిల్లలు స్కూల్‌కు, మేము కోర్టుకు. సాయంత్రం 4 గంటలకు పిల్లలతో కలసి నేను సాజిద్ ఇంటికి. సాయంత్రం 6 గంటలకు పిల్లలకు ట్యూషన్లు, నా కోర్టుపని ప్రిపరేషన్లు. రాత్రి 8 గంటలకు భోజనం, మరియు కుటుంబ ప్రార్థన.

క్రీస్తులో ఇంతటి ఆనందం ఉంటుందని ఊహించలేదు. Thank you Dr. సుమిత్రా మిశ్రా.. పిల్లలు, మేము, శారమ్మ దంపతులు అందరం కలిసి ఆనందంగా ప్రార్థనలో పాడుకుంటాము. పిల్లల పనులు శారమ్మ దంపతులు చూసుకొనేవారు. సాజిద్ చూసుకొనేవాడు. తప్పుడు కేసులు వాదించడం పూర్తిగా మానేశాను.

ప్రతిరాత్రి పిల్లలు, మేము, శారమ్మ చేసే ప్రార్థనలో పాల్గొంటాము. పాటలు పాడుకుంటాము.

పిల్లల పనులు, కోర్టు పనులు, పై పనులు సాజిద్ చూసుకొనేవాడు అడిగిన వారికి కాదనడంకంటే ఇవ్వడంలో ఇంత తృప్తి ఉంటుందని ప్రతి ఆదివారం ఆరాధనలో, వివిధ చర్చిలలో కాదనకుండా దానధర్మాలు చేయసాగాను. క్రమం తప్పకుండా వివిధ చర్చి కార్యక్రమాల్లో పాల్గొనే వాళ్ళము. బైబిలు కొద్ది కొద్దిగా అర్థం చేసుకోసాగాను.

ఎక్కడి వారమో, పిల్లలు, మేము ఇలా ఉన్నత విద్య చెప్పించాలని తీర్మానం చేసుకుని 10 లక్షల చొప్పున 60 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా నియమించాను. దేవుడి కోసం ఇంకా ఇలా అనుకోని పరిస్థితుల్లో దగ్గరయ్యాము. వారిలో ఒక్కొక్కరి పేరు మీద డిపాజిట్‌గా బ్యాంకులో వేసి ఆ సొమ్ముకు సాజిదును గార్డియన్‌గా నియమించాను. ప్రభువు కొరకు ఇంకా ఏదైనా చేయాలనిపించింది.

ప్రభుపాద సన్నిధిలో కనిపెట్టాను. శ్రమ దినాల తర్వాత ఈస్టర్ రోజున దేవుడు నాకు ఒక చక్కటి ఆలోచన ఇచ్చాడు. సాజిద్‌కు చెప్పాను. శభాష్ అంటూ ప్రోత్సహించాడు. అగలేదు. వెంటనే నిరంజన్ & కో ఉచిత న్యాయసేవల సంస్థను ప్రారంభించాను.

భారతదేశంలో బడుగువర్గాలకు ప్రముఖ లాయర్ల సేవలు అందుబాటులో అసాధ్యం. దానిని నేను సాధ్యపరిచాను. నేను సంపాదించిన కోట్ల రూపాయలతో సేవలందించిన లాయర్లకు మార్కెట్ రేటుకు తగ్గకుండా జీతభత్యాలు ఇచ్చాను.

ఇండియా టుడే, ఔట్ లుక్, వీక్, ఫ్రంట్ లైన్ వంటి పత్రికలు నన్ను పొగుడుతూ ప్రచురించాయి. ఒకప్రక్క దైవసేవ, మరో ప్రక్క సంఘసేవతో రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచాయి.

శ్రమ వచ్చింది ... నన్ను క్రీస్తు చెంతకు చేర్చింది..... కష్టమా నీకు నా కృతజ్ఞతలు!!

# 45. రక్త స్రావ రోగిని స్వస్థపరచి క్రీస్తు నా విశ్వాసం పెంచారు.

**శాంతి, ఊటీ**

**"మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచిన యెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానీయను నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే అనెను" - నిర్గమ 15:26**

**పరిచయం:** యేసు క్రీస్తు రక్తమునకు జయం కలుగును గాక. ఆయన గాయములు స్వస్థపరచును గనుక స్తుతిస్తున్నాను. మా స్వస్థలము ఊటీ. నా పేరు శాంతి నా భర్త పేరు రాజు. నా వివాహ జీవితంలో అస్వస్థత కలిగింది రక్త స్రావ రోగం పీడించి చాలా బలహీనురాల్ని చేసింది. చాలా వేదన పడ్డాను. జీవితం విసుగ్గా వేదనగా ఉండేది. అధిక మందుల వల్ల కాస్త నెమ్మది కలిగి నన్నూ త్వరగా అలిసిపోయేదాన్ని. పనులు చేయలేకపోయేదాన్ని. ఆ తరువాత కోయంబత్తూరులో స్థిరపడ్డాను. తల తిరుగుట ఆకలి లేకపోవుట వంటి సైడ్ ఎఫెక్ట్ ఉండేది. 2014 నవంబర్‌లో కోవెల బ్రాంచిలో మోహన్ దాస్ లాజరస్ గారనే దైవజనుని వద్ద నేను వ్రాసిన ప్రార్ధనకు జవాబు పొందాను. శరీరంలో రక్తం లేదని గర్భ సంచి తీయుటకు నిరాకరించారు. ఈ వ్యాధి నయం చేయుట కష్టం, వెల్లూరు వెళ్ళండని చెప్పారు. అక్కడికి వెళ్ళగా 2 యూనిట్లు రక్తం ఎక్కించారు. ఐ.సీ.యు లో చేర్చారు మౌనంగా ప్రార్థించి చికిత్సకు అప్పగించుకున్నాను. నా పట్ల అద్భుతము చేసి బ్రతికించమని ప్రార్థించగా మరుసటి రోజు 10 గ్రాములు రక్తం ఉండుట చూచి ఆశ్చర్యపడ్డారు. నేను నమ్మిన క్రీస్తు ఆయన రక్తం నాకిచ్చారని తెలిపాను. ఎన్నో కేసులు చూచాము నీలాంటి కేసులు చూడలేదు అన్నారు. నీవు సేవించిన దేవుడు గొప్పవాడన్నారు గతంలో నా వ్యాధిని పరీక్షించిన నలుగురు డాక్టర్లు నేను మరణించగలనన్నారు

గొప్ప అద్భుతం చేసి నన్ను బ్రతికించిన క్రీస్తుకు కోట్లాది కోట్ల వందనాలు. ప్రేమ గల దేవుడు నన్ను స్వస్థపరచి గొప్ప సాక్షిగా నిలిపారు. మనం ఆనందంగా సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలని కోరుకునే దేవుడు. ఆయననే స్తుతించి కృతజ్ఞతలు తెలుపుట అవసరం. సమస్యలు తీర్చు దేవుడికి వందనాలు. చదివినవారిని దేవుడు దీవించును గాక.ఆమెన్.

# 46. క్రీస్తు తెలియని జనాంగంలో క్రీస్తు నన్ను వెదకి రక్షించాడు. ప్రేమామయుడు, సజీవుడని సాక్ష్యమిస్తున్నాను.

**మాధవ రావు గారు, నర్సరావుపేట**

**భూదిగంత నివాసులందరు రక్షణ చూచెదరు. యెషయా 52:10**



**పరిచయం:** ప్రభువుకు స్తుతి మహిమ కలుగును గాక. ఆచార్యులు అనగా హిందూ మతంలో బ్రాహ్మణ వంశంలో జన్మించాను. నా స్వకీయులంతా విగ్రహా రాధికులే. గుంటూరు జిల్లాలో నర్సరావు పేట అనే ఊరిలో జన్మించాను. మా తల్లిదండ్రులకు 8 సంవత్సరాల వరకు బిడ్డలు లేరు. అనేక విగ్రహాలను పూజించారు. మా నాన్నగారు వారి తల్లిదండ్రులకు ప్రథమ సంతానమైనందున నేను పుట్టినపుడు అందరు దేవుళ్ళను మొక్కినందున నా పేరు వెంకట సుబ్రమణ్య వేణు మాధవ్ అని నామకరణం చేసారు. శూద్రులు వైష్ణవులు ఆరాధించే పేరుగా ఎన్నుకున్నారు. మేము పెరిగిన ప్రాంతం బ్రాహ్మణ అగ్ర హారంలో వేరే కులస్తులు జీవించేవారు కాదు. వేరే మతస్తులతో కలిసేవారము కాదు. ప్రముఖ శ్లోకము అసత్యం నుండి సత్యంలోనికి, చీకటిలో నుండి వెలుగులోకి, మరణం నుండి జీవంలోకి దాటించు అనే శ్లోకం నాకు ఇష్టంగా ఉండేది. నేను పుట్టిన 4 సం॥లకు చెల్లి పుట్టింది. నేను సిజేరియన్ ఆపరేషన్ వల్ల జన్మించినందున ఒక నెల ముందు పుట్టానని నన్ను నెల తక్కువ వెధవా అని తిట్టేవారు. నేను పుట్టిన తరువాత అమ్మకు హెర్నియా ఆపరేషన్ చేశారు. అందువల్ల మూర్ఛలు వచ్చాయి. ఎక్కడ పడితే అక్కడ పడిపోయి బాధపడేది. నేను చాలా భయపడేవాడిని. నా తల్లి గొప్ప వంశంలో పుట్టింది. నా 14వ సం॥లో బంధువుల వివాహనికి వెళ్ళాను. క్లాసికల్ సింగర్ బాల మురళి కృష్ణ గారు బంధువైనందున ఆయన వచ్చారు. అమ్మ నాన్న పలుకుబడి ఉన్న జడ్జిగా పని చేశారు. వారందరి ముందు మా అమ్మ కింద

పడిపోయింది. డాక్టరు గారి దగ్గరకు తీసుకొని వెళ్ళి వైద్యం చేయించారు. ఆ మందులకు రియాక్షన్ వచ్చి మా తల్లి కోమాకు చేరింది. మా తల్లికి మంచి స్నేహితురాలు ఉండేది ఆమె క్రైస్తవురాలు ఆమె తన స్నేహితురాలి ద్వారా క్రీస్తును నమ్మింది. మా తల్లి కోలుకున్న తరువాత క్రీస్తు గురించి సువార్త చెప్పింది. రోగులను స్వస్థపరచగలదని చెప్పింది. అనేక దేవతలను పూజించావు కదా ఏ మార్పు లేదు గనుక నీవు నేను నమ్మిన క్రీస్తును నమ్మితే బాగవుతావని తెలిపింది. ఆమె నమ్మకంతో దేవునికి ప్రార్థన చేసింది. ప్రభువుకు మా అమ్మ సమర్పించుకున్నది. దగ్గు వచ్చి స్పృహ లేకుండా పడిపోయిన స్థితిని చూచి తాత, నాన్న బాధ పడ్డారు. చనిపోయిందనుకున్న తరుణంలో మా తల్లి లేచి కూర్చున్నది అందరం ఆశ్చర్యపడ్డాము. ప్రార్థన ద్వారా స్వస్థత పొందినదని నమ్మింది. ఆ తరువాత ఏ రోగము ఆమె దరికి రాలేదు. క్రీస్తును నమ్మి వెంబడిస్తానని తీర్మానం చేసుకున్నది. మా తల్లి వినయంగా మోకరించి ప్రార్థించేది. అమ్మను నాన్న ఎన్నడు ఆటంక పరచలేదు. అమ్మ ఇల్లు విడిచి ఏ చర్చికి వెళ్ళలేదు. విశ్వవాణి రేడియో ప్రసంగాలను వింటూ బైబిలు వాక్యం చదువుకొని ప్రార్థన చేసుకుంటూ ఆధ్యాత్మికంగా చాలా బలపడింది.

**2. నాకు వ్యాధి సంభవించుట :** నేను 10వ తరగతి చదివే రోజుల్లో నా వీపు మీద పెద్ద గడ్డ వచ్చింది. ఆ గడ్డ చాలా నొప్పిగా ఉండేది. దానికి ఆపరేషన్ చేయాలన్నారు. మా తల్లికి క్రీస్తు పట్ల విశ్వాసం ఉండుటను బట్టి మా నాన్నను క్రీస్తును నమ్మమని అడిగింది. నా కొరకు ప్రార్థన చేయగా స్వస్థత లభించింది. నా స్వస్థత ద్వారా మా నాన్న క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. నేను నమ్మలేదు. హిందూ మత గ్రంథాలను చదివేవాడిని. శబరిమలై చిన్నప్పుడే దర్శించాను. వారే మంచి దేవుళ్ళని నమ్మాను. వారందరిని ఎలా కాదనగలను? గుంటూరులో నా విధ్యాబ్యాస సమయంలో నా ప్రవర్తన ద్వారా తల్లిదండ్రులను విసిగించాను. నేను వింతగా ప్రవర్తించి తల్లిదండ్రులను దు:ఖ పరిచాను.

1998 నాటికి ఇంటరు 5 సార్లు తప్పాను. లెక్కలు సరిగా రానందున

అపజయాన్ని పొందాను. మా లెక్చరర్లు పరీక్ష సమయంలో హేళనగా మాట్లాడేవారు. పేపరు ఖర్చు పెడుతున్నావు గాని పాస్ కావడం లేదు అనేవారు, చాలా బాధ పడ్డాను. ఇంట్లో ఉన్నపుడు ఏమి చేస్తున్నావు అని అడిగితే తప్పించుకొని పారిపోయేవాడిని నాన్న ఆటో తోలుకో అని ఆటో కొనిచ్చాడు. నాకు జీవితంపై అసహ్యం కల్గింది. ఆత్మ హత్య చేసుకోవాలనుకున్నాను. చెల్లెలు అన్ని రంగాలలో ప్రగతి సాధించేది. నేను స్థిరపడలేక అదే బలహీనతలో మిగిలిపోయి దిగులుపడ్డాను. దేవుడు నన్ను వదల లేదు.

నా స్థితి చూచి నా తల్లి క్రీస్తును నమ్మిన విశ్వాసిగా ప్రార్థిస్తూ ఏడుస్తూ బైబిలు ఇచ్చి ఈ బైబిలు శక్తి గలది నీ జీవితాన్ని మార్చగలదు శ్రద్ధతో చదువుకో అంది. మా తల్లి మాట విని బైబిలు చదువుటకారంభించాను. నా జీవితంలో కాంతి రేఖ ఉదయించింది. 1989లో జీవితంలో ఆయన వెలుగైయున్నాడని తెల్పిన శక్తి గల దేవుని ప్రభావం నన్ను తాకింది. వాక్యంపై ఆసక్తి పెరిగింది. బైబిలు జ్ఞానం పొందాలని వేదాంత కళాశాలలో చేరాను. ఇంటరు పాస్ కావాలన్నపుడు తిరిగి ఇంటికి వచ్చేశాను. దేవుడు సేవ చేయడానికి నన్ను కోరుకోవడం పట్ల సందేహం కల్గింది. ప్రార్ధన చేసుకొని ధైర్యం తెచ్చుకొని పట్టుదలతో ఇంటరులో ఫెయిల్ అయిన సబ్జెక్టులు పాసయ్యాను యం.టిహెచ్ పూర్తి చేశాను. నేను నమ్మిన క్రీస్తు జీవితాలను మార్చువాడు. నేను ఏమై యున్నానో తెలుసుకోగలిగాను. నేను దేవుని దృష్టిలో ప్రత్యేకమైన వాడినని నమ్మాను. మంచి సందేశాలతో స్తుతి ఆరాధనలతో అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చిలో నేను పాస్టరుగా పని చేయుటకు నియమించబడి సేవ కొనసాగించాను. ప్రభువు నాతో స్పష్టంగా మాట్లాడారు. బహిరంగ ప్రాంతాలలో మార్కెట్ ప్రాంతాలలో సాక్ష్యం చెప్తూ సేవ చేయాలని తెలిపారు. దేవుని మాటకు విధేయత చూపుతూ బహిరంగ స్థలాలలో సాక్ష్యం చెప్పుట కారంభించాను. ఉన్నత విద్య యం.బి.ఎ చదవాలని ఆశించాను. నేను మంచి కాలేజిలో చేరి క్రీస్తును ప్రకటించేవాడిగా పరిచయం చేసుకున్నాను. అనేక స్కూళ్లలో ఉత్తమ విధ్యార్థిగా నిలిచాను. యూరప్ వెళ్ళు అవకాశం కల్గింది. అక్కడ విద్యాభ్యాసంలో ఉత్తమ స్థానం పొందాను. పేపరులో పేరు

ప్రకటించారు. నన్ను చూడాలని ప్రముఖులు ఆశించేవారు. అందరు ఇంటర్వ్యూలలో నీవు నమ్మిన దేవుడు ఏమి చేశాడు అని అడుగగా ఆయనతో ఉన్న అనుభవాలను అందరితో పంచుకున్నాను. దేవునిని గౌరవించడం ద్వారా ఈ ఘనతను పొందాను. 2005వ సం॥లో మంచి జీతముతో పాస్టరుగా నియమించారు ఆయనే అన్ని సమకూర్చి ఆనందింపచేశారు. 2008 సం॥లో అన్ని వదులుకొని స్వదేశం చేరాను. యు.కె.లో శాశ్వతంగా ఉండు అవకాశం లభించినా వదులు కున్నాను. దేవునికే మహిమ ఇవ్వాలని ఆశించాను. గతంలో నేను నేర్చుకొనిన వేదాల సారాంశం ద్వారా దేవుని గురించి సమగ్ర అవగాహనతో జ్ఞానంతో దేవునిని తెలుసుకునే ధన్యత లభించింది. క్రీస్తు నా సృష్టికర్తగా ఉండేవాడు. నా జీవితాన్ని నిర్ధేశించాడు. నిరీక్షణ ఇచ్చి కాపాడిన గొప్ప దేవుడు నా రక్షకుడు అని తలంచి ఆయనలో ఆనందించేవాడిని. క్రీస్తుకు మహిమ కలగాలని సదా ఆశించేవాడిని. నా తల్లి మరణావస్తలో ఉండగా జీవాన్నిచ్చిన గతం మరచిపోలేను. నన్ను అజ్ఞాని నుండి జ్ఞానిగా మార్చాడు. నన్ను మా తల్లిని రక్షించిన క్రీస్తు యేసు మన పాపాల గురించి మరణించుట వలననే మనం జీవించగల్గుచున్నాము. మన శక్తితో ఎవరిని మార్చలేము. పరిశుద్ధాత్మ సహాయం ద్వారానే మారుమనస్సు అనుభవం లభిస్తుంది. మాధవ్ అనే పేరుతోనే కొన సాగుతున్నాను. మా వంశస్థురాలిని వివాహం చేసుకున్నాను. నేను నా భార్య హిందూ మతం నుండి క్రైస్తవులుగా మారాము. క్రీస్తును ఎరుగుట అంటే మతం పుచ్చుకొనుట కాదు. క్రీస్తును హృదయంలో చేర్చుకొని ఆయన కొరకే జీవించాలని, ఆయననే ఎల్లపుడు సేవించాలని నా ప్రార్థన. ఆమెన్.

# 47. క్రీస్తు తెలియని జనాంగంలో నుండి క్రీస్తు నన్ను వెదకి రక్షించాడు. ప్రేమామయుడని, సజీవుడని సాక్ష్యమిస్తున్నాను.

**మదన్ కుమార్, మల్లూరు**

**మీరు నన్ను ఏర్పరచుకొనలేదు మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించును. యోహాను 15:16**

**పరిచయం:** ప్రభువుకు స్తుతి మహిమ కలుగును గాక. నా పేరు మదన్ కుమార్ మల్లూరులో జన్మించాను. హిందూ ఆచారాలన్ని పాటించాలని తలంచాను గాని నమ్మలేక నాస్తికుడిగా జీవించాను. విద్యాభ్యాసం తరువాత ఉద్యోగ రీత్యా కలకత్తా చేరాను. మూడు నెలలు గడిపి చివరకు మైసూరు వచ్చాను. ప్రాజెక్టు మేనేజరుగా అక్కడే ఉండమని



కోరారు. ఆ పని మానుకున్నాను. నేనే స్వయంగా ప్రాజెక్టు చేయదలిచాను. అదే స్థలంలో 18 నెలలు గడిపాను. నాతో పనిచేసే అమ్మాయిని ఇష్టపడి ప్రేమించి వివాహం చేసుకున్నాను. పెద్ద దేవాలయంలో వివాహం జరిగింది. ఇద్దరము ఢిల్లి చేరాము నా భార్యకు క్రైస్తవ విశ్వాసం ఉండేది. చర్చికి వెళ్ళి ఆరాధించాలన్నది సమ్మతించాను. ఆమెను చర్చి గేటు దగ్గరకు వెళ్ళి విడిచిపెట్టేవాడిని. నా భార్య క్రీస్తును ప్రేమించేది. విశ్వాసులు మా ఇంటికి వచ్చేవారు. వారి పద్ధతులు ప్రార్థనా విధానం వింతగా తోచేవి. చాలా కుతూహలంతో గమనించసాగాను. చర్చి పూర్తి కాగానే ఫెలోషిప్‌లో తిను బండారాలు, కాఫీ లేదా టీ ఇచ్చేవారు. వారంతా ఒక్కొక్క సమస్య గురించి ప్రార్థించేవారు. చాలా ఆశ్చర్యపడేవాడిని. ఆ చర్చిలో ఒక యవ్వనస్థుడు మరణించగా ప్రతి వ్యక్తి తీవ్రంగా స్పందించి దుఃఖపడి వారిని ఆదరించిన తీరు నన్ను తాకింది. ఆ పద్దతిలో వారి ప్రేమను గమనించి ఆరాధనకు ఆకర్షితుడనయ్యాను. వారి ఆరాధనలలో పాల్గొనుటకు ఇష్టపడుట కారంభించాను. క్రమంగా వారి మత గ్రంథమును చదువుటకారంభించాను.

నిర్గమ కాండంలో 10 ఆజ్ఞలు, బైబిలును రచించిన 40 మంది గురించి ఆలోచించాను. ప్రాముఖ్యంగా నిర్గమ 20:3లో నేనే దేవుడను వేరే దేవుళ్ళు నీకుండరాదు అని దేవుడు అన్న మాట సూటిగా తాకింది. నేను నోవహు నుండి జన్మించానని గ్రహించాను. అందరు జల ప్రళయంలో మరణించారు. నోవహు భార్య ముగ్గురు కుమారుల డియన్ఏ ఉంది. నోవహు సృష్టికర్త, ఆయన నమ్మిన దేవుడు మన దేవుడు కావాలి. నా 18వ యేట ఇల్లు విడిచి రోడ్డున పడ్డాను. రైల్వే స్టేషనులో జీవించాను. నా కుటుంబం నన్ను పూర్తిగా వదిలి పెట్టారు. ఆస్తి లేదు, కుటుంబం లేదు. బైబిలు నాకు మంచి చెడు వ్యక్తుల గురించి వివరించింది. నాకు నచ్చి క్రీస్తుతో నేను ఒంటరివాడయ్యాడు. బైబిలు సత్యము నన్ను స్వతంత్రునిగా నిలిపింది. చర్చి నాకు ఆశ్రయమిచ్చింది. ఆ చర్చి ప్రాంగణంలోనే నాకు ఒక అమ్మాయితో వివాహం జరిపించారు. నేను పైలట్‌గా ఉద్యోగం చేయగలనని వాగ్దానం ఇచ్చారు. మంటి నుండి లేవనెత్తి విజయవంతమైన జీవితం నాకిచ్చారు. నా బలహీనతలో క్రీస్తు నన్ను ఆదుకొని ఆత్మీయంగా బలవంతుని చేశారు. నేను నమ్మిన రక్షకుడు సజీవుడు నాతో వాక్యం ద్వారా మాట్లాడుతూనే ఉన్నారు నన్ను నడిపిస్తున్నారు. గతంలో యోబు కథ విన్నపుడు స్నేహితులు చెప్పిన మాటలను బట్టి నమ్మకాన్ని వదులుకోనని యోబు చెప్పాడు. అదినాకు ముచ్చట కల్గించింది. నేను పాపినని బైబిలు నాకు తెలియచేసింది. నాకు నిరీక్షణ కల్గించి క్రీస్తు నాకు విలువనిచ్చాడు.

నేను విలువ గల వ్యక్తిని అని గుర్తించి, నేను అన్నీ అమ్ముకొని క్రీస్తును పొందాలని ఆశించాను. వ్యక్తిగతమైన దేవుడని బైబిలు ద్వారా గ్రహించాను. నిత్యత్వం వరకు నన్ను ప్రేమిస్తానన్నాడు. నేను వ్యర్థుడను కానని ఆయన స్వరూపంలో సృష్టించబడ్డానని తెలియచేశారు. బైబిలు వాక్యం ద్వారా దృఢపరిచారు. మృతమైనవి, క్రీస్తు ప్రేమకు సరి కావని నేర్పించారు. క్రీస్తు ప్రేమ నుండి ఏదీ విడదీయదని నేర్పించారు. క్రీస్తు బయలుపర్చుకున్న పుస్తకము పరిశుద్ధ గ్రంథము బైబిలు. తల్లి మరచినా నేను నిన్ను మరువను అని తెలిపారు. నేను ఎక్కడికీ వెళ్ళనవసరం లేదు. క్రీస్తు దగ్గర సమస్తం

కనుగొన్నాను. 8 సంవత్సరాల తరువాత పూర్తిగా క్రీస్తును నమ్మాను. నిత్య జీవం పొందగలనన్న నిరీక్షణ కల్గియున్నాను. నేను క్రీస్తుకు చెందినవాడను, నేను క్రీస్తులో మంచిని కనుగొన్నాను. ఒక మంచి దాని గురించి తెలిసినపుడు ఇతరులతో చెప్పకుండా ఉండలేము కదా! నేను కూడ క్రీస్తు గురించి చెప్పకుండా ఉండలేకపోతున్నాను. చాలా ఆనందిస్తున్నాను.

దేవుడు మనలను ఎన్నుకున్నారు ఆయనే ముందుగా ప్రేమించారు. యోహాను 15:16

నా నమ్మకము దృఢమయినది మీరు బైబిలు స్వయంగా చదువుకోవాలి అదే సత్యము తెలియచేస్తుంది. ఆయన మనలను యెడతెగక ప్రేమిస్తారు. ఆయన ప్రేమను రుచి చూచి తెలుసుకోవాలి. నేను 40 సంస్థలతో సంబంధం కల్గి ఉన్నాను. నా జీవితంలో క్రీస్తుతో గడిపిన సంవత్సరాలు అతి శ్రేష్టమైనవని ధృఢంగా సాక్ష్యమివ్వగలను. క్రీస్తును నమ్ముట అనగా మతం మార్చుకునే పద్ధతి కాదు. నేనే మార్గం, సత్యం, జీవమని చెప్పిన యేసు నిత్యజీవ మార్గం లో పయనించి ఆనందించుట అని అందరు తెలుసుకోవాలి. క్రీస్తు అందరికి ప్రభువు, ఆమెన్.

# 48. హతసాక్షి అయిన నాన్నగారి సేవను స్వీకరించి క్రీస్తు కొరకు ఆత్మల జాలరిగా, నన్ను ఏర్పరచుకున్నారు

**శ్రీమతి సుధా బాలరాజ్, గుంటూరు**

**ఆయన కృపను బట్టి నరులకు ఆయన చేయు ఆశ్చర్యకార్యములను బట్టి యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. కీర్తనలు 107:15**

**పరిచయం :** ప్రభువు నామములో అందరికి వందనములు.



నా ప్రియ రక్షకునికి స్తుతి మహిమ కలుగును గాక. మా తండ్రి ఒక సంఘ కాపరిగా ఉన్నాడు. మా తల్లిదండ్రులకు ముగ్గురము ఆడపిల్లలము. ఒక తమ్ముడు ఉన్నాడు. నా పేరు సుధ. బాల్యము నుండి తండ్రి భక్తితో శ్రద్ధతో క్రమ శిక్షణతో మమ్ములను పెంచారు. పెద్ద కుమార్తెగా నాలో సేవా భారం అధికంగా ఉండేది. శ్రద్ధగా చదువుతూ బి.ఎ రెండవ సంవత్సరములో ప్రవేశించగానే మా తండ్రి నాకు వివాహం చేయుటకు నిర్ణయించారు. నాన్న నాకు వివాహం వద్దు అన్నాను, క్రీస్తు కొరకు ఒంటరిగా అనామక ప్రాంతంలో ఎవరు తెలియని వారి మధ్య సేవ చేయదలిచాను అని చెప్పాను. నేను ఇల్లు వదలి సేవ కొరకు వెళ్తాను. తిరిగి నేను ప్రభువు రాకడలోనే నిన్ను చూడగలను, వివాహం చేసుకుని వెళ్ళిపోతే నిన్ను చూడకపోవచ్చు. సంబంధం ఉండకపోవచ్చు అన్నాను.

అమ్మా, నీవు ప్రభుని సేవ చేయుటలో ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నందున ఆనందిస్తున్నాను. కాని నీకొరకు వచ్చిన సంబంధం దేవుని చిత్తమని నమ్ముచున్నాను. అతను నేపాల్‌కు మిషనరీగా వెళ్ళదలిచాడు. సేవా దృక్పథము కల్గినవాడు. నీ తలంపులు ఆశయాలకు సరిపోయినవాడు, ప్రేమ చూపించగలడని నమ్మకముంది. ఈ సంబంధం స్వీకరించకపోతే ఇంకొకటి రాదని నా నమ్మకము అన్నారు. నాన్న మాట గౌరవించి మీ

ఇష్టము అన్నాను. ఆ సమయంలో ఊరికి దూరంగా పది సెంట్ల భూమిని కొన్నారు. ఆ స్థలంలో ఒక పాక వేసి కాపురం పెట్టాము. సామానులేమి లేవు కొన్ని వంట వస్తువులు ఉంచారు. నిర్మానుష్యంగా ఉంటుంది. ఇరుగు పొరుగు చాలా దూరంగా ఉంటారు. 10 సెంట్ల స్థలంలోనే ప్రార్థనా మందిరానికి కేటాయించి ఎంబాసిడర్స్ ఫర్ క్రైస్ట్ అనే పేరు పెట్టారు. నమ్మకంగా గణనీయమైన సేవ చేయుటకు నిర్ణయించుకున్నాము. ప్రభువు కృపలో నా డిగ్రీ పూర్తి చేయగలిగాను. నా వివాహం నేపాల్‌లో మిషనరీగా నిర్ణయించిన వ్యక్తితో 1992 ఆగష్టు 9వ తేదిన జరిగింది. 13వ తేది నన్ను భర్తగారి ఇంటి దగ్గర వదిలి అత్తమామలకు భర్తకు అప్పగించి నాన్న ఇంటికి వెళ్ళిపోయారు. సరిగ్గా ఆ రాత్రి వివాహం చేసిన ఇంటిలో డబ్బులుంటాయని రాజస్తాన్‌కు చెందిన బంధిపోటు దొంగలు మా ఇంటి తడిక లాగిపడేసి లోపల అమ్మ నాన్న చెల్లెలు, తమ్ముడు ఉండగా నాన్నను గొడ్డలితో గాయపరచి కింద పడేసి అమ్మకు కాళ్ళు, చేతులకు కత్తివాతలు పెట్టారు.

కనీసం 50 రూపాయల కోసం మనుష్యులను చంపే కిరాతకులు గనుక ఉన్న డబ్బులు దోచుకెళ్ళారు. అమ్మమ్మ దగ్గర చిన్న సంచిలో 80 రూపాయలుంటే అది కూడ లాక్కున్నారు. రక్తపు మడుగులో ఉన్న నాన్నను చూచి అమ్మ స్పృహ తప్పి పడిపోయింది. చెల్లెళ్ళిద్దరు, తమ్ముడు ఉన్నారు వారికేమి చేయాలో తోచలేదు. తమ్ముడు బయటికి వెళ్ళి ఆటో తెచ్చాడు. ఆ పరిస్థితులలో నేనుంటే పిచ్చిదానను అయ్యేదానిని. మా ఇంటి వారంతా గాయపడ్డారు. నాన్నకు బలమైన కత్తిపోట్ల వల్ల రక్తము చాలా కారిపోయింది. ఆటోలో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. చెల్లి నాన్నతో మాట్లాడగా గుర్తించలేదట. ఆటో వచ్చింది రండి నాన్న అనగానే ఒకే మాట పలికారట.

“యేసయ్యా నేను బ్రతుకగలనా?” నేను నా భర్త నాన్న పరిస్థితి తెలుసుకొని ఆయనను ఆసుపత్రిలో చూడాలని వెళ్తుండగా నా భర్త కన్నీటితో ఏడవడం చూశాను ఎందుకు ఏడుస్తున్నారని అడుగగా మౌనం వహించారు. మా అత్త కొడుకుతో సంప్రదించి నాన్న సంగతి అడిగారు పోస్టుమార్టమ్‌కు

తీసుకెళ్ళారు అన్నాడు. చాలా దు:ఖపడ్డాను. అమ్మను ఎలా ఓదార్చాలో తెలియలేదు. అమ్మ నన్ను చూచి బాగా ఏడ్చింది. నాన్నను దేవుడు ఎలా నిర్ణయించాడో అలాగే ఉంటాడన్నాను. అమ్మకు అర్థం కాక మరలా చెప్పమ్మా అని అడిగింది. ఇక స్పష్టంగా జరిగిన సంఘటనను చెప్పాను. నాన్న ఇక లేరమ్మా అన్నాను. అందరము చాలా దు:ఖపడిననూ అమ్మా నీవు కృంగిపోతే మేమెట్లు ఉండగలము ధైర్యంగా ఉండాలని చెప్పాను. దొంగలు గాయపర్చిన సంఘటన గుర్తు చేసుకొని వారిని తిట్టుట కారంభించింది. ఇంటి దగ్గర రక్తపు మరకలు హేబెలు రక్తం మాట్లాడినట్లు నాన్నను చంపిన వారిని క్షమించాలని తలంచాను. నాన్న క్రీస్తును పోలిన సేవకుడు స్తెఫను పలికినట్లు వారేమి చేయుచున్నారో వారికి తెలియదు వారిని క్షమించండి అనే భక్తి గలవాడు. అమ్మ మేమంతా అ విధంగా ఉండాలని ప్రశాంతతను కోరుకున్నాము. దేవుడే మా బాష్ప బిందువులను తుడిచివేసాడు. నాన్న పాటలు బాగా పాడేవారు. ఓ పరదేశి, పరదేశి అనే పాట ఇష్టపడేవారు. అదే పాటను అందరము అంత్య క్రియల సమయంలో పాడాము. ఆ కార్యక్రమంలో నాన్న జీవితం కొందరిని ప్రభావితం చేయగా ఆత్మలు రక్షించబడ్డాయి.

క్రైస్తవ విశ్వాసి జీవితమే కాదు మన మరణము కూడ ఇతరుల రక్షణకు ఆలంబన కావాలి. అందరము ఆదరణ పొందిన తరువాత నేను నా భర్త నేపాల్‌కు మిషనరీలుగా వెళ్లవలసి ఉన్నది. అమ్మ, చెల్లెలు, తమ్ముడు కలిసి జీవించాలి. నాకు బాధకరమే గాని తప్పదు. మా నాన్న కోరుకున్నట్లు నా భర్త పెద్ద కుమారుడిగా ఆ ఇంటికి యజమానునిగా నిలిచి నాన్న మరణించిన స్థలంలో అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ పేరున ఉన్న గొప్ప పరిచర్యను స్వీకరించుటకు ఇష్టపడ్డారు. నేపాల్ ప్రయాణం విరమించారు. నాన్నకు బదులుగా సహవాసానికి పాస్టరుగా వ్యవహరించారు. మంచి దర్శనం వాక్య జ్ఞానం గల నా భర్త చాలా సమర్థవంతంగా నేను సహకరించగా భారంతో సేవను కొనసాగిస్తున్నాము. మా నాన్న తీసుకున్న 10 సెంట్ల స్థలము పాములు, తేళ్ళు తిరిగే స్థలం నిరాకారంగా ఉన్నది నేడు చుట్టు పక్కల నివాసాలు ఏర్పడి నాగరిక ప్రాంతంగా సందడిగా మారింది. సంఘంలో చాలామంది

చేరారు. విస్తరించి మరి రెండు కొత్త సంఘాలు ఏర్పడ్డాయి. నాన్న మరణం తరువాత నాకు గవర్నమెంట్ ఉద్యోగం ఇస్తామన్నారు. నేను సంపూర్ణంగా సేవలో ఉండి నా భర్తకు సహకరించుట నా ఆశ గనుక నేను నిరాకరించాను. నాకు ఇవ్వవలసినది మా చెల్లికి ఇవ్వాలని అడిగాను వారు సమ్మతించారు. తమ్ముడు ఇంజనీరింగులో చేరాడు. చెల్లెలిద్దరికి నేను నాభర్త బాధ్యత వహించి వివాహాలు చేసాము. తమ్ముడు చదువు ముగించాడు. నాన్న ప్రార్థన ఫలితం అన్ని బాగా జరిగాయి స్వంత ఇంటివారిని రక్షించుకొనకపోతే అవిశ్వాసి కన్నా చెడ్డవాడగును అనే బైబిలు వాక్యం మా తల్లి తోబుట్టువులను సంరక్షించే ధన్యత నా భర్త సహకారంతో సాధించాను. తమ్ముడికి కూడా వివాహమయింది. అందరిని ప్రభువు సమృద్ధితో దీవించాడు. నాన్నకు లోబడి వివాహానికి ఒప్పుకున్నాను గనుక ఆయన మరణం తరువాత సేవ స్థిరపరిచారు. దేవునికే స్తుతి మహిమ ఘనత కలుగును గాక.

**సేవా ఫలితాలు :** నాకు బాల్యం నుండి క్రీస్తు కొరకు సేవ చేయాలనే తలంపు ఉండేది. నాన్నతో ధైర్యంగా చెప్పాను. నాన్న నా మనసు గ్రహించి ఒక విశ్వాసిని మంచి మనసున్న మిషనరీ భర్తను నా కొరకు నిర్ణయించారు. నేను ఇల్లు వదలి నేపాల్‌లో భర్తతో కలిసి సేవ చేయాలనుకున్నాను గాని నాన్న సేవ మేమిద్దరము చేయుటకు ప్రభువే సహాయం చేశారు. నీతిమంతుని పిల్లలు భిక్షమెత్తరని తల్లి తండ్రి వలె లాలించగలడని నమ్మాము. మా అందరి చేతులు పట్టుకొని నేటి వరకు నడిపిస్తున్నారు. ఖాళీ ఇంటిలో సామానులేని ఇంటిలో నుండి మమ్ములను సమృద్ధిలోకి నడిపించారు. గొప్ప మందిరాన్ని సమకూర్చి గొప్ప ప్రభువు సేవను కొనసాగిస్తున్నారు. గొప్ప ఆశీర్వాదాన్ని చూడగలిగాము. ప్రత్యేక పరిచర్యలు చేయుటకు ప్రభువు అభిషేకించారు. చిన్న పిల్లల పరిచర్యలో వాక్యం చెప్పుట, పాటలు, స్కిట్లు చేయించి బోధించుటలో గొప్ప ప్రావీణ్యతను సమర్థతను జ్ఞానావగాహనను అనుగ్రహించి సత్ఫలితాలనిచ్చారు. వి.బి.యస్ పరిచర్యలు విజయవంతంగా నిర్వహించాము. వేసవి కాలంలో చాలా పని ఉంటుంది. ఓపికతో చేయగలుగుతున్నాము.

**రెండవ పరిచర్య ఆరంభించుట :** ఎవరు నిర్వహించని పరిచర్యను ప్రభువు నాకిచ్చారు. పాస్టరును వివాహం చేసుకున్నవారు చదువు, బైబిలు జ్ఞానం లేకున్ననూ భర్తను బట్టి పాదిరమ్మలు అని పిలువబడుట పరిపాటి. అందరు వారిని గౌరవిస్తారు గాని వారికి బైబిలు జ్ఞానం అవసరం. సమీప సంఘాలలో 40 మందిని సమకూర్చి సమావేశాలు నిర్వహించి ఎలా పరిచర్య చేయాలో మెళకువలు నేర్పించి ప్రార్థించుట వల్ల వారి సంఘాలలో భర్తలకు గొప్ప సహకారులుగా ఉంటూ సంఘస్తులను కౌన్సిల్ చేస్తూ ఇంటింటికి వెళ్ళి వారి అవసరాలలో ఆదరించి ప్రార్థించి పరిచర్య చేస్తున్నారు. గతంలో పాస్టరు గారి ఇంటికి సంఘస్తులు వచ్చినపుడు పాస్టరు గారు లేరు అని చెప్పేవారు ఇపుడు పాదిరమ్మలు చక్కగా పలుకరించి అవసరాలు కనుగొని ప్రార్థించి పంపుతున్నారు. పాస్టర్లు నాకు ఫోను చేసి అక్కా మీరు చేసిన పరిచర్య వల్ల మా సంఘాలు దీవెనకరంగా మారాయి వందనాలు అని చెప్పారు. దేవునిని స్తుతించగలుగుచున్నాను.

దేవుని ప్రేమించువారికి, సేవ చేయువారికి దీవెనలు మెండుగా వస్తాయన్న అభయముంది. ప్రతి శ్రమలో తోడుగా ఉండే దేవునిని వెంబడిస్తున్నాము. భూదిగంతముల వరకు క్రీస్తుకే సాక్షులుగా ఉండి దేవుని ఆజ్ఞలు పాటిస్తూ ప్రభువు సేవ చేసే పాదాలు సుందరమైనవనే మాటను బట్టి మా పాదాలు సుందరములుగా మార్చారు. నాన్న గారి సేవను దిగ్విజయముగా కొనసాగించు ధన్యత నిచ్చిన నా కుటుంబం కొరకు ప్రార్థించండి.

ప్రభువు అందరిని దీవించును గాక. ఆమెన్.

# 49. గుడి పూజారుల గృహంలో జన్మించిన నేను మా తల్లి రోగాన్ని స్వస్థపరచి రక్షణనిచ్చిన క్రీస్తును నమ్మి సాక్షిగా ఉన్నాను

**శ్రీమతి అన్నంబొట్ల అరుణాగారు, అమెరికా**

**మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.**
**– కీర్తనలు 107:15**

**పరిచయం :** ప్రభువు నామమునకు సదా స్తుతి మహిమ కలుగును గాక. నా పేరు అరుణ. చాలా భక్తితో పూజలు చేయు పూజారుల కుటుంబములో జన్మించాను. బాల్యమంతా గోనుగుంట, చీమకుర్తి మండలం ప్రకాశం జిల్లాలో గడిచింది. మా నాన్న మా ఊరి గుడికి పూజారిగా ఉండేవారు. ఆయన పేరు నరసింహాచార్యులు. అమ్మ పేరు కృష్ణ కుమారి. అమ్మ మడి ఆచారంతో గుడి చుట్టు ప్రదర్శనలు చేస్తూ ప్రసాదాలు తయారు చేస్తూ బిజీగా ఉండేది. గుడికి వచ్చిన వారికి ప్రసాదం పంచి పెట్టేది. ఇలాంటి వాతావరణంలో నేను పెరిగాను. నాకు ఒక అన్న, అక్క ఉన్నారు. నేను చివరి అమ్మాయిని. మా బంధువులందరూ పూజారులే. మా కులం వారే అధికులమని భావిస్తూ వేరే కులస్థులతో సంబంధాలు లేవు. క్రిస్టియానిటి గురించి తెలియకుండా గడిపాను. క్రైస్తవులను లెక్క చేయకూడదన్న భావంతో పెరిగాను. నాకు 8 సంవత్సరాల వయసు ఉన్నపుడు చదువు కొరకు అందరం చీమకుర్తిలో స్థిరపడ్డాము. ఆ వూరిలో అయ్యప్ప దేవాలయానికి పూజారిగా ఉండేవారు. ఆదాయము చాలా తక్కువ గనుక ఇంటి అద్దె కూడ కట్టలేని అసహాయతను ఎదుర్కొనేవారము. మా నాన్నకు కేవలం 500 రూపాయలు జీతంగా ఇచ్చేవారు. కుటుంబం గడవడం చాలా క్లిష్టంగా ఉండేది.

## అమ్మకు అనారోగ్యం కలుగగా క్రీస్తుతో పరిచయం కలుగుట:

మా అమ్మకు ఒకరోజు జ్వరం వచ్చింది. చాలా తీవ్రమైనందున ఆసుపత్రికి వెళ్ళాము. డాక్టరు ఇంజక్షన్ చేసారు. ఆ ఇంజక్షన్ వికటించగా శరీరమంతా చచ్చుబడిపోయింది. ఆ బలహీనత వల్ల క్రీస్తుతో పరిచయం కలుగు అవకాశం వచ్చింది. దగ్గరగా ఉన్న ఒంగోలు ఆసుపత్రిలో చేర్పించి మూడు నెలలు వైద్యం చేయించగా ఏమి మార్పు రాలేదు గనుక ఇంటికి

తీసుకొని వెళ్ళమన్నారు. ఏ సమస్య వల్ల ఆ స్థితి కలిగిందో డాక్టర్లు కనుగొన లేక పోయారు. ఆ రోజుల్లో వైద్యం చేయించుకొనుటకు సరిపడ డబ్బులు లేవు. పరిస్థితి సరిగా లేనందున ఏదో రీతిగా బ్రతికించుకోవాలని చెన్నై ఆసుపత్రిలో చేర్పించాము. వారు కూడ వైద్యం చేయాలంటే జబ్బు అర్థమవ్వాలి కద మాకు అర్థం కావడం లేదు గనుక ఎలాగు మరణ మవుతుంది. ఇంటికి తీసుకొని వెళ్ళండి అని చెప్పారు. అమ్మ చాల బాధతో తెలిసిన దేవుళ్ళందరికి మొక్కి బ్రతికించమని కోరింది. ఏ మేలు పొందలేదు. ఆ సమయంలో మా పక్క బెడ్ మీద రోగి దగ్గరకు క్రైస్తవ విశ్వాసులు వచ్చి యేసు నామంలో ప్రార్థించారు. ప్రక్కన ఉన్న అమ్మను ఆప్యాయంగా పలుకరించి అమ్మా, మీ కోసం ప్రార్థన చేయమంటారా అని అడిగారు. రోగిగా ఉండగా దర్శించి ప్రేమతో క్రీస్తును నమ్మిన విశ్వాసులు చేయుట బైబిలులో ఉన్నదని పాటించుట క్రీస్తును సంతోషపెట్టినట్లు భావిస్తారు. అమ్మకు పూజారులమనే భావనతో మాకెందరో దేవుళ్ళున్నారు అందరికి మొక్కాము. చివరకు అల్లాను కూడ వేడుకున్నాను. ఇక చివరకు మీరు నమ్మిన యేసుక్రీస్తు మాత్రమే అని నిరాకరించింది. అయిననూ విసుగు చెందక అమ్మ పట్ల భారం కలిగి యేసును ప్రార్థించారు. యేసు నామంలో ఎలా ప్రార్థించాలో వివరించి చెప్పారు. ప్రార్థనలో రోగిని స్వస్థపరచు శక్తి కలదు. క్రీస్తు సజీవుడు రక్షణ మోక్షం స్వస్థత ఇస్తాడని చెప్పారు. అమ్మకు ప్రార్థించిన క్షణం నుండి ఆశ కలిగి ప్రార్థించుటకు ఆరంభించింది. దేవుని సంకల్పం అమ్మ జీవితంతో ఆరంభమయింది. అద్భుతంగా నెమ్మదిగా పడక గది నుండి లేచి చిన్నగా నడుచుటకు ఆరంభించింది. పట్టుదలతో ప్రార్థించి చిన్న చిన్న పనులు చేసుకొనుటకు శక్తిని పొందింది. ఈ విధంగా అమ్మ ఆరోగ్యం మెరుగు పడడం వలన క్రీస్తు నామంలో చేసిన ప్రార్థన శక్తి గలదనియు, అమ్మను బాగు చేయగలదని దృఢ నిశ్చయం కలిగింది. డాక్టర్లు చనిపోతుందని నిర్ధారణ చేసిన అమ్మ రోగాన్ని కేవలం విశ్వాసంతో చేసిన ప్రార్థన వల్ల బాగుపడుట ఆశ్చర్యం ఆనందం కలిగించాయి. అప్పటి నుండి అమ్మ క్రీస్తే నిజ రక్షకుడు అని నమ్ముకుని 1997వ సంవత్సరం నుండి అవిరామంగా అకుంఠిత దీక్షతో క్రీస్తును వెంబడించుటకారంభించింది. అమ్మకు కల్గిన స్వస్థత చూచి డాక్టర్లు ఆశ్చర్యపడ్డారు. ఆనాటి నుండి ఈ రోజు వరకు అమ్మను ఆరోగ్యంతో ఉంచారు. ఆత్మీయంగా ప్రభువే ఆధ్యాత్మిక బలాన్ని అందించారు. దేవుని కృప గొప్పదని నిరూపించారు. గతంలో 6 నెలలు జీవచ్ఛవంలా ఉన్న అమ్మ కేవలం ప్రార్థన ద్వారా ఆరు రోజులలో స్వస్థత ఇచ్చారు. నీతిమంతుల ప్రార్థన బహు బలం గలదని గ్రహించాము. మా నాన్నగారికి తెలియకుండా అమ్మ రహస్యంగా ప్రార్థిస్తూ చర్చికి వెళ్ళి ఆరాధనలో పాల్గొని వాక్యం ప్రార్థన సహవాసంలో ఆనందించుటకు

ఆరంభించింది. ఊరి ప్రజలకు ఈ విషయం తెలిస్తే చిన్న ఉద్యోగం కూడ పోతుందని భయపడేవాళ్ళము. పిల్లలంగా మేము నాన్నతో గుడికి, అమ్మతో చర్చికి వెళ్ళేవారము. అమ్మ కుట్టు పని చేస్తూ కొంత సంపాదించేది. టైలరింగు ద్వారా కాస్త డబ్బులు వచ్చేవి. ఈ విధంగా 5 సంవత్సరాలు గడిచాయి. ఆనందంగా ఆరోగ్యంగా మా కుటుంబ జీవనం సాగించాము. అమ్మ పొందిన స్వస్థత క్రీస్తు బిడ్డగా ఆమె పొందిన ప్రవర్తన మాట తీరు విశ్వాస జీవితాన్ని గమనించిన నాన్న గారికి క్రీస్తు పట్ల నమ్మకం ఆరంభమయింది. 2002లో నాన్న అమ్మ దైవజనుల వర్తమానాలు వింటూ రక్షణానుభవం పొంది ఇద్దరు ఒకేసారి బాప్తీస్మం తీసుకొని క్రైస్తవులయ్యారు. నాన్న అయ్యప్ప స్వామి పూజలు  చేయుట మానివేసారు. ఊరివారంతా హేళన చేయుట కారంభించారు. మా నాన్నగారు పోలీస్ స్టేషన్‌లో పూజలు చేయుట, ప్రక్కన గ్రానైటు షాపులో పూజలు చేసేవారు. ఎంతో భక్తితో అయ్యప్ప భక్తులకు మాలలు వేసేవారు, వినాయక చవితి పూజలు, శివరాత్రి వేడుకలు శ్రద్ధగా జరిపేవారు.

**నాన్నగారి రక్షణానుభవం :** గతంలో ఎన్నో పూజలు చేసాను. వీరంతా నాకేమయినా మేలు చేసారా? వీరంతా నిజమైన దేవుళ్ళు కారా అని ఎన్నో సందేహాలతో సతమతమయ్యేవారు. కొంతకాలం గుడికి వెళ్ళకపోయినా ఇంటిలోనే బైబిలు చదివేవారు. బైబిలు వాక్యం శక్తి గలది గనుక నాన్నలో మార్పు వచ్చింది. వాక్యం ద్వారా ప్రభువు నాన్నతో మాట్లాడారు. నాన్నలో చెలరేగిన ప్రశ్నలకు బైబిలులో పరిశుద్ధాత్మ దేవుడు జవాబులు దయచేసాడు. ఆ తరువాత చర్చికి వెళ్ళి వాక్యం, ప్రార్థన సహవాసంలో ఏకీభవించి ఆత్మీయంగా స్థిరపడి బాప్తిస్మం తీసుకున్నారు. తనను నమ్ముకొని పూజలు చేయించుకున్న వారికి భయపడి 6 నెలలు బయటికి రాలేదు. ఆ ఊరి ప్రజలు పూజారి గారిని చంపేసారు. ఎవరికి తెలియకుండా పూడ్చారు, వీరంతా చర్చికి వెళ్తున్నారని ఎన్నో రకాలుగా మమ్ములను విమర్శించారు. బాప్తిస్మం తరువాత పూజారి పనులు చేయనందుకు జీతం రాలేదు. ఇంట్లో అవసరాలు తీరేవి కాదు. నాన్న ఏదో పని చేసి డబ్బు సంపాదించాలని గ్రానైటు దగ్గరకు వెళితే ఎవరు పని ఇవ్వలేదు. మేము నీ కాళ్ళు పట్టుకుంటాము. నీవు ఏ పని చేయలేవు. పూజారి పని చేసుకో. ఈ పని నీకెందుకయ్యా అని ఎగతాళి చేసి పంపివేసారు. ఆ తరువాత దేవుని కృప కనికరమును బట్టి క్వారిలోనే ఒక ఉద్యోగం లభించింది. అమ్మ టైలరింగు పని ద్వారా కొంత సంపాదించగా నాన్నకు వచ్చిన కొంత డబ్బు ద్వారా చాలా తృప్తిగా ఆనందంగా అందరము క్రీస్తును వెంబడిస్తూ కాలాన్ని గడిపాము. దేవుని ఆశీర్వాదము సన్నిధి మాతో ఉండేది. మేము క్రీస్తును

నమ్మిన విషయం తెలుసుకున్న మా బంధువులు మాతో మాట్లాడుట మాని వేసారు. ఊరివారంతా అల్లరిగా మాట్లాడుతూ తూలనాడారు. ఎందుకీగతి పట్టింది అనేవారు. బంధువులు, స్నేహితులు వారి ఇళ్ళకు రానిచ్చేవారు కాదు. ఏ విధమైన సహాయ సహకారాలందించలేదు.

నా నిమిత్తము మీరు ద్వేషించబడినపుడు సంతోషించండి. పరలోక మందు మీ ఫలం అధికమగును. అయిననూ ధైర్యం తెచ్చుకొనుడి నేను లోకమును జయించాను అన్న క్రీస్తు మాటలు ధ్యానిస్తూ నిబ్బరంగా జీవించ సాగాము. ప్రభువు అన్ని విషయాలలో ఆశీర్వదిస్తూ ఆదరిస్తూ మంచి కాపరిగా ఉంటూ నడిపించసాగారు. మేము ఉన్నత విద్య చదువుకునే భాగ్యమిచ్చారు. అద్భుతంగా వివాహాలు జరిపించారు. అమ్మ, నాన్నగార్ల భక్తి జీవితం వల్ల మేమంతా ఉన్నత స్థానంలో ఉన్నాము. కుటుంబములో సుఖసంతోషాలతో క్రీస్తును వెంబడిస్తూ క్రీస్తును నమ్మిన వ్యక్తులతో వివాహాలు జరుగుట వల్ల గొప్ప ఆనందంతో జీవిస్తున్నాము.

**నా వ్యక్తిగత సాక్ష్యము :** నేను ఇంటరులో ఉండగా క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించాను. అమ్మ చదివే బైబిలు తీసుకొని నేను చదివేదానిని. వాక్యం ద్వారా దేవుడు మాట్లాడేవారు.

1 యోహాను 1:9 వాక్యం ద్వారా పశ్చాత్తాపంతో ప్రార్థించగా క్రీస్తు పవిత్ర రక్తము పాపములను పరిహరించి పవిత్రులను చేస్తుందన్న సత్యము ద్వారా నాకు రక్షణ స్థిరత లభించింది. నా పాపాలు క్రీస్తు సన్నిధిలో ఒప్పుకున్నాను. రక్షణానందం స్థిరత పొందాక నాలో కొత్త ఉత్సాహం తృప్తి ఆనందం కలిగాయి. 2003 జూన్ 3వతేదిన నీటి బాప్తీస్మం తీసుకున్నాను. ఈ అనుభవం కల్గినా ప్రార్థన జీవితం తెలియలేదు. బైబిలు పూర్తిగా అర్థమయ్యేది కాదు. చర్చికి వెళ్ళినా పాటలు పాడేటపుడు ఏకీభవించలేక పోయేదానిని. వాటి అర్థం తెలిసేది కాదు. తెలిసి తెలియని మాటలతో ప్రార్థించేదానిని. ఉచ్ఛరింపశక్యం కాని మాటలతో ప్రార్థించుటకు పరిశుద్ధాత్మ దేవుడు సహాయం చేశారు. బైబిలులో మర్మాలు అర్థమయ్యేవి. దేవుడు నన్ను దీవించి మంచి డిగ్రీ చదివే రీతిగా దీవించాడు. యం.యస్సి, బి.ఇ.డి. చదివాను. ప్రతి అనుభవంలో దేవుడు తన కృపను చూపి దీవించాడు.

మా కుటుంబమంతా ఒంటరి పోరాటంతో జీవించాము. బంధువులు రారు. వేడుకలు లేవు. మమ్ములను ప్రేమించేవారు కాని మాట్లాడేవారు కాని లేకుండా జీవించాము. కొన్నిసార్లు వేదన కలిగి ప్రార్థన చేయగా దేవుడు వాక్యం ద్వారా మాట్లాడేవారు.

నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్క చెల్లెండ్రనైనను, తండ్రినైనను, తల్లినైనను పిల్లలనైనను భూములనైనను విడిచి పెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును, ఇదిగాక నిత్య జీవమును స్వతంత్రించు కొనును. మత్తయి 19:29.

నా వేదనలకు ప్రశ్నలకు సూటిగా జవాబిచ్చారు. ఎవరు ఆదరించినా లేకున్నా దేవుడు ప్రతి విషయంలో మాకు తోడుగా ఉండి మా ప్రశ్నలకు జవాబులు వాక్యంలో చూపించేవారు.

నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపి యగు ఆత్మను మీకనుగ్రహించును. యోహాను 14:16.

గొప్ప ఆదరణ గల వాక్యాలు మాకు ఊరట కల్గించేవి. నా వివాహ సమయంలో చాలా కలవరం ఆందోళన ఉండేది. పూజారుల వంశంలో నుండి క్రైస్తవులమయ్యాము. వివాహ సమస్యను ఎలా ఎదుర్కొవాలో ప్రార్థించే దానను. మా ఊరివారు విరోధ భావంతో ఉండేవారు.

వీరు వివాహాలు ఎలా చేస్తారో చూద్దాము అని కనిపెట్టేవారు. మతం మార్చుకున్నామని కక్షతో ఉండేవారు. గౌరవంగా పూజారి పని చేసుకునే వారు. క్రైస్తవులతో కలిసిపోయారని నిందించేవారు. నేను వివాహం గురించి గిద్యోను వలె షరతులు అడిగాను. మొదట ఎవరైతే చూడడానికి వస్తారో వారినే దేవుడు నాకు నిర్ణయించారని నమ్ముతానని నా మనసులో నిర్ణయించుకొని మౌనంగా ప్రార్థించి కనిపెట్టాను.

సుధాకర్ బాబుగారు మా పూజారుల వంశం వారే భక్తి గల దైవజనుడైన శ్రీ వేణుగోపాల్ రెడ్డి గారికి స్నేహితులు కలిసి క్రీస్తు సువార్త ప్రకటించిన గొప్ప దైవజనులు. వారు మాతో పరిచయం కల్పించుకున్నారు. క్రీస్తును నమ్మిన కుటుంబంగా గౌరవిస్తూ వస్తూ పోతూ ఉండేవారు. ఒకరోజు సుధాకర్ బాబు గారు వారి కుమారుడి వివాహం కొరకు కనిపెడుతున్నాము అని వారి ఆశయం బయట పెట్టారు. మేము వెంటనే సమ్మతించలేదు. సుధాకర్ బాబుగారే వచ్చి నన్ను తన కోడలిగా చేసుకొనుటకు సమ్మతి తెలిపారు. నేను ప్రార్థించిన రీతిగా మొదటి సంబంధం గనుక సంతోషంతో సమ్మతించాను. అదీ కేవలం దేవుని చిత్తమని నమ్మాను. ఆ తరువాత జనవరి 26వ తేది 2012వ సంవత్సరం వివాహం దేవుని కృప వలన జరిగింది. నా భర్త పేరు చంద్రశేఖర్ గారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా మంచి ఉద్యోగంలో ఉన్నారు. నేడు మేము లండన్‌లో స్థిరపడ్డాము. దేవుడు ఇద్దరు బిడ్డలనిచ్చి దీవించారు. మా బంధువులంతా ఆశ్చర్యపడు రీతిగా దేవుడు

దీవించారు. నా పట్ల ఎన్నో మేలులు ఉపకారాలు చేశారు. మమ్ములను అంచెలంచెలుగా అభివృద్ధిలోకి తెచ్చారు. మేము ఎల్లప్పుడు ప్రభువును సేవిస్తూ కృతజ్ఞతతో జీవించాలని ప్రార్థిస్తున్నాము. ప్రభువు పరిచర్య చేయాలని మా ఇద్దరికి ఆశ ఉంది. మా బంధువులు క్రీస్తే నిజ రక్షకుడని ఆయనను నమ్మాలని మా తపన.

**మా కుటుంబీకుల వివరాలు:** మేము పూజారులముగా భరద్వాజ గోత్రికులమైననూ పరిస్థితులను బట్టి బాధలో ఉండగా అమ్మ అస్వస్థత ద్వారా అమ్మ ముందుగా క్రీస్తును నమ్మి ప్రార్థించి అద్భుత స్వస్థత పొందింది. అమ్మ క్రీస్తును గురించి అన్నయ్య పవన్ కుమార్‌కు చెప్పగా చాలా ఎగతాళి చేసి తృణీకరించాడు. తక్షణము శిక్షగా రెండు కళ్ళు పోయాయి. చూపు లేనందున మధురై తీసుకొని వెళ్ళగా బస్సులో అమ్మ బాబు డాక్టర్లు చేయలేనిది క్రీస్తు చేయగలడు, నా జీవితమే సాక్ష్యముగా చూస్తూన్నావు కద, క్రీస్తును నమ్మి ప్రార్థించుకో అని సలహా అనుసరించి అన్నయ్య ప్రార్థన చేయగా కళ్ళు కనిపించాయి. దేవుడు సహాయము చేయగా మంచి ఉద్యోగం చేస్తూ ఒంగోలులో స్థిరపడ్డారు.

**మా అక్క జయంతి వివరాలు:** అమ్మలో ఉన్న విశ్వాసాన్ని బట్టి జయంతి అక్క నెమ్మదిగా ప్రభువును నమ్మింది. ఇంటరులో పూజారిగా ఉన్న వ్యక్తితో వివాహము జరిగింది. మే 4వ తేది 2001వసం॥వివాహం జరిగింది. నేను అక్క కలిసి విశ్వాసములో స్థిరపడి దైవ సేవకుల నడిపింపును బట్టి రక్షణ పొంది నీటి బాప్తిస్మము తీసుకున్నాము. నేను అమ్మ, నాన్న, అక్క పూర్తిగా దేవునిలో స్థిరపడి ప్రార్థించుకొనుట మా బావగారు చూసి చాలా కోపం తెచ్చుకున్నారు. ఒకసారి మేము ఉజ్జీవ సభకు గుంటూరు వెళ్ళాము. బావగారు అక్కను బాధపెట్టి తిరిగి తెచ్చుటకు వచ్చారు కాని ప్రభువు ఆయనను దర్శించగా మీటింగులో చెప్పబడిన వాక్యం ద్వారా దేవుని స్వరం విని లోబడుట వల్ల రక్షణ పొంది వెంటనే బాప్తీస్మం తీసుకున్నారు. ఎంతో మార్పు చెంది వాక్యం విని క్రీస్తు సేవలో స్థిరపడాలన్న వాక్యం నమ్మి ఉన్న ఆస్తిని ప్రాంతాన్ని వదిలి బాపట్ల చేరారు. చాలా బాధలు ఎదుర్కొని సేవ చేస్తూ మంచి ఆత్మల జాలరిగా స్థిరపడ్డారు. నా భర్తతో నేను లండనులో స్థిరపడ్డాను. నా భర్త కూడా కష్టాల కడలి నుండి లేవనెత్తిన ప్రభువును నమ్మినవారు. అక్క బావ సేవలో ఉన్నారు. తమ్ముడు పవన్ విశ్వాసిగా ఉన్నారు, మా అత్త, మామలు నా తల్లిదండ్రులంతా విశ్వాసులముగా జీవిస్తున్నాము. మా అందరి కొరకు దయతో ప్రార్థించండి. అందరిని ప్రభువు దీవించును గాక. ఆమెన్.

# శ్రీమతి దేవకృపావరం గంటా స్వకీయులతో














# కృప గల దేవునికి స్తుతి స్తోత్రములు



ప్రభువు కృప గలవాడు. కృప ద్వారా రక్షణనిచ్చి మా కుటీంచికులను ప్రేమించిన రక్షకుడు నా సోదరి కృప జీవితాన్ని తనతో నివసించాలని కోరగా 21వ తేది జూలై 2020  తేదిన అకాల మరణంతో ఏకాంతంగా ప్రభ ంవు పిలుస్తున్నాడని ధైర్యంగా ప్రకటించి పరలోకానికి చేరిపోయిన ధన్యురాలు స్వార్థంలేని పవిత్ర హృదయంతో అమాయకంగా జీవించి ప్రేమను మాత్రమే పంచి అనేకుల హృదయాలలో మరపురాని వ్యక్తిగా నిలిచిపోయిం ది. భర్త సుందరరావు నూతలపాట్ని గారిని నిండు హృదయంతో గౌరవించి ప్రేమించి కలిమి లేమి అనారోగ్యం లో సహకారిగా నిలిచింది. ఇద్దరు బిడ్డలు వాణి దీపలకు అపురూప ప్రేమలందించి విద్యావంతులుగా సంఘం లో గొప్ప ఉద్యోగినిగా తీర్చి దిద్దింది. ఘనమైన వివాహాలు చేసింది. రవి బాబును దత్తత తీసుకొని వివాహం జరిపించి భర్తకు కుమారుని ఇచ్చింది. సంఘంలో తలలో నాలుకగా అందరి గృహాలలో అతి సన్నిహితురాలై ప్రేమ పంచింది. చుట్టు పక్కల వారికి అతి చేరువైంది.

5 మందికి అమ్మమ్మగా నిలిచింది. పుట్టింటికి మెట్టినింటికి ఘనమైన కీర్తిని తెచ్చి పెట్టింది. ప్రతి తోబుట్టువు జీవితంలో మరువలేని మరుపు రాని మధుర జ్ఞాపకాలు గిన్నె నిండి పొంగి పొర్లు రీతిగా ప్రవహింపచేసింది. అతి శ్రద్ధతో తాను చేసిన పి.డి. కోర్సు పూర్తి చేసుకొని వివిధ సంస్థలలో పని చేసి పేరు గడించింది. కస్తూరిబా కాలేజిలో పి.డి. వృత్తిలో అనేక ఘనమైన శిఖరాగ్ర స్థానాలనందుకొని విధ్యార్థులకు తర్ఫీదునిచ్చింది. తోటి లెక్చరర్లు ప్రిన్సిపాల్ గార్లకు అతి సన్నిహితురాలైనందున అనేకులు కన్నీటితో నివాళులర్పించే యోగ్యత పొందింది. ఆమె మరణం అకస్మిక కరోనా కోరలకు బలై గుండెపగిలి ప్రభువును చేరిన రీతినిబట్టి కుటుంబాన్ని తనకు పరిచయమైన వేల మందిని శోక సముద్రంలో ముంచి, తీరని లోటు కల్గించింది. శ్రావ్యం అధిక భక్తి పారవశ్యంలో గీతాలు పాడి అందరినీ ఆహ్లాదభరితుల్ని చేసిన నా సోదరీ దేవ కృపావరంకు ఈ 50వ పుస్తకాన్ని అశ్రుతాంజలి ఘటిస్తూ అంకితము చేయు ధన్యతకై దేవుని స్తుతిస్తూ...



సదా మీ సేవలో...

**సోదరి గ్రేస్ విజయ.**